“ఈ సంక్షోభం తలెత్తటానికి కారణాలు అర్థం చేసుకోవాలంటే, కేంద్రకమిటీ నిర్మాణంలోనూ, దాని పని విధానంలోనూ గల లోపాలను మనం పరిశీలించాలి.

“మరో వైపున కేంద్రకమిటీ ఏర్పడిన తరువాత సంవత్సరం తిరక్కుండానే ఎత్తుగడల పంథా డైరెక్షన్‌లో ధర్మపురి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి వీరాస్వామి మాణిక్యంలు ఆచరణలో తిరస్కరించారు. పార్టీ కాంగ్రెస్ జరపాలని సిసి చేసిన నిర్ణయాన్ని వారు తూట్లు పొడిచారు. సిసి కార్యదర్శి సత్యమూర్తి నాయకత్వంలో వీరాస్వామి, కమల్ (కోబాడ్), మాణిక్యంలు కలిసి మూడు ప్రపంచాల సిద్ధాంతంపై అవకాశవాద పద్ధతుల్లో చర్చలు లేవనెత్తారు. అలాగే ఎన్‌టీఆర్ ప్రభుత్వ బర్తరఫ్ సందర్భంగా ఏపిపిసి ఇచ్చిన పత్రికా ప్రకటన విషయంలోనూ జరిగింది...

“...సిసి మెజారిటీ సభ్యులు తమ స్వార్థపర కెరీరిస్టు అవసరాలు నెరవేర్చుకోవడానికి రాజకీయ ముసుగు ధరించి, అవకాశవాద ముఠాగా ఏర్పడి కుట్రలు, కుహకాల ద్వారా రంగంలోకి దిగారు...

“...ఆంధ్ర ఉద్యమాన్ని గైడ్ చేయడంలో, ప్రత్యేకంగా 1982–83 సంవత్సరాల్లో కె.ఎస్ జైల్లో ఉన్నప్పుడు ఎస్ఎమ్ విఫలమవడమే కాకుండా ఏపిపిసిలో తలెత్తిన ఆరు చెడులలో కీలక పాత్ర వహించాడు. ముఖ్యమైన సమస్యలన్నింటిలో అవకాశవాద వైఖరిని తీసుకున్నాడు. ఏపిపిసిలోను, సీసీలోను సభ్యుడైన ఎస్ఎమ్., జూలై 1984 పిసి సమావేశంలో విమర్శల్ని ఎదుర్కొన్నాడు. 1984 పిసి సమావేశం తర్వాత కింది నుండి నాయకత్వాన్ని విమర్శించే ఉద్యమం ప్రారంభమైంది. పెటీబూర్జువా న్యూనతాభావంతో ఆత్మవిమర్శకు సిద్ధంగా లేని ఎస్ఎమ్. తన పదవిని నిలుపుకోవటానికి కుట్రకు దిగాడు.

“కె.ఎస్ రాజకీయంగా రివిజనిస్టు పంథా అవలంబిస్తున్నాడనీ, నిర్మాణంలో కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి తిలోదకాలిచ్చి వ్యక్తి అథారిటీని నిలుపుతున్నాడనీ సత్యమూర్తి, వీరాస్వామిల ముఠా ఆరోపించింది. ఈ ముఠా మూడు ప్రపంచాల సిద్ధాంతంపైన, ఎన్‌టీఆర్ ప్రభుత్వ బర్తరఫ్‌పైన పార్టీ కాంగ్రెస్ జరిగి సరైన పంథా తేలే వరకు సిసిలో మెజారిటీకి మైనారిటీ కట్టుబడి నిర్ణయాలు చేసి అమలు జరపాలని వాదించింది. ఆంధ్ర, దండకారణ్యాలలో అప్పటికే ప్రారంభమైన ప్రభుత్వం అప్రకటిత యుద్ధాన్ని మన పార్టీ సమైక్యంగా తిప్పికొట్టడానికి నూతన ఎత్తుగడలను రూపొందించుకుని యావత్తు పార్టీ శ్రేణుల్ని సమాయత్తం చేయవలసిన కీలక సమయంలో ఈ కర్తవ్య నిర్వహణ నుంచి పక్కదార్లు పట్టించి పార్టీని చిన్నాభిన్నం చేయాలనే దుర్బుద్ధితో పార్టీ అంతటా రెండు పంథాల మధ్య పోరాటం పూర్తి చేసే వరకు పార్టీ కాన్ఫరెన్స్‌లు, కాంగ్రెస్ నిలిపివేయాలని డిమాండ్ చేసింది.

“అంతేకాక, పీపుల్స్‌వార్ రాజకీయ పంథాను రివిజనిస్టు పంథాగా సీసీ బూటకపు మెజారిటీ ఆరోపించి తిరస్కరిస్తున్నందున పార్టీ కాంగ్రెస్ జరిగే వరకు కేంద్రీకృత ప్రజాస్వామికం పేరుతో



# ‘ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ – ఎ ప్రిజన్ మెమాయిర్’ ఒక విద్రోహపూరిత డాక్యుమెంట్

**కేంద్ర కమిటీ**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

**మే 2022**

ఛేదించి ఆ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో విఫలమై, పార్టీ విశ్వాసాన్ని కోల్పోయాడు. 1985లో ఆంధ్రప్రదేశ్, దండకారణ్యాలలో ఉద్యమం మీద ప్రభుత్వం అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించింది. ఉద్యమంలో తలెత్తుతున్న సమస్యలకు తమ బలహీనతలే ప్రధాన కారణం అని అంగీకరించకుండా ఈ నాయకులందరూ పార్టీ తీసుకుంటున్న ఎత్తుగడల్లో లోపాలున్నాయనే చర్చ లేవనెత్తారు. ఎన్‌టీఆర్ బర్తరఫ్, మూడు ప్రపంచాల సిద్ధాంతంపై అవకాశవాద చర్చను ముందుకు తీసుకువచ్చి సీసీలో మెజారిటీ పేరుతో సీసీ కార్యదర్శి సత్యమూర్తి నాయకత్వంలో ఒక గ్రూపును తయారు చేసారు. పార్టీలో మొదటి సంక్షోభానికి కారకులయ్యారు. ఈ సంక్షోభం పరిష్కరించేందుకు మొదట జరిగిన ఆంధ్రప్రదేశ్ పార్టీ మొదటి ప్లీనం సత్యమూర్తి గ్రూపు వాదనలను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. సిద్ధాంతాన్ని ఆచరణకి జోడించే బదులు, అపరిపక్వతతో, కోడి సజ్జలు తిని సజ్జలు ఏరిగిన చందంగా సిద్ధాంతాన్ని వల్లె వేసే పద్ధతిని అనుసరిస్తున్నాడని కోబాడ్‌ని ప్లీనం విమర్శించింది. ఆ సందర్భంలో ఉద్యమంలో వస్తున్న సమస్య గురించి, వాటి పరిష్కారాల గురించి ప్లీనంలో పాల్గొన్న ప్రతినిధులు వేదికపై నుంచి, విడిగానూ కూడా ఎన్నోసార్లు కోబాడ్‌కు అర్థం చేయించే ప్రయత్నం చేసారు. సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన సత్యమూర్తి, వీరాస్వాములు పార్టీలో సంక్షోభాన్ని సృష్టించి, ఏ రకంగా నష్టం కలగజేస్తున్నారనే విషయాన్ని కోబాడ్‌కు చెప్పి ఆయనను వారించారు. అయినప్పటికి ఈ విషయాలను కోబాడ్ పెడచెవిన పెట్టాడు.

ఆంధ్రా ప్లీనం తరువాత కర్ణాటక, మహారాష్ట్ర ప్లీనంలు జరిగాయి. దీంతో సంక్షోభం పరిష్కారం కాకపోగా కేంద్రకమిటీలో విభజన వచ్చింది. ఆ తరువాత ప్లీనాలలో అతివాద పదజాలంతో పార్టీ ఎత్తుగడలను విమర్శించిన సత్యమూర్తి గ్రూపు, కేంద్రంలో అధికారంలో ఉన్న రాజీవ్‌గాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో శక్తులన్నింటితో ఐక్యసంఘటన నిర్మించాలని మితవాద అవకాశవాద ఎత్తుగడలను ముందుకు తెచ్చింది. ఆ సమయంలో పార్టీ ప్రధాన కర్తవ్యంగా దీనినే చేపట్టింది. ఇది 1970లలో సత్యనారాయణ సింగ్ గ్రూపు ఇచ్చిన విచ్ఛిన్నకర, మితవాద అవకాశవాద వైఖరితో కూడిన ఐక్యసంఘటన పిలుపు లాంటిదే. 1985లో వచ్చిన సంక్షోభాన్ని గురించి 1995లో నిర్వహించబడిన పార్టీ అఖిల భారత ప్రత్యేక మహాసభ ఈ విధంగా సమీక్షించింది.

"1980–84ల మధ్యలో ఆంధ్రా–దండకారణ్యాలలో ప్రజా ఉద్యమం పార్టీ నిర్మాణం బాగా విస్తరించాయి. 1985 ప్రారంభంలో ప్రభుత్వం మనపై అప్రకటిత యుద్ధానికి పూనుకున్నది. బూటకపు ఎదురుకాల్పులతో పోలీసు పారామిలిటరీ బలగాల భీభత్సకాండ విరుచుకుపడింది. సరిగ్గా ఇదే సమయంలో కేంద్రకమిటిలోని అవకాశవాదులు సత్యమూర్తి నాయకత్వంలో పార్టీలో సంక్షోభాన్ని సృష్టించారు.

ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ, విదర్భలో విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయాలని, ఈ విధంగా దండకారణ్య ఉద్యమానికి (నిర్దిష్టంగా గఢ్‌చిరోలి ఉద్యమానికి) మద్దతుగా ఉంటుందని ముంబయ్ కామ్రేడ్‌లకు రాసిన ఈ లేఖలో కేంద్ర కమిటీ పేర్కొంది. ఈ అవగాహనా పత్రాన్ని కేంద్ర కమిటీ చాలా ముందు చూపుతో రూపొందించింది. మహారాష్ట్ర పార్టీ ఈ సూచనలను అమలు చేయడానికి పూనుకున్నది. ఆ ప్రకారంగా కామ్రేడ్స్ ముంబాయి నుండి విదర్భ ప్రాంతానికి తరలివెళ్లారు. వారి విద్యార్హతలను బట్టి నాగపూర్, చంద్రపూర్‌లలో లాయర్లుగాను, లెక్చరర్లుగాను స్థిరపడ్డారు. ఆ క్రమంలోనే కా. అనురాధా, కోబాడ్‌లు నాగ్‌పుర్‌లో సెటిల్ అయ్యారు. కా. అనురాధ అధ్యాపకురాలిగా నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో పని చేసింది. ప్రారంభంలో కోబాడ్ విద్యార్థులతో కలిసి ఆర్గనైజర్‌గా గోండ్ పిపరీ ప్రాంతానికి ఒక టీంతో వెళ్లాడు. అక్కడ పోలీసు కాల్పులు జరిగాయి. సురక్షిత పాంత్రానికి రిట్రీట్ అయ్యి ఆ తరువాత పట్టణానికి బదిలీ అయ్యాడు. ఆ తరువాత చాలా కాలానికి 90ల ప్రాంతంలో చంద్రపూర్, నాసిక్ వంటి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసారు. అందువలన అటవీ, గ్రామీణ ప్రాంతాలలో పనిచేసిన అనుభవాన్ని మహారాష్ట్ర పార్టీ పొందలేకపోయింది. 1997 వరకు కోబాడ్ కా.అనురాధతో కలిసి ప్రధానంగా నాగ్‌పుర్, దాని చుట్టుపక్కల ప్రాంతాలలో విద్యార్థులు, యువత, కార్మికులు, దళిత ప్రజలలో పని చేసాడు. అప్పటి నుండి కోబాడ్ ప్రధానంగా కేంద్రకమిటీ సభ్యుడుగా మహారాష్ట్ర పార్టీ సమన్వయం, కేంద్రకమిటీ పత్రిక వాన్‌గార్డ్ బాధ్యతలను చూసేవాడు.

### పార్టీలో మొదటి అంతర్గత సంక్షోభం

సీపీఐ (ఎంఎల్) (పీపుల్స్‌వార్) నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని జగిత్యాల పోరాటంతో మొదలుకుని, కరీంనగర్, అదిలాబాద్ రైతాంగ పోరాటాలు, సింగరేణి, హైదరాబాదు, విశాఖపట్నంలో కార్మికవర్గ పోరాటాలు ప్రారంభమయ్యాయి.

ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పోరాటాలు అభివృద్ధి చెందాయి. దక్షిణ తెలంగాణ, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో రైతాంగ పోరాటాలు ప్రారంభమయ్యాయి. దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్గపోరాట ప్రారంభానికి తయారీలు జరుగుతూ ఉన్నాయి. దండకారణ్య ఉద్యమం కాళ్లూనుకుంటున్నది. 1981లో పార్టీ కార్యదర్శి కొండపల్లి సీతారామయ్య అరెస్టయ్యి జైలు జీవితం గడుపుతున్నాడు. ఆ తరువాత సత్యమూర్తి కార్యదర్శి అయ్యాడు. ఆ సమయంలో సత్యమూర్తి అభివృద్ధవుతున్న ఉద్యమానికి నాయకత్వం అందించడంలో విఫలమయ్యాడు. రాష్ట్ర కమిటీలో తలెత్తిన ఆరు చెడులలో ఇతను కూడ భాగమయ్యాడు. అదే సమయంలో మహారాష్ట్రలోని మిల్లు కార్మికుల ఉద్యమం కూడా వెనకపట్టు స్థితికి చేరింది. ఆ ఉద్యమంలో తలెత్తిన తీవ్రమైన సమస్యలను పరిష్కరించడానికి కోబాడ్ ఘాండీకున్న అనుభవం సరిపోలేదు. మరో పక్క తమిళనాడు నుండి కేంద్రకమిటీ సభ్యుడుగా ఉన్న వీరాస్వామి (కోదండరాం) ధర్మపురి ఉద్యమం మీద కొనసాగుతున్న నిర్బంధాన్ని



# ‘ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ – ఏ ప్రిజన్ మెమాయిర్’
# ఒక విద్రోహపూరిత డాక్యుమెంట్

కేంద్ర కమిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

మే 2022

‘ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ – ఏ ప్రిజన్ మెమాయిర్’
ఒక విద్రోహపూరిత డాక్యుమెంట్
మే 2022

కోసం దళిత వాడల్లో ఆశ్రయం ఇవ్వడం, తమ హక్కుల కోసం దళితులు సంఘటితం కావడం జరిగేది. ఆ సమయంలో నక్సల్బరీ, దళిత పాంథర్ల ప్రేరణతో ప్రజలు తమ హక్కుల కోసం సంఘటితం కాసాగారు. ముంబాయి నగరంలో నక్సల్బరీతో ప్రేరణ పొందిన కార్మికులను, విద్యార్థులు, యువత, దళిత ప్రజలను పార్టీ నిర్మాణంలో సంఘటితం చేసిన వ్యక్తులలో కోబాడ్ ఒకడు. అయితే అది చాలా ప్రాథమిక దశలోనే ఉండింది. విద్యార్థి రంగంలో కలం పత్రికను నడిపించాడు. అది విద్యార్థులను బాగా ఆకర్షించింది. ముంబాయితో పాటు హైదరాబాదు, కోల్‌కాతా, ఢిల్లీ నగరాల్లోని విద్యార్థుల్లో ఆ పత్రిక ప్రభావం చాలా ఉండింది. కోబాడ్, అతని సహచరులు చెప్పుకోదగిన శక్తిగా లేరు, రహస్యంగా రాజకీయ ప్రచారం చేసేవారు. అంతగా బహిర్గతం కాకపోవడం వలన ఎమర్జెన్సీ రోజుల్లో ఆయన అరెస్టు కాలేదు.

ఎమర్జెన్సీ తరువాత దేశవ్యాప్తంగా కొనసాగిన ప్రజాస్వామిక హక్కుల ఉద్యమంలో కోబాడ్ చురుకుగా పాల్గొన్నాడు. ముంబయ్ నగరంలో సీపీడీఆర్ ఏర్పాటు చేసాడు. ఈ ఉద్యమంతో దేశంలో పౌరహక్కుల నేతగా ఆయనకు గుర్తింపు వచ్చింది. పార్టీ మార్గదర్శకత్వంలో దేశవ్యాప్తంగా పౌరహక్కుల ఆందోళనను సంఘటితం చేసాడు. ఎమర్జెన్సీ తరువాత కొన్ని సంవత్సరాల పాటు ఆయన పౌరహక్కుల నాయకునిగా పని చేసాడు. ఈ కారణంగా పార్టీ నాయకునిగా బహిరంగం కాలేదు. మహారాష్ట్రలో సిరొంచ తహసీల్‌లో మొయిన్‌బీన్ పేట గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల్లో కామ్రేడ్ పెద్ది శంకర్ అమరుడైన సంఘటన మీద కోబాడ్ బృందం నిజనిర్ధారణ రిపోర్టు తయారు చేసి తార్కుండే కమిటీకి సమర్పించింది. దానితో పాటు కరీంనగర్, ఆదిలాబాద్ రైతాంగ పోరాటాల మీద ప్రభుత్వ అణిచివేతపై రిపోర్టు తయారు చేసి బహిర్గతం చేసింది.

1979లో కోబాడ్, రవి ద్వారా ఆనాటి భాకపా (మార్క్సిస్టు–లెనినిస్టు) పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకుడు కొండపల్లి సీతారామయ్యతో కలిసి చర్చించాడు. పార్టీ తయారు చేసిన ఆత్మవిమర్శనా రిపోర్టు, ఎత్తుగడల పంథా డాక్యుమెంట్‌లపై అంగీకరిస్తూ పార్టీలో ఐక్యం కావడానికి ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో భాకపా (మాలె) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర శాఖలతో కలిపి 1980 ఏప్రిల్ 22వ తేదీన సీపీఐ (ఎంఎల్) [పీపుల్స్‌వార్] ఏర్పడింది. అప్పుడే పార్టీ కేంద్రకమిటీ సభ్యుడుగా ఆయన ఎన్నికయ్యాడు.

1982లో ముంబాయిలో బట్టల మిల్లు కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించారు. పీపుల్స్‌వార్ పార్టీ కేంద్రకమిటీ ఆ ఉద్యమానికి గైడెన్స్ ఇచ్చింది. కార్మిక పోరాటాల ఆధారంగా కేంద్ర కమిటీ ఒక పరస్పెక్టివ్‌ను రూపొందించింది. ముంబయ్ సహా విదర్భలో విప్లవోద్యమ నిర్మాణం కోసం ముంబయ్ కామ్రేడ్‌లకు సలహాల పేరుతో కేంద్ర కమిటీ ఈ పై అవగాహనా పత్రాన్ని తయారు చేసింది. ముంబయ్ కార్మికవర్గంలో పార్టీ పనిని సంఘటితపరుస్తూ అక్కడ భర్తీని పెంపొందిస్తూ విదర్భలో పార్టీ విస్తరణను చేపట్టాలని, అక్కడ వ్యవసాయ విప్లవ కార్యక్రమాలను పెంపొందించాలని, కార్మిక వర్గం, దళిత ప్రజలలో పని చేయాలని, పౌరహక్కుల

ముఖ్యమైన విషయం ఏమిటంటే జీవితాంతం విప్లవకారులుగా ఉన్నవారే అసలైన కమ్యూనిస్టులు.

ఉన్నత వర్గాల నుండి వచ్చిన వారిలో ఎందరో నక్సల్బరీ ఉద్యమంలో తమ పాత్రను నిర్వహించారు, డీక్లాసిఫై అయ్యారు, ఆదివాసీ, దళిత, పీడిత ప్రజానీకంతో మమేకమయ్యారు. తమ మేధస్సును, పేద ప్రజల, సమాజ అభ్యున్నతికి ఖర్చు చేశారు, ప్రాణ త్యాగం చేశారు. కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలు ప్రజాయుద్ధంలో మృత్యుంజయులుగా నిలిచిపోయారు. కాని డాంగేను సీపీఐ కూడ స్వంతం చేసుకోవడానికి ఇష్టపడడం లేదు.

ఆయన ధనిక వర్గం అయినప్పటికీ మార్క్సిస్టు సిద్ధాంత అధ్యయనం ద్వారా ఉత్తేజితుడై తనంతట తానుగా విప్లవ బాట పట్టాడు. బూర్జువా సమాజంలో తనకు కేటాయించిన ఉన్నత స్థానాన్ని వదులుకొని మార్క్సిజం-లెనినిజం-మావోయిజం మీద దృఢమైన విశ్వాసం ఉంచి, విప్లవ ఉద్యమంలో 40 సంవత్సరాలు పని చేయడం వలన దేశ ప్రజలలో ఒక గౌరవ స్థానాన్ని పొందాడు. అదే విధంగా పార్టీ ప్రతినిధిగా అంతర్జాతీయ కార్యకలాపాలు నిర్వహించడం వలన అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది. పార్టీ కార్యకర్తలకు కూడా ఆయన ఆదర్శవంతంగా, ప్రేరణగా ఉన్నాడు.

లండన్ నుంచి తిరిగి రాగానే, ముంబాయి మహానగరంలో దళిత ప్రజలు నివసించే మాయానగర్ అనే మురికివాడలో కోబాడ్ విప్లవ కార్యాచరణ ప్రారంభించాడు. యువతను సంఘటితం చేసి మౌలిక సౌకర్యాల కోసం పోరాటం చేపట్టాడు. కుల పీడన గురించి తెలుసుకున్నాడు. ఈ కాలంలోనే 'ప్రొయోమ్' (ప్రోగ్రెసివ్ యూత్ మూవ్‌మెంట్)తో పరిచయం ఏర్పడింది. ఆ తరువాత ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ విద్యార్థులతో, ఆ కాలేజీ విద్యార్థి అయిన కామ్రేడ్ అనురాధతో పరిచయం ఏర్పడింది. అలాగే వర్కర్స్ గ్రూపు, ట్రేడ్ యూనియన్‌లతో కూడా పరిచయం ఏర్పడింది.

కోబాడ్‌కు వర్కర్స్ గ్రూపులో రవి (వేమూరి చంద్రశేఖర్) అనే కామ్రేడ్‌తో పరిచయం ఏర్పడింది. శ్రీకాకుళ ఉద్యమం మీద తీవ్ర నిర్బంధం, ఆ సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో రవి అనే కామ్రేడ్ తప్పుకొని, ముంబాయి వెళ్లి పని చేసుకొని బతుకుతుండేవాడు. కోబాడ్, రవి ద్వారా శ్రీకాకుళ ఉద్యమ అనుభవాలను, రాజకీయాలను తెలుసుకున్నాడు. రవి ద్వారా ఆయనకు కొంత అవగాహన పెరిగింది. యవ్వన ప్రాయంలో ఉండడం, మార్క్సిజం అధ్యయనం చేయడం, వాటిని ఆచరణలో అమలు జరిపే విషయంలో క్రియాశీలంగాను, ఉత్సాహపూరితంగాను వ్యవహరించాడు.

కోబాడ్ తన పుస్తకంలో రాసినట్టుగా ముంబాయి నగరంలో విద్యార్థులు, కార్మికులు, దళితుల్లోకి వెళ్లి పనిచేసాడు. ఆ రోజుల్లో దళిత పాంథర్ల ఉద్యమం చురుకుగా సాగుతూ ఉండేది. దళిత పాంథర్ల కార్యకర్తలను శివసేన, ప్రభుత్వ దాడుల నుండి కాపాడుకోవడం



'ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ ఏ ప్రిజన్ మెమాయిర్' పుస్తకాన్ని కోబాడ్ ఘాండీ 10 సంవత్సరాల ఒక నెల జైళ్లలో గడిపి పూచికత్తుపై విడుదలైన తర్వాత రాశాడు. ఈ పుస్తకం జైలు వృత్తాంతం కంటే కూడ తనదైన శైలిలో రాసిన ఆత్మకథలాగా ఉంది. కోబాడ్ తను పార్టీ కేంద్ర కమిటీలో భాగంగా ఉండిన విషయాన్ని నేడు ఒప్పుకోవడానికి సిద్ధంగా లేడన్నది వేరే విషయం అయినప్పటికీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీలో దీర్ఘకాలం కొనసాగిన కోబాడ్ తన నాయకత్వంలో కొనసాగిన ఉద్యమాన్ని గురించి మూడవ పక్షం ముసుగులో ప్రజావ్యతిరేక పక్షం తీసుకుని రాసాడు. అయితే సంధికాలంలో సోషలిజం తిరిగి పెట్టుబడిదారీ విధానంగా మారినప్పుడు కోబాడ్ మారడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆయన ఈ పుస్తకంలో తన సంపన్న నేపథ్యాన్ని, తన పనిని, జైలు జీవితాన్ని చివరగా గత 40 ఏళ్లుగా తను చేసిన పని నుండి పొందిన గుణపాఠాలను భవిష్యత్తు గురించిన ఆలోచనలను చెప్పాడు. మొత్తం పుస్తకంలో తను మావోయిస్టు నాయకుడిని కాదని చెప్పడానికి ప్రయత్నించాడు. అలాగే మావోయిస్టు పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న ఉద్యమ ప్రతిష్టను సాధ్యమైనంత దిగజార్చడానికి చేసిన ప్రయత్నం కనిపిస్తుంది. సోషలిజం, కమ్యూనిజం నేటి పరిస్థితులకు పొసగదనీ, మంచి విలువల లేమి వల్లనే రష్యా, చైనాలో సోషలిజం విఫలమైందని, భారత కమ్యూనిస్టుల్లోను మంచి విలువలు కొరవడినాయని, ఆంతరంగిక ప్రజాస్వామ్యం కూడ లేదని, మానవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం స్వేచ్ఛ, ఆనందం లక్ష్యంగా వ్యక్తుల్లో ఆధ్యాత్మిక విలువల అవసరం ప్రధానమైనదన్నాడు. ఇటువంటివే అసత్యాలను, అర్ధ సత్యాలను మూటగట్టాడు.

పుస్తకం పేరు ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ పెట్టినప్పటికి వాస్తవానికి ఇది తన భావి జీవిత 'స్వేచ్ఛ' (రాజ్యానికి బానిస) కోసం పెట్టుకున్న ధరఖాస్తులాగా వుంది. కోబాడ్ ఘాండీ ఇలా ఎందుకు రాసాడనేది ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. రాజ్యం ప్రదర్శించే కోపాన్ని ఎదుర్కోలేక ఎందరో నాయకులు రాజ్యం ముందు మోకరిల్లిన ఎన్నో ఉదహరణలు చరిత్రలో ఉన్నాయి. తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ఎన్నో సార్లు రాత పూర్వకంగా క్షమాభిక్ష కోరిన శ్రీపాద్ అమృత్ డాంగే (కమ్యూనిస్టు), వినాయక్ దామోదర్ సావర్కర్ (హిందుత్వవాది) వంటి ఉదాహరణలను తీసుకోవచ్చు. ఇప్పుడు మరొక వ్యక్తి పుస్తకం రచించి రాజ్యానికి తననెలా అర్థం చేసుకోవాలో విశదీకరిస్తున్నాడు. వాస్తవానికి కోబాడ్ జైలు నుండే 6 వ్యాసాలు రాసాడు. ఇవి(డాంగె, సావర్కర్‌ల ఉత్తరాలకు భిన్నమైనవేమి కావు. ఈ లేఖలకు 'ఫ్రీడమ్ అండ్ పీపుల్స్ ఎమాన్సిపేషన్' అని పేరు పెట్టినప్పటికి వాస్తవానికి అది ప్రజలను డిమోరలైజ్ చేయడమే అవుతుంది. ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ ఉప సంపాదకుడు కామ్రేడ్ బెర్నార్డ్ డిమెల్లో కోబాడ్ వ్యాసాలపై స్పందిస్తూ ఆయన ఆధ్యాత్మిక దృక్పథాన్ని విమర్శించాడు.

ఆయన కోబాడ్ గురించి చింతిస్తూ ఇలా అన్నాడు – "జైలు 'మనిషిని శారీరకంగానూ మానసికంగానూ కుంగదీస్తుంద'ని ఆస్కార్ వైల్డ్ అన్నాడని రాశావు. నువ్వు అలా కాకుండా

ఉండేందుకు వ్యక్తిగత పోరాటం కొనసాగిస్తావని ఆశిస్తాను. జాగ్రత్తగా ఉండు." కానీ డి మెల్లో అనుమానమే నిజమైంది.

మార్పు అనేది ప్రకృతి నియమం. మంచి చెడుగా, చెడు మంచిగా మారవచ్చు. ఒక విప్లవకారుని జీవితం ప్రజల కొరకు అంటే విప్లవం కొరకు అంకితమవుతుంది. తన సహచరులు యుద్ధ మైదానంలో ఇంకా పోరాడుతున్నప్పుడు, త్యాగాలు చేస్తున్నపుడు, యుద్ధం ఇంకా కొనసాగుతున్నప్పుడు ఒక వ్యక్తిని జైలు జీవితమే కృంగ దీస్తుందా? లేక ఈ మార్పుకు బీజాలు ఆయన మనస్తత్వంలో ముందు నుండే పడ్డాయా? ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ పుస్తకాన్ని చదవడంతోనే పాఠకులు 40 సంవత్సరాలు విప్లవకారుడిగా జీవితాన్ని గడిపిన తరువాత కోబాడ్ ఒక 'ఆధ్యాత్మిక గురువు'గా ఎందుకు అవతారమెత్తుతున్నాడనేది పూర్తిగా అర్థం చేసుకోలేరు. కాగా పరిస్థితులు ముందుకంటే మరింత ఎక్కువగా విషమించాయని, ప్రజల జీవనం దుర్భరమైందని కోబాడ్ అంటున్నాడు. వ్యవస్థలో మార్పు అవసరం అని కూడా అంటున్నాడు.

పుస్తకంలో ఈ ప్రశ్నలను ముందు పెడుతూ ఆ ప్రశ్నలు తలెత్తడానికి దారి తీసిన కారణాలను మరుగుపర్చే, ప్రత్యామ్నాయ మార్గాలను కావాలని పక్కకు పెట్టే, వాటిని తప్పని నిరూపించే ప్రయత్నం చేసాడు. అలాగే ప్రాచీన ఆధ్యాత్మిక గురువులు తిరగేసి చెప్పిన ఆలోచనల నుండి విలువలు, స్వేచ్ఛ, ఆనందం లాంటి అపరిపక్వ ఆలోచనల సారాంశాన్ని ప్రత్యామ్నాయంగా ముందు పెడుతున్నాడు. భారత విప్లవ శత్రు వర్గాలు దీంతో ఆహ్లాదపడుతుండవచ్చు, మిత్ర శక్తులు దిగ్భ్రమ చెంది ఉండి వుండవచ్చు. దర్శకులకు సినిమా నిర్మించడానికి అవసరమైన ఒక మసాలాను ఇది అందించవచ్చు. అయితే కుల, వర్గ పక్షపాతి అయిన ప్రచార ప్రసార మాధ్యమాల ప్రపంచానికి మహారాష్ట్రలోని ముంబాయి పట్టణంలోని ఒక మూలకు చెందిన కోబాడ్ (అరెస్టు కాబడిన) కనిపిస్తాడు కాని, మహారాష్ట్రలో అమరులైన అనురాధా, శ్రీధర్ శ్రీనివాసన్, మరో మూల గఢ్‌చిరోలి జిల్లాలో ప్రజల కోసం ప్రజాయుద్ధ మైదానంలో పోరాడుతూ ప్రాణాలను తృణపాయంగా అర్పించిన మిలింద్ తేల్తుంబ్డే, భాస్కర్ హిచ్చామి, సృజన, రజిత, సతీష్ వంటి వందలాది అమరులు కనిపించరు. మీడియా వెలుగు జిలుగులకు దూరంగా ఉన్న వర్గపోరాట యుద్ధమనే వాస్తవ ప్రపంచం ప్రస్తుత కుళ్లిపోయిన వ్యవస్థకు అతి పెద్ద ప్రమాదకారిగా వుంది. అది దీన్ని మార్చే మాధ్యమం కూడ. మనం ఆ వాస్తవ ప్రపంచంలో మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగులో అత్యున్నత మానవ విలువలతో కూడిన సమాజం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాడుతున్న ప్రజావీరుల దృక్పథం నుండి ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్‌ను పరిశీలిద్దాం.

**ఆదర్శం-అధోగతి**

లక్షల సంపద, పార్శీ, జాతీయ బూర్జువా వర్గ నేపథ్యం, కార్పొరేట్ ప్రపంచంలో కెరియర్



వచ్చిన పేద ప్రజలు. అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీల, కార్మిక సంఘాల నాయకులను హత్యలు చేసింది. మరొక వైపున దళితులపై, కార్మికులపై దాడులు చేసింది. 1971లో ఇందిరాగాంధీ పాకిస్థాన్ మీద (బంగ్లాదేశ్) యుద్ధం చేసింది. జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టింది. దేశంలో శివసేన వంటి మతోన్మాద, విస్తరణవాద, దురహంకార శక్తులు విజృంభించాయి. భారత-పాకిస్థాన్ యుద్ధం ముసుగులో ఇందిరాగాంధీ ప్రభుత్వం విప్లవకారులను క్రూరంగా హత్యలు చేసింది. భారత ప్రభుత్వం కలకత్తా నగరంలో క్రూరమైన పద్ధతుల్లో బూటకపు ఎదురుకాల్పుల్లో విప్లవకారులను హత్య చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నాయకత్వంలో ప్రభుత్వం శ్రీకాకుళ ఉద్యమం మీద తీవ్రమైన నిర్బంధాన్ని తెచ్చింది. సత్యం, కైలాసం, పాణిగ్రాహి, పంచాది కృష్ణమూర్తి, నిర్మల మొదలయిన ఉద్యమ నాయకులతో పాటు పదుల సంఖ్యలో విప్లవకారులను హత్య చేసింది. 1972 జూలై 28న భాకపా (మాలె) నాయకుడు, ఉద్యమ నేత కామ్రేడ్ చారుమజుందార్‌ను 15 రోజులు లాకప్‌లో ఉంచి, ఇందిరాగాంధీ ప్రభుత్వం హత్య చేసింది. ఆ సమయంలో యావత్తు దేశంలో విప్లవోద్యమానికి, విప్లవ ప్రతీఘాతుకతకూ మధ్య హోరాహోరీ పోరాటం జరుగుతున్న కాలం అది. దేశంలోని యువత, విద్యార్థులు, పీడిత వర్గాలన్నీ తీవ్రమైన అసంతృప్తితో ఉడుకెత్తుతున్న కాలం. విశ్వవిద్యాలయాలు విప్లవ రాజకీయ వాతావరణంతో నిండిపోయాయి. దేశవ్యాప్తంగా విప్లవ వెల్లువ పెల్లుబికిన కాలం అది.

60-70వ దశకంలోని మార్పుకు సంబంధించిన వెల్లువలో విప్లవ ప్రవాహం అన్ని వైపులా వుంది. ఈ ప్రవాహం ఎందరో మేధావులను యీ వెల్లువలోకి లాగింది. సాధారణ పురోగామి ఆలోచనలకు అది సహజమైనదే. కాబట్టి కోబాడ్ వామపక్ష భావజాలం వైపు ఆకర్షితుడు కావడం ఆశ్చర్యం ఏమీ కాదు. బహుముఖ ప్రతిభాశాలిగా రూపొందేందుకు అవసరమైన అవకాశాలు లభ్యమయ్యే ఒక డూన్ స్కూల్ విద్యార్థి, విప్లవాన్ని తన కెరియర్‌గా ఎన్నుకోవడం తన తరగతిలోని ఇతర విద్యార్థుల్లో ఆయనను విశిష్టమైన వ్యక్తిగా నిలబెట్టింది. తన వర్గం, తన సంపన్న నేపథ్యం ఆయనకు ఆ స్వేచ్ఛను ప్రసాదించింది. లండన్‌లో వర్ణవివక్షను ఒక మేరకు ఎదుర్కోవడం తప్ప, పరిస్థితుల తాకిడిని స్వయంగా అనుభవించడం, అనుభూతి చెందడం, తద్వారా ఆయన మనసులో మార్పు సంభవించడం దీని ఆధారంగానే విప్లవ ఆవశ్యకతను గుర్తించి, విప్లవం పట్ల ఆకర్షితుడు అయినట్టు చెప్పడం చిత్రపటానికి తగిలించిన రంగుల ఫ్రేమ్‌లాగా అనిపిస్తుంది. డూన్ స్కూల్ నుండి వచ్చిన వాళ్లు అలాంటి నిర్ణయం తీసుకోవడం సంపూర్ణంగా మేధోపరమైందే తప్ప వ్యక్తిగతంగా అనుభవించిన భౌతిక పరిస్థితి నుండి కాదు. ఉన్నత వర్గాలు విప్లవంలో పాల్గొనడం బౌద్ధికమైనది. వీరిలో కొందరు డీక్లాసిఫై అవుతారు. జీవితాన్ని అంకితం చేస్తారు. మరికొందరు మార్గం మధ్య నుండే పారిపోతారు. కష్టజీవులకు విప్లవం అవసరం. అయినప్పటికీ వారి నుంచి కూడా కొంతమంది వెళ్లిపోవచ్చు.

విప్లవంలో దీర్ఘకాలం కొనసాగడానికి బహుశా, విప్లవ శిఖరం అనురాధ సాహచర్యమే అయి ఉండాలి. ఆమె అమరురాలైన తర్వాత కొద్ది కాలానికే కోబాడ్ జైలుకు వెళ్లాడు. ఆయన విశ్లేషణ ప్రకారమే బ్లాక్ అండ్ వైట్ లేదా పూర్తిగా ఒక మూల నుండి మరో మూలకు ఆలోచించే మూడవ క్యాటగిరి వ్యక్తికి మానసికంగా ఊరట కలిగించే ప్రియమైన కామ్రేడ్ లేకుండా పోయింది. ప్రత్యేకించి ఒక మూల నుండి ఆలోచించే ప్రవృత్తి, తొందరపాటును సమతుల్యం (బాలెన్స్) చేసే నిరంతర మద్దతు లేకుండా పోయింది. దీనికి తోడు జైలు జీవితం, వెరసి ఈ పరిస్థితులన్నీ భౌతికవాదం నుండి భావవాదానికి మళ్లించాయి. జైలుకు వెళ్లకపోయినా ఇలా వ్యతిరేక దిశలో వెళ్లడానికి ఎక్కువ రోజులు పట్టేదికాదు. జైలుకు వెళ్లకపోయినప్పటికీ బహుశ ఇవి బయటపడేవే.

**కోబాడ్ రాజకీయ ప్రస్థానం-పతనం**

వర్గపోరాటంలో చివరి వరకు ఉండేవారినే అసలైన కమ్యూనిస్టు అంటారు. అయితే, కోబాడ్ ఘాండీ మధ్యలోనే తన రాజకీయ ప్రయాణాన్ని వదిలివేసాడు. ఎవరికైనా ఇటువంటి పరిస్థితి ఎందుకు వస్తుంది. దీన్ని అర్థం చేసుకోవడానికి ఆయన విప్లవ ప్రయాణ క్రమం – వర్గ పోరాటం, విప్లవోద్యమంలో ఎగుడుదిగుడులపై ఆయన వైఖరి, శత్రువు పట్ల విమర్శనాత్మక దృష్టితో వ్యవహరించడం మొదలయిన విషయాలను తీసుకుని కోబాడ్ ఆచరణను పరిశీలిద్దాం.

కోబాడ్ జాతీయ బూర్జువా వర్గ కుటుంబం నుండి విప్లవోత్సాహంతో విప్లవోద్యమంలోకి వచ్చాడు. ఉద్యమంలో 40 సంవత్సరాలు ఉన్నాడు. పార్టీ ఉన్నత స్థాయి కమిటీలో పని చేసాడు. తను నమ్మిన విప్లవోద్యమాన్ని, సిద్ధాంతాన్ని విడిచి ప్రస్తుతం ఆధ్యాత్మికం వైపు మళ్లాడు. ఈ మార్పుకు కారణాలను తెలుసుకోవడానికి ఆయన విప్లవ రాజకీయ జీవితాన్ని విశ్లేషిద్దాం.

1960వ దశకం చివరలో దేశంలో నక్సల్బరీ వసంత మేఘగర్జన కొనసాగిన సమయంలో ప్రపంచ వ్యాప్తంగా విప్లవోద్యమాలు, జాతి విముక్తి పోరాటాలు కొనసాగాయి. ఆ సమయంలో కోబాడ్ ఉన్నత విద్య కోసం లండన్ వెళ్లాడు. అక్కడ మావోయిస్టు సంస్థలతో పరిచయం ఏర్పడింది. ఆ తరువాత మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేసాడు. లండన్‌లో ఆయన జాతి వివక్షను ఎదుర్కొన్నాడు. భారత దేశంలో బ్రిటిషు సామ్రాజ్యవాద వలస దోపిడీని అధ్యయనం చేసాడు. మార్క్సిజంలో, గతితార్కిక భౌతికవాదంలో వీటికి పరిష్కారం కనుగొన్నాడు. ఈ రాజకీయాల ప్రభావంతో అనేక ప్రదర్శనల్లో పాల్గొన్నాడు. నక్సల్బరీ ఉద్యమానికి సమర్థనగా సౌహార్ద సమావేశాల్లో పాల్గొన్నాడు. విప్లవోద్యమంలో పాల్గొనేందుకు గట్టి నిర్ణయాన్ని తీసుకొని ఉన్నత విద్యను వదిలి, 1972లో తన దేశ ప్రజలకు సేవ చేసేందుకు స్వదేశానికి తిరిగి వచ్చాడు. అప్పుడు ముంబాయి నగరంలో ప్రాంతీయ, మతోన్మాద శివసేన నాయకత్వంలో 'స్థానికులకే ఉద్యోగాలు, ముంబాయి నగరం మహారాష్ట్ర వాసులదే' అనే నినాదంతో దక్షిణ భారతదేశ ప్రజల మీద దాడులు కొనసాగించింది. వారంతా బతుకు తెరువు కోసం ముంబాయి



అవకాశాలను వొదులుకొని, ఒక యువకుడు కమ్యూనిస్టు అవుతాడు, పీడిత ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తాడు. పీడితులు, దళితులు, ఆదివాసీలకు అతడొక ఆదర్శం. తన వంతు సంపదను ఉద్యమ ప్రయోజనాల కోసం అతడు ఖర్చు చేయడం ప్రశంసనీయం. సంపన్న జీవితాన్ని వొదిలి దళితులు, కార్మికుల వాడల్లో నివసించడానికి రావడం, విప్లవ ఆలోచనలతో ప్రజల కోసం అంకితం కావడం చూసినపుడు ప్రజల దృష్టిలో అతడు గొప్పవాడు. కాని 40 సంవత్సరాలు ముఖ్యంగా యవ్వన కాలాన్ని ఉద్యమంలో గడిపిన తర్వాత ఉద్యమ బాట నుండి ఎందుకు ముఖం తిప్పుతున్నాడు? ఇది కచ్చితంగా ఆలోచించాల్సిన విషయం. ప్రతి విషయాన్ని లాభంతో ముడిపెట్టి చూసే ప్రస్తుత లాభాపేక్ష మార్కెట్ వ్యవస్థతో కూడిన సమాజంలో లేదా కోబాడ్ రాసినట్టు డబ్బే నిర్ణాయకమైన చోట కోబాడ్ మీడియాలో చర్చా వస్తువు కావడం సహజమే. సంపన్నుల ఆవలింతల చర్చ మీడియా మొదటి పేజీల నుండి కార్పొరేట్ డ్రాయింగ్ రూముల వరకు కొనసాగడం, కష్టజీవుల చావుపై కనీసం నిట్టూర్పు విడవకపోవడం ఏమంత ఆశ్చర్యం కాదు. ఇక్కడ వైరుధ్యమేమంటే 'ఒక పార్శీ మావోయిస్టుగా మారాల్సిన అవసరం ఏమిటి'? లాంటివి పత్రికలకు శీర్షికలవుతాయి. కాని 'పార్శీ వర్గపోరాట మార్గాన్ని వొదిలి పెట్టడంపై విమర్శ వుండదు'. సమాచార ప్రసారంలో ఈ సరిహద్దు వర్గ పోరాట మైదానం. ఈ దోపిడీ వ్యవస్థ శ్రమను గౌరవించనపుడు కష్టజీవులకు, వారి కోసం పోరాడుతున్న వాళ్లకు ప్రసార మాధ్యమాలు ఎందుకు ప్రాధాన్యతను ఇస్తాయి? ఉన్నత వర్గాలకే ప్రచార మాధ్యమాల్లో ప్రాధాన్యత దొరుకుతుంది.

సంపదలను వొదిలి కమ్యూనిస్టుగా మారిన ఒక వ్యక్తికి తిరిగి తన 'పార్శీయత' గౌరవం ఎందుకు గుర్తుకు వస్తున్నది? తన త్యాగపు గొప్పతనంతో పోలిస్తే విప్లవ మార్గం నుండి తను పక్కదారి పట్టడం న్యాయమైనదేనని సమర్థించుకోవడం కోసం పుస్తకంలో తన నేపథ్యానికి సంబంధించి పెద్ద ఎత్తున ఢంకా బజాయించాడు. జైలు వృత్తాంతంలో పార్శీ, ఉన్నత వర్గానికి చెందినవాడై వుండడానికి సంబంధించి అంత వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? తన కార్పొరేట్ స్నేహితుల గురించి అంత చర్చించాల్సిన అవసరం ఏమొచ్చింది? కోబాడ్ ఎంతో మంచి కెరియర్‌ను వొదులుకొని విప్లవం చేయడం కోసం (అతని సముదాయం నేడు చెపుతున్నట్టు ఆయన సామాజిక సంస్కరణ కోసం) వెళ్లాడని చెప్పుకోవడం కోసం. ఈ సాహసోపేత కాల్పనిక ప్రవృత్తి డ్రాయింగ్ రూముల్లో కూర్చుని చీర్స్ చెప్పుకునే మధ్యతరగతి వర్గాల్లో ఇది సానుభూతిని పెంపొందిస్తుంది. బహుశా కోబాడ్ అదే కోరుకోవడమో, లేదా ఈ త్యాగ ప్రదర్శన, తిరిగి అదే కార్పొరేట్, ఉన్నత వర్గ మిత్రుల నుండి స్వీకృతి పొందడం, మద్దతు పొందడం తద్వారా సంతోషించడంతో సహా. దీనంతటి ద్వారా పేదలు, దళితులు, శ్రామికవర్గం నుండి వచ్చిన కార్యకర్తలకు 'రాజ్యం నీపై కోపిస్తే నీవు దాన్ని ఎదుర్కొలేవనే' ఉదాహరణను ముందుంచాలని కోరుకుంటున్నాడు. రాజ్యం కోపాన్ని తట్టుకోవాలంటే ఉన్నత వర్గీయులై

వుండడం తప్పనిసరని చెప్పడమే కాక, తనెంత త్యాగం చేసాడనే గొప్పతనాన్ని చెప్పి సాధికారతను పొందాలనుకుంటున్నాడు. 'యవ్వనంలో విప్లవం చేయి, వృద్ధాప్యంలో ప్రాణాన్ని కాపాడుకొనే ఏర్పాటు చేసుకోవాలనే' విషయాన్ని చెప్పాలనుకుంటున్నాడు. కోబాడ్ తన సంపన్న నేపథ్యాన్ని, ప్రస్తుతం అందుతున్న ఉన్నత వర్గాల మద్దతు ద్వారా ఏం సాధించాలనుకుంటున్నాడు? కచ్చితంగా ఒక్క దెబ్బతో రెండు పిట్టలను కొట్టాలని చూస్తున్నాడు. ఒకటి 'తాను ఇప్పటికీ అదే వర్గానికి చెందినవాడినని, ఆ వర్గం తనను స్వీకరిస్తున్నద'ని రాజ్యానికి చెప్పడం. రెండోది 'తనను గొప్పవాడిగా ప్రజలు భావించడం తన మనస్తత్వానికి అవసరమైనది'. వీటిని వికృత విలువలు అనవచ్చు. సంపదలను త్యాగం చేసి విప్లవం కోసం జీవితాన్ని అంకితం చేసిన కోబాడ్‌కు జీవితం పట్ల అంత వ్యామోహం ఎందుకు? పాలకవర్గాలు విప్లవోద్యమానికి వ్యతిరేకంగా తన జీవితాన్ని మాధ్యమంగా ఉపయోగించుకుంటున్నాయన్న విషయం ఆయనకు అర్థమవడంలేదా? ఇలా రాయడం ద్వారా ఆయన స్వయంగా తనను తనే ఖండించుకోవడం లేదూ? ఇది దేశవ్యాప్తంగా తమ ప్రాణాలను విప్లవం కోసం అర్పించిన వేలాది అమరవీరులను అవమానించడం కాదా? యుద్ధ మైదానంలో నేటికీ పోరాడుతున్న వేలాది, లక్షలాది కార్యకర్తల, ప్రజావీరుల, సమరశీల ప్రజానీకాన్ని మోసగించినట్టు కాదా? కచ్చితంగా ఇది మోసమే. వ్యక్తి ఎంత గొప్పవాడైనా, ఆయన గతం ఎంత గౌరవప్రదమైనదైనా ప్రస్తుతం అది తప్పుడు మార్గం పడితే భవిష్యత్తు తప్పకుండా పతనం వైపే పయనిస్తుంది. అందువల్ల అతని గతమెంతో ఘనకీర్తి అని కాకుండా వర్తమానపు వాస్తవికతను గతితార్కిక భౌతికవాద ప్రామాణికత, అంటే మార్క్సిజం-లెనినిజం-మావోయిజం గీటురాయిగా పరిశీలిస్తూ కోబాడ్ ఘాండీ నిన్నటి, నేటి స్థితిని నిర్ణయించాలి. గతమెంత ఆదర్శవంతమైనప్పటికీ 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్'లో వర్తమానం ద్వారా గతానికి సంబంధించిన మంచిని అది మట్టిలో కలిపేసింది.

ప్రపంచ చరిత్రలో తమ వైభవాన్ని, సంపదలను త్యాగం చేసి మానవ సమాజం కోసం సర్వస్వం అంకితం చేసిన ఆదర్శనీయమైన వాళ్ల ఉదహరణలు ఎన్నో వున్నాయి. కోబాడ్ తన పుస్తకంలో చర్చించిన వారి ఆదర్శాలను ముందు పెట్టుకున్నా అలా రాసేవాడు కాదు. యేసు క్రీస్తు తను నమ్మిన భావాల కోసం శిలువ పైకి ఎక్కడానికి ఇష్టపడ్డాడు కాని తలవంచలేదు, మహ్మద్ పైగంబర్ లొంగిపోవడానికి బదులు పోరాటాన్ని ఎంచుకున్నాడు. బుద్ధుడు సింహాసనాన్ని త్యజించి తపస్సులో నిమగ్నమైనపుడు దాదాపు మృత్యు సమీపంలోకి వెళ్లినప్పటికి, తన లక్ష్యాన్ని వదిలిపెట్టకుండా ప్రపంచానికి కొత్త తత్వాన్ని అందించాడు. సోక్రటీస్ విషం తాగడానికి సిద్ధపడ్డాడు కాని తన ఆలోచనలను వదలలేదు. ఇలా వ్యవస్థలో మార్పు కోసం మార్క్సిస్టు మహోపాధ్యాయులైన మార్క్స్ నుండి జూలియస్ ఫ్యూజిక్, చారు మజుందార్ వరకు, ఇటీవలి కాలంలో మహారాష్ట్ర జైలులో అమరురాలైన కంచన్ ననావరే వరకు వందలాది ఉదహరణలతో కూడిన త్యాగాల చరిత్ర మన ముందుంది. మరి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేయడానికి



బయలుదేరిన కోబాడ్‌కు జీవితం పట్ల అంత వ్యామోహం ఎందుకు? ఒకటి రాజ్యం అణచివేత, రెండవది మార్పుకు సంబంధించిన ప్రవాహ దిశలో స్థానం, మూడవది వర్గపోరాటంలో ఆయన పాత్ర, పనిశైలి, పని పద్ధతి. కోబాడ్ తన పుస్తకంలో ఏ ఆవ్హాన్ నాట్యమంచ్ పుస్తకం కవర్ పేజీని ముద్రించాడో, గాయకుడు కామ్రేడ్ విలాస్ ఘోగ్రె గురించి పేర్కొన్నాడో ఆయన రచించిన మహారాష్ట్ర విప్లవోద్యమ గీతాన్ని చూద్దాం.

"విప్లవానికే మా జన్మ - ఈ విప్లవమే మా జీవితాశయం
మృత్యువులోనే పాట పాడుతాం - విప్లవమా నీకు లాల్‌సలామ్
కత్తుల దారిలో జీవితమంతను ముందుకు సాగును జైత్రయాత్రలో
అడ్డంకులు మాకెన్ని వచ్చినా ఆయుధాలు మా భుజం పైననే
విప్లవ శత్రువులార వినండి విప్లవానికే మా త్యాగం
మృత్యువులోనే పాట పాడుతాం విప్లవమా నీకు లాల్‌సలామ్
ఫిరంగి గుండ్లు పేలుతుండగా - శత్రు మూకలను సవాలు చేద్దాం
విప్లవమే మా ఆశయమంటూ - సాగును ముందుకు ఎర్రని సైన్యం
విరోధులంతా భయపడిపోగా నిర్భయంగా మా పనులు సాగును
మృత్యువులోనే పాట పాడుతాం విప్లవమా నీకు లాల్‌సలామ్
ఆయుధాలు ఖణ ఖణ ఖణ మోగగా - ప్రజా సైన్యమే కదులుతుండగా
ఆకాశం ఎర్రెర్రగ మారగ - ప్రజా పంథాలో ముందుకు పోదాం
రేపటి సూర్యుడు పొడుచును లెండి దోపిడి గుండెలు అదిరేనూ
మృత్యువులోనే పాట పాడుతాం విప్లవమా నీకు లాల్‌సలామ్"

ఆవ్హాన్ కవర్‌పేజీని ముద్రించిన కోబాడ్ దాని లోపలున్న పాటను వదిలిపెట్టాడు.

విప్లవంలో మార్పుకు సంబంధించిన వెల్లువ లేదు కాని దాని అవసరం లేకుండా పోయిందా? ప్రవాహంతో పాటు ఈదడం తేలికే. ప్రవాహానికి ఎదురుగా ఈదడమే అసలైన సాహసం. విప్లవంలోకి దూకేటప్పుడు వున్న ఆశలు జీవితంలో సఫలం కాకపోవడాన్ని చూసి చాలా మంది వెనకడుగు వేస్తారు. త్వరిత విజయం, రష్యా, చైనాలతో పోల్చినప్పుడు భారత విప్లవం గురించి ఆలోచించి నిరాశలో కూరుకుపోయిన 'మేధావి' దీన్ని పరిష్కరించడానికి ప్రత్యేక సైద్ధాంతిక కృషి ఏం చేశాడన్నది తనకు తాను ప్రశ్నించుకోవాలి. పార్టీ అత్యున్నత పదవిలో దీర్ఘకాలం పాటు వుంటూ విప్లవ అడ్డంకులను తొలగించేందుకు సైద్ధాంతిక రచనలు ఏం చేశాడు? ప్రవాహాన్ని బట్టి నడిచేవాడు ఇన్ని రోజులు ఎందుకు ఎదురుచూసినట్టు? ఆయన

కనిపించలేదా? వీటిలో ఏ ఒక్కదానిపై కూడ పది సంవత్సరాల సుదీర్ఘ జైలు జీవితంలో కోబాడ్ ఒక్క మాట కూడ మాట్లాడలేదు. ప్రజల కోసం పోరాడే ఆయన పట్టుదల ఏమైంది? లక్షల, కోట్ల సంపదను, మంచి కెరీర్‌ను విడిచిపెట్టి, విప్లవం కోసం బయలుదేరిన ఆ కోబాడ్‌కు ఇన్నేళ్ల తరువాత జీవితం పట్ల ఇంత వ్యామోహం ఎందుకు కలిగింది? చివరకు జైల్లో భౌతిక సౌకర్యాలు పొందడం కోసం పోరాటకారుల మౌలిక విలువలను కూడ మట్టిలో కలిపేసాడు. పెద్ద మాఫియా డాన్ల నుండే కాకుండా మావోయిస్టు పార్టీకి, ప్రజలకు శతృవులుగా మారిన టీపీసీ (తృతీయ ప్రస్తుతి కమిటీ, జార్ఖండ్‌కు చెందిన ఒక విప్లవ ప్రతీఘాతుక ముఠా) లాంటి పోలీసు ఏజెంట్‌ల నుండి కూడ సౌకర్యాలను పొందాడు. అంతేకాదు వాళ్లకు లీగల్ మద్దతునందించాడు. పుస్తకాల్లో వారిని ఆకాశానికెత్తుతున్నాడు. అంతేకాదు వాళ్లను మంచి విలువలు కలిగిన వారిగా ముందుకు తెస్తున్నాడు. కోబాడ్‌గారు! మీ విలువల ప్రాజెక్ట్‌లో ఉన్న మంచి విలువలు ఇవేనా?

ఈ సందర్భంలో మావో చెప్పిన విషయాలను పరిశీలిద్దాం. "...కమ్యూనిస్టు అయినవాడు విశాల మనస్కుడై ఉండాలి. చురుకుగాను, దృఢవిశ్వాసం కలిగినవాడై ఉండాలి. విప్లవ ప్రయోజనాలను తన ప్రాణంగా ఎంచుకోవాలి. విప్లవ ప్రయోజనాలకు తన స్వంత ప్రయోజనాలను లోబరచుకుని వ్యవహరించాలి. ఎల్లప్పుడూ ప్రతి చోటా అసలు సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలి. తప్పుడు భావాలకు, చర్యలకూ వ్యతిరేకంగా నిర్విరామమైన పోరాటాన్ని సాగించాలి. ఆ విధంగా పార్టీ సమిష్టి జీవితాన్ని దృఢపరచటానికి, పార్టీకి ప్రజలకు మధ్య సంబంధాలను గట్టిపరచడానికి కృషి చేయాలి. వ్యక్తి కన్నా పార్టీని గురించి, ప్రజలను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలి. తన సొంతం కన్నా ఇతరులను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఆ విధంగా మాత్రమే అతను కమ్యూనిస్టుగా పరిగణింపబడతాడు.." (మావో, 'ఉదారవాదాన్ని ఖండించండి' 1937 సెప్టెంబర్ 7, సంకలిత రచనలు 2వ భాగం పేజీ 28).

కామ్రేడ్ కోబాడ్ పది సంవత్సరాల ఒక నెల రోజులు దేశంలోని విభిన్న జైళ్లలో గడిపాడు. ఈ వయసులో జైలు చిత్ర హింసలు భరించరానివిగా వుంటాయి. తన ఆరోగ్యం గురించి మేం ఎంతో చింతించాం. జైల్లో ఆయనను సురక్షితంగా వుంచేందుకు, అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు పార్టీ సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేసింది. ఆయనను వీలైనంత త్వరగా బయటకు తేవడానికి ప్రయత్నించింది. ఇప్పుడు బయటకు వచ్చి రాసిన పుస్తకంలో జైలు జీవితానికి సంబంధించిన అధ్యాయంలో పార్టీ ప్రతిష్టను దిగజార్చడానికి చేసిన ప్రయత్నంతో ఎవరైనా ఆయనను ద్వేషించకుండా వుండలేరు. తను అరెస్టు అయినప్పుడు సంచలనాత్మకంగా ప్రచారం చేసిన మీడియా ఆయన విడుదలపై మౌనం వహించిందంటున్నాడు. ఇది ఆశ్చర్యకర విషయమేమి కాదు. రాజ్యం ఆయనను సామాజిక కార్యకర్త అని జైలుకు పంపలేదు. కాగా ఆయన ఆలోచనలు ఆ ఆలోచనల ఆధారంగా ఆయన నాయకత్వం



సిసి మెజారిటీ గ్రూపు చేసే రాజకీయ నిర్మాణపరమైన నిర్ణయాలనే పార్టీ అమలు జరిపి తీరాలని పట్టుబట్టింది. ఆంధ్ర దండకారణ్యాలలో ప్రభుత్వ అప్రకటిత యుద్ధాన్ని ఓడించడానికి నేటి ఎత్తుగడల పంథా పనికి రాదని, ఈ ముఠా అతి మొరటుగా తన విచ్ఛిన్నకర లిక్విడేషనిస్టు పంథాను రుద్దడానికి తీవ్రంగా ప్రయత్నించింది.

"రెండు పంథాల మధ్య పోరాటం ముసుగులో బూటకపు మెజారిటీకి మైనారిటీ కట్టుబడి ఉండాలనే పేరుతో పార్టీ నాయకత్వాన్ని చేజిక్కించుకుని పార్టీ విప్లవకర మౌలిక పంథాను నాశనం చేయడానికి మెజారిటీ గ్రూపు పన్నిన అవకాశవాద కుట్రలను మైనారిటీ గ్రూపు ఫిబ్రవరి 1985 సమావేశంలోనే తిప్పికొట్టింది. ఈ సమస్యను రాష్ట్ర కమిటీల వద్దకు తీసుకువెళ్లి తేల్చుకునే వరకు సిసిలో ఏకాభిప్రాయాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవాలని మైనారిటీ చేసిన ప్రతిపాదనను మెజారిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూనే చివరికి అంగీకరించింది.

"1985 మే నుండి ఆగస్టు మధ్యలో ఆంధ్ర రాష్ట్ర ప్లీనం, కర్ణాటక ప్రత్యేక సమావేశం మైనారిటీని ఏకగ్రీవంగా బలపరచి, మెజారిటీని అవకాశవాద కెరీరిస్టు లిక్విడేషనిస్టు కుట్రదారుల ముఠా అని తీర్మానించాయి. పార్టీ కాంగ్రెస్ జరిగే వరకు సిసి ఏకగ్రీవంగా చేసే నిర్ణయాలను అమలు జరపాలనీ సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ విభేదాలపై డాక్యుమెంట్ రాసి, పార్టీలో డిబేట్ చేసి కాంగ్రెస్ జరపాలని తీర్మానించాయి. ఇప్పటికే ప్రారంభమైన చోట పార్టీ కాన్ఫరెన్స్‌లు ఆపకుండా పూర్తి చేసి, ఆ తర్వాత ఆయా స్థాయిల్లో డిబేట్స్ డాక్యుమెంట్లను ప్లీనాలలో చర్చించాలని తీర్మానించాయి. సిసి ఏర్పాటుకు ప్రాతిపదిక అయిన పంథాను తిరస్కరించడంతో ఎస్ఎంను ఏపి ప్లీనం, సిసి నుండి వెనక్కి తీసుకుని ఏపిపిసి కార్యదర్శిని సీసీలోకి పంపుతూ తీర్మానించింది. ఈ కాలంలోనే తమిళనాడు, మహారాష్ట్ర, గోవా ప్రత్యేక సమావేశాలు జరిగి మెజారిటీని బలపరిచాయి. ఏపి ప్లీనం, మిగతా రాష్ట్రాల ప్రత్యేక సమావేశాలు యావత్ పార్టీకి బహిరంగ లేఖలు రాశాయి. సిసి మెజారిటీ మైనారిటీల మధ్య జరిగిన వాద వివాదాలకు సంబంధించిన తీర్మానాలు, లేఖలు, డాక్యుమెంట్లు అన్నింటిని ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రల్లో కింది వరకు తీసుకెళ్లినా వివిఎస్., మాణిక్యంలు తమిళనాడులో చాలా మంది కామ్రేడ్స్‌కు అందించనేలేదు.

"ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, దండకారణ్యం, కర్ణాటకలలో జరిగిన వివిధ ప్లీనాలు, కాన్ఫరెన్స్‌లు మూడు ప్రపంచాల సిద్ధాంతంపై, ఎన్‌టీఆర్ బర్తరఫ్‌పై సీసీ మెజారిటీ డాక్యుమెంట్లు మార్క్సిజం-లెనినిజం-మావోయిజంకు వ్యతిరేకమైనవని, ఐక్యసంఘటన గురించి వీరి అవగాహన తలుపులు మూసుకునే పద్ధతుల్లో సెక్టేరియనిజంతో కూడుకుని ఉన్నదని తిరస్కరించాయి. వారి వ్యూహం-ఎత్తుగడల డాక్యుమెంట్ చిలుక పలుకుల్లాగా మహోపాధ్యాయుల కొటేషన్స్ ఉటంకించడం తప్ప అది మన ఎత్తుగడల పంథాకు ప్రత్యామ్నాయం కాదని, 1980 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కార్యాచరణపై ఈ డాక్యుమెంట్స్ ద్వారా ముందుకు తెచ్చిన విమర్శ మెజారిటీ అవకాశవాదంతో దురుద్దేశపూర్వకంగా చేసిందే

తప్పు, అందులో నిజం లేదని విమర్శించి తిరస్కరించాయి. తమిళనాడులో 1987 మార్చి వరకు రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించి ముందుకు వచ్చిన రెండవ, మూడవ ర్యాంకు క్యాడర్లు అత్యంత చొరవగా రాష్ట్ర మహాసభ జరిపి మెజారిటీ అవకాశవాదాన్ని వారి డాక్యుమెంట్లను తిరస్కరించి, పీపుల్స్‌వార్ పార్టీ విప్లవకర పంథాను నిలబెట్టారు. ఆంధ్ర, దండకారణ్య, కర్ణాటక, తతమిళనాడుల్లో 1987లో జరిగిన రాష్ట్ర కాన్ఫరెన్స్‌లు, కేంద్రకమిటీలోని మెజారిటీ ముఠాని తిరస్కరించాయి.

"పార్టీలో సంక్షోభం సృష్టించింది అవకాశవాదులు, పదవీ వ్యామోహపరులు, విచ్ఛిన్నకులు అయిన మెజారిటీ ముఠా అనేది నిర్వివాదాంశమే. అయినా, మెజారిటీ వల్లించిన విప్లవ పదజాలం వర్గ పోరాటాలకు నాయకత్వం వహించిన అనుభవం అంతగా లేని తమిళనాడు, మహారాష్ట్ర పార్టీ శ్రేణులను తాత్కాలికంగా గందరగోళపరచింది. వీరు మైనారిటీని వ్యతిరేకించడానికి ఆ విప్లవ పదజాలం తోడ్పడింది. అలాగే సంక్షోభాన్ని పరిష్కరించటానికి మైనారిటీ అనుసరించిన సెక్టేరియన్ పద్ధతి వీరిని మెజారిటీ వల నుంచి బయటకు రావడానికి అడ్డంకిగా నిలిచింది. మొదటి నుంచి తమ నాయకత్వంలో ఉండే సంబంధాలతోనే కాకుండా, పైన వచ్చిన చీలికల వల్ల తమ రాష్ట్రాల్లో ఉన్న కొద్ది నిర్మాణం చీలిపోరాదనే భావనలు కూడా వారికి ఎన్ని విమర్శలున్నా తమ నాయకత్వం వెనక కొంతకాలం నిలబడేలా చేశాయి".

పై విధంగా, 1995లో జరిగిన ప్రత్యేక మహాసభ చేసిన సమీక్ష ద్వారా సీసీలో మెజారిటీ గ్రూపు పాత్రను, ఆ గ్రూపులో భాగమైన కోబాడ్ పాత్రను అర్థం చేసుకోవచ్చును.

1989-90 సమయంలో మహారాష్ట్ర రాష్ట్రకమిటీలో పార్టీ విభజన మీద, మెజారిటీ గ్రూపు పాత్ర మీద చర్చ ప్రారంభమైంది. అదే విధంగా మెజారిటీ వారు రూపొందించిన ఎత్తుగడల మీద కూడ చర్చ జరిగింది. మహారాష్ట్ర నుంచి సీసీ సభ్యుడిగా ఉన్న కోబాడ్ కేంద్ర కమిటీలో మెజారిటీ గ్రూపులో ఉండి, రాష్ట్రంలో ఆ పద్ధతులు అమలు చేసినందుకు రాష్ట్రకమిటీలో మెజారిటీ సభ్యులు విమర్శించారు. కేంద్ర కమిటీ నుండి కోబాడ్‌ను వెనక్కు పిలిచారు. మెజారిటీ గ్రూపు నుండి సంబంధాలను తెంచుకొని, మహారాష్ట్ర కమిటీ కొంతకాలం స్వతంత్రంగా పని చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 1989 వరకు ప్రభుత్వ నిర్బంధాన్ని తిప్పి కొట్టి విప్లవోద్యమం పైచేయి సాధించింది. వ్యవసాయ విప్లవం అభివృద్ధి అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా విప్లవోద్యమం మరింతగా బలపడింది. ఇంకొక వైపున మెజారిటీ గ్రూపు నాయకత్వంలో ఉన్న రాష్ట్రాలలో పోరాటాలు ముందుకు సాగలేదు. 1990 ఆగస్టులో భాకపా (మాలె) [పీపుల్స్‌వార్] కేంద్ర ప్లీనం జరుపుకొని సీఓసీని ఏర్పర్చుకున్నది. 1993లో మహారాష్ట్ర కామ్రేడ్లు తిరిగి మాతృసంస్థ అయిన పీపుల్స్‌వార్‌లో కలిసారు.

మహారాష్ట్ర రాష్ట్రకమిటీ కోబాడ్‌ను కేంద్ర కమిటీ నుండి తొలగించిన తరువాత నాగపూర్‌కు పరిమితమయ్యాడు. ఇదే పట్టణంలో కామ్రేడ్ అనురాధ కార్మికులు, యువకులు, విద్యార్థులు,



గీతంలాగ ఇట్టే వెల్లడయిపోతుంది".

విప్లవకారులు రాజకీయ ఖైదీల దర్జా కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. భారత విప్లవ వయోవృద్ధ నాయకుడు కామ్రేడ్ బరున్‌దా చరిత్ర ఇందుకు తాజా ఉదహరణ. ఆయనను అమానవీయ పరిస్థితుల్లో ఉంచి, చివరకు చావుకు దగ్గర పడ్డాకనే షరతులతో కూడిన బెయిలు ఇచ్చారు. రాజకీయ ఖైదీల దర్జా కోసం ఎందరో ప్రాణాలను బలిచ్చారు. కోబాడ్‌లాగా వ్యక్తిగత స్వార్థం కోసం ఆలోచించకుండా రాజకీయ ఖైదీల ప్రయోజనాల కోసం పని చేస్తున్నారు. కోబాడ్‌కు అడగకుండానే రాజకీయ ఖైదీ దర్జా దొరికింది. ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్‌లోని జైలు వివరణ ప్రకారం కేవలం ఆయనకే కుర్చీ, టేబుల్, రేడియో ఇచ్చారు. ఫోన్ చేసుకునే అవకాశం ఇచ్చారు. సేవకుడిని ఇచ్చారు. ఎప్పుడూ సంకెళ్లు వేయలేదు. శారీరకంగా హింసించలేదు. జైలులో 'కుల, వర్గ అత్యాచారాలకు మంచి ఉదాహరణ'గా వున్న ఈ విషయాన్ని కోబాడ్ గుర్తించ నిరాకరిస్తున్నాడు. ఏ ప్రాంతంలో వున్నా అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతుండడం ప్రతి కమ్యూనిస్టు కర్తవ్యం. అతడు తన గురించి పట్టించుకోడు, అతని జీవితం ఇతరుల కష్టాలను దూరం చేయడం కోసం అంకితమవుతుంది. కోబాడ్ జైలులో మాఫియాకు ఇచ్చే ప్రత్యేక సౌకర్యాలను వ్యతిరేకించలేదు. పైగా వాటిని అనుభవించాడు. ఈ మాఫియాలకు ఇచ్చే ప్రత్యేక సౌకర్యాల కారణంగా సాధారణ ఖైదీలకు జరిగే అన్యాయం గురించి జైలు అధికారులకు గాని, కోర్టుకు గాని గత 10 సంవత్సరాలలో ఏనాడు ఒక్క పత్రం కూడ రాయలేదు. అందరికీ సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్‌తో తమకిచ్చిన ప్రత్యేక సౌకర్యాలను కూడా త్యజించి, జైళ్లలో ఆందోళన చేసిన మావోయిస్టు నాయకుల, కార్యకర్తల రికార్డ్స్ భారతదేశం జైళ్లలో అనేకం ఉన్నాయి.

కశ్మీర్ స్వాతంత్రం కోసం అంకితమైన అఫ్జల్‌గురుతో కలిసి చాయ్ తాగినప్పటికి ఆయనతో రూమి, ఇస్లాం గురించి నేర్చుకుని కూడ ఆయన ఉరిశిక్షను ఎందుకు వ్యతిరేకించలేదు? ఆయన ఉరితీతను రద్దు చేయాలంటూ జైల్లో ఖైదీలను ఎందుకు సమీకరించలేదు? కనీసం తనైనా నిరాహారదీక్షా ఎందుకు చేయలేదు? ఈ మాత్రం చేయగలిగేదే కదా! కోబాడ్ స్వేచ్ఛా, మానవీయ విలువలు ఏమైపోయాయి? కోబాడ్ ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ? ఆయన కమ్యూనిస్టు క్రియాశీలత ఎక్కడకు పోయింది? సరే! అన్నింటిని వదిలిపెట్టండి, ఆయనకు రెగ్యులర్‌గా సమాచారం అందుతుండింది కదా! మరి రైతుల ఉద్యమం ఎందుకు కనిపించలేదు? తుత్తికోరిన్ కనిపించలేదా? హీరోహోండా కార్మికుల ఉద్యమం కనిపించలేదా? విస్థాపన వ్యతిరేక పోరాటాలు కనిపించలేదా, పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ, ఈ-వే బిల్ కనిపించలేదా? ఆధార్ కోసం పెట్టిన ఇబ్బందులు కనిపించలేదా? వ్యక్తిగత రహస్యాలను కాపాడుకునే అధికారాన్ని గుంజుకోవడం కనిపించలేదా? తోటి రాజకీయ ఖైదీలను చిత్రహింసలు పెట్టడం కనిపించలేదా? మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల దేశంలో చాలాసార్లు ప్రకటితమైన ఆగ్రహావేశాలు

విప్లవ ఆలోచనలని, విప్లవ సిద్ధాంతాన్ని సమాధి చేసే విఫల ప్రయత్నం చేస్తున్నారు.

**జైల్లో కమ్యూనిస్టుల సాంప్రదాయం-కోబాడ్**

షహీద్ ఏ ఆజమ్ భగత్‌సింగ్ "జైలు మా విశ్వవిద్యాలయం"అన్నాడు. ఆయన అంతరార్థం జైలుకు వెళ్లే కార్యకర్తలకు రాజ్యం, ప్రజాస్వామ్యం, రాజకీయాలు సన్నిహితంగా అవగతమవుతాయి. వారు సమర్థులైన విప్లవకారులుగా తయారై బయటకు వస్తారు. జైల్లో కూడ పోరాడినపుడు కచ్చితంగా ఈ మార్పు జరుగుతుంది. అయితే ఈ విశ్వవిద్యాలయంలో అనేక విభాగాలున్నాయి. పోరాటం చేయని వాళ్లు తమంతట తామే ఇతర విభాగంలోకి వెళ్లిపోతారు. బయటకు వచ్చేటప్పటికి చేతిలో విప్లవ డిగ్రీకి బదులు ఆధ్యాత్మిక ఆచార్యులుగా మారవచ్చు. జైలు పోరాటంలో ఎవరి పక్షం వహిస్తారనే దానిపై ఆధారపడి వారి మేధో వికాసం జరుగుతుంది. అయితే జైలుకు వెళ్లడానికి ముందే వారి బుర్రలో కమ్యూనిజం, వర్గపోరాటం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం, పార్టీ నిర్వాహణపై అనుమానాలు, అపోహలు, ప్రశ్నలు లేవనెత్తబడి వుంటే ఈ విశ్వవిద్యాలయం వారిని సులువుగా ఆధ్యాత్మిక విభాగ విద్యార్థిగా మార్చివేస్తుంది.

పోలీసుల చేతిలో పడ్డ తర్వాత విప్లవకారులెవరైనా బతికి జైలుకు వెళ్లితే అప్పుడు కూడ వారికి రాజకీయ ఖైదీ దర్జా కాదు కదా సాధారణ ఖైదీలకు ఇచ్చే సౌకర్యాలు కూడ ఇవ్వరు. పోలీసు కష్టడిలో చిత్రహింసలు, చావు, జైలు చిత్రహింసలతో, వాటికి వ్యతిరేకంగా చేసిన పోరాటాలతో విప్లవకారుల జైలు డైరీలు నిండిపోయి వున్నాయి.

చెక్ కమ్యూనిస్టు దేశభక్తుడైన జూలియస్ ఫ్యూజిక్ మాటల్లో – "ఈ గదిలో ఉన్నప్పుడు ఈ నరజంతువు తత్వాన్ని పరిపూర్ణంగా అవగాహన చేసుకోవడానికి వీలుంటుంది. ఎట్టఎదుట మృత్యువు భయంకర తాండవం చేస్తున్నపుడు మా స్వభావాలన్నీ అతి నగ్నంగా, అతి స్పష్టంగా బయటపడుతున్నాయి. ముంజేతికి అరుణ కంకణం కట్టుకున్న కమ్యూనిస్టులైనా సరే, విచారణలో పోలీసులకు తోడ్పడే నాజీ ఏజెంట్లయినా సరే జరిగేది అంతే. అక్కడ ఆలోచించేది నీ మాటలకు ఎంత విలువ ఉన్నదనేది కాదు. నీలో ఉన్న సరుకెంత, నీ తత్వమేమిటి? అని. ఈ పాటికి, నీలో ఉన్న ఒకే ఒక్క ప్రధాన లక్షణం మిగిలి ఉంటుంది. ఇంతకు ముందు నీ వ్యక్తిత్వాన్ని నిర్మించిన, బలహీన పర్చిన లేక అందంగా రూపొందించిన స్వభావాలన్నీ మృత్యువును ఎదుర్కొనే ముందు వీచే పెను తుఫానులో కొట్టుకు పోతాయి. ఇక మిగిలేవి ఒక నామవాచకం, ఒక క్రియా. నిజాయితీపరులు ప్రతిఘటిస్తారు; ద్రోహులు బయటపడతారు; వీరులు పోరాడుతారు; బలహీనులు దిగజారిపోతారు; మనలో ప్రతీ ఒక్కరిలోను దృఢత్వం, అశక్తత, ధైర్యం, భయం, పట్టుదల, చాంచల్యం, నైర్మల్యం, నైత్యం-ఇవన్నీ గూడుకట్టుకొని ఉన్నాయి. ఇక్కడ మాత్రం ఏదో ఒక గుణమే మిగులుతుంది. ఔను, కాదు, ఏదో ఒకటి. ఈ రెండింటికి మధ్య నాటకం ఆడాలని ఎవరైనా ప్రయత్నిస్తే నెమలి ఈకలు కట్టుకున్న కాకిలాగ, శ్మశానంలో పాడిన మంగళ



దళితులలో పనిచేస్తూ అవ్హాన్ నాట్యమంచ్‌కు కూడ దిశ నిర్దేశం ఇచ్చింది. ఈ విధంగా ఆమె విదర్భ ఉద్యమం నుంచి అనుభవాన్ని, ప్రేరణని పొంది ఒక ఆందోళనకారిణిగా ముందుకు వచ్చింది. కోబాడ్ ప్రధానంగా అనురాధ మీద ఆధారపడుతూ సలహాదారునిలా పని చేసాడు.

1993లో మహారాష్ట్ర పార్టీలో విలీనం కావడం, 1995లో ప్రత్యేక మహాసభ జరిగిన తరువాత కేంద్ర కమిటీ కోబాడ్‌కు రాష్ట్రకమిటీ సభ్యుడుగా వాన్‌గార్డ్ పత్రిక నిర్వహణ బాధ్యతను అప్పగించింది. దీనికి తోడు విదేశాల్లో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు ఆయనను పార్టీ ప్రతినిధిగా పంపించింది. 2000 వరకు ఆయన ప్రధానంగా కేంద్ర పత్రిక నడిపే పని చేసాడు.

2001లో సీపీఐ (మాలె) [పీపుల్స్‌వార్] 9వ కాంగ్రెస్‌లో కోబాడ్‌ను కేంద్ర కమిటీలోకి ఎన్నుకున్నది. ఆ తరువాత ఆయన కేంద్ర కమిటీ పత్రిక పీపుల్స్‌మార్చ్, అంతర్జాతీయ వ్యవహారాలను చూసాడు. ఫీల్డ్ అధ్యయనం కోసం అప్పుడప్పుడు వివిధ ప్రాంతాలకు వెళ్లేవాడు. 2000 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమంపై గతంలో ఎన్నడూ లేనంత తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేసాయి. దీని వలన ఉద్యమంలో ఎగుడుదిగుడులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ఉద్యమంలో భయంకరమైన నిర్బంధం, ఎత్తుగడలలో కొన్ని పొరపాట్ల వలన 2002 నాటికి నష్టపోయింది. తరువాత 2007 జనవరిలో సీపీఐ (మావోయిస్టు) ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌లో ఉత్తర తెలంగాణ, ఆంధ్ర, ఏఓబీ ఉద్యమాలను సమీక్షించి తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురయ్యాయని నిర్ధారించింది. ఇదే కాంగ్రెసులో కోబాడ్ ఈ రాష్ట్రాలకు గైడెన్స్ ఇస్తున్న సీసీ కామ్రేడ్స్, రాష్ట్ర కమిటీలు, మితవాద అవకాశవాదాలకు గురైనందువలననే తాత్కాలిక సెట్‌బ్యాక్ పరిస్థితి వచ్చిందని కోబాడ్ స్వీయమానసిక ధోరణితో విమర్శ పెట్టాడు. ఈ వాదనను కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆనాటి రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మునుపటి భాకపా (మాలె) [పీపుల్స్‌వార్] సీసీ గైడెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ 2002-04లలో అప్పటి ప్రభుత్వాలతో చర్చలు జరపాలని నిర్ణయించింది. ఈ విషయంపై పీపుల్స్‌వార్ నాయకత్వం అవకాశవాదంతో వ్యవహరించిందని కోబాడ్ విమర్శించాడు. ఈ విషయాన్ని పీపుల్స్‌వార్ నాయకత్వం ఖండించింది. ఫ్రాక్చర్డ్ ఫ్రీడం పుస్తకంలో ఈ విషయాన్ని సూటిగా రాయకుండా మరొక రకంగా రాసాడు. చర్చలలో నాయకత్వం బహిరంగం అవుతుంది, కాబట్టి చర్చలు అయిపోయిన తరువాత నాయకత్వాన్ని నిర్మూలించే ప్రయత్నం చేస్తారని తాను హెచ్చరించినట్లుగా తన పుస్తకంలో రాసుకున్నాడు. ఉద్యమ ప్రయోజనాల కోసం ఆనాటి పరిస్థితుల్లో పార్టీ కొన్ని ఎత్తుగడలను అవలంబించింది వాటిని అమలు జరిపే క్రమంలో వచ్చే ప్రమాదాలను కూడ నివారించుకొనేందుకు కొన్ని పథకాలను రూపొందించింది. రాబోయే ప్రమాదాలను మాత్రమే చూసి, రూపొందించుకున్న ఎత్తుగడలను అమలు జరపకుండా వెనక్కు తీసుకోవడం చేయకూడదు. ఆనాటి పరిస్థితులను, పార్టీ శక్తినీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రభుత్వంతో చర్చలు జరపవలసింది కాదని ఐక్యతా కాంగ్రెస్-తొమ్మిదో

కాంగ్రెస్ అభిప్రాయపడింది. "భవిష్యత్‌లో జరగబోయే దాడులను ఎదుర్కోవడానికి తయారీలు చేసుకోవడం, యుద్ధాన్ని ముందుకు తీసుకుపోవడం దాని ద్వారా మన శక్తులను బలోపేతం చేసుకోవడానికి శత్రువు నుండి దొరికే వెసులుబాటును ఉపయోగించుకోవాల"ని కాంగ్రెస్ అభిప్రాయపడింది. కోబాడ్ చెబుతున్నట్టుగా కాంగ్రెస్ దానిని అవకాశవాదం అని అనలేదు. కాంగ్రెస్ అభిప్రాయానికి, కోబాడ్ అభిప్రాయానికి పొంతనే లేదు. ఇది కూడ కోబాడ్ స్వీయమానసిక ధోరణిలో భాగమే.

2004లో ఐక్య సీపీఐ (మావోయిస్టు) పార్టీ ఏర్పడిన తరువాత 'దేశ భద్రతకు పార్టీ అత్యంత ప్రమాదకరమ'ని మన్‌మోహన్ సింగ్ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం ప్రకటించి, పార్టీ మీద తీవ్రమైన అణిచివేతను అమలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 100 మంది నాయకత్వ కామ్రేడ్స్‌ని లక్ష్యంగా చేసుకొని 2005 నుండి అరెస్టులు, ఎదురు కాల్పులు, బూటకపు ఎదురు కాల్పులను కొనసాగించారు. నాయకత్వాన్ని పోలీసులు వెంబడించడం, అరెస్టులు చేయడం సర్వసాధారణం అయింది.

నష్టాల నుండి బయటపడేందుకు తీసుకోవాల్సిన టెక్నికల్ జాగ్రత్తలను వివరిస్తూ కేంద్రకమిటీ 2007 నవంబర్‌లో ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. కాని 2008 వరకు అరెస్టులు పెరుగుతూనే వచ్చాయి. 2009లో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్‌హంట్ ద్వారా ఉద్యమాన్ని చుట్టుముట్టి, నిర్మూలించే పథకాన్ని తెచ్చింది. గ్రీన్‌హంట్‌ను ఎదుర్కొనేందుకు, అరెస్టుల నుండి నాయకత్వాన్ని రక్షించుకొనేందుకు 2009 ఆగస్టులో పొలిట్‌బ్యూరో ఒక తీర్మానాన్ని చేసింది. ఆ తీర్మానంలోని స్ఫూర్తిని, జాగ్రత్తలను తీసుకోకుండా కోబాడ్ తన పని పద్ధతులలోని లోపాలను సవరించుకోకపోవడంతో 2009 అక్టోబర్‌లో ఢిల్లీలో అరెస్టు అయ్యాడు.

ఆయన అరెస్టుకు ముందు 2007లో ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌లో కేంద్ర కమిటీలోకి పొలిట్ బ్యూరోలోకి తీసుకోబడ్డాడు. అప్పటి నుండి సుకోమో, సీపీబీ, అంతర్జాతీయ సంబంధాలు, కేంద్ర పత్రిక 'పీపుల్స్‌మార్చ్' నిర్వహణ బాధ్యతలలో ఉండేవాడు. ఈయన అరెస్టు వలన ఈ పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయన అరెస్టు అయిన తరువాత ఇంటరాగేషన్‌లో పార్టీ పనికి సంబంధించి కొన్ని రహస్య విషయాలను చెప్పానని, ఇది తన బలహీనతనీ పైపై మాటగా జైలు నుంచి పార్టీకి లేఖ రాసాడు. కాని విప్లవోద్యమంలో జరిగే నష్టాలకు తన బాధ్యతలను గుర్తించి లోతుగా స్వీయ విమర్శ చేసుకోవడానికి బదులుగా పూర్తి అవకాశవాద పద్ధతిలో పత్రికా విలేకరులకు తాను పార్టీ సభ్యుడిని కాని, పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడిని కానీ కాదని చెప్పాడు. ఈ విషయాలను తను రాసిన పుస్తకంలో కూడా చెప్పుకున్నాడు.

అమరురాలు కామ్రేడ్ అనురాధ ప్రకాశవంతమైన వ్యక్తిత్వాన్ని ఊతకర్రగా ఉపయోగించుకుని పతనమైపోయిన తన ఆలోచనలను ముందుకు తీసుకురావాలని కోబాడ్ ప్రయత్నిస్తున్నాడు.



బాబాలైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ వంటి వారు ఆధ్యాత్మిక భావాలను విప్లవకారుల బుర్రలలో నింపి భ్రష్టు పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందువలన జైళ్లను కూడ వర్గపోరాట కేంద్రాలుగా మలిచే ప్రక్రియలో పాల్గొనడం, తమలో తలెత్తే అన్యవర్గ ధోరణులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేయడం ద్వారానే ఎవరైనా విప్లవకారులుగా మనగలుగుతారు. కోబాడ్ జైలు జీవితం ఇందుకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నది. విప్లవ పద్ధతులు అనుసరించని జైలు జీవితం కోబాడ్‌ను విప్లవకర మార్గం నుంచి విప్లవ వ్యతిరేక మార్గంలోకి మరల్చింది.

'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం' పేరు కూడ అర్ధ సత్యమే. పెట్టుబడిదారీ వ్యవస్థలో కేవలం పెట్టుబడిదారులకే స్వేచ్ఛ వుంటుంది. విశాల ప్రజారాశులకు అసలు స్వేచ్ఛే లేనప్పుడు ఇక అది భగ్నమయ్యే ప్రశ్న ఎక్కడ ఉదయిస్తుంది. అవును, కోబాడ్ వర్గానికి స్వేచ్ఛ వుంది. ఆ అర్థంలో ఆ స్వేచ్ఛ భగ్నమవుతుంది. కాని అన్నింటికంటే ప్రమాదకరమైనది కలలు కనలేకపోవడం. అంతేకాకుండా 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం" ప్రజల ఆశలు, ఆకాంక్షలు, నమ్మకాలపై నీళ్లు చల్లుతుంది. ఇది చాలా ప్రమాదకరమైనది. 'ఆవ్హాన్' పాటను గుర్తుతెచ్చుకొని వుంటే –

"వేలాది అమరుల నెత్తుటితో తడిసిన ఎర్రజెండాను మేం ఎత్తిపట్టాం!
చావు భయాన్ని ఎదిరించి తుఫాన్లకు ఎదురొడ్డి
వివక్షను విడిచి సాగుదాం మునుముందుకు కామ్రేడ్!
కార్మికులం మేం, పీడితులం, ప్రపంచాన్ని గెలుస్తాం మేం ఒక రోజు
సమతను, ఐక్యతను సాధిస్తాం ఒక రోజు, బానిస సంకెళ్లను తెంచుతాం
సమాజ సంకెళ్లను తెంచుతాం, అందుకే ఎత్తినం విముక్తి జెండా కామ్రేడ్"

కోబాడ్! మీరు జైల్లో మాఫియా నుండి సౌకర్యాలు పొందారు, 'క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ పీపుల్స్ ఎమాన్సిపేషన్' లాంటి వర్గ సంకర వ్యాసాలను రాసావు. బయట పార్టీ మాఫియాలను, అన్ని రకాల దోపిడీదారులను ఎదుర్కొంది. 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' అణచివేత క్యాంపెయిన్ ద్వారా పార్టీని సమూలంగా నిర్మూలించాలన్న శత్రు లక్ష్యాన్ని నెరవేరకుండా చేసింది. మీరు బయటకు వచ్చి ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ రాసి, ప్రజలను యుద్ధానికి దూరం చేసే ఆలోచనలను ప్రకటిస్తున్నారు, పార్టీ దోపిడీ వర్గాల విప్లవ ప్రతీఘాతుక క్రూర అణచివేత విధానం 'సమాధాన్-ప్రహర్' దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్నది. మీరు గత 40 సంవత్సరాల విప్లవాచరణ నుండి సారాంశాన్ని తీసి దానికి విరుద్ధంగా ఆధ్యాత్మికతను స్వీకరించమని చెపుతున్నారు. పార్టీ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ఎర్రజెండాను ఎత్తిపడుతూ 'క్రాంతికారీ జనతన సర్కార్' (ఆర్‌పీసీ)లను స్థాపిస్తూ, వాటిలో నూతన మానవ విలువలను, పొందుపరుస్తూ ముందుకు వెళ్లే మార్గాన్ని నిర్మిస్తున్నది. మీకు, పార్టీకి మధ్య ఎంత అంతరం! ఈ అంతరం మీలోని విప్లవ ఆలోచనలకు పూర్తిగా సమాధి కట్టింది. మీరు ఆ సమాధిలోనే పడిపోయి,

దృక్పథంతో మార్క్సిజం–లెనినిజం–మావోయిజం సిద్ధాంతంపై గట్టిగా నిలబడి నీటిలో చేపలా ప్రజల్లో వుంటూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సూత్రాన్ని ఖచ్చితంగా అమలు చేస్తూ, ప్రజల నుండి ప్రజల వద్దకు అనే సూత్రాన్ని అమలు జరుపుతూ, వర్గ శత్రువులతో పోరాడుతూ, ప్రజాయుద్ధ మైదానంలో ఒక గొప్ప యోధలా నిలబడ్డది. పార్టీలోకి వచ్చేవారు ఎవరైన స్వేచ్ఛగా వస్తారు. విప్లవం బలవంతంగా చేసే పని కాదు. తమ ఆలోచన, కోరిక రెండింటిని పార్టీ లైన్‌తో మేళవించినప్పుడే ఈ పని జరుగుతుంది. ఒక వ్యక్తి పార్టీ సభ్యుడిగా ఎప్పటివరకు వుంటాడో అప్పటి వరకు శ్రామికవర్గ దృక్పథంతో పని చేస్తాడు, వ్యవహరిస్తాడు. పార్టీ పద్ధతి, నియమాలు, సైద్ధాంతిక అవగాహన ఆయనను అలా చేసేలా బాధ్యున్ని చేస్తాయి. దీనికి భిన్నంగా ఎవరూ వుండలేరు. అయినప్పటికీ తప్పులు జరుగుతాయి. వాటిని ఆత్మవిమర్శ ద్వారా (ఐక్యతా–పోరాటం–మరింత ఐక్యత అనే ప్రక్రియ) సరిదిద్దుతాం. ఇది నిరంతరం కొనసాగే కృషి. తమలో ఉండే తప్పులకు వ్యతిరేకంగా పోరాడడమనేది స్వీయవిమర్శ, తోటి కామ్రేడ్ల తప్పుల మీద పోరాడడం విమర్శ. ఇది కమ్యూనిస్టు పార్టీకి ప్రాణంతో సమానం. వీటిని అమలు పరిచే విషయంలో కోబాడ్ ఆచరణ విమర్శలు ఎక్కువగాను, స్వీయవిమర్శలు చాలా తక్కువగాను ఉండేది.

మంచి చెడులు ఒకదానికొకటి పూరకాలుగా ఉంటాయి. ప్రతి కామ్రేడ్‌లోనూ మంచి గుణాలుంటాయి, కొన్ని బలహీనతలు ఉంటాయి, అలాగే కార్మికవర్గేతర ధోరణులు కూడా ఉంటాయి. సాధారణ పార్టీ సభ్యుల నుండి కేంద్ర కమిటీ సభ్యుల వరకు ఇది వర్తిస్తుంది. దీనికి మూడు కారణాలున్నాయి. పార్టీలోకి వివిధ వర్గాల నుండి వస్తారు. వారు ఆ వర్గాల లక్షణాలను, అలవాట్లను, ఆలోచనలను తీసుకొని వస్తారు. పాలకవర్గ ఆలోచనలు సమాజాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తాయి. వీటి ప్రభావం పార్టీపై కూడ ఉంటుంది. కానీ పార్టీలో వర్గపోరాటం, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ ద్వారా కార్మికవర్గ లక్షణాలను పెంపొందించే ప్రక్రియ కొనసాగుతుంది. ఇందులో జరిగే లోపం కారణంగా ప్రాపంచిక దృక్పథం మారిపోతుంది, కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథం (గతితార్కిక చారిత్రక భౌతికవాదం) స్థానంలో బూర్జువా ప్రాపంచిక దృక్పథం (భావవాద, జడాత్మకవాద) ప్రాపంచిక దృక్పథం చేపడతారు. పెడతోవ పడతారు. అందువలన కార్మికవర్గేతర ధోరణులకు వ్యతిరేకంగా పార్టీలో ఆయా సమయాలలో దిద్దుబాటు ఉద్యమం కొనసాగుతూ ఉంటుంది. కోబాడ్‌లో వచ్చిన ఈ మార్పు అకస్మాత్తుగా వచ్చినది కాదు. మొదటిది భావజాలపరంగా కార్మికవర్గ దృక్పథాన్ని పెంపొందించుకునే విషయంలో ఆయనకు మొదటి నుండి బలహీనత ఉంది. దిద్దుబాటు ఉద్యమంలో తనను తాను సరిదిద్దుకోవడంలో దృఢంగా లేదు. ఈ కారణంగా ఆయనలో వర్గ నేపథ్యం, పాలకవర్గాల భావజాల ప్రభావం ఆధిక్యతలో ఉండి, కార్మికవర్గ వ్యతిరేక ధోరణుల ప్రభావం ఎక్కువయ్యి, ఆయన పతనావస్థకు చేరుకున్నాడు. మరొక విషయం ఏమిటంటే జైలులో ఉన్న విప్లవకారులను దోపిడీ పాలకవర్గ ప్రాయోజిత



అందువల్ల చెప్పాలని అనుకోనప్పటికీ, పాఠకులకు వాస్తవాలను అర్థం చేయించడం కోసం వాళ్ల సంబంధాన్ని గురించి తప్పనిసరై సంక్షిప్తంగా చెబుతున్నాం. కామ్రేడ్ అనురాధ కమ్యూనిస్టు భావాలు కలిగిన ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించింది. ఎల్ఫిన్‌స్టోన్ కళాశాలలో డిగ్రీ చదివే సమయంలో విద్యార్థి ప్రగతి సంగఠన్ కార్యక్రమాల్లో పాల్గొంటూ విప్లవోద్యమంలోకి వచ్చింది. విద్యార్థుల్లో పని చేసే క్రమంలో కోబాడ్‌తో పరిచయం ఏర్పడింది. విప్లవోద్యమంలో పనిచేసే క్రమంలో 1979లో వారి వివాహం అయింది. అప్పటి నుండి 2008లో ఆమె అమరురాలు అయ్యేవరకు వారిద్దరూ జీవిత సహచరులుగా విప్లవోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన చెప్పుకున్నట్లుగా కామ్రేడ్ అనురాధ అమరత్వం ఆయనను కుదుపుకు గురిచేసింది. ఆమె అమరత్వం ఆయన జీవితంలో అత్యంత దుఃఖమయమైన రోజని ఆయన తన ఈ పుస్తకంలో రాసాడు. కామ్రేడ్ అనురాధ పార్టీ ఇచ్చిన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో భాగంగా జార్ఖండ్‌లో ఒక మహిళా సమావేశానికి వెళ్లినప్పుడు మలేరియాకు గురయింది. అప్పటికే సుదీర్ఘ కాలంగా స్క్లెరాసిస్‌తో బాధపడుతున్నది. అక్కడి నుండి వచ్చి ముంబాయిలోని ఒక హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో ఆమె కన్ను మూసింది. ఆ సమయంలో కోబాడ్ ఆమె దగ్గరే ఉన్నాడు.

విదర్భ ప్రాంతంలో పార్టీ నిర్ణయం ప్రకారం పని చేసి తరువాత నాగపూర్‌లో విశ్వ విద్యాలయంలో లెక్చరర్‌గా పనిచేస్తూ కామ్రేడ్ అనురాధ కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, దళితులు, కళాకారులను సంఘటితం చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో ఆమె మంచి ఉద్యమకారిణిగాను, ఆర్గనైజర్‌గా, ప్రజా నేత్రిగాను అభివృద్ధి అయింది. విద్యార్థుల్లో, మహిళలలో దేశవ్యాప్త నాయకురాలిగా గుర్తింపు పొందింది. కార్మికరంగంలో యజమానుల గుండాయిజానికి వ్యతిరేకంగా కార్మికుల పక్షంలో నిలబడింది. మహిళల సమస్యల పట్ల లోతైన అధ్యయనం చేసింది. ఏఐఎల్ఆర్‌సీ ఆధ్వర్యంలో పాట్నాలో జరిగిన మహిళా సెమినార్‌లో పాల్గొని మహిళా ఉద్యమానికి సంబంధించిన దిశా నిర్దేశాన్ని ఇచ్చింది. 'మహిళా సమస్య మన దృక్పథం' అన్న పార్టీ అవగాహనా పత్రాన్ని తయారు చేయడంలో ఆమె ముఖ్య భూమిక పోషించింది. పౌరహక్కుల, మహిళా, విద్యార్థి ఉద్యమాలలో దేశ స్థాయిలో చాలా మంచి గుర్తింపు పొందింది.

ఈ మొత్తం క్రమంలో అనురాధ, కోబాడ్ కలిసి విప్లవోద్యమంలో చురుకుగా పని చేసారు. పరస్పరం మద్దతు అందించుకున్నారు. కామ్రేడ్ అనురాధ కొన్ని సైద్ధాంతిక విషయాల్లో కోబాడ్ మద్దతు పొందేది. కార్మికవర్గ దృక్పథం, పునాది వర్గాల ప్రజలలో కలిసిపోవడం, దానికి సంబంధించిన రాజకీయ దృఢ సంకల్పం మొదలయిన విషయాలలో కోబాడ్‌కు మద్దతును అందించేది. విప్లవోద్యమంలో వచ్చే జఠిల సమస్యలను ఉమ్మడిగా ఎదుర్కొనేవారు. పార్టీ అంతర్గత సంక్షోభాలలో ఇద్దరి అవగాహన ఒకటే అయినప్పటికి కోబాడ్ అంతర్ముఖ స్వభావం

కలిగి ఉండి, సెక్టేరియన్‌గా ఉండేవాడు. అనురాధ నిర్మోహమాటంగాను, పారదర్శకంగాను ఉండి భిన్నాభిప్రాయాలున్నప్పటికీ కలిసిపోయేది. కింది స్థాయి క్యాడర్‌లతో ప్రేమగా ఉండేది, విశాల దృక్పథంతో, కమ్యూనిస్టు విలువలతో ఉండేది. తద్వారా వివిధ రంగాల మేధావులతో విశాల ఐక్యతను సాధించగలిగింది. ఈ కారణం వలన అనురాధకు ప్రజలలోను, క్యాడర్లలోను అమితమైన ప్రేమ లభించింది. కామ్రేడ్ అనురాధ కోబాడ్‌లు ఉన్నత మధ్య వర్గ మేధావి నేపథ్యం నుండి వచ్చి సుదీర్ఘ కాలం విప్లవోద్యమంలో కలిసి పని చేసారు. కామ్రేడ్ అనురాధ విప్లవ ఆశయాల పరిపూర్తి కోసం తన జీవితాన్ని సమర్పించగా కోబాడ్ ఆమె అమరత్వం తరువాత ఆశయాలకు ద్రోహం చేసి, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని వదిలిపెట్టడమే కాకుండా విప్లవోద్యమంపై బురద జల్లే పనిలో నిమగ్నమైనాడు.

కోబాడ్ ఏర్పరిచిన మూడు శ్రేణులలో కామ్రేడ్ అనురాధను మొదటి శ్రేణిలో పెట్టి, తనను మూడవ శ్రేణిలో పెట్టుకున్నాడు. (ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ చదివిన తర్వాత రెండవ, మూడవ శ్రేణులు కలిసిపోయినట్టుగా అనిపిస్తున్నది. అంటే చాణక్య సిండ్రోమ్, బ్లాక్ అండ్ వైట్). ఆయన పార్టీ శ్రేణులను వర్గీకరించాడు కాని, 40 సంవత్సరాలు మొదటి శ్రేణికి చెందిన వ్యక్తితో జీవితాన్ని పంచుకొని కూడా ఆమెలోని విప్లవాంశను తనలో ఎందుకు ఇముడ్చుకోలేకపోయాడు? దీనికి జవాబు కోబాడ్ పనిశైలి, పని పద్ధతిలో కనిపిస్తుంది. మాయానగర్ బస్తీ పోరాటమైనా, కార్మికోద్యమమైనా ఏ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనలేదని తానే రాసుకున్నాడు. ఆయన స్వతంత్రంగా తిరిగి ఉద్యమంలోకి ప్రజలను సమీకరించాడా? వీలున్నప్పుడైనా ప్రజలతో పాటు రోడ్లపైకి వచ్చి నినాదాలు ఇచ్చాడా? బ్యానర్ పట్టుకున్నాడా? జెండా పట్టుకున్నాడా? పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాడా? బస్తీ రౌడీలను ఎదుర్కొన్నాడా? రాత్రులు మేల్కొని గోడలపై నినాదాలు రాసాడా? అనురాధ ఈ అన్నింటిలోనూ వుంది. వర్గపోరాట కొలిమిలో రాటుదేలకుండా మంచి కమ్యూనిస్టు ఎలా అవుతారు? నది ఒడ్డున కూర్చొని చూస్తు ఈదడం నేర్చుకోలేరు. నీళ్లు-శరీరం, నీటి ప్రవాహం-శరీరం, నీటి ఒత్తిడి-శరీరం, నీళ్లలో మునిగిపోవడం-బతకడం, శ్వాస ఎంత తీసుకోవాలి, మన సామర్థ్యం ఎంత? ఈ వైరుధ్యాలన్ని శరీరాన్ని ఈదడానికి అనుకూలంగా మార్చివేస్తాయి. కేవలం పుస్తకాలు చదవడం, రాయడం వరకే తనను తాను పరిమితం చేసుకుంటే మెదడు జ్ఞానభాండాగారంగా మారిపోతుందే కాని ఆ జ్ఞానాన్ని నేల పైకి ఎలా దించాలో ఆ మెదడు చెప్పలేకపోతుంది. "కేవలం విప్లవ ఆలోచనలు తెలుసుకోవడంతోనే సరిపోదు, కమ్యూనిస్టు కావడానికి విప్లవాచరణ అవసరం". కోబాడ్ విప్లవాచరణ ఎక్కడ ఎటువైపు వుంది? ప్రపంచంలో ఇంత విప్లవాచరణ జరుగుతుండగా నేను స్వయంగా ఆచరించాల్సిన అవసరమేముంది అని అంటూ వుండిన బాబ్ అవాకియన్ ఇప్పుడు రివిజనిస్టు ఊబిలో కూరుకుపోయాడు. ఉద్యమం పురోగమిస్తున్నప్పుడు అలాంటి మేధావుల అంతరంగం బయటపడదు. తాత్కాలిక వెనకంజ స్థితికి చేరుకున్నప్పుడు వీరి మానసిక సమతుల్యం దెబ్బ తింటుంది. వీరు ఎటువైపు గాలి



బాగా తెలుసు. సరే ముసలితనంలో మీరు ఒత్తిడి/టెన్షన్ లేకుండా జీవించాలని అనుకుంటున్నారనుకుందాం. కాని అందుకోసం ఇంతగా దిగజారాల్సిన అవసరం వుందా? మావోయిస్టు నాయకుడినన్న విషయాన్ని స్వీకరించకపోవడమంటే భారత విప్లవోద్యమ చరిత్రతో మీకెలాంటి సంబంధం లేదన్నట్టు. అయినప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకురాలు అమర వీరవనిత కామ్రేడ్ అనురాధతో మీ రాజకీయ సంబంధాన్ని ఎలా గుర్తిస్తారు. మీరు కత్తిరించి ఏరి ఏరి, వేరు చేస్తూ అయినప్పటికి మీ చరిత్రగా చెప్పుకొన్న ఆ చరిత్ర, పోరాటంతో సంబంధాన్ని ఎలా జోడిస్తారు? ఆ పోరాటాలన్నీ విప్లవ పార్టీ నాయకత్వంలో (మొదట పీపుల్స్‌వార్, తర్వాత మావోయిస్టు పార్టీలో) జరిగాయి. వేటి నుండి మిమ్మల్ని వేరుపర్చుకుంటారు? కేంద్రకమిటీ సమావేశ మినిట్స్ కాపీల నుండి, వాన్‌గార్డ్, పీపుల్స్‌మార్చ్, పీపుల్స్‌ట్రూత్, పీపుల్స్‌వార్‌లో రాసిన వ్యాసాల నుండి, విప్లవకారుల అంతర్జాతీయ సమన్వయ సమావేశాల నుండి, దేశంలో సాగిన ఐక్యసంఘటన ప్రయత్నాల నుండి, కార్యకర్తల ముందు ఇచ్చిన ఉపన్యాసాల నుండి, అసలు విప్లవోద్యమ చరిత్ర నుండి, వేరుపర్చుకోవాలన్నా కూడా వేరుపరచుకోలేరు. 'పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినంత మాత్రాన చీకటి కాదు'. ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ చరిత్ర సత్యాన్ని ఖండించే ప్రయత్నం చేసినప్పటికీ కల్పిత తర్కంతో వాస్తవం మరుగునపడదు. ఒకవైపు అనురాధ విలువల ఆదర్శాన్ని ముందు పెట్టడం, వెనువెంటనే వాటిని దిగజార్చడం ఇదే 'చాణక్య సిండ్రోమ్ లక్షణం'. మావోయిస్టు పార్టీతో సంబంధాలను తెంచుకోవాలని ఏ క్షణాన ఆలోచించారో ఆ క్షణం నుండే కామ్రేడ్ అనురాధతో సంబంధాల పునాదిని కోల్పోయారు. అర్ధ సత్యం, అబద్ధాలను ఆధారం చేసుకొన్న ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ ఇతరులకు విలువల గురించి చెప్పడం వైరుధ్యపూరితమైనది. పుస్తకంలో అత్యంత చలాకితనంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న ఉద్యమ ప్రతిష్టను సాధ్యమైనంత దిగజార్చి చూపించడానికి చేసిన ప్రయత్నం కనిపిస్తుంది.

ఈ విషయాన్ని గురించి మహోపాధ్యాయులు ఈ విధంగా నేర్పించారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావోలు పరిస్థితులను గంభీరంగా అధ్యయనం చేయడం, స్వీయాత్మక కోరికలతో కాకుండా వస్తుగత వాస్తవికతను పునాదిగా చేసుకోవడం అవసరమని మనకు నేర్పించారు. మావో ఇలా చెప్పాడు. "స్వీయాత్మక పద్ధతి విజ్ఞానశాస్త్రానికి, మార్క్సిజం-లెనినిజానికి వ్యతిరేకమైనది, కమ్యూనిస్టు పార్టీకి ఒక పెద్ద శత్రువు, కార్మికవర్గానికి అతి పెద్ద శత్రువు, వైజ్ఞానిక దృక్పథం కొరవడడం అంటే సిద్ధాంతాన్ని ఆచరణతో మేళవించే మార్క్సిస్టు-లెనినిస్టు దృక్పథం కొరవడడం. దీని అర్థం మనలోపల పార్టీ భావనే లేదన్నట్టు లేదా అది చాలా బలహీనంగా వున్నట్టు" - 'మన అధ్యాయనాన్ని సరిదిద్దుకుందాం'లో మావో.

కోబాడ్ చేసిన పార్టీ శ్రేణుల వర్గీకరణను, దాని ప్రాతిపదికను కూడా మేం తిరస్కరిస్తున్నాం, ఖండిస్తున్నాం. ఈ విధమైన ప్రాతిపదికపై పార్టీలో ఎలాంటి వర్గీకరణ లేదు. పార్టీ శ్రామికవర్గ

మార్క్సిస్టు పద్ధతిలో విశ్లేషించుకోలేకపోయాడు. అటువంటి సమయంలోనే నిరాశకు గురై పార్టీ తప్పులను ఏకపక్షంగా చూసి ఎక్కువ అంచనా వేయడం, పార్టీ పట్ల ద్వేషపూరితంగా ఉండడం వంటి లక్షణాలు అనేక సార్లు వ్యక్తమయ్యాయి. ఇవి ఆయనలోని పెటీబూర్జువా అహంకారాన్ని సూచిస్తున్నాయి. చివరికి వాటికే ఆయన బలై మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతానికి వ్యతిరేకిగా మారాడు.

ఆయనలో మార్క్సిజం-లెనినిజం-మావోయిజంలో ఉన్న క్రియాశీలతకు బదులుగా స్వీయాత్మకత, పిడివాదం, సెక్టేరియనిజం ఉండటం వలన, మార్క్సిజానికి ప్రాణ సమానమైన 'నిర్దిష్ట పరిస్థితుల నిర్దిష్ట విశ్లేషణ'కు, గతితార్కిక భౌతికవాదానికీ దూరమయ్యాడు. దాంతో వస్తుగత పరిస్థితిని సమగ్రంగా అర్థం చేసుకోలేకపోయాడు. కార్మికవర్గ దృక్పథాన్ని అలవర్చుకోలేకపోయాడు.

40 సంవత్సరాల పాటు విప్లవోద్యమంలో కొనసాగిన కోబాడ్ నేడు ఈ విధంగా చెపుతున్నాడు. 60వ దశకం ఆఖరి సంవత్సరాలలో విప్లవ ప్రవాహంలోకి వచ్చినప్పుడు, పెల్లుబుకుతున్న విప్లవం నేడు బలహీనపడింది. కొన్ని సంస్కరణలకే పరిమితమయ్యింది. దాదాపు వెనుకంజ స్థితికి చేరుకున్నది. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం నేటి పరిస్థితులకు పనికి రాదు. పైగా సోషలిజం కూడా ధ్వంసం అయింది. ఈ పరిస్థితులలో స్థిరంగా ఉండే మానవతావాదం అవసరం అంటూ ఆధ్యాత్మిక బాట పట్టాడు. 40 సంవత్సరాల విప్లవ జీవితాన్ని వదిలి నేడు విప్లవానికే ద్రోహిగా మారి, సమాజం ముందు నిలబడ్డాడు.

మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగు జిలుగుల ప్రచార మార్కెట్లో కొనుగోలు, అమ్మకానికి సంబంధించిన సరుకు కాదు. తనకు తాను భావించుకోవడంతోనే ఎవరూ మార్క్సిస్టు కాలేరు. అసలు ప్రశ్న వ్యవస్థను మార్చడానికి సంబంధించినది. బూర్జువా ప్రజాస్వామ్యం/స్వాతంత్ర్యం ప్రభావంలో ఉన్న వ్యక్తి ప్రతీ విషయాన్ని మారకం గీటురాయిగా తూకమేస్తాడు. బూర్జువా మీడియాలో మార్క్సిజం చర్చ తగ్గినంత మాత్రాన దాని ఉపయోగం తగ్గిపోదు. ఆయన 40 సంవత్సరాలు కమ్యూనిస్టుగా వున్నాడంటే ఏ రకమైన కమ్యూనిస్టుగా వున్నాడు? విప్లవకారుడిగానా, సంస్కరణవాదిగానా, రివిజనిస్టుగానా, లేదా మరేదైన కొత్త పేరు పెట్టుకున్నాడా? విప్లవం చేయడంలో ఉద్దేశ్యం కేవలం వ్యాసాలు రాయడమేనా? ఆయన ఏ పార్టీలో వున్నాడు? నక్సల్బరీ ఉద్యమం నుండి వెలువడిన ఏ ప్రవాహంతో ఆయనకు సంబంధం వుండింది? మావోయిస్టు పార్టీ నాయకుడిగా లేననడం పిల్ల చేష్టలాంటిది కాదా? ఎవరిని ఒప్పించడానికి ఇలా రాస్తున్నట్టు? కోబాడ్ మాటలు నమ్మేటంత మూర్ఖమైనదా రాజ్యం? మేధో ప్రపంచం మాత్రం కోబాడ్ యూటర్న్ తీసుకున్నాడని వెంటనే అర్థం చేసుకొని వుంటుంది. ఈ పుస్తకం పీడిత ప్రజల భాషలో వారి వద్దకు వెళ్లిన వెంటనే వారు 'కోబాడ్ భయపడిపోయాడం'టారు. విప్లవ రాజకీయాల్లో దీన్ని ఏ పేరుతో పిలుస్తారనేది కోబాడ్కు



ఎక్కువగా వీస్తే అటు వైపు కొట్టుకుపోతారు. డీక్లాసీఫై కావాలనే చర్చ బాగానే చేస్తారు, కాని ప్రజలతో కలిసి వర్గ పోరాటంలో ప్రత్యక్షంగా దిగకుండా డీక్లాసిఫై ఎలా అవుతారు.

ఇటువంటి మేధావుల గురించి కామ్రేడ్ మావో ఈ విధంగా చెప్పాడు. "...కానీ తరచుగా మేధావులు స్వీయమానసికతత్వానికీ, వ్యక్తి అహంకారానికీ మొగ్గు చూపి ఆచరణ దూరమైన ఆలోచనలతో ఆచరణలో పట్టుదల లేకుండా ఉంటారు. విప్లవకర ప్రజా పోరాటాలలో తమ్ము తాము సంపూర్ణంగా సమర్పించుకోనంత వరకూ లేదా ప్రజల ప్రయోజనాలకే పని చేయాలని నిశ్చయించుకుని వారితో మమేకం కానంతవరకు ఆ మేధావులు అలాగే ఉంటారు. అందువల్ల చైనాలోని విప్లవకర మేధావులు అగ్రగామి పాత్రను నిర్వహించగలిగినప్పటికీ లేదా ప్రజలకు అనుసంధానంగా ఉపయోగపడగలిగినప్పటికీ వారిలో అందరూ చివరి వరకు విప్లవకారులుగా మిగిలి ఉండరు. కొందరు క్లిష్ట సమయాల్లో విప్లవ శ్రేణులల నుండి జారిపోయి నిష్క్రియులుగా తయారు కాగా, కొద్ది మంది విప్లవానికి శత్రువులుగా కూడా తయారు కావచ్చు. దీర్ఘకాలం పాటు ప్రజా పోరాటాల ద్వారా మాత్రమే మేధావులు తమ లోపాలను అధిగమించగలుగుతారు" – మావో (చైనా విప్లవం, చైనా కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 1939, సంకలిత రచనలు 2వ భాగం 322 పేజీ).

40 సంవత్సరాలు దళితుల వెంట వుండి కూడ ఈయన తన ఉన్నత వర్గ మానసికతను మార్చుకోలేకపోయాడు. దళితుల బస్తీలోకి వెళ్లడంతో అంటుకున్న అమీబియాసిస్ రోగం ఆయనను 50 ఏళ్లుగా వదిలిపెట్టలేదని చెప్పడం అత్యంత సిగ్గుచేటైన విషయం. ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్లో ఆయన ఇలా రాస్తాడు. "ఈ అణగారిన ప్రజలకు నేను మేధోపరంగాను, భావజాలపరంగానూ అంకితం అయ్యి ఉన్నప్పటికీ శారీరకంగా లేను. వైద్యపరంగా పరిశుభ్ర వాతావరణంలో పెరిగిన నేను, నా శరీర వ్యవస్థ మురికివాడలలో ఉన్న అపరిశుభ్ర పరిస్థితులకు, తక్కువ స్థాయి ఆహారాన్ని ఇముడ్చుకోలేకపోయింది. వాళ్లకు ఉన్న అతి కొద్ది ఆహారం నుంచి ఆ నమ్రత కలిగిన ప్రజలు ఎంతో ఉదారంగా నాకు ఇచ్చేదాన్ని వారితో కలిసి తినేవాడిని. తినను అంటే వారి భావాలను గాయపరుస్తానని, నన్ను మరోలా అర్థం చేసుకుంటారని భావించాను. నన్ను నేను ఎక్కువగా భావించుకుంటున్నాననో లేదా కుల వివక్ష అనో అర్థం చేసుకుంటారు. 'అంటరానివాళ్లు'గా చెప్పుకునే దళితు (మహర్)లన్న విషయం కూడా నాకు తెలియదని వాళ్లు ఎరుగరు. ఆ సమయంలోనే నాకు పట్టుకున్న తీవ్రమైన అమీబిక్ డిసెంట్రీ అర్ధ శతాబ్దం తరువాత నేటికీ ఇరిటబల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్)గా నన్ను వెంటాడుతూనే ఉన్నది" (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 40).

అంటే, దళితులు ఆయన గొప్పతనాన్ని ఇనుమడింపజేయాలి. కాని దళితులతో మమేకమవడంలో వున్న ప్రమాదాన్ని ఆయన చెప్పాలనుకుంటున్నాడు. ఇది ఘోరమైన కుల మనస్తత్వం. చివరకు ఆయన తన నిజరూపాన్ని బయట పెట్టుకున్నాడు. తను దళితుల ఇంట్లో

తిండి తినకపోతే తనకు కుల వివక్ష వుందనుకుంటారని రాస్తున్నాడు. అంటే తన గొప్పతనాన్ని కాపాడుకోవడం కోసం దళితులతో కలిసి తిన్నాడు. అంతే కాని వాళ్లతో మమేకమవుతూ కుల నిర్మూలనా పోరాటానికై ఐక్యం కావడం కోసం కాదు. ఈ గొప్ప మేధావికి దళితుల నుండి నేర్చుకోవడానికి ఏమీ దొరకలేదు! తమను ఉద్ధరించడానికి రమ్మని దళితులు మిమ్మల్ని పిలవలేదు కదా! ఒక విశాల దృక్పథం కలిగిన కమ్యూనిస్టుతో కలిసి పని చేస్తున్నామనే వారు భావించారు. కాని ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ వేరే పార్శ్వాన్ని చూపిస్తున్నది. ఆయనకు దళితుల బస్తీలో అపరిశుభ్ర పరిస్థితులు కనిపించాయి. కాని వాటి వెనుక గల సామాజిక, ఆర్థిక పరిస్థితులు కనిపించ లేదు. దళితుల దోపిడీతో లభించిన అదనపు విలువ దన్నుతో ధనికుల పరిశుభ్రత పెరుగుతున్నది. అదే దోపిడీ కారణంగా దళితుల అపరిశుభ్రత పెరుగుతున్న విషయాన్ని ఆయన అర్థం చేసుకోవాలి. భక్తి ఉద్యమకారుడు సంత్ తుకారం డీక్లాసీపై కావడానికి ఈ విలువలను ముందుంచాడు. “జో కా రంజ్‌లే గాంజలే త్యాసీ మ్హణే జో ఆపులే, తోచీ సాధు ఓళఖావా దేవ్ తేథేచీ జాణావా”. కోబాడ్ డీక్లాసీపై కాకపోవడానికి పునాది ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్రలోనే నిబిడీకృతమై వుంది.

ఇప్పుడు తన గతానికి సంబంధించి రాసిన పుస్తకంలో కేవలం ఉద్యమం నుండి బయటకు వెళ్లినవారే లేదా లైన్ మార్చుకున్న వారే గుర్తున్నారు (లేక బుద్ధిపూర్వకంగా). తను పనిచేసిన కాలపు అమరులను కూడ గుర్తు చేసుకోలేదు. ఎన్నో సార్లు జైళ్లకు వెళ్లి వచ్చిన, పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న, కార్మికోద్యమ జెండాను ఎత్తిపట్టిన ముఖ్యులైన కార్యకర్తల గురించి కనీసంగా పేర్కొనలేదు. మహారాష్ట్రలో అప్పుడు కొనసాగిన కార్మికోద్యమాల ఊసెత్తలేదు. ఆయా సమయాల్లో ఉత్పన్నమయిన సవాళ్లు, సమీక్షలు, చేపట్టిన ఎత్తుగడల గురించి కూడ చర్చ లేదు. “ప్రయోగ్” గుర్తుంది కాని ‘విద్యార్థి ప్రగతి సంగఠన్’ గుర్తులేదు. ‘ఏఐఆర్ఎస్ఎఫ్’, ‘నవజవాన్ భారత్ సభ’లు గుర్తులేవు. అవ్హాన్ గుర్తుంది కాని ఏఐఎల్ఆర్‌సీని మర్చిపోయాడు. తన వీలును బట్టి ఆలోచన, ఆలోచనను బట్టి చరిత్ర రచన. ఆహా! ఏమి విలువలు. ఉద్యమంలో సాఫల్యం, వైఫల్యం ఏదైనప్పటికి సమాజాన్ని ముందుకు తీసుకపోవడానికి మనం ఎంత దోహదం చేసాం అన్నది నిజాయితీగా వ్యక్తపర్చాలి. ఒక కమ్యూనిస్టు తన పట్ల, ఉద్యమం పట్ల నిజాయితీగా వుండాలి. కమ్యూనిస్టే కాకపోయినప్పటికి, ఒక నిజాయితీ కలిగిన మనిషిగా తన పట్ల, ఉద్యమం పట్ల నిజాయితీని కలిగి ఉండాలి. ఇది ప్రాథమిక విలువ. తన చరిత్రను తానే తృణీకరించడం, తన విప్లవ చరిత్రను సాధారణ ఎన్‌జీఓ తరహా సామాజిక పనిగా చెప్పుకోవడం అంటే ఆ పోరాటంలో ప్రాణాలర్పించడానికి సిద్ధపడి భాగస్వాములైన కార్యకర్తలు, ప్రజలందరిని అవమానించడమే అవుతుంది. అతను తలమానికంగా, మనసు నిండా హృదయం నిండా నింపుకున్న విప్లవకారిణి కామ్రేడ్ అనురాధకు కూడా వ్యక్తిగతంగా అవమానమే అవుతుంది. ఇది ప్రజల్లో, కార్యకర్తల్లో విప్లవం పట్ల భ్రమలను, నిరాశను వ్యాపింపజేసే ఘోరమైన



విఫలయత్నం.

ఇప్పుడు మనం కోబాడ్ విప్లవాచరణను ఈ విధంగా అంచనా వేయవచ్చు. భారతదేశ విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తున్న సీపీఐ (మావోయిస్టు) అనేక ఎగుడు దిగుడులను, గెలుపు ఓటములను ఎదుర్కొంటూ ముందుకు సాగుతూ భారతదేశ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నది. పార్టీ పంథా సరైనదని రుజువయింది. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో పార్టీకి అనేక అనుభవాలు ఉన్నాయి. అయినప్పటికి ఈ అనుభవాలకు ఆధారమయిన ఆచరణను కోబాడ్ పూర్తిగా అర్థం చేసుకోలేదు. మార్క్సిజానికి ప్రాణసమానమైన మౌలిక నియమం ‘నిర్దిష్ట పరిస్థితుల నిర్దిష్ట విశ్లేషణ’పై ఆయన ఎప్పుడూ కేంద్రీకరించలేదు. అందువలన ఆయనలో గతితార్కిక భౌతికవాదానికి బదులు పిడివాద ఆలోచనలు తలెత్తాయి. రాజకీయ పరిభాషలో చెప్పాలంటే మాటల్లో అతివాదం, ఆచరణలో మితవాదంగా వ్యక్తం అవుతుంది. పార్టీలో గ్రూపులు ఏర్పడేందుకు కారణం అవుతూ వచ్చాడు. అంతర్గత పోరాటాల ద్వారా కోబాడ్‌ను సరిదిద్దాలని పార్టీ ఎంతో ప్రయత్నించింది. అయినప్పటికీ ఒకటి, సిద్ధాంత, రాజకీయ తప్పుడు ధోరణుల నుండి ఆయన బయటపడలేదు. రెండోది, మావోయిస్టు పార్టీ ఏర్పడిన తరువాత పెరిగిన తీవ్ర నిర్బంధంలో ఆయన అరెస్టు తరువాత ఆయనలో ఉన్న తప్పుడు ఆలోచనలు ఆయన రచనలలో వ్యక్తమయ్యాయి. ఎవరైనా గానీ తప్పుల నుండి బయటపడడానికి స్వయం కృషి అవసరం. ప్రత్యక్షంగా వర్గ పోరాటం, ప్రజాయుద్ధంలో పాల్గొనడం, ‘నిర్దిష్ట పరిస్థితుల నిర్దిష్ట విశ్లేషణ’ ద్వారా స్వీయాత్మక ఆలోచనల నుండి, పిడివాద ఆలోచనల నుండి ఎవరైనా బయటపడవచ్చు. ఆయన చాలా కాలం ప్రజలలో ప్రత్యక్ష పనికి దూరంగానే ఉన్నాడు. ప్రజలతో మమేకం కాలేకపోయాడు, ప్రజా నాడిని తెలుసుకోలేకపోయాడు. అందువలన ప్రజాపంథాకు దూరమయ్యాడు. డీక్లాసీపై కాలేకపోయాడు. ఆయనలో ఉన్న తప్పుడు ధోరణులు మరింత తీవ్రమై ఉద్యమం మెలికెలు, మలుపులకు గురైనప్పుడు ఊగిసలాటకు గురయ్యాడు. రాజకీయంగా మాటలలో అతివాదం తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతుంది. మావోయిస్టు పార్టీలో నాయకత్వం రహస్యంగానే ఉంటుంది. కాని కోబాడ్ ఆయన విప్లవ జీవితంలో ఎక్కువ కాలం బహిరంగంగా, సెమీ లీగల్‌గా ఉన్నాడు. వర్గ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. బహిరంగ విప్లవ జీవన విధానం వలన అరెస్టయ్యి శత్రువుని ఎదుర్కొన్నప్పుడు, ఆయన పిరికిపందగా మారాడు. తన సహచరి కామ్రేడ్ అనురాధను కోల్పోవడం, ఆ తరువాత కొంత కాలానికే అరెస్టు కావడం, ఎక్కువ కాలం జైలులో ఉండడం వంటి కారణాలతో ఆయనలో ఊగిసలాట వచ్చింది. ఆయన చెప్పుకున్నట్లుగానే ఆయన అంతర్ముఖ స్వభావం కలిగిన వాడు. ఎవరితోనైనా విషయాలను లోతుగాను, మనస్ఫూర్తిగాను చర్చించి ఇచ్చి పుచ్చుకోవడంలో ఆయన ఆసక్తి కనపరచేవాడు కాదు. సుదీర్ఘ విప్లవ జీవితాన్ని కార్మికవర్గ దృక్పథానికి అనుగుణంగా మలచుకోలేకపోయాడు. అందువలన విప్లవోద్యమంలో సహజంగా వచ్చే అడ్వాన్స్, రిట్రీట్‌లను

దృష్ట్యా, విద్యావంతులైన మొత్తం యువతరం ఈ విమర్శ అనే ఉగ్గు పాలతో క్రమబద్ధంగా దశాబ్దాల తరబడి పెరిగిన దృష్ట్యా, సోషల్ డెమోక్రటిక్ ఉద్యమంలో ఈ 'కొత్త విమర్శనాత్మక' ధోరణి, జూపిటర్ శిరస్సు నుంచి ఉద్భవించిన మినేర్వా మాదిరిగా సమగ్ర రూపంలో తలెత్తడం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. ఈ కొత్త ధోరణి సారాంశం క్రమంగా పెంపొంది, రూపుదాల్చవలసిన అవసరం లేకపోగా, అది బూర్జువా సాహిత్యం నుంచి యథాతథంగా సోషలిస్టు సాహిత్యంలోకి బదిలీ అయింది". ('ఏం చేయాలి' మొదటి 1వ పేరా నుంచి 4వ పేరా వరకు).

మాజీ మార్క్సిస్టుల గురించి, వారికి ప్రభుత్వం, పోలీసు అధికారుల నుండి లభించే ప్రోత్సాహాల గురించి లెనిన్ ఈ విధంగా చెప్పాడు.

"'విమర్శనా' కేతనాన్ని చేబూని, మార్క్సిజాన్ని 'నిర్మూలించే' విషయంలో దాదాపు గుత్త హక్కును పొందిన 'మాజీ మార్క్సిస్టులు' ఈ సాహిత్యంలో పాతుకుపోయారు. 'ఛాందసభావాలకు వ్యతిరేకంగా పోరాడాలి', 'విమర్శనా స్వేచ్ఛ వర్ధిల్లాలి!' (దీన్ని ఇప్పుడు 'రబోచెయె దేలో' వల్లిస్తోంది) వంటి పడికట్టు మాటలు వెంటనే జనాదరణ పొందిన విషయం, సెన్సారు ఉద్యోగులు గాని, సాయుధ పోలీసులు గానీ ఈ జనాదరణని నిలువరించలేకపోయారన్న విషయం, హెరోస్ట్రాటియన్ అర్థంలో ప్రసిద్ధుడైన బెర్న్‌స్టీన్ రచన మూడు రష్యన్ ముద్రణలు వెలువడటాన్ని బట్టి, బెర్న్‌స్టీన్, ప్రొకొపోవిచ్‌ల రచనలనూ, తదితరుల రచనలూ జుబాతోవ్ (మాస్కోలో పోలీసు ముఖ్యుడు) సిఫారసు చెయ్యడాన్ని బట్టి నిరూపితమైంది..." (లెనిన్, 'ఏం చేయాలి?'లో 'రష్యాలో విమర్శ' ఉపశీర్షికలో 5వ పేరా) (హెరోస్టేటస్ కోసం రాసిన అర్థంలో... హెరోస్టేటస్ ఏషియా మైనర్ ప్రాంతంలో నివసించిన గ్రీకు జాతికి సంబంధించిన వ్యక్తి. ఇతను క్రీస్తు పూర్వం 356లో ఆర్కిటిమిన్ అనే ప్రసిద్ధ కళాత్మక భవనాన్ని తగులబెట్టి గొప్ప పేరు తెచ్చుకున్నాడు).

'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం' అనే పుస్తకం అధికారికంగా పార్టీకి చేరక ముందే దేశ విదేశాలలో పెద్ద పుస్తక దుకాణాలలో, విమానాశ్రయాలలో పుస్తకాల షాపులలో పెట్టారు. కామ్రేడ్ అక్కిరాజు హరగోపాల్ స్మృతిలో వచ్చిన సాహిత్యాన్ని ఎన్‌ఐఏ స్వాధీనం చేసుకొని, ప్రచురణను నిలిపివేసి, ప్రచురణకర్తల మీద కేసులు పెట్టింది. ఆ తరువాత తెలంగాణా హైకోర్టు ఈ సాహిత్యాన్ని తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించింది. కోబాడ్‌కు తన పుస్తకాన్ని ప్రచురించుకోవడానికి, ప్రచారం చేసుకోవడానికి ఇంతగా దొరికిన స్వేచ్ఛను బట్టి పాలకవర్గాలకు ఇది ఎంత ఉపయోగమో అర్థమవుతుంది.

మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అర్థం చేసుకొని, ఆ సూత్రాలను ఉపయోగించి ప్రపంచాన్ని, సమాజాన్ని మార్చే క్రమంలో, అవి మరింత అభివృద్ధి చెందే క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక పెడధోరణులు పుట్టాయి. భౌతిక పరిస్థితుల సంక్లిష్టతలను అర్థం చేసుకొనే, మార్క్సిస్టు సూత్రాలను అన్వయించే క్రమంలో ఎదురయ్యే సమస్యయే వివిధ రకాల పెడధోరణులు పుట్టడానికి ప్రధాన



వహిస్తూండిన ఉద్యమం రాజ్యం అధికారానికి అతి పెద్ద ప్రమాదం కాబట్టి ఆయనను జైలుకు పంపింది. కోబాడ్ అరెస్టు అయినప్పుడు మావోయిస్టు నాయకుడు విడుదలయ్యే సమయానికి విప్లవ తత్వాన్ని వదిలిపెట్టాడని రాజ్యానికి నమ్మకం ఏర్పడింది. అలాంటప్పుడు విడుదల సమయంలో అతని గురించి సంచలనాత్మక వార్తలు ప్రచారం చేయడం వల్ల వారికి ఎలాంటి రాజకీయ ప్రయోజనం లభించదు. ఇక మావోయిస్టులకు వ్యతిరేకంగా కోబాడ్‌ను ఉపయోగించుకొనే విషయానికి వస్తే తను స్వయంగా జైలు నుండే వ్యాసాలు రాస్తూ, ఇప్పుడు పుస్తకాన్ని ప్రచురించి ఆ పని చేస్తున్నారు కదా! ఇక విప్లవ శత్రువులకు ప్రత్యేకించి ప్రయత్నం చేయాల్సిన అవసరమేముంటుంది. ఇప్పుడైతే పాలక వర్గాలు సంతోషాన్ని ప్రకటిస్తున్నాయి. 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం'కు విస్తృతమైన ప్రచారం ఇస్తున్నారు. అంతే కాకుండా కార్పొరేటు మీడియా అతని ఇంటర్వ్యూల ద్వారా మావోయిస్టు పార్టీపై బురదజల్లే విఫల ప్రయత్నంలో నిమగ్నమై ఉంది.

కోబాడ్ కోరుకుంటున్న ఆనందం వర్గ పోరాటంలో కార్మికవర్గ నాయకత్వంలో విజయాన్ని సాధించి, అధికారం చేజిక్కించుకోకుండా లభించేది కాదు. మార్పు తీసుకొని రావాలనుకునే వాళ్ళు ముందు తమలో మంచి గుణాలను రూపొందించుకోవాలని కోబాడ్ సరిగానే చెప్పాడు. విలువల గురించిన చర్చ తర్వాత చేద్దాం. ముందు ఈ విప్లవకారుడు లేక సోషలిస్టు, సమాజ సేవకుడు జైల్లో ఏ విలువలను పాటించాడో చూద్దాం. ఆయన ఢిల్లీ, జార్ఖండ్, గుజరాత్ జైళ్లలోని పెద్ద పెద్ద మాఫియాల నుండి ఆహార పానీయాల నుండి మొదలుకొని ఇతర సౌకర్యాలను పొందాడు. అంతేకాదు వారిలో సామాజిక విలువలున్నాయని చూపిస్తూ వారిని ఎత్తిపట్టాడు. జార్ఖండ్ జైల్లో వున్న ప్రజా వ్యతిరేకులు ద్రోహులుగా మారి విప్లవ వ్యతిరేక ముఠాగా ఏర్పడిన టీపీసీ వారి నుండి సేవలను పొందాడు. ఒక వైపు జార్ఖండ్ జైళ్ల గురించి అక్కడ కూపన్‌కు బదులు క్యాష్ సిస్టం నడుస్తుందని, ఇది మొత్తంగా మాఫియా చేతుల్లోనే వుందని విమర్శ ముందుకు తెస్తూనే మరోవైపు మాఫియా సర్దార్ల నుండి సౌకర్యాలు పొందాడు. ద్రోహులైన టీపీసీ వారిని ఎత్తిపడుతూ వారికి సహాయాన్ని అందించాల్సిందిగా తన వకీళ్లకు చెప్పాడు. ఆ మనిషి ఇప్పుడు విలువల గురించి పాఠం చెబుతున్నాడు. కమ్యూనిస్టులు వ్యవస్థ మార్పు కోసం పోరాడుతారు. విప్లవకారులు, కమ్యూనిస్టులు జైళ్లలో కూడ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే సాంప్రదాయం వుంది. పెద్ద నాయకుడైనప్పటికి (కనీసం కమ్యూనిస్టు) కోబాడ్ కొన్ని సౌకర్యాల కోసం సిగ్గుచేటైన పద్ధతుల్లో ఈ పోరాట సాంప్రదాయాలను చెత్త కుప్పలో వేసాడు. అలా ఒక నీచమైన, అసహ్యమయిన ఉదాహరణను ముందుంచాడు. మొత్తం పది సంవత్సరాల్లో ఒక్కసారి కూడ ఇతర రాజకీయ ఖైదీల కోసం గొంతెత్తలేదు. జైలు వ్యవస్థకు వ్యతిరేకంగా తన కోసం మాత్రమే కేవలం ఒక్కసారి నిరహార దీక్ష చేసాడు తప్ప ఇతరుల కోసం ఎప్పుడూ చేయలేదు. పది సంవత్సరాల్లో దేశ, ప్రపంచ పరిణామాలపై ఒక్కసారి కూడ తన అభిప్రాయాన్ని

వ్యక్తపర్చలేదు. ఈ రాజకీయ నిశ్శబ్ద అంతరార్థం ఏమిటి? తాను సౌకర్యాలు పొందడం కోసమే ఈ నిశ్శబ్దం అనేది స్పష్టం. మాఫియా, జైలు అధికారులతో ఈ సెటిల్‌మెంట్ ఏ విలువలను ప్రదర్శిస్తున్నది? పేరు మోసిన బూర్జువా సెటిలర్లతో స్నేహం, కలయిక వెనుక రహస్యం ఏంటి? తన పుస్తకంలోని జైలు అధ్యాయంలో పార్టీని, విప్లవోద్యమాన్ని వీలైనంతగా అవమానపర్చడానికి ప్రయత్నించాడు. మరో వైపు ద్రోహులు, మాఫియాలను కీర్తించాడు. ఈ అధ్యాయంలో కోబాడ్ పూర్తిగా బట్టబయలైపోయాడు. ఏ రకంగా చూసినా కమ్యూనిస్టు కాదు కదా ఒక సాధారణ ఆదర్శవాద స్థాయిని కూడ కోల్పోయాడు. రిటైర్ అయ్యాక గ్రాట్యూటీ తీసుకుని మనుమలు, మనుమరాళ్లతో విశ్రాంత జీవితం గడపడానికి విప్లవం ఒక ఉద్యోగం కాదు, పార్ట్‌టైం జాబ్ కూడ కాదు. కామ్రేడ్ అనురాధకు ఇది ఆమోదం కాదు. సౌకర్యాలు పొందే, తమ చర్మాన్ని కాపాడుకునే దృక్పథం కల్గిన వాళ్లను ఆమె అసహ్యించుకునేది. నిజమైన కమ్యూనిస్టులు కష్టాలు, చావు భయంతో విచలితులు కారు. ఎందుకంటే వారు ఎంచుకున్న మార్గం వైజ్ఞానిక విశ్లేషణ ఆధారంగా ఆలోచించి అర్థం చేసుకొని నిర్ణయించుకొన్న మార్గం. దీంట్లో వారి ఇష్టం కూడ కలిసి వుంటుంది. విప్లవకారుల జీవితంలో జైలుకు వెళ్లే అవకాశాలు ఎప్పుడూ వుంటాయి. జైలు నిశ్చయంగా వ్యక్తి పరీక్షకు ఒకానొక పరాకాష్ట. అందులోను చిత్రహింసలకు గురైతే, కనీస మానవీయ సౌకర్యాలు కూడ అందకపోతే అది అమానవీయంగా ఉంటుంది. కాని పెట్టుబడిదారీ విధానం ఈ భూమిని మొత్తంగా దోపిడికి గురయ్యే ప్రజలందరికి పాశవికంగా మార్చింది. ప్రజలకు ఆనందాన్ని లభింపజేసేందుకే విప్లవకారులు కఠిన మార్గాన్ని ఎంచుకుని స్వేచ్ఛగా ఈ పాశవిక రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతారు. ప్రాచుర్యం పొందిన ‘ఆవ్హాన్’ ఆలాపించే మరొక గీతం –

“కష్టజీవులం మేం కమ్యూనిస్టులం
ఔనన్నా కాదన్నా
మార్క్సిస్టులం మేం లెనినిస్టులం
అన్యాయాన్నెదిరిస్తాం న్యాయాన్నే పూజిస్తాం
అడ్డంకులు దాటేస్తాం మా కార్యం సాధిస్తాం...
మాకున్నది సిద్ధాంతం నమ్మం మీ వేదాంతం
లంచాలకు తలవంచం మా ఆత్మలు వంచించం...”

విలువలకు సంబంధించి కోబాడ్‌కు మావో చెప్పిన ఒక విషయం గుర్తుచేద్దాం. “...ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏ సమయంలోనూ కమ్యూనిస్టు తన స్వంత ప్రయోజనాలను మిన్నగా ఎంచుకొనకూడదు. ఎల్లవేళలా జాతి ప్రయోజనాలనూ, జనసామాన్యపు ప్రయోజనాలను వాని తరువాతనే లెక్కించాలి. కనుక, స్వలాభాపేక్ష, మందకొడితనం, లంచగొండితనం, కీర్తికాంక్ష



స్వేచ్ఛ’ కావాలంటూ గంభీరమైన విజ్ఞప్తులు చెయ్యడం చాలా చిత్రంగా కనిపించక మానదు. విజ్ఞానశాస్త్రానికీ, శాస్త్రీయ పరిశోధనకీ స్వేచ్ఛను కల్పించే అధిక సంఖ్యాక యూరోపియన్ దేశాల రాజ్యాంగబద్ధ చట్టానికి వ్యతిరేకంగా, పురోగామ పార్టీల్లో ఎవరైనా అభ్యంతరాలు లేవదీసారా? మోజుగా తయారైన ఈ నినాదం మాటిమాటికీ వల్లింపబడటం వింటూ, వాదోపవాదాలు చేసేవారి మధ్య ఏయే అంశాలపై విభేదాలు వచ్చాయో పూర్తిగా తెలుసుకోని తటస్థులు, ‘ఇందులో ఏదో లొసుగు ఉన్నట్టుంది, మారు పేరు మాదిరిగానే, నలుగురి నోళ్లల్లోనూ నలగడం మూలంగా స్థిరపడిపోయి, దాదాపు నానుడిగా మారే ఆచారసిద్ధ పదబంధాల్లో ఈ నినాదం ఒకటి’ అంటారు.

“వాస్తవానికి, ఈనాటి అంతర్జాతీయ సోషల్ డెమోక్రటిక్ ఉద్యమంలో రెండు భిన్న ధోరణులు రూపొంది ఉన్నాయన్నది రహస్యమేం కాదు. ఈ ధోరణుల మధ్య ఘర్షణ ఒక్కొక్కప్పుడు తీవ్రంగా ప్రజ్వలిస్తూ, మరొకప్పుడు చప్పగా చల్లారి, గంభీరమైన ‘రాజీ తీర్మానాల’నే బూడిద మరుగున రగులుతూ ఉంటుంది. ‘కాలం చెల్లిపోయిన పిడివాద’ మార్క్సిజం పట్ల ‘విమర్శనాత్మక’ వైఖరి వహించే ‘కొత్త’ ధోరణి సారాంశాన్ని బెర్న్‌స్టీన్ సాధ్యమైనంత స్పష్టంగా ప్రతిపాదించగా, మిలెరాన్ దాన్ని నిరూపించాడు.

“సోషల్ డెమోక్రటిక్ పార్టీ సామాజిక విప్లవ పార్టీగా ఉండడం మాని, సామాజిక సంస్కరణల కోసం పని చేసే ప్రజాస్వామిక పార్టీగా మారాలన్నది వాళ్ల డిమాండు. బెర్న్‌స్టీన్ ఈ రాజకీయ డిమాండు చుట్టూ బోలెడు ‘కొత్త’ వాదనలనూ, తర్కాలనూ అల్లాడు. సోషలిజాన్ని శాస్త్రీయంగా నిరూపించడాన్నీ, చారిత్రక భౌతికవాద దృక్పథం దృష్ట్యా సోషలిజం ఆవశ్యకతనూ, అనివార్యతనూ నిరూపించే అవకాశాన్నీ అతను నిరాకరించాడు. జనంలో పేదతనం నానాటికీ పెరుగుతోంది, జనం శ్రామికులయ్యే క్రమం సాగుతోంది, పెట్టుబడిదారీ వైరుధ్యాలు తీవ్రమవుతున్నాయి – ఈ వాస్తవాన్ని బెర్న్‌స్టీన్ ఒప్పుకోలేదు. అతను కమ్యూనిస్టు సమాజ స్థాపన ‘అంతిమ లక్ష్యం’ అన్న భావనే సరైనది కాదని ప్రకటించి, శ్రామికవర్గ నియంతృత్వం అన్న భావాన్నే పూర్తిగా నిరాకరించాడు. సూత్ర రీత్యా ఉదారవాదానికీ, సోషలిజానికీ మధ్య వైరుధ్యం ఉందన్న విషయాన్ని అతను కాదన్నాడు. అధిక సంఖ్యాక ప్రజల ఇచ్ఛకు అనుగుణంగా ఏర్పడిన శుద్ధ ప్రజాస్వామిక సమాజానికి అన్వయింపబడజాలదన్న కుంటి సాకులతో వర్గ పోరాట సిద్ధాంతాన్నే అతను తిరస్కరించాడు.

‘‘ఈ విధంగా, విప్లవాత్మక సోషల్ డెమోక్రటిక్ ఉద్యమాన్ని బూర్జువా సోషల్ సంస్కరణవాదానికి మళ్లించాలన్న కచ్చితమైన డిమాండుకు, మార్క్సిస్టు మూలసూత్రాలపైన కచ్చితమైన బూర్జువా విమర్శ జోడింపబడింది. ఈ రకమైన విమర్శ, చిరకాలంగా రాజకీయ వేదిక మీద నుంచి, విశ్వవిద్యాలయ ఆచార్య పీఠాల నుంచి, అనేక పుస్తకాల్లోనూ, పాండిత్యప్రకర్షతో కూడిన గ్రంథ పరంపరలోనూ మార్క్సిజానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన

చెల్లిందని, కమ్యూనిజం ఆచరణయోగ్యం కాదని ఈ శతాబ్దం నిరూపించిందని, చరిత్ర, సిద్ధాంతం అంతం అయిపోయాయని (ఎండ్ ఆఫ్ హిస్టరీ ఎండ్ ఆఫ్ ఐడియాలజీ) అనీ అభివృద్ధి నిరోధకులు ప్రచారం చేస్తున్నారు. మరొక వైపున 1989-90లలో సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాల్లో జరిగిన పరిణామాలను చారిత్రక భౌతికవాద దృష్టితో అర్థం చేసుకోవడంలో విఫలమైన, తీవ్ర సంక్షోభపు సుడిగుండంలో చిక్కుకుపోయిన కమ్యూనిస్టు పార్టీల నాయకులు, మార్క్సిస్టు-లెనినిస్టు మేధావులూ మార్క్సిజమే సంక్షోభంలో పడిపోయిందని, దాన్ని సంస్కరించవలసిన అవసరం ఉందని, లేదా మార్క్సిజం మొత్తంగానే తప్పన్న నిర్ణయానికి వచ్చారు. ఒకప్పటి సీఆర్‌సీ (ఎంఎల్) గ్రూపుకు నాయకుడుగా ఉన్న వేణు, కార్మికవర్గ నియంతృత్వం మీదనే విశ్వాసం సడలిపోయి, చివరికి గాంధీ అహింసా సిద్ధాంతానికి అనుచరుడుగా మారి అథపాతాళానికి జారిపోయాడు. ఒకప్పటి మార్క్సిస్టు మేధావులు వారి మెదళ్లలో వచ్చే సంక్షోభాలను గుర్తించకుండా మార్క్సిజం, సోషలిజం సంక్షోభంలో ఉన్నాయని కేకలు పెడుతున్నారు.

ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమం ప్రతి మలుపులోను మార్క్సిస్టు సిద్ధాంతం పేరుమీద దానికి వ్యతిరేక సిద్ధాంతం, తప్పుడు ధోరణులు పుడుతూనే ఉన్నాయి. స్వేచ్ఛా పెట్టుబడిదారీ విధానం గుత్త పెట్టుబడిదారీ విధానంగా మారే క్రమంలో ఈ కొత్త సిద్ధాంతాలు పుట్టాయి. ఎడ్వర్డ్ బర్న్‌స్టీన్, ప్లెఖనోవ్, కార్ల్ కౌట్స్కీ వంటి వారి ద్వారా ఈ సిద్ధాంతాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సిద్ధాంతాలను విమర్శిస్తూ కామ్రేడ్ లెనిన్ సామ్రాజ్యవాద దశలో సరైన కార్మికవర్గ ఎత్తుగడలు రూపొందించి, మార్క్సిజాన్ని అభివృద్ధి చేసాడు. బర్న్‌స్టీన్‌ను విమర్శిస్తూ లెనిన్ ఈ విధంగా చెప్పాడు. 'విమర్శించే స్వేచ్ఛ' పేరుతో" మార్క్సిజాన్ని అడ్డం పెట్టుకొని, మార్క్సిజం మీద నీచమైన దాడిచేస్తూ మార్క్సిస్టు సిద్ధాంత మౌలిక నియమాలను మార్చివేసే బర్న్‌స్టీన్ మరియు అటువంటి వారిని విమర్శిస్తూ లెనిన్ వారి అసలు ఉద్దేశాలను అద్భుతమైన పద్ధతిలో బట్టబయలు చేసాడు. 'ఏం చేయాలి' అన్న రచనలో లెనిన్ రాసిన ఈ విషయాలు కోబాడ్‌కి పూర్తిగా వర్తిస్తాయి. స్వేచ్ఛకి ఆనందం తోడయినప్పుడే దానికి అంగీకారం లభ్యమవుతుంది. స్వేచ్ఛ వ్యక్తి నుంచి మొదలు కావాలని కోబాడ్ అంటున్నాడు. సామాజిక లక్ష్యం లేకుండా స్వేచ్ఛ అనేది అరాచకవాదానికి దారి తీయదనేది గ్యారంటీ ఏమిటి? లక్ష్యం లేని స్వేచ్ఛ విమర్శించే స్వేచ్ఛగా మారిపోతుంది. లెనిన్ చెప్పినట్లుగా మార్క్సిజాన్ని ఉద్ధరించాలనే పేరు మీద అది సంస్కరణవాదంగా పతనమవుతుంది.

లెనిన్ ఈ విధంగా చెప్పాడు. "'విమర్శనా స్వేచ్ఛ' అనేది ఈనాడు నిస్సందేహంగా అన్ని నినాదాల కంటే మోజైనదిగానూ, అన్ని దేశాల్లోనూ సోషలిస్టులకూ, ప్రజాస్వామ్యవాదులకూ మధ్య సాగుతున్న వాదోపవాదాల్లో అతి తరచుగా వినియోగింపబడేదిగానూ తయారైంది. స్థూలంగా చూస్తే, ఈ వివాదానికి చెందిన రెండు పక్షాల్లో ఒక పక్షానికి చెందినవారు 'విమర్శనా



మొదలయినవి పరమ అసహ్యకరమైనవి కాగా, స్వార్థ త్యాగమూ, తనకున్న శక్తినంతా వినియోగించి కష్టపడి పని చేయడం ప్రజా కర్తవ్య నిర్వహణకు నిండు మనసుతో అంకితం కావడం, భేషజం లేకుండా కష్టపడి పని చేయడం, ఇవి గౌరవం పొందుతాయి. కమ్యూనిస్టులు పార్టీ బయట ఉండే అభ్యుదయవాదులతో సామరస్యపూర్వకంగా పని చేయాలి. అవాంఛనీయమైన ప్రతిదానిని అంతమొందించడానికి యావన్మంది ప్రజలనూ ఐక్యపరచడానికి కృషి చేయాలి.." (మావో, 'జాతీయ యుద్ధంలో చైనా కమ్యూనిస్టు పార్టీ పాత్ర', అక్టోబర్ 1938, సంకలిత రచనలు 2వ భాగం, పేజీ 245).

**పోలీసులతో గొంతు కలిపి పార్టీపై బురదచల్లడం**

జార్ఖండ్ జైల్లో కూపన్ సిస్టం లేదన్న విషయాన్ని చెపూ ఇది మావోయిస్టులను కూడ జైలు మాఫియాల వరుసలో నిలబెట్టాడు. "అన్ని జైళ్లలో కూపన్ సిస్టం ఉంది. కాని జార్ఖండ్ జైళ్లల్లో డబ్బే నడుస్తుంది. చాలా మంది మావోయిస్టులు ఈ మాఫియా నియంత్రణను వ్యతిరేకించకుండా దానిలోనే భాగమవుతున్నారు. కొన్నిసార్లు దానికి నాయకత్వం వహిస్తున్నారు. ఈ జైళ్లలో చాలా మంది మాఫియాలు నక్సలైట్ ఖైదీలే". (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 117).

"నక్సలైట్ ఖైదీలుగా ఉన్నవారే ఎక్కువమంది మాఫియాలని నాకు అర్థమయింది". (ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్, పు. 117).

పార్టీని వదిలి వెళ్లి, జైల్లో కలిసిన బాజీరాం మహతోను ఉదహరిస్తూ పార్టీలో మొత్తం ఇలాగే నడుస్తుందని అన్నాడు. బాజీరాం గురించి ఫ్రాక్చర్డ్ ఫ్రీడమ్ – "2008లో అతను ఉద్యమాన్ని విడిచిపెట్టి, తన సొంత గ్యాంగును ఏర్పాటు చేసుకున్నాడు. అనేక మంది లాగానే నాయకత్వం చాలా నిరంకుశత్వంగా, అసహనంగా ఉంటుందన్న ఆరోపణ చేసి అతను మావోయిస్టులను విడిచిపెట్టాడు. ఒక్క పైసా ముట్టుకోకుండా తమ నాయకులకు సంచుల నిండా డబ్బులు జమ చేసి ఇచ్చేవాళ్లమని, అయితే అది గ్రామంలో ఏ రకమైన అభివృద్ధికి గానీ ఉపయోగించేవారు కారని, దాంతో తనకు నమ్మకం పోయిందనీ అతను చెప్పాడు. అన్నింటికీ మించి, తాము (లేదా తమ కుటుంబాలు) అవసరంలో ఉన్నప్పుడు తమకు ఏమీ ఇచ్చేవారు కాదని, చివరకు పోలీసులు కూలగొట్టిన తమ గుడిసెలను వేసుకోవడానికి కూడా సహాయం అందేది కాదనీ చెప్పాడు. అతను స్వయంగా తన చెల్లెలి పెళ్లికి డబ్బులు అడిగితే ఇవ్వలేదు..." (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 163).

కోబాడ్ ఫ్రాక్చర్డ్ ఫ్రీడం పుస్తకంలో అసత్యాలను, అర్ధసత్యాలను చెప్పాడు. వాటి నిజానిజాలను చూద్దాం.

ఆయన రాసిన పుస్తకంలో 'అండర్ టేల్ ఆఫ్ టూ ఎయిడ్స్' పేరుతో ఒక సబ్ ఛాప్టర్ రాసాడు. దానిలో బాజీరావు మహతో గురించి చెప్పాడు. ఆయన చెప్పినదాని ప్రకారం బాజీరావు

మహతో 1995 నుంచి 2002 వరకు ఎంసీసీఐకి సంబంధించిన సాంస్కృతిక వేదిక జార్ఖండ్ అభేన్‌లో పని చేసాడు. 2006లో ఏరియా కమిటీలోకి వచ్చి, డిప్యూటీ కమాండర్‌గా ఉన్నాడు. 2008లో ప్లాటూన్‌లో సెక్షన్ కమాండర్‌గా పని చేసాడనేది పచ్చి అబద్ధం. ఇతను 2007లో ఉద్యమంలోకి వచ్చి 5, 6 నెలలు మాత్రమే ఉండి పారిపోయాడు. ఇతను ఒక తిరుగుబోతు. లంపెన్ లక్షణాలు కలిగిన వ్యక్తి. ఇతను పార్టీలోకి తన వర్గ స్వభావంతో వచ్చాడు. పార్టీలోకి వచ్చిన తరువాత క్రమశిక్షణా అంశంలో విమర్శలు పెట్టినప్పుడు కోపానికి వచ్చేవాడు. ఒకసారి మహిళా కామ్రేడ్ పట్ల అనుచితంగా ప్రవర్తించినందుకు తీవ్ర విమర్శలకు గురయ్యాడు. ఈ మొత్తం కారణాల వలన క్రమశిక్షణగా తన జీవితాన్ని మలుచుకోలేక పార్టీ నుండి పారిపోయి, ఒక గూండా గ్యాంగ్‌ను తయారు చేసాడు.

ఈ బాజీరావు మహతో పెద్ద మొత్తంలో లెవీ వసూలు చేసానని చెప్పాడు. ఇది పూర్తిగా అవాస్తవం. ఎందుకంటే పార్టీ ఆర్థిక పాలసీ ప్రకారం జోనల్/డివిజనల్ కమిటీకే లెవీ వసూలు చేసే అధికారం ఉన్నది. ఆయన ఏరియా కమిటీ డిప్యూటీ కమాండర్‌గా ఉన్నాడనుకున్నప్పటికీ లెవీ వసూలు చేసే ప్రశ్న లేదు. అతనసలు లెవీ ఎలా వసూలు చేయగలుగుతాడు? జోనల్ కమిటీ సభ్యుడే కాదు కదా. పార్టీ నిబంధనావళి ప్రకారం కార్మికవర్గం నుండి, పేద రైతుల నుండి వచ్చిన కార్యకర్తలకు ఆరు నెలల తరువాత పార్టీ సభ్యత్వం ఇవ్వవచ్చు. పార్టీ సభ్యత్వానికి అర్హతలే ఇంకా పూర్తి కానప్పుడు 5, 6 నెలలకే ఏరియా కమిటీలోకి రావడం, డిప్యూటీ కమాండర్‌గా నియామకం ఎలా జరుగుతుంది?

ఇదే పుస్తకంలో కోబాడ్ ఈ విధంగా రాసాడు. హజారీబాగ్ సెంట్రల్ జైలులో చాలా మంది మాఫియాలు నక్సలైట్‌లే. 'ఉద్యమంలో నేతలందరికీ (కింది శ్రేణి నాయకులను కూడా) కుబేరులుగానే గుర్తింపు ఉంద'ని అంటున్నాడు.

కోబాడ్ ఈ విధంగా మావోయిస్టు నాయకత్వం ధన కుబేరులని చెప్పడం పూర్తి అవాస్తవం. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు ఉద్యమంపై చేస్తున్న దుష్ప్రచారంలో గొంతు కలిపి కోబాడ్ మాట్లాడుతున్నాడు. ప్రభుత్వం మావోయిస్టు ఉద్యమంపై ఈ విధంగా ప్రచారం చేస్తుంది. 'మావోయిస్టు నాయకుల పిల్లలు విదేశాల్లో చదువుతున్నారని, పెద్ద పెద్ద నగరాలలో వీరికి ఫ్లాట్‌లు ఉన్నాయని, కోట్లాది రూపాయల బ్యాంకు ఖాతాలున్నాయ'ని వగైరా కథనాలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మావోయిస్టు నాయకులలో ఎవరెవరు కుబేరులనేది కోబాడ్ తన పుస్తకంలో పేర్కొనలేదు. కోబాడ్ తన పుస్తకంలో ఇంకా ఇలా రాసాడు. 'హజారీబాగ్ జైలులో ఉన్నప్పుడు చాలా మంది నా వద్దకు వచ్చారు, నా దగ్గర డబ్బు లేదని తెలిసి దూరంగా జరిగారు'. వారందరూ కుబేరులే అయితే కోబాడ్ దగ్గరకు డబ్బుల ఆశతో ఎందుకు వస్తారు? కోబాడ్ చెపుతున్న దాంట్లో వైరుధ్యం కనిపిస్తుంది.



వైరుధ్యం; పెట్టుబడిదారీ దేశాలలో పెట్టుబడిదారీ వర్గానికీ కార్మికవర్గానికీ మధ్య ఉన్న వైరుధ్యం; సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలలో మొదటిది ప్రధానమైనది. ఇది రోజు రోజుకూ తీవ్రతరం అవుతున్నది. లాభాల వేటలో మానవత్వాన్నే కాకుండా ప్రకృతిని కూడా సర్వనాశనం చేస్తున్నారు. మానవ అస్తిత్వానికి నేడు సమాజ మార్పు అనేది అత్యంత అవసరంగా ముందుకు వచ్చింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఇంతటి భయానక సంక్షోభాన్ని ప్రస్తుత మానవ సమాజానికి ఇచ్చింది. ఈ భౌతిక పరిస్థితిని మార్చకుండా స్వేచ్ఛా, సంతోషాలు ఎలా దొరుకుతాయి. తాగునీరు, తిండికోసం ప్రపంచ జనాభాలో అధిక సంఖ్య విలవిలలాడుతుండగా, మావోయిస్టు నాయకుడి ముద్రను వదిలించుకునే ప్రయత్నంలో కోబాడ్ స్వేచ్ఛా, సంతోషాలను మంచి విలువలను మూల కారణంగా చెబుతున్నాడు. కడుపునిండా భోజనం తినేవారయినా తమ ఆర్థిక ప్రయోజనాలకు ఇబ్బంది వస్తే, విలువలను పక్కన పెట్టి ఒకరికి ఒకరు గొంతులు కోసుకొనే వరకు పోతారు. సామ్రాజ్యవాదుల మధ్య ఇప్పటికి జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలలో కోట్లాది మంది ప్రజలు చనిపోయారు, నాటి నుంచి వాళ్లు పోషిస్తున్న యుద్ధాలలో అంతకంటే ఎక్కువే చనిపోయారు, ఇప్పటికీ చనిపోతున్నారు. ఈ వైరుధ్యాలను ఆధ్యాత్మిక ప్రవచనాలు పరిష్కరించగలుగుతాయా? వీటిని పరిష్కరించకుండా స్వేచ్ఛా, సంతోషాలు ఎలా వస్తాయి. ఆధ్యాత్మిక ఆలోచనల నుండి కోబాడ్ చెపుతున్న స్వేచ్ఛ, సార్వజనీన సంతోషాలు ఊహాలోకాల్లో విహరించడం వంటిది. దీనికి భౌతిక పునాది లేదు. ఆచరణయోగ్యం కాదు. ఈ పనికి మాలిన పాండిత్యం పగటి కలలే చూపిస్తుంది. పీడితుల మీద జరిగే దోపిడీలకు దుఃఖానికి గల కారణాలను పక్కదారి పట్టించేవి. ఇది పీడితులను పోరాటానికి దూరం చేసే సిద్ధాంతం. ఇది అంతిమంగా ఇచ్చేదేమీ ఉండదు. దీని వల్ల పాలక వర్గాలకు మాత్రమే ప్రయోజనం. కోబాడ్ చెప్పిన ప్రతిబింబం, ప్రాసంగికత సారాంశంలో స్వీయాత్మకమైనది, వర్గసంకరమైనది, మార్క్సిజానికి వ్యతిరేకమైనది, పాలకవర్గాలకు సేవ చేసేది. మొత్తానికి ఆయనే స్వయంగా రాసుకున్నట్టుగా ఆయన కమ్యూనిస్టుని కాదంటూ ఒక సాధారణ ఆధ్యాత్మికవాదిగా, ముసలితనంలో భగవంతుని సేవ చేసుకునే పనిలో నిమగ్నమై మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని, దాని మార్గదర్శకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమంపై అవిశ్వాసాన్ని కల్పించే విప్లవ వ్యతిరేక భూమికను పోషిస్తున్నాడు.

మార్క్సిజాన్ని సంస్కరించాలనే పేరుతో దానిని వ్యతిరేకించే వాళ్లలో కోబాడ్ మొదటి వ్యక్తి కాదు. రెండవ ఇంటర్నేషనల్ కాలంలో బర్న్‌స్టీన్ మొదలుకుని, ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్‌కు సంబంధించిన అనేక మంది ఈ ప్రయోగాలే చేసారు. ఇటువంటి వ్యక్తులందరినీ చరిత్ర పెంటకుప్పలో వేసి, మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అజేయంగా ముందుకు సాగింది. కోబాడ్ కూడ అదే జాబితాలో చేరిపోయాడు.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతీఘాతుకులు మార్క్సిజం-లెనినిజం-మావోయిజంకు కాలం

అన్వేషిస్తున్నారంటున్నాడు. అరిస్టాటిల్‌ను ఉదహరిస్తూ, స్వేచ్ఛా, ఆనందాలు, వ్యక్తి విలువలతో సంబంధం కలిగి ఉంటాయని చెపుతున్నాడు. అందుకే మహాత్ముల భావవాద తత్వవేత్తల అభిప్రాయాలను, సాంప్రదాయాలను మనం కొనసాగించాలంటున్నాడు. అంతే కాదు ప్రసిద్ధ తత్వవేత్త, కవి ఇక్బాల్ ప్రకటనను ప్రాధాన్యతతో ఉల్లేఖిస్తున్నాడు. సోషలిజం + భగవంతుడు = ఇస్లాం. ఆయన జైలులో ఉండి రాసిన ఆరు వ్యాసాల (క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడం ఎండ్ పీపుల్స్ ఇమాన్సిపేషన్) సారాంశం కూడా ఇదే.

భక్తి సంప్రదాయం నుంచి కూడా నేర్చుకోవాలని చెప్పే కోబాడ్, నాటి వర్గ పోరాట ఒక రూపమయిన ఈ సంప్రదాయంలో బ్రాహ్మణవాదాన్ని, కుల బంధనాలను తెంచి, అధికారాన్ని సవాలు చేసే పార్శ్వాన్ని గురించి చర్చించకుండా సంఘ సంస్కరణకు సంబంధించిన దాని అతి పేలవమైన పార్శ్వాన్ని ముందు పెడుతున్నాడు. ఉత్పత్తి విధానంలో జరిగే వర్గపోరాటం, ఉత్పత్తి సంబంధాలలో మార్పు తేవడం కోసం జరిగే పోరాటం దాని ప్రతిబింబంగా ఉపరితలంలో జరిగే కార్యకలాపాలను చూడ నిరాకరిస్తున్నాడు. ఇది చారిత్రక భౌతికవాద అవగాహనకు భిన్నమైనది.

ఇది మొత్తం మీద మార్క్సిజాన్ని వ్యతిరేకించే ప్రయత్నమే. ఈయన ఆనందాన్ని ఊహిస్తున్నాడు కానీ దుఃఖానికి కారణాలను చర్చించడం లేదు ఆ కారణాలను దూరం చేసే మార్గాలను గురించి మాట్లాడడం లేదు? వేలాది సంవత్సరాలుగా దోపిడీ వర్గాల మేధావులు ఒక విషయంలో నిపుణులు. వారు చాలా మంచిగా మాట్లాడగలరు కాని ఆచరణలో ఘోరమైన అన్యాయం చేస్తారు. మాటలు తియ్యగాను, చేతలు కటువుగాను ఉంటాయి. భారతదేశంలో ఆధ్యాత్మికవాదం ఆధారమైన బ్రాహ్మణీయ భావజాలం మంచి విలువల గురించి మాట్లాడుతుంది కానీ, ఆ మంచి విలువలు కులవ్యవస్థను కొనసాగించేవే. శూద్రులకు, అతి శూద్రులకు బ్రాహ్మణవాదం అమానవీయమైనదిగా, పాశవికమైనదిగా ఉంటుంది. అదే బ్రాహ్మణవాదం నేడు కొత్త అవతారంలో భారత పాలకవర్గాలకు సైద్ధాంతిక పునాదిగా ఉండి, దాని బలం మీదనే మొత్తం దోపిడీ, పీడన, అన్యాయాలు చేస్తూ బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యలు కూడ చేస్తున్నారు. ఏ పంచతంత్ర పుస్తకాలనయితే కోబాడ్ అధ్యయనం చేసి, ఆ విలువల గురించే తన పుస్తకంలో రాసాడో, ఆ విలువలన్నీ అప్పటి భూస్వామ్య వ్యవస్థకు ఊతమిచ్చేవే. ఏ బ్రాహ్మణీయ హిందుత్వ ప్రభుత్వమయితే కోబాడ్‌ను 10 సంవత్సరాలు జైలులో ఉంచిందో దాని భావజాలం ముందే మోకరిల్లడం కాదా?

మానవ సమాజంలో రాజ్యాధికారం అస్తిత్వంలోకి రావడంతోనే మానవ జీవిత క్రియలన్నీ రాజకీయాలతో ముడిపడ్డాయి. నేటి రాజ్యాధికారం మరింతగా కేంద్రీకృతమై, గాఢమై యావత్తు ప్రపంచ మానవాళి, ప్రతి మనిషి కార్యకలాపాలను తమ గుప్పెట్లో పెట్టుకుంటున్నాయి. ప్రపంచంలో ఉన్న మూడు వైరుధ్యాలయిన సామ్రాజ్యవాదం, పీడిత జాతుల, ప్రజల మధ్య



ప్రభుత్వ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ఎక్కడైనా ప్రజలు ఉద్యమ బాట పడితే వేలాది మంది ప్రజలను తప్పుడు కేసుల్లో ఇరికించి జైల్‌లో పెడతారనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ ఆందోళనలు జల్-జంగల్-జమీన్-ఇజ్జత్ గురించి కావచ్చు. జాతి పోరాటాలు కావచ్చు, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీలో జరిగేవి కావచ్చు. వీటన్నింటిలోనూ వేలాది మందిని తప్పుడు కేసుల్లో ఇరికించి, జైళ్లల్లో పెట్టి, దొంగ సాక్ష్యాలు సృష్టించి, శిక్షలు కూడా వేస్తారు. అటువంటి కేసుల్లో వేలాది మంది ప్రజలు మావోయిస్టు కేసుల్లో జైలులో ఉన్నారు. వారిలో అనేక మందికి ఉరిశిక్ష, యావజ్జీవ శిక్షలు కూడా వేసారు. అటువంటి పరిస్థితుల్లో ఎవరైనా మావోయిస్టు కేసుల్లో శిక్షపడినప్పుడు వారు మావోయిస్టు నాయకులే కానక్కరలేదు.

మన దేశంలో అవినీతి ఏ స్థాయిలో ఉన్నదన్నది అందరికీ తెలిసిన విషయమే. బిహార్-జార్ఖండ్ జైళ్లల్లో అవినీతి గురించి జర్నలిస్టు రూపేష్ కుమార్ సింగ్ జైలు డైరీ - 'ఖైద్‌ఖానే కా అయినా' (జైలు దర్పణం) చదివి చాలా వివరంగా అర్థం చేసుకోవచ్చు. జైల్లో గేట్ నుండి మొదలుకుని జైలు టవర్, వార్డు, కిచెన్, హాస్పటల్ మొదలయిన అన్ని స్థలాల్లో అవినీతి నాట్యం చేస్తుంది. హజారీబాగ్ జైలులో బూటకపు మావోయిస్టు కేసుల్లో ఇరికించబడి, శిక్షలు పడిన వారు జైలు అవినీతిలో భాగస్తులైతే, వీరిని కూడా మావోయిస్టు నేతలుగా గుర్తించడం సరైంది కాదు. అలాంటి కొద్ది మంది హజారీబాగ్ సెంట్రల్ జైలులో ఉన్నారు. కోబాడ్ హజారీబాగ్ జైలులో ఉన్నప్పుడు ఒక సాక్ (స్పెషల్ ఏరియా కమిటీ-ఎస్‌ఏసీ) సభ్యుడు, ఇద్దరు జోనల్ కమిటీ సభ్యులు అదే జైలులో అండా సెల్‌లో ఉన్నారు. జైలు అవినీతిలో ఏ మావోయిస్టు నాయకులు ఈ అవినీతిలో భాగమయ్యారనేది, వారి పేర్లు, హోదాల గురించి కోబాడ్ తన పుస్తకంలో రాసి ఉండవలసింది.

పాలక వర్గాలు మావోయిస్టు ఉద్యమాన్ని బలహీన పర్చడానికి బహుముఖ దాడి చేస్తున్నాయి. దీనిలో భాగంగానే మావోయిస్టు నాయకులు లెవీల పేరుతో ధనవంతులు అవుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయి. ఈ దుష్ప్రచారంతో కొద్ది మందిని ఒక మేరకు ప్రభావితం చేయడంలో సఫలమవుతున్నాయి. ఈ విధంగా పార్టీ నుంచి పారిపోయిన వాళ్లు, ద్రోహులుగా మారినవాళు చెప్పిన మాటలు విని, కింది నుంచి పై వరకు మావోయిస్టు నాయకులు ధనవంతులయ్యారని కోబాడ్ చెప్పడం, ప్రభుత్వ గొంతుతో గొంతు కలపడమే.

విశాఖపట్నం జైలులో చెడ్డా భూషణం చెప్పినదాన్ని ఆధారం చేసుకుని, కోబాడ్ పార్టీ ఎత్తుగడల పంథాను ఖండిస్తున్నాడు. చెడ్డా భూషణం ఏఓబీ ఎస్‌జెడ్‌సీ మెంబర్‌గా ఉన్నప్పుడు డిమోట్ అయి, డీవీసీ మెంబర్‌గా నారాయపట్నా ఏరియాలో పనిచేస్తున్నప్పుడు అరెస్టయ్యాడు. ఈయన పార్టీ క్రమశిక్షణను పాటించకుండా, వ్యక్తిగత పని పద్ధతులతో పార్టీ చెప్పిన పద్ధతులను పాటించకుండా అవకాశవాదులతో, నమ్మదగనివారితో సంబంధాలు కొనసాగించాడు. అలాంటి ఒక వ్యక్తి ద్వారానే అరెస్టయ్యాడు. చెడ్డా భూషణం పార్టీలో ఎస్‌జెడ్‌సీ మెంబర్‌గాను, డీవీసీ

మెంబర్‌గానూ ఉన్నప్పుడు కమిటీ పద్ధతులకు భిన్నంగా తన ఆలోచనలకు అనుగుణంగా పనిచేసాడు. నారాయణపట్నా పోరాటం గురించి చెడ్డా భూషణం చెప్పినదే కోబాడ్ చెపుతున్నాడు, అది పూర్తిగా తప్పుడు రిపోర్టు. భూషణం అరెస్టుకు ముందు, అరెస్టు తరువాత కూడ నారాయణపట్నా పోరాటం గురించి పార్టీ సమీక్షించింది.

నారాయణపట్నా ఏరియాలో ఛసి మూలియా సంఘం నాచిక లింగా నాయకత్వంలో అభివృద్ధయింది. ఆ పోరాటాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి అక్కడ ఉన్న మితవాద యూసీసీఆర్ఐ (ఎంఎల్) పార్టీ నాయకత్వం తయారుగా లేదు. అందువలన లింగాకు, వారికి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి. దాంతో లింగా ఈ పోరాటాన్ని స్వతంత్రంగా నడపడం మొదలుపెట్టాడు. అదే ప్రాంతంలోని నారాయణపట్నా, బందుగాం ఏరియాలలో మావోయిస్టు పార్టీ పని చేస్తున్నది. 'దున్నేవారికి భూమి', 'విప్లవ ప్రజా కమిటీలకు సర్వాధికారాలు' అనే నినాదాలతో ఆ ప్రాంతంలోని రైతాంగాన్ని సమరశీల పోరాటాలలో సమైక్యం చేస్తూండింది. గ్రామాలలో క్రాంతికారీ కిసాన్ కమిటీలను నిర్మిస్తుండింది. మావోయిస్టు పార్టీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమం నడుస్తుండింది. ఈ పరిస్థితుల్లో 2008లో లింగా పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. పార్టీ అక్కడ ఐక్య కార్యాచరణను ప్రారంభించింది. వారు పార్టీ నాయకత్వంలో ఉద్యమం నడపాలని నిర్ణయించుకున్న తరువాత 2009లో తన సంఘంతో సహా పార్టీలో చేరారు. పార్టీ ఆ సంఘాన్ని అలాగే కొనసాగించాలని నిర్ణయించి దానికి మార్గదర్శకత్వం అందించింది. లింగాను ఏఓబీ ఎస్‌జడ్‌సీ అక్కడి డివిజనల్ కమిటీలోకి తీసుకుంది. లింగా ఆ ప్రాంతంలో పలుకుబడి కలిగిన నాయకుడు. ఆ సంఘాన్ని నడిపే బాధ్యతను పార్టీ లింగాకు అప్పగించింది. పార్టీ నాయకత్వంలో ఉద్యమం విస్తృతంగా, సమరశీలంగా రూపొందింది. 2009లో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్‌హంట్ ద్వారా పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి, నారాయణపట్నా పోరాటంపై నిర్బంధాన్ని పెంచింది. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజల, పీఎల్‌జీఏ ప్రతిఘటన కొనసాగింది. ఈ నిర్బంధంలో లింగాలో ఊగిసలాట మొదలైంది. గతంలో వారు నిర్వహించిన పోరాటం బహిరంగంగా చట్టపరిధిలో నడిచింది. కాని పోరాటం పెరుగుతున్న కొద్దీ నిర్బంధం కూడ పెరిగింది. దానికి అనుగుణంగా కష్టభరితమైన రహస్య జీవితానికి వెళ్లే సంసిద్ధత కొరవడటం, తన భార్య అరెస్టు కావడం, చదువుకుంటున్న తన కొడుకును పోలీసులు అనేక ఇబ్బందులు పెట్టడం వంటి కారణాలతో తను క్రమంగా పార్టీకి దూరమవుతూ వచ్చాడు. (స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనడం, బూర్జువా పార్టీలతో సంబంధాలు పెంచుకోవడంతో ప్రజలకు కూడా దూరమయ్యాడు).

లింగా పార్టీని విడిచి స్థానిక ఎన్నికల్లో పాల్గొనడాన్ని, అతనితో పాటు గ్రామాలలో ఒక సెక్షన్ స్థానిక ఎన్నికల్లో పాల్గొనడాన్ని మెజారిటీ ప్రజలు వ్యతిరేకించారు. ఈ పరిణామాలన్నీ మూడు సంవత్సరాలలో జరిగాయి. ఈ కారణాల వలన పార్టీ నారాయణపట్నా ఉద్యమాన్ని



కోబాడ్‌గారు, కామ్రేడ్ అనురాధకు ఉన్న మంచి విలువలను ముసుగుగా ఉపయోగించుకుంటూ మిమ్మల్ని మీరు గొప్పగా చిత్రీకరించుకునే కుటిల ప్రయత్నంలో విప్లవ నాయకి కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించడం, ఆమెతో మీ సంబంధాన్ని ఊతంగా ఉపయోగించుకొనే ప్రయత్నాలు మానుకోండి.

**ప్రతిబింబం–ప్రాసంగికత – ఇది ఒక అభివృద్ధి నిరోధక, విప్లవ వ్యతిరేక సిద్ధాంతమే తప్ప మరొకటి కాదు**

కోబాడ్ ఒక కమ్యూనిస్టు కార్యకర్తగా 40 సంవత్సరాలు పని చేసిన తరువాత దాని మొత్తం సారాంశంగా చెబుతున్న ప్రతిబింబం, ప్రాసంగికత అసలు అర్థం 'స్వేచ్ఛను వల్లిస్తూ పాలకవర్గాలకు సేవ చెయ్యడమే బానిసగా ఉండడమే'. ఆయన వ్యక్తపరచిన ఆలోచనలు ఈ విధంగా ఉన్నాయి.

"సమాజంలో చెడును పరిష్కరించేందుకు కమ్యూనిస్టు ప్రాజెక్టు సంబద్ధమా కాదా అన్న ప్రశ్నతో సంబద్ధత విషయం ముందుకు వచ్చింది....తక్షణ మార్పు అవసరం అన్న దాంట్లో సందేహం లేదు. అయితే ప్రత్యామ్నాయం కనుచూపు మేరలో లేదు. అలాగే కమ్యూనిజం ఇరవయ్యో శతాబ్దంలో ప్రపంచానికి అందించిన ఆశ ఇక ఎంత మాత్రం ఉనికిలో లేదు. ప్రధాన సోషలిస్టు రాజ్యాలు తిరోగమించాయి. ప్రపంచంలో ప్రధాన సోషలిస్టు/కమ్యూనిస్టు ఉద్యమాలు రూపు మాసిపోయాయి. మరి ఏమిటి ప్రత్యామ్నాయం? 3వ నెంబరు జైలులో గ్రౌండులో చెట్ల మధ్య కూర్చుని ఆలోచించసాగాను. ఇవాళ్టి వరకు కమ్యూనిస్టు ప్రాజెక్టు కంటే మరే ఇతర ఆర్థిక వ్యవస్థా అంతకంటే న్యాయంగా, స్థిరమైనదిగా లేదు. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా దాని వైఫల్యాలు చూస్తే దాని గురించి పునరాలోచించడం అవసరం అనిపిస్తుంది. ఆ విత్తనాలను కాపాడుకోవాలనడంలో సందేహం లేదు. అయితే ఆ పుష్పాలు వాడిపోకుండా, ఆ పళ్లు పులుపెక్కకుండా చూసుకోవాలి. అందుకోసం బహుశా ఆ విత్తనాలను గతంలో కంటే మరింత జాగ్రత్తగా పోషించాలి. ప్రాథమికంగా ఈ మొలకలను జాగ్రత్తగా చూసుకోవాలని నేను నిర్ధారించుకున్నాను – మొదటగా స్వేచ్ఛా వాతావరణం ఉండాలి. రెండోది, ఒక నూతన విలువల వ్యవస్థతో, అనురాధ నమూనా విలువలతో అనుకోండి, నిర్మించాలి. మూడోది, దీని లక్ష్యం విశ్వజనీన సంతోషం కావాలి. ఆ ప్రశాంతమైన గ్రౌండులో నాకు ఏమనిపించిందంటే, జీవితంలో ఉండే ఈ మూడు అంశాలనే మార్పు కోసం, ప్రత్యామ్నాయం కోసం ఎటువంటి ప్రాజెక్టులోనయినా అల్లాలి. దీని సారం కింద వివరిస్తాను..."(ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 198).

స్వేచ్ఛను అన్వేషించడం కోసం ఆయన భౌతిక నియమాలకు బదులు ఆధ్యాత్మికతను ఆశ్రయించాడు. భావవాద తత్వవేత్తలు, ఋషులు, మహాత్ములందరూ స్వేచ్ఛను

కామ్రేడ్ అనురాధ ఎల్లప్పుడూ తోటి మహిళా కామ్రేడ్‌లతో, పీడిత మహిళలతో మమేకమవుతూ వారి నుండి నేర్చుకుంది. ఆమె ఎప్పుడూ తనకు తాను అందరికంటే గొప్పదాన్నని భావించలేదు. ఆమె దేశవ్యాప్త మహిళా ఉద్యమాలకు, సంఘాలకు మార్గదర్శకత్వాన్నందించే కమిటీ వైపు నుండి ఇచ్చిన బాధ్యతను నిర్వహించింది. ఫీల్డు అనుభవం కోసం పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ఆమె చక్కగా వినియోగించుకొని, దండకారణ్య గెరిల్లాజోన్‌లో బస్తర్ డివిజన్‌లో డివిజనల్ కమిటీ మెంబర్‌గా 1997 నుండి 1999 వరకు పని చేసింది. ఈ సమయంలో ఆమె గెరిల్లా జీవితంలోని కష్టాలకు అలవాటు పడుతూ బస్తర్ ఆదివాసీ ప్రజలతో మమేకమయింది. మహిళా సమస్యలను లోతుగా అధ్యయనం చేసి మరింత అర్థం చేసుకొనే విధంగా తన అవగాహనను పెంచుకుంది. ఈ వాస్తవాన్ని కోబాడ్ దాచి పెడుతూ పరిశోధన చేయడానికి ఆమె బస్తర్ వెళ్లిందని చెపుతున్నాడు. ఆ తరువాత ఆమె మహారాష్ట్ర రాష్ట్ర కమిటీలోకి, 2007 జనవరిలో జరిగిన ఐక్యతా కాంగ్రెస్–తొమ్మిదో కాంగ్రెస్‌లో కేంద్ర కమిటీలోకీ ఎన్నికయింది.

ప్రజలు అమరులను చాలా గొప్పగా గౌరవిస్తారు, అభిమానిస్తారు. అమరుల ఆశయాలను పూర్తి చేసే దృఢసంకల్పంలోనే ఇవి వాస్తవంగా వ్యక్తమవుతాయి. విప్లవ ప్రజానీకం, కార్యకర్తలు తమ ఆచరణ ద్వారా కామ్రేడ్ అనురాధ ఆశయాలను సాధించే పనిలో నిమగ్నమై వున్నారు. నిజమైన ప్రేమ, ఆత్మీయత, అంకితభావం, మద్దతు, ఆదరాభిమానాలు, అమరుల విలువలను అనుసరించే సరైన పద్ధతి ఇదే. ఆమెను కేవలం ప్రేమ, మమతానురాగాల దేవతగా మార్చి, ప్రచారం చేయడం ఎంత మాత్రం సరైంది కాదు. భారత విప్లవోద్యమంలో అమరులైన వేలాది మహిళా నాయకులు చాలా విలువైన వాళ్లు, వాళ్లందరూ అత్యున్నత విలువలను ఆచరిస్తూ, దోపిడీకి గురయ్యే ప్రజల ప్రయోజనాలకు తమ అత్యున్నత సేవలను అందించారు. వారు ఎల్లప్పుడూ దారిలో అడ్డంకులను తొలగించడానికి ప్రయత్నించారు. కాని మార్గం మధ్య నుంచి లక్ష్యాన్ని వదిలి వెనుదిరగలేదు. కామ్రేడ్ అనురాధ పార్టీ నాయకురాలు, కోబాడ్ ఆస్తి కాదు. నిజానికి కోబాడ్ ఎప్పుడైతే పార్టీ నాయకత్వాన్ని, ఉద్యమ బాధ్యతలను తృణీకరించాడో అప్పుడే కామ్రేడ్ అనురాధతో సంబంధానికి ఉన్న పునాదిని కోల్పోయాడు. అతనికి ఉన్న సంబంధాన్ని, ఆచరణను ప్రకటించి ఆమెను చర్చలోకి లాగడం సరికాదు. కామ్రేడ్ అనురాధను విప్లవ అనురాధగానే వుండనివ్వాలి. ఆమెను ఆధ్యాత్మిక విలువల దేవతగా మార్చి, పక్కదారి పట్టిన కోబాడ్ చెత్త ఆలోచనల చర్చా వేదికపై మరోసారి ఆమెను బలిచేసే ప్రయత్నాన్ని అన్ని రకాలుగా వ్యతిరేకించాలి. అలా చేయడం ఆమెను కించపరచడమే అవుతుంది. ఆమె విద్యార్థులు, దళితులు, ఆదివాసులు, కార్మికులు, మహిళల మధ్య చేసిన కృషి మొత్తం నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే ఉద్దేశ్యంతో ప్రజలను సన్నద్ధం చేయడం కోసమే. ఆమె కృషిని కేవలం సామాజిక కార్యకర్తగా లేదా ట్రేడ్‌యూనియనిస్టుగా చెప్పి సంస్కరణవాద చట్రంలో ఆమెను బంధించవద్దు.



సంఘటితం చేయలేకపోయింది. అయినప్పటికీ నారాయణపట్నా, బందుగాం, మాలి దేవమాలి, కోరాపుట్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ మిలిటెంటు ఉద్యమాన్ని నడుపుతూ వచ్చింది.

వర్గపోరాటాన్ని గురించి ఎక్కడా రాయకపోయినప్పటికి దానికి వ్యతిరేకంగా రాయడం కోసం కోబాడ్ అపరిపక్వ ఉదాహరణను ఇస్తున్నాడు. ఆయన ఈ విధంగా అంటున్నాడు. "కమ్యూనిస్టులు తరచు వర్గ పోరాటం అన్న పదానికి మొరటు అర్థం ఇస్తారు. 'వర్గం'గా ఉన్న వ్యక్తులను నెగేట్ చేస్తారు. ఈ రకమైన ఆలోచన ఒక పక్క ఆర్థిక నిర్ణాయకవాదానికి దారి తీస్తుంది. మరో పక్క అడవినే తప్ప చెట్లను చూడకుండా పోతుంది. ఇది ప్రజలను కేవలం మార్పుకు సాధనాలు/పరికరాలుగా కుదించివేస్తుంది. మార్పు అసలు ఈ ప్రజల కోసమేనన్న విషయాన్ని మరిచిపోతుంది. ఇది ప్రతి ఒక్కరినీ ఒక చట్రంలో పెట్టివేస్తుంది. ఇక్కడ ఆవేశం, భావం మొదలయినవన్నీ 'బూర్జువా పాపాలు'. 'వర్గం'ను అంటిపెట్టుకుని ఉండడమే విలువ. ఇది 'మణి సిండ్రోమ్'కు దారి తీసినా సరే (కేరళకు చెందిన ఇతను తమను నిరసించిన/వ్యతిరేకించిన వారినందరినీ చంపుతామన్నాడు). అందుకని మానవత్వం వర్గేతరమైనదిగా చెబుతారు. అలాగే స్వేచ్ఛ, సంతోషాలను కూడా. కులం గురించి కూడా ఇలాగే అన్నారు..." (క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడం ఎండ్ పీపుల్స్ ఇమాన్సిపేషన్, పు. 17).

ఇది కూడా జార్ఖండ్ జైళ్ల కథ లాంటిదే. వాస్తవంగా ఇది ఒక చెట్టును మాత్రమే చూసి, అడవిని చూసినట్టుగా భావించడం. కేరళలో ఎవరో మణి చెప్పిన విషయం నేటి ఉద్యమానికి సంబద్ధత లేని విషయం, చరిత్రలో చీకటి కొనలో బంధించబడి ఉన్నది. కేరళలో ఏ గ్రూపూ కూడా ఈ విషయాన్ని గుర్తించడానికి సిద్ధంగా ఉండదు. కోబాడ్‌తో ఆయన ఏం మాట్లాడాడో ఎవరికి తెలుసు? పార్టీ దస్తావేజులలో ఎక్కడా దీని గురించి లేదు. అటువంటి దానిని తీసుకుని కోబాడ్ కమ్యూనిస్టులకు వర్గం గురించి మొరటైన అవగాహన ఉందంటూ అపరిపక్వ నిర్ధారణ చేసి దాన్ని రుద్దాలని చూస్తున్నాడు. మతి చెడిందా లేక కావాలని ఆరోపణలు చేస్తున్నాడా? దొంగే దొంగ అన్న చందంగా ఉంది కోబాడ్ పరిస్థితి.

అరెస్టయ్యి దిగజారిన వ్యక్తి ద్వారా రిపోర్టు తీసుకొని ఏకపక్షంగా నిర్ధారణలకు వచ్చి చెప్పడం సరైంది కాదు. ఇది వాస్తవ విరుద్ధంగా ఉంటుంది. ఈ రిపోర్టుల మీద ఆధారపడి తప్పుడు పద్ధతుల్లో స్వీయమానసిక ధోరణితో పార్టీ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమం మీద దాడి చేస్తున్నాడు. నారాయణపట్నాలో పార్టీ ప్రజలకు ఏ విధంగా దూరమయ్యిందో, జార్ఖండ్, తెలంగాణా జైళ్ల నుండి సంపాదించిన రిపోర్టును బట్టి అక్కడా అలాగే జరిగిందని ఆయన చెబుతున్నాడు. తను పార్టీ కమిటీల నుండి అధికారిక రిపోర్టులను సేకరించేందుకు ఎన్నడూ ప్రయత్నం చేయలేదు. దీనిని బట్టి అతనిలో నిజాయితీ లేదని అర్థమవుతుంది. ఇది పోలీసులు చేస్తున్న దుష్ప్రచారం లాగానే ఉంది.

"నిర్బంధం వలన ప్రజా పోరాటం కుప్పకూలింది. ప్రజలలో మాస్‌వర్క్ దెబ్బతినడం,

దళాలు, పార్టీ నష్టపోవడంతో పార్టీ ప్రజలకు దూరమై తమ అస్తిత్వం కోసం, తిండి కోసం, కాంట్రాక్టర్ల నుండి డబ్బులు వసూలు చేసుకునే తిరుగుబోతు దళాలుగా ఉనికిలో ఉంది." (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం పేజీ 157).

ఇది పార్టీ ప్రతిష్టతను మట్టిలో కలపడానికి చేసిన అత్యంత నీచకృత్యం. ఇది ప్రజల విముక్తి కోసం అత్యంత కష్టప్రదమైన జీవితాన్ని స్వీకరించి, ప్రాణాలొడ్డి పోరాడే ప్రజావీరులను అవమానించడమే. ఇది ప్రజాయుద్ధంలో తమ ప్రాణాలర్పించిన వేలాది అమరులను అవమానించడమే. ఇది చాకచక్యంతో కూడిన అవకాశవాద ప్రకటన. దీన్ని అన్ని వైపుల నుండి ఖండించాల్సిన అవసరం వుంది.

నక్సల్బరీ ఉద్యమ కాలం నుంచి విప్లవోద్యమం మీద దేశవ్యాప్తంగా నిరాటంకంగా నిర్బంధం కొనసాగుతున్నది. గడచిన 50 సంవత్సరాలకు పైగా పార్టీ, విప్లవోద్యమం, పాలక వర్గాలను ఎదుర్కొంటూనే వస్తుంది. 20 వేల కంటే ఎక్కువగానే పార్టీ కార్యకర్తలు, నాయకులు, విప్లవ ప్రజానీకం తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారు. అయినప్పటికి విప్లవోద్యమం అలలు అలలుగా విస్తరిస్తూ సామ్రాజ్యవాదులకు, దళారీ బూర్జువా వర్గానికి ఒక సవాల్‌గా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా సోదర మావోయిస్టు పార్టీలు భారత విప్లవోద్యమానికి తమ మద్దతును తెలుపుతున్నాయి. విషయం ఏదైనప్పటికీ ఒక సమగ్రమైన పరిశీలన లేకుండా పైపైన చూసి ఇలా తప్పుడు అంచనాకు వచ్చాడు. ఆయనలో మొదటి నుండే ఈ తప్పుడు ధోరణి ఉంది. అందువలన విప్లవోద్యమం యొక్క గమనం ఎగుడుదిగుడులుగాను, ఆటుపోట్లుగాను, పురోగమనం, తిరోగమనాలతో సాగుతున్నదని గతితార్కిక భౌతికవాద పద్ధతిలో ఆలోచించలేకపోయాడు. పిడివాద దృక్పథం వలన అనేక సందర్భాలలో ఆయన ఊగిసలాటకు గురయ్యాడు. ఈ విధంగా ఆయన ఉద్యమానికి దూరమయ్యాడు.

**కామ్రేడ్ అనురాధ భారత విప్లవ అరుణతారగా ఎల్లప్పుడూ వెలుగొందుతూనే ఉంటుంది**

విలువల చర్చకు సంబంధించిన ప్రాజెక్టులో ఆయన కామ్రేడ్ అనురాధను అడ్డం పెట్టుకున్నాడు. ఇది టక్కరితనంతో కూడిన అవకాశవాద పద్ధతి. మావోయిస్టు పార్టీ, దాని ప్రభావంతో ఉద్యమించే ప్రజల మనసుల్లో విప్లవోద్యమంలో అమరులైన కామ్రేడ్ల గురించి ఎంత గౌరవం, ఆత్మీయత వుంటాయో కోబాడ్‌కు తెలుసు. అమరవీరనారి కామ్రేడ్ అనురాధ గురించి మేమిక్కడ చర్చించాలనుకోవడం లేదు. కాని ఎవరైనా ఆమెను కించపరిస్తే సహించం. ఎందుకంటే ఆ కామ్రేడ్ భారత విప్లవం కోసం తన సర్వస్వాన్ని ధారపోసింది. ఆమె భారత విప్లవ నాయకురాలు. ఆమె భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యురాలిగా వుండింది. తన చివరి శ్వాస వరకు భారత నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం దీర్ఘకాలిక ప్రజాయద్ధ మార్గానికి అంకితమైంది. ఆమె మార్క్సిజం-లెనినిజం-మావోయిజం నుండి ఎప్పుడూ పక్కదారి పట్టలేదు. సాధ్యమైనంత మేరకు ఆమె ఈ సిద్ధాంతాన్ని భారతదేశ పరిస్థితులకు



అన్వయించడం కోసం తన సామర్థ్యాన్ని, సృజనాత్మకతను వినియోగించింది. వర్గ పోరాట కొలిమిలో రాటుదేలి ఒక ధృవతారగా నిలిచింది. ఇది వర్గ దృక్పథం నుండే అమల్లోకి వస్తుంది. కామ్రేడ్ అనురాధను ఏ సంకుచిత పరిధిలోకి కోబాడ్ కుదించాడో అది ఆమె వ్యక్తిత్వాన్ని, ఆమె కీర్తి వెలుగులను పూర్తిగా ప్రతిబింబించదు. పైగా కుంచింపజేస్తుంది. కామ్రేడ్ అనురాధ ముందు పీఠీన నిలిచే నాయకుల్లో ఒకరు అనడంలో సందేహం లేదు. కోబాడ్ చెప్పిన (ఆమె) విలువలు వాస్తవంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సర్వసాధారణ ఆచరణలో ప్రతిఫలించేవి. అనురాధ ఇంతకన్న ముందుకు వెళ్లి ఎంతో ఎత్తుకు చేరుకుంది. నిజమే పార్టీలో కొన్ని మినహాయింపులుంటాయి. కొన్ని "చాణక్య సింద్రోమ్", "బ్లాక్&వైట్ కేటగిరీ" (కోబాడ్ కేటగిరీ)లు తలెత్తుతుంటాయి. ఉద్యమం పురోగమనంలో వున్నప్పుడు దానిపై స్వారీ చేస్తూ వీళ్లు తమ కారణంగానే అంతా జరుగుతున్నట్టు గర్విస్తారు. కాని తాత్కాలిక వెనకంజ పరిస్థితి వచ్చిందంటే చాలు బాధ్యతల నుండి పారిపోతారు. వీరు వర్గపోరాట తీవ్రతతో లేదా శత్రువుతో ముఖాముఖి తలపడినప్పుడు (అరెస్టు, జైలు, ఎదురుకాల్పులు) బయటపడతారు. కామ్రేడ్ అనురాధ చిన్న పిల్లల నవ్వు, ముఖంపై ఆంతరంగిక భావాన్ని వ్యక్తపరచడం, నిర్మొహమాటంగా మాట్లాడడం, మొదలయిన పరిమిత ప్రాతిపదికలకు కుదించి, విలువలకు మోడల్‌గా చూపించి, వాస్తవంగా ఆమెను కించపరుస్తున్నాడు. విలువలు ఆకాశం నుండి వూడిపడవు. వ్యక్తి తన ఆచరణ ద్వారా వాటిని పొందుతాడు. అలా రాటుదోలకపోవడం వలన కోబాడ్ పతనం అయ్యాడు. అదే కొలిమిలో రాటుదేలి అనురాధ గొప్ప కమ్యూనిస్టు కాగలిగింది.

"వర్గపోరాట కొలిమిలో రాటుదేలడం ద్వారా మాత్రమే కమ్యూనిస్టు మేలిమి బంగారం కాగలుగుతాడు" (1966లో కామ్రేడ్ చారుమజుందార్ రాసిన 'రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడి రైతాంగ పోరాటాన్ని ముందుకు తీసుకువెళదాం' వ్యాసంలో).

కామ్రేడ్ అనురాధ నిరంతరం వర్గపోరాటంలో వుండింది. రోడ్లపై ప్రజలతో కలిసి ఊరేగింపుల్లో నినాదాలు ఇస్తూ, ఫ్యాక్టరీ గేట్ల దగ్గర ఉపన్యాసాలు ఇస్తూ, ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా ప్రజలతో కలిసి పోరాడింది. బుద్ధిజీవులలో కృషి చేసి వారిలో వర్గ దృక్పథంతో ధృవీకరణ తీసుకురావడంలో సఫలమయింది. విద్యార్థులను విప్లవానికి ప్రేరేపిస్తూ, మహిళలకు ఆత్మగౌరవంతో నిలబడేలా ధైర్యాన్నిస్తూ, వర్గపోరాటంలో ప్రజల మధ్య నీటిలో చేపలా కలిసిపోయింది. ఫ్యాక్టరి యజమానుల గూండాలు ఆమెను ఎత్తుకెళ్లి తాళ్లతో బంధించినప్పటికీ ఆమె బెదరలేదు, లొంగలేదు. ప్రజలతో సజీవ సంబంధాలను నెలకొల్పుకుంది. సిద్ధాంతంపై గట్టిగా నిలబడి పనిచేసింది. ప్రజాయుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొని అనుభవం సంపాదించింది. అందుకే సహజంగానే వర్గయుద్ధం, వర్గపోరాట ప్రక్రియ వ్యక్తిలో ఉన్నత విలువలను ప్రతిష్టిస్తుంది. ఆమెను ఆధ్యాత్మిక విలువల దేవతను చేసి అవమానించవద్దు. అలా చేసి భారత విప్లవోద్యమానికి ఆమె అందించిన నిజమైన సేవలను కుంచింపజేసేందుకు ప్రయత్నిస్తున్నాడు.

వ్యక్తులకు సంప్రాప్తించే ఆలోచనలు తిరిగి మానవులను మారుస్తాయి. ఈ విధంగా వ్యక్తి ఆ సమాజ నిర్మాణంలో చురుకుగా సకారాత్మక పాత్రను నిర్వహిస్తాడు. సమాజంలో కూడ తప్పుడు ధోరణులు గల మనుషులు కూడా ఉంటారు. వీరు నకారాత్మక పాత్రను పోషిస్తారు. వీరు నియంతలు కూడ అవుతారు. సమాజ పురోగమనానికి అడ్డుగోడలుగా తయారవుతారు. అందువలన సమాజాన్నైనా, ఏ నిర్మాణాన్నైనా ప్రధానం చేసి ఒక విషయానికి సంబంధించిన సూత్రాన్ని రూపొందించాలి. సమాజంలో మొదట స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఉండాలి. సమాజం, వర్గసమాజంగా మారిన తరువాత వేల సంవత్సరాల నుండి మానవుడు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతూ వస్తున్నాడు. ఫ్రాన్స్ విప్లవంలో బూర్జువా వర్గం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదాన్ని ఇచ్చింది. కార్మికవర్గంతో సహా అందరూ ఇదే నినాదంతో పోరాడారు. కాని తరువాత బూర్జువా వర్గం దోపిడీని కొనసాగించడం కోసం ఈ నినాదాన్ని ఉపయోగించుకున్నది. నేడది స్వేచ్ఛా వాణిజ్యానికే పరిమితమయ్యింది. స్వేచ్ఛా, ప్రజాస్వామ్యం కోసం, కార్మికవర్గం తిరిగి పోరాటం చేయవలసే ఉంది. అందులో భాగంగానే కార్మికవర్గం అధికారం కోసం పోరాడాలి. కార్మికవర్గం సాధించే రాజ్యాధికారం ద్వారానే మెజారిటీ ప్రజలకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి హామీ ఉంటుంది. సోషలిజం నిర్మాణం కాబడుతుంది. అందువలన కార్మికవర్గ నియంతృత్వాన్ని అమలు చేస్తూ సాంస్కృతిక విప్లవాల ద్వారా మనిషిని సమాజాన్ని మార్చే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా 90 శాతం ప్రజలకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం లభిస్తుంది. మరొక మార్గం లేదు.

**నిస్వార్థ భావనతో అత్యున్నతమైన మానవ విలువల కోసం ప్రజా విముక్తి మార్గంలో వేలాది మంది త్యాగం అంతర్గత సేచ్ఛకు సంబంధించిన ఉన్నతమైన విలువ**

భారత కమ్యూనిస్టుల్లో కూడ మంచి విలువలు లేవని కోబాడ్ అంటున్నాడు. అంతర్గత ప్రజాస్వామ్యం కూడ లేదంటున్నాడు. కమ్యూనిస్టు పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతి, విమర్శ-స్వయం విమర్శ నామమాత్రమే అంటున్నాడు. నిర్మాణాలలో నాయకత్వం, క్యాడర్ల మధ్య సంబంధం ఆఫీసులో బాస్-క్లర్క్ నడుమ సంబంధం లాంటిదే అంటున్నాడు. కోబాడ్ ఇలా అనడం పార్టీపై బురద చల్లడానికి చేస్తున్న విఫలయత్నం తప్ప మరేమి కాదు. ఇప్పటి వరకు తన జీవిత కాలంలో ఉన్నత స్థాయి మేధావిగా పొందిన గుర్తింపుతో గర్వపడుతున్నాడు. కాని ఉద్యమం ముందున్న సైద్ధాంతిక రాజకీయ సవాళ్లను పరిష్కరించి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో విఫలమయ్యాడు. తన ఆలోచనలను అమలు చేయడంలోనూ ఫెయిల్ అయ్యాడు. ఎందుకంటే ఆయన ఫీల్డ్‌లోకి దిగనేలేదు. తాను నాయకత్వంలో ఉన్న మహారాష్ట్ర ఉద్యమాన్ని సంస్కరణవాద ఊబిలో కూరుకు పోకుండా కాపాడలేకపోయాడు. ఉద్యమ సమస్యలపై శ్రద్ధ తక్కువ. కానీ నాయకత్వ వ్యక్తులలో ఎవరు గొప్ప అనే దానిపై ఎక్కువకెక్కువ శక్తిని ఖర్చు చేసే మేధావి ఇతరులపై బాధ్యతను రుద్దడం సరైనదే అనుకుంటాడు.



కారణం. రష్యా విప్లవం తరువాత యూరప్ దేశాలలో సోషలిస్టు విప్లవాలు జరగకపోవటం, 1923 వరకు ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ సాపేక్షిక స్థిరత్వాన్ని సాధించడం, 1929 తరువాత మహా మాంద్యం సమయంలో విప్లవాలను ముందుకు తీసుకువెళ్లే విషయంలో కార్మికవర్గం విఫలం కావడం, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత 1950, 1960ల మధ్య వరకు పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభం నుండి బయటపడి, ఒక మేరకు అభివృద్ధిని సాధించడం, అనేక దేశాల్లో ప్రభుత్వాల జోక్యంతో సంక్షేమ పథకాలను అమలు జరపడం, సోషలిస్టు దేశాలుగా చెలామణీలో ఉన్నవి ఒకటొకటిగా పతనం కావడం, ముఖ్యంగా 1989-90 నాటికి సోవియట్ యూనియన్ మరియు తూర్పు యూరప్ పరిణామాలు- మారుతున్న వాస్తవిక పరిస్థితులకు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అన్వయించకపోవడం, మార్క్సిస్టు మూల సూత్రాలను పిడివాద సూత్రాలుగా తీసుకోవడం మొదలయినవి ఒక రకమైన సమస్య అయితే నిజానికి, మార్క్స్-ఏంగెల్స్ రచనలను వివిధ పద్ధతుల్లో అర్థం చేసుకోవడం, వాటిని వ్యాఖ్యానించడం మరొక రకమైన సమస్య.

స్వీయాత్మక మార్క్సిజం లేక మానవతావాద మార్క్సిజం. వీరిలో అత్యధికులు విప్లవ కాల్పనికవాదులు. ఆల్‌దూజర్, అతని అనుచరులు ఈ రకమైన మానవతావాద మార్క్సిస్టు గ్రూపుకు చెందినవారు. వీరిలో కూడా మార్క్సిజం పట్ల భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వీరికి (జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ పరిశోధనా సంస్థకు చెందినవారు 1923లో దీనిని స్థాపించారు. ఇది 10 సంవత్సరాలు పనిచేసింది. హిట్లర్ అధికారంలోకి వచ్చాక ఈ సంస్థలో చాలామంది అమెరికా వెళ్లిపోయారు. వీరిలో ప్రముఖులు మేక్స్‌హర్క్ హేమర్, హర్‌బర్ట్ మ్యాక్యూస్, థియోడర్ ఆడార్నో, ఎరిక్‌ఫ్రాం, లెవెంథాల్, హుబరమన్) విజ్ఞానశాస్త్రం మీద కంటే తత్వశాస్త్రం మీద విశ్వాసం ఎక్కువ. హర్‌బర్ట్ మ్యాక్యూస్ వంటి వారు ఆధునిక సైన్సును, టెక్నాలజీని పూర్తిగా వ్యతిరేకించే వైఖరి తీసుకున్నారు.

ఈ ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్లో దాదాపు అందరూ సామాజిక, సాంస్కృతిక విషయాలను ఆర్థిక పునాదికి పరిమితం చేయడాన్ని వ్యతిరేకిస్తారు. పునాది ఉపరితలం ఒకదానికొకటి చర్య ప్రతిచర్య జరుపుకుంటాయంటారు. వివిధ విషయాలకు 'సాపేక్షిక స్వతంత్రత' ఉండాలంటారు. రాడికల్ రాజకీయ మార్పుల కోసం చైతన్యం, స్వీయాత్మక ఆలోచనలు, సంస్కృతి, సిద్ధాంతం, సోషలిజాలను పరిశోధించవలసిన అవసరం ఉందంటారు.

1960 దశకంలో ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థి మొదలయిన ఉద్యమాలు, వామపక్ష భావజాలం పునరుజ్జీవనంతో పశ్చిమ దేశాల మార్క్సిస్టుల సిద్ధాంతాలకు ప్రతిష్ఠ పెరిగింది. అయితే మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ఆర్థిక నిర్ణాయకవాదానికి ప్రాముఖ్యతనిస్తుందని, పునాది ఉపరితలానికి మధ్య ఉన్న సంబంధాన్ని యాంత్రికంగా చూస్తుందని చెప్పే వీరందరూ పశ్చిమ దేశాల మార్క్సిస్టులను ఆశ్రయిస్తారు. మానవ స్వభావం, ప్రవృత్తి, వాటిలో మార్పులకు

సంబంధించిన విషయాలు, పునాది, ఉపరితలానికి సంబంధించిన చర్య, ప్రతిచర్య వగైరా విషయాలు మార్క్సిజంలో లేవని చెపుతారు. కాని మార్క్స్ నుండి మావో వరకు ఈ విషయాలు చెపుతూ వచ్చారు. ఈ సమస్య మీద ఇదే దస్తావేజులో వివిధ సందర్భాలలో వారి రచనల నుండి మార్క్సిజం–లెనినిజం–మావోయిజం అనేది సమగ్ర సిద్ధాంతం అని చెప్పాము. మార్క్సిజాన్ని ఆర్థిక నిర్ణాయకవాదం అన్న వారిని మార్క్స్–ఏంగెల్స్‌లు తీవ్రంగా విమర్శించారు. ఆ తరువాత మావో ఉపరితలంలో వర్గ పోరాటాన్ని కొనసాగించడానికి చాలా ప్రాధాన్యతను ఇచ్చారు. అంతేగాకుండా దానికి సిద్ధాంత రూపం ఇచ్చి ఆచరణలో సాంస్కృతిక విప్లవం కొనసాగించారు.

ఈ విధంగా కోబాడ్ విప్లవ రాజకీయాల నుండి పతనమై, మార్క్సిజం–లెనినిజం–మావోయిజాన్ని విడిచిపెట్టి బర్న్‌స్టీన్, ఫ్రాంక్‌ఫర్ట్ సిద్ధాంతకారుల సరసన నిలబడ్డాడు. ఆయన అంతకంటే ముందుకు పోయి ఫ్రాంక్‌ఫర్ట్ స్కూలు సిద్ధాంతాలను కూడ మించిపోయి ఆధ్యాత్మికవాదం ఒడిలోకి చేరుకున్నాడు. విప్లవం సంక్షోభ పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇటువంటి వ్యక్తులు బయటపడడం సహజమే. అయితే ఇటువంటి వ్యక్తులను పక్కకు నెట్టి విప్లవోద్యమం ముందుకు పోవడం కూడ అనివార్యమే.

**విలువల చర్చ – కోబాడ్ మార్క్సిస్టు వ్యతిరేక అవగాహన**

**విలువలు (ఆర్థిక విషయాలు కాకుండా మనిషి ఆచరణలో వ్యక్తమయ్యే గుణాలు)**

కోబాడ్ తన వ్యాసాలలో, పుస్తకంలో విలువల గురించి చాలా చర్చించాడు. మంచి విలువలు లేని కారణంగా ప్రపంచంలో సోషలిజం ఓడిపోయిందని, కమ్యూనిస్టు ఉద్యమం బలహీన పడిందని (ఆయన మాటల్లో కుళ్ళిపోయిందని) అన్నాడు. ఆయన చెపుతున్నది ఏమంటే విలువ అనేది వ్యక్తి ఆంతరంగిక విషయం, వేలాది, వందలాది సంవత్సరాల నుండి ఋషులు, మునులు, మహాత్ములు, సన్యాసులు, గురువులు, మత, ఆధ్యాత్మిక భావజాలాల్లో ఇవి చెప్పబడ్డాయి. మార్క్సిజం వీటికి ప్రాధాన్యతను ఇవ్వదు. మనుషుల విలువల గురించి కోబాడ్ మంచి విలువలు, చెడు విలువలు అనే రెండు కేటగిరీలుగా చెబుతున్నాడు. విలువలు మనుషుల పుట్టుకతో వస్తాయని ఆయన చెపుతున్నాడు. ఇవి పదార్థానికి అతీతం అని అంటున్నాడు.

మార్క్స్ ఈ విధంగా చెప్పాడు.

“జాతి స్వయం సృష్టిని (సమాజం అంశంగా), ఆ తరువాత పరస్పరం ముడిపడి ఉన్న అంతస్సంబంధిత వ్యక్తుల వరుస క్రమాన్ని ఒకే వ్యక్తిగా గ్రహించవచ్చు. తనకు తాను సృష్టించుకోవడంలో ఉన్న ప్రశ్నను ఇది నెరవేరుస్తుంది. ఇక్కడ ఖచ్చితంగా వ్యక్తులు శారీరకంగాను, మానసికంగానూ ఒకరు మరొకరిని తయారు చేసుకుంటారు, తమను తాము విడిగా తయారు చేసుకోలేరు” – కార్ల్ మార్క్స్, ‘ది జర్మన్ ఐడియాలజీ’, 1845.



మావో చెప్పినట్టుగా కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం ఆచరణలో కేవలం మెజారిటీ, మైనారిటీ పద్ధతిని పాటించడం కాదని మావో చెప్పాడు. జీవం తొణికిసలాడే రాజకీయ వాతావరణంలో ఈ సూత్రం అమలవుతుందని మావో చెప్పాడు. అందువల్ల కమ్యూనిస్టు పార్టీలలో ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఐక్య మానసికతతో పని చేస్తారు. పార్టీలో రాజకీయంగా, శక్తివంతంగా పని చేస్తూ శత్రువును ఎదుర్కోవడంలో ప్రజలకు నాయకత్వం వహించడంలో అది మార్గదర్శకత్వం వహిస్తుంది. అందువల్లనే నగ్జల్బరీ పోరాట సమయంలో వేలాది మంది ప్రజలు స్వేచ్ఛగా విప్లవం కోసం తమ ప్రాణాలను అర్పించారు. మెజారిటీ పేరుతో కొంత మంది బలవంతంగా నియంతృత్వ పోకడలు పోతే, అటువంటి వాతావరణం పార్టీలో ఉంటే నాయకత్వంలో వేలాదిమంది ప్రజలు ఇన్ని బలిదానాలను ఎందుకు చేస్తారు. విప్లవోద్యమంలో త్యాగానికి భయపడి ఉద్యమం నుండి పారిపోయే కోబాడ్ వంటి వ్యక్తులు ఇటువంటి ఆరోపణలే చేస్తారు. అంతేకాక, పార్టీలో ప్రజాస్వామ్యం లేదని, కమ్యూనిస్టు పాలనలో నియంతలు ఉద్భవించారని, అక్కడ పూర్తిగా నియంతృత్వమే ఉంటుందని అంటూ సామ్రాజ్యవాదులతో గొంతు కలిపి దుష్ప్రచారం చేస్తున్నాడు. ఆయన పార్టీలో ఉన్నప్పుడు, నిర్మాణ పద్ధతులకు భిన్నంగా, క్రమశిక్షణకు భిన్నంగా అతి ప్రజాస్వామ్యంతో వ్యవహరించాడు. అందువల్లనే పార్టీ మౌలిక నిర్మాణ సూత్రమైన కేంద్రీకృత ప్రజాస్వామ్యం మీద దాడి చేస్తున్నాడు.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నిర్మాణ సూత్రాలలోని 6,7 అర్టికల్స్ గురించి ఈ విధంగా స్పష్టం చేసాయి – “కేంద్రీకృత ప్రజాస్వామ్యం కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలన్నింటినీ కేంద్రీకృతం చేసేందుకు పార్టీ నాయకత్వానికి సాధారణ కార్యకర్తలకు మధ్య, అదే విధంగా మొత్తం పార్టీకి, పీడిత ప్రజలకు మధ్య అత్యంత సజీవ సంబంధాలను పెంపొందించుకొనేందుకు ఉపయోగపడుతుంది. కోబాడ్ చెప్పినట్టుగా ఈ సూత్రం ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను హరించేది కాదు. కోబాడ్ ఏం చెపుతున్నాడంటే ప్రజాస్వామ్యం రాజ్యాన్ని నిర్మాణం చేసే సమస్యకు సంబంధించినది కాదని అంటున్నాడు. అది వ్యక్తి లోపల ఉండవలసినదిగా చెపుతున్నాడు. వ్యక్తులలో ప్రజాస్వామిక ఆలోచనలు ఉండవలసిందే. అది ప్రజాస్వామ్యానికి ఉపయోగపడుతుంది. కాని సమాజంలో రాజకీయ కార్యాచరణ ద్వారా మార్పు జరిగినప్పుడు వ్యక్తుల్లో కూడా మార్పు వస్తుంది. వ్యక్తి సమాజంలో భాగంగానే ఉన్నాడు. సమాజానికి దూరంగా వ్యక్తి జీవించలేడు. హిందూ తత్వశాస్త్రం చెబుతున్నట్టు వ్యక్తి సమాజానికి దూరంగా పోయి తపస్సు చేస్తే జ్ఞానం వస్తుందని చెప్పడం ఒక భ్రమ. ఇది సమాజాన్ని మోసం చేసి తమ పొట్ట నింపుకునేందుకు ఉపయోగపడే తత్వశాస్త్రం తప్ప మరొకటి కాదు. పోనీ ఎవరైనా ఒక వ్యక్తికి తన సుదీర్ఘ ఆలోచనల ద్వారా జ్ఞానం వచ్చిందని అనుకుందాం. అప్పుడు కూడ అది సామాజికంగా వచ్చిన అనుభవమే తప్ప మరొక రకంగా వచ్చినది కాదు. మార్క్సిజం ప్రకారం మానవ సమాజంలో ఉత్పత్తి విధానం మీద ఆధారపడే మనిషి ఆలోచనలు రూపొందుతాయి. సమాజం నుండి

గురించి మాట్లాడడం నిజాయితీలేనితనం అవుతుంది.

## కేంద్రీకృత ప్రజాస్వామ్యం

"ప్రజాస్వామ్యానికి మూలం నిర్మాణం కాదు. అది మానవీయంగా ఉండాలి. పొందిక ఎలా ఉన్నప్పటికీ వ్యక్తులతో కూడిన (ముఖ్యంగా నాయకులు) రాజ్యం/పార్టీ/సంఘాలు ప్రజాస్వామికంగా లేనప్పుడు, సంస్థ ప్రజాస్వామికంగా ఎలా ఉండగలుగుతుంది? నిర్మాణాన్ని మార్చినంత మాత్రాన దాని సారాంశం మారదు. కేంద్రీకృత ప్రజాస్వామ్య నిర్మాణం పట్ల కమ్యూనిస్టు అవగాహనను సైద్ధాంతికంగా చూస్తే, దీనిని మించిన ప్రజాస్వామికమైనదేదీ ఉండదు. ఈ సిద్ధాంతం ప్రకారం మెజారిటీ వ్యక్తులే నిర్ణయిస్తారు. మిగిలిన వారు తప్పనిసరిగా దాన్ని పాటించాలి. అయితే ఆచరణలో చూస్తే, నాయకులు వారి ముఠా నిర్ణయిస్తే మిగిలిన వారు ఒప్పుకుని తీరాలి..." (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 209).

కేంద్రీకృత ప్రజాస్వామ్యం కమ్యూనిస్టు పార్టీకి ప్రాణసమానమైనది. కోబాడ్ చెపుతున్నట్లు ఎవరో ఒక వ్యక్తి, ముఠా నిర్ణయిస్తే, మిగిలిన వారు ఇష్టమున్నా లేకున్నా దానిని అమలు జరపాలనేది ఉండదు. ఆయన అవకాశవాద పరాకాష్టకు చేరుకుని దీన్నే నిజమని అందరినీ నమ్మమంటున్నాడు. ఇదే సూత్రం ప్రకారం ఆయన కేంద్ర కమిటీలో 40 సంవత్సరాలు పని చేసాడు. 1985లో వచ్చిన సంక్షోభంలో కేంద్ర కమిటీలోని మెజారిటీ అభిప్రాయాన్ని పార్టీ అంతటా అమలు జరపాలని పట్టుబట్టి చివరికి కేంద్ర కమిటీలో విభజనకు కారణమయ్యాడు. ఈ సూత్రం పట్ల ఆనాడు లేని అభ్యంతరం నేడు ఎందుకు? నేడు పతనమై అవకాశవాద పద్ధతులలో ఈ నిర్ణయానికి వచ్చాడు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్ర సారాంశాన్ని అర్థం చేసుకోకుండా కుతర్కం చేస్తున్నాడు. కమ్యూనిస్టు పార్టీల్లో కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని ఎలా అమలు జరపాలో మావో సైద్ధాంతికంగా ఈ విధంగా వివరించాడు.

"మనం కేంద్రీకృతం-ప్రజాస్వామ్యం, ఈ రెండూ ఉండే, క్రమశిక్షణ-స్వేచ్ఛ, ఈ రెండూ ఉండే, ధ్యేయంలో ఐక్యత-వ్యక్తికి మనస్థిమితం ఈ రెండు ఉండే, జవజీవాలతో తొణికిసలాడుతూ శక్తివంతంగా ఉండే రాజకీయ వాతావరణాన్ని సృష్టించాలి. మనం పార్టీ లోపల, వెలుపల కూడా ఇటువంటి రాజకీయ వాతావరణాన్ని సృష్టించాలి. ఈ రాజకీయ వాతావరణం లేకపోతే, ప్రజల ఉత్సాహాన్ని జాగృతం చేయడం అసాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యం లేకపోతే మనకు ఇబ్బందులను అధిగమించడం సాధ్యం కాదు. అయితే కేంద్రీకృతం లేకపోతే, అలా చేయడం మరీ అసాధ్యమవుతుందన్నదీ నిజమే. అయితే ప్రజాస్వామ్యం లేకపోతే, కేంద్రీకృతమూ ఉండదు." (మావో సంకలిత రచనలు, 8వ సంపుటం, పు. 328, 'చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ నిర్వహించిన విస్తృత వర్కింగ్ కాన్ఫరెన్సులో ప్రసంగం', 1962 జనవరి 30). మావో ఈ విధంగా మావో కేంద్రీకృత ప్రజాస్వామ్య సారాంశాన్ని విపులీకరించాడు.



మంచి విలువలకు నమూనాగా అమరురాలైన కామ్రేడ్ అనురాధను ముందు పెడుతున్నాడు. ఉద్యమ సమస్యలకు పరిష్కారాన్ని వెతుకుతూ ఆయన రూపొందించిన విలువల మోడల్ సంకుచితమైనది, వర్గసంకరమైనది, వర్గపోరాటానికి అతీతమైనది, ఆధ్యాత్మికమైనది. ప్రాచీన జంతువుల కథలలో నుండి మనుషుల విలువలను తీసుకోవాలంటున్నాడు. ఇది సరిగ్గా ప్రాథమిక స్కూల్ పిల్లలకు విలువలు నేర్పించడం వంటిది. విలువల నిర్మాణంలో వర్గ పోరాటం మొత్తంగానే మాయమైంది. ఇది వ్యక్తి కేంద్రమైంది. సమాజానికి బదులు వ్యక్తికి ప్రథమ స్థానాన్ని ఇచ్చేది. ఇది ఆధ్యాత్మిక ప్రవచనం కంటే మరేమీ కాదు. ఇక్కడ చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే తను అధికంగా ప్రేమించే కామ్రేడ్ అనురాధ కార్మికవర్గ విలువలను అవమానించే, వక్రీకరించే పద్ధతిలో ముందుకు తీసుకువస్తూ తను సంకల్పించిన సోకాల్డ్ ఉన్నత ఆలోచనల ప్రణాళిక కోసం ఉపయోగించుకుంటున్నాడు. ఇక్కడ కావాలనే ఒక విషయాన్ని దాచి పెడుతున్నాడు. అది ఏమిటంటే పిల్లల నిర్మలమైన చిరునవ్వు, ముఖంపై అంతర్గత భావాలు ద్యోతకమవడం, పీడిత వర్గాలు లేదా ప్రత్యేక సామాజిక సెక్షన్ల పట్ల అమితమైన ప్రేమను కలిగి ఉండడం, స్నేహ స్వభావం, శత్రు వర్గాలంటే ద్వేషం వంటి విలువలన్నీ కార్మికవర్గ ప్రాపంచిక దృష్టికోణం నుండి అంటే స్వంతాస్తిని విడిచి, వర్గరహిత సమాజ స్థాపన కోసం పోరాటం చేయడం వలన కమ్యూనిస్టు విప్లవకారుల్లో ఉంటాయి. ఆదివాసులు, పీడిత ప్రజలలో స్వంతాస్తికి సంబంధించిన భావన వారి భౌతిక జీవిత వాస్తవానికి అనుగుణంగానే తక్కువగా ఉంటుంది. ప్రకృతితో ఉన్న అనుబంధం వలన ఆదివాసులు, పీడిత ప్రజలలో ఈ లక్షణాలు ఉండడం సహజం. అనురాధ కమ్యూనిస్టు సమాజ నిర్మాణం కోసం పూర్తిగా అంకితమైన కామ్రేడ్ అయినందువలన ఈ విలువలన్నీ ఉండటం స్వాభావికమే. అందువలన సమాజాన్ని మార్చే ప్రక్రియలో నిజాయితీగా వర్గపోరాటంలో తమ పాత్రను నిర్వహించే వారిలో ఈ లక్షణాలు ఉంటాయి. ఇది వర్గ సమాజం. వర్గ యుద్ధం నడుస్తూనే ఉంది. ఇందులో ఆధ్యాత్మిక విలువలతో కొనసాగడం వీలుపడదు.

చైతన్యంలోని వివిధ రూపాలైన నైతికత, మతం, సిద్ధాంతం మొదలగు వాటికి స్వతంత్ర అస్తిత్వం లేదు. ఆయా సమాజాల్లో ఉత్పత్తి విధానాన్ని బట్టి వాటి విలువలు మారుతూ ఉంటాయి. ఒక సమాజంలో గుర్తింపు పొందిన విలువలు మరొక సమాజంలో అందుకు విరుద్ధంగా మారతాయి. ఉదాహరణకు భూస్వామ్య వ్యవస్థలో ఉమ్మడి కుటుంబాలు వాటికి సంబంధించిన నైతికత సామాన్య విషయమే. ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను కొనసాగించేందుకు వీలుగా అవసరమైన విలువలను ఆ సమాజం స్వీకరించింది. అదే విధంగా పెట్టుబడిదారీ సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై, ఒంటరి కుటుంబాలు ఏర్పడడంతో, దానికనుగుణమైన విలువలు ఏర్పడతాయి. భూస్వామ్య ఉత్పత్తిలో భూమి కేంద్ర వస్తువుగా ఉండి, మొత్తం కుటుంబమంతా ఆ ఉత్పత్తిలో పాల్గొంటుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో దాని అవసరం లేదు. అందువలన ఆ ఉత్పత్తికి అనుకూలంగా మానవుల చర్యలు మార్పు చెందుతాయి.

దానికనుగుణంగా విలువలు మారతాయి. ప్రజలు ఆ విలువలను అనుసరిస్తారు. ఒక వ్యవస్థలో నివసించే మానవులు ఈ విలువలకు ఒకే రకంగా స్పందిస్తారు. సాధారణంగా మానవులు కష్టపడి జీవించాలని కోరుకుంటారు. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదారులు, కార్మికులను, పీడితులను దోపిడి చేసి లాభాలు సంపాదించే విలువలను ఆచరిస్తారు. స్వంతాస్తులు లేని కార్మికులు సమిష్టి జీవన అలవాట్లను, అందుకు అవసరమయిన విలువలను ఆచరిస్తారు. అందువల్ల విలువలు సాపేక్షికమైనవి. వివిధ సమాజాల ఉత్పత్తి పద్ధతుల మీద ఆధారపడుతూ సంస్కృతిలో భాగమై ఉంటాయి. కాని వర్గ సమాజంలో వర్గాల ఆధారంగానే ఈ విలువలు వ్యక్తీకరించబడతాయి.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో ఆనందం లేదని కోబాడ్ కూడ ఒప్పుకుంటున్నాడు. మరి ఒక వైపు సమాజం మార్పుకు మార్క్సిజం–లెనినిజం–మావోయిజం విఫలం అయిందని అంటున్నాడు. అందువలన ఆయన విలువల ప్రణాళిక గురించి చెపుతున్నాడు. ఈ విలువలు వ్యవస్థను మార్చలేవు. గడిచిన సమాజాలన్నీ విప్లవాల ద్వారానే మారాయి. పెట్టుబడిదారీ–సామ్రాజ్యవాద వ్యవస్థను మార్చాలంటే విప్లవం అవసరం. విలువలు, ఆధ్యాత్మికవాదం గురించి మాట్లాడడమంటే నిష్క్రియాపరత్వమే. సోషలిస్టు సిద్ధాంతంలో ప్రగతిశీల ఆలోచనలను సూత్రబద్ధం చేసారు. అక్కడ స్వంతాస్తి లేదు. కమ్యూనిజంలో మెజారిటీ ప్రజలకు స్వతంత్రత, సమానత్వం, అందరికీ సమానాధికారాలతో కూడిన సుఖవంతమైన జీవనానికి సంబంధించిన కార్యక్రమం ఉంటుంది. ప్రస్తుత సమాజంలో 90 శాతం మందికి అటువంటి అవకాశం లేదు.

సమాజంలో విప్లవం ద్వారా వచ్చే మార్పుతోనే అటువంటి ఆనందం లభిస్తుంది. ఏ వర్గం అధికారంలో ఉంటే ఆ వర్గ ప్రయోజనాలను అది నెరవేరుస్తుంది. పెట్టుబడుదారులు అధికారంలో ఉంటే వారి ప్రయోజనాలను కాపాడే రాజ్యం, రాజ్యాంగం అమలులో ఉంటాయి. కార్మికవర్గం అధికారంలో ఉంటే మెజారిటీ ప్రజలకు ఉపయోగం ఉంటుంది. ఎందుకంటే కార్మికవర్గానికి స్వంతాస్తి లేదు. లాభాల కోసం ప్రజల రక్తాన్ని పీల్చాల్సిన అవసరం ఉండదు. కార్మికవర్గం శ్రమ, పంపకాలు, సంపదలో సమానత్వ భావన కలిగి ఉంటుంది. ఉత్పత్తిలోను, ఉత్పత్తి సంబంధాల్లోను మౌలికమైన మార్పు తీసుకువస్తుంది. అందువలన సమాజంలోను, వ్యక్తుల్లోను కొత్త విలువలు ముందుకు వస్తాయి. రోమ్‌ను ఒక్క రోజులో నిర్మించడం సాధ్యం కాదు. సోషలిజంలో కూడ త్వరత్వరగా ఈ అన్ని మార్పులు జరిగే అవకాశం లేదు. ఓడిపోయిన సామ్రాజ్యవాదులు, పెట్టుబడుదారులు, భూస్వాములు అనేక ఆటంకాలు కల్పిస్తారు. సమాజం మీద వారి ఆలోచనల ప్రభావం కూడ ఉంటుంది. అందువలన రాజ్యాధికారం స్వాధీనం చేసుకున్న తరువాత కార్మికవర్గం ఉపరితలంలో అనేక సాంస్కృతిక విప్లవాలను నిర్వహించవలసి ఉంటుంది. ఈ విధంగా వర్గ పోరాటాన్ని నిర్వహించడం, విద్య గరపడం ద్వారా వ్యక్తుల్లో ఈ



(ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 216).

వ్యక్తి జాగరూకతతో సోషలిజంలోకి పరివర్తన, వ్యక్తిగత జీవన పద్ధతి మరియు సామూహిక జీవన పద్ధతి సహ అస్థిత్వం, స్వదేశీ అనే బహుమానం (ఆర్‌ఎస్‌ఎస్ వాళ్ల ఒక విభాగం కూడ వుంది) ఇది బూర్జువా కార్యక్రమం కాదా? రాజీవ్ దీక్షిత్ ఉపన్యాసాలలో ప్రశ్నలను లేవనెత్తడం బాగుంటుంది. కాని వాటి జవాబులను రాజకీయార్థిక రంగాలలో అమలు చేయలేం. ఎందుకంటే ఆయన వ్యవస్థ మార్పుకు సంబంధించిన చలనపు ఇంజన్‌ను వదిలిపెట్టి, వాహనాన్ని అదిలించే ప్రయత్నం చేస్తాడు. కోబాడ్ వాహనానికైతే ఇంజనే (వర్గపోరాటం) లేదు. డబ్బుకి, అధికారానికి సంబంధించిన చెడుల నకారాత్మక ప్రభావాన్ని ఎదుర్కోవడానికి విలువలు, స్వేఛ్చా, స్వాతంత్ర్యాలు అవసరమవుతాయని చెబుతున్నాడు. అందుకోసం విద్యా, జాగృతిని పెంచాల్సిన అవసరం వుంటుందని చెబుతున్నాడు. దీని అర్థమేమిటంటే డబ్బు, అధికార చెడుల ద్వారా జరిగే నష్టాన్ని నియంత్రించే మార్గాన్ని చెపుతున్నాడు. కాని ఆ చెడులను కూకటివేళ్లతో సహా నిర్మూలించే మార్గాన్ని చెప్పడం లేదన్న మాట. కార్పొరేట్ ప్రాజెక్ట్ వ్యూహంలో భాగంగా ఏదైనా ఒక ప్రాజెక్టు నిర్మించే సమయంలో నష్టాన్ని తగ్గించేందుకు దాంతో పాటే ఒక ఎన్‌జీఓని ఏర్పాటు చేస్తారు. ఇది కూడా వారి ప్రాజెక్ట్ పథకంలో ఒక భాగంగా ఉంటుంది. దానికి తోడు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత అనే పేరుతో ప్రజల మీద ఎంగిలి మెతుకులు విసురుతారు. కోబాడ్ సిద్ధాంతాన్ని గతితార్కిక పద్ధతిని విడిచిపెట్టినట్టుగా రాస్తున్నాడు. వాస్తవానికి కోబాడ్ మార్క్సిజానికి పోటీగా ఆధ్యాత్మికవాదాన్ని నిలబెడుతున్నాడు. చివరిగా ఇది పాలక వర్గాలకు సేవచేయడమే తప్ప మరొకటి కాదు.

"స్వేచ్ఛ అంటే అర్థం ప్రకృతి నియమాల నుండి తప్పించుకునే స్వప్నం కాదు. స్వేచ్ఛ అనేది ఆ నియమాలకు సంబంధించిన జ్ఞానం నుండి విశిష్టమైన ఉద్దేశ్యాల కోసం వాటిని ఉపయోగించుకోవడం ద్వారా లభించిన అవకాశంతో కలిసి ఏర్పడుతుంది. మనపై, ప్రకృతిపై నియంత్రణలో సహజమైన అనివార్యతకు సంబంధించిన జ్ఞానం పునాదిపై ఏర్పడిన నియంత్రణలో స్వేచ్ఛ వుంది. ఈ కారణంగా అది అనివార్యంగా చారిత్రక అభివృద్ధి ఫలితమే".(ఏంగెల్స్ యాంటి డ్యూరింగ్).

అందువలన వర్గ పోరాటాన్ని నిర్వహిస్తూ వర్గరహిత సమాజ నిర్మాణం కోసం, అనగా సోషలిజం ఆ తరువాత కమ్యూనిజం నిర్మాణం కోసం ముందుకు సాగేవారు అనివార్యంగా అదే దారిలో అదే కార్యాచరణను కొనసాగించడమే స్వేచ్ఛ. వర్గపోరాట అనివార్యతను నిరాకరించడం అనేది వాస్తవంగా స్వేచ్ఛ కోసం గతితార్కికంగా అనివార్యతకు అనుగుణంగా ఆచరించడాన్ని నిరాకరించడమే అవుతుంది. ఆ విధమైన ఆచరణ స్వేచ్ఛను సాధించకపోగా మనం అనివార్యతకు బానిసను చేస్తుంది. వర్గపోరాటంలో నిర్వహించాల్సిన పాత్రను వదిలి వేసి, సమూహం నుంచి, సామాజిక, చారిత్రక దశ నుంచి వేరు చేసి, వ్యక్తి కేంద్రమైన స్వేచ్ఛను

కోబాడ్ స్వేచ్ఛ గురించి మాట్లాడుతున్నాడు. స్వేచ్ఛా వాతావరణం వుండాలని అంటున్నాడు. దీంతో పాటు విలువలు, ఆనందపు మిశ్రమం గురించి కూడ. ఇవన్నీ సార్వజనీనం కావాలని తన కోరిక. కాని ఆయన ఎవరి స్వేచ్ఛ గురించి మాట్లాడుతున్నాడో చెప్పడం లేదు. ఆయన విశాల పీడిత ప్రజానీకం గురించి చెపుతున్నట్టయితే అది కమ్యూనిజం ద్వారా తప్ప సాధ్యం కాదు. అందుకోసం విప్లవం తప్ప రెండో మార్గం లేదు. ఒక వేళ కోబాడ్ చెపుతున్నట్టే కమ్యూనిజం అవసరం లేకుండానే అది సాధ్యం అంటే అది వొట్టి మాటల మూట తప్ప మరేమికాదు. స్వేచ్ఛా, స్వాతంత్రం గురించి మార్క్సిస్టు అవగాహనలో ముందే చెప్పబడ్డాయి. కోబాడ్ మరోసారి చారిత్రక భౌతికవాదంపై దృష్టి సారించి వుంటే ఆయనకు ఇంతగా బుర్ర బద్దలు కొట్టుకోవాల్సిన అవసరం వచ్చేదికాదు. 'స్వాతంత్ర్యం' అనేది చారిత్రక భౌతికవాద మౌలిక భావన. వ్యక్తి, వర్గం లేదా సమాజం ద్వారా అనివార్యత (ఆవశ్యకత)ను గుర్తించి అందుకనుగుణంగా ఆచరణకు దిగడమే 'స్వతంత్రత' అవుతుంది. ఏంగెల్స్ దీన్ని సంక్షిప్తంగా వ్యాఖ్యానిస్తూ, "అవసరాన్ని గుర్తించడమే స్వేచ్ఛ" అన్నాడు. చారిత్రక భౌతికవాదం చరిత్ర చోదక శక్తులను, నియమాలను శోధిస్తుంది, అధ్యయనం చేస్తుంది. సమాజ అభివృద్ధి నియమాలను తెలుసుకోవాల్సిన అవసరం ఏముంది? అందుకనుగుణమైన ఆచరణ ద్వారా సామాజిక జీవితాన్ని మెరుగుపరుచుకోవడం కోసమే. ఇంకా ఎందుకు అంటే, అవసరాన్ని గుర్తించి అందుకనుగుణంగా మానవాచరణను మరల్చుకొనే ఉద్దేశం చారిత్రక భౌతికవాదంలో నిబిడీకృతమై వుంటుంది. మనిషి ప్రకృతి, సమాజానికి సంబంధించిన వస్తుగత నియమాలను ఏ మేరకు తెలుసుకొంటాడో ఆ మేరకు స్వేచ్ఛను పొందుతాడు. అనివార్యతను గుర్తించడం కేవలం గుర్తింపు మాత్రమే కాదు. దానిని బట్టి ఆచరణకు దిగడం. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఆవిరి యంత్రాన్ని కనుగొనడం కంటే కూడ నిప్పును కనుగొనడం మానవాళికి ఎక్కువ స్వేచ్ఛను ప్రసాదించిందని ఏంగెల్స్ అంటాడు. ఈ విధంగా స్వేచ్ఛకు అర్థం వస్తుగత నియమాల నుండి స్వేచ్ఛ పొందడం అని కాదు. మనిషికి విశృంఖల స్వేచ్ఛ అని కూడ కాదు.

తన నాలుగు దశాబ్దాల పార్టీ పనికి సంబంధించిన సారాంశాన్ని కోబాడ్ ఈ విధంగా చెపుతున్నాడు.

"క్లుప్తంగా చెప్పాలంటే, జైలులో ఉన్నప్పుడు నా విప్లవ ఆచరణను అంచనా వేసుకునేందుకు చేసిన ప్రయత్నం ఫలితమే నా నాలుగు దశాబ్దాల సామాజిక, విప్లవ కార్యాచరణలో ప్రతిబింబించిన ముఖ్య అంశాలు. పీడితుల సంఘాలలో (వీటితో పాటు సామాజిక జీవితంలోనూ – రెంటినీ విడదీయరాదు) భావజాలం, గతితార్కిక దృక్పథమే కాకుండా, ఆనందాన్ని పొందే లక్ష్యంతో స్వేచ్ఛకు సంబంధించిన పార్శ్వాలను, రోజువారీ ఆచరణలో మంచి విలువలను అత్యంత చైతన్యపూర్వకంగా ప్రతిష్టించాలి. డబ్బు, అధికారానికి సంబంధించిన చెడులు, వీటితో పాటు ఇతర అన్ని రకాల విరుద్ధాంశాలకు వ్యతిరేకంగా దీర్ఘకాలిక హామీనిచ్చేది ఇదొక్కటే.



మార్పును సాధించవచ్చు. వర్గ పోరాటాన్ని మంచి విలువలను వ్యక్తులలో, సమాజంలో ప్రతిష్టించడానికి మావో నాయకత్వంలో చైనాలో జరిగిన సాంస్కృతిక విప్లవం ఒక అత్యంత పురోగామి సిద్ధాంతంగా రుజువయింది. మార్క్సిజం–లెనినిజం–మావోయిజం సమాజంలోను, వ్యక్తుల్లోను సకారాత్మక మార్పులను తెచ్చేందుకు ఉద్దేశించబడిన సరైన ఉన్నతమైన సిద్ధాంతం. కోబాడ్ కూడ ఇదే విశ్వాసంతోనే 40 సంవత్సరాలు విప్లవోద్యమంలో పని చేసాడు. కానీ కమ్యూనిజంతో సంబంధాలు తెంచుకొని, కమ్యూనిస్టు ప్రాజెక్టుని నిరాకరించాడు. ఈ అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థలోనే మంచి విలువలను సాధించవచ్చని ఆయన చెపుతున్నాడు. ఇది తలకిందుల వ్యవహారం. విప్లవ సిద్ధాంతం, దాని కార్యాచరణా లేకుండా శూన్యం నుండి ఈ విలువలను సాధించడం అసాధ్యం. ఇది చివరికి ఆధ్యాత్మిక మార్గంగానే మిగిలిపోతుంది.

"అస్తిత్వం కోసం చేసే సామాజిక ఉత్పత్తిలో మానవులు వారి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా అనివార్యంగా కచ్చితమైన సంబంధాలలోకి వస్తారు. ఇవే వారి పాదార్థిక ఉత్పత్తి శక్తుల అభివృద్ధిలో ఒకానొక దశకు అనుగుణమైన ఉత్పత్తి సంబంధాలు. ఈ ఉత్పత్తి సంబంధాల మొత్తం, సమాజ ఆర్థిక స్వరూపాన్ని, వాస్తవ పునాదిని కూడి ఉంటుంది. దీనిపై ఆధారపడి ఒక చట్టబద్ధ, రాజకీయ ఉపరితలం ఏర్పాటవుతుంది. అలాగే దీనికి అనుగుణంగానే సామాజిక చైతన్యపు కచ్చితమైన రూపాలు ఉంటాయి. పాదార్థిక జీవన ఉత్పత్తి విధానం సాధారణ సామాజిక, రాజకీయ, మేధో జీవిత ప్రక్రియను నియంత్రిస్తుంది. మనిషి చైతన్యం వారి ఉనికిని నిర్ణయించదు. వారి సామాజిక ఉనికే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది" (మార్క్స్ "రాజకీయ అర్థశాస్త్ర విమర్శ–ఒక పరిచయం).

ఆనాటి నుంచి పీడిత ప్రజలపై ప్రాచీన కాలపు ఆధ్యాత్మిక విలువలను రుద్దుతుంటే పాలకవర్గం తన ఇష్టం వచ్చినట్లు దోపిడి చేస్తూ వచ్చింది. విలువలనేవి ఆకాశం నుండి ఊడిపడిన వస్తువు కాదు. అవి మన మెదళ్లలో భౌతిక పరిస్థితుల ప్రతిబింబమే. ఈ విలువలూ అందరికీ ఒకే రకంగా వర్తించవు.

"ఇంద్రియానుభూతుల ద్వారా తప్ప పదార్థాన్ని దాని చలనాన్ని మరే రూపంలోను అర్థం చేసుకోలేం. చలనంలో ఉన్న పదార్థం మన జ్ఞానేంద్రియాలపై చర్య జరిపినప్పుడు మనం అనుభూతిని పొందుతాం (లెనిన్).

మహోపాధ్యాయులు పైన ఉదహరించినట్లుగా సమాజంలో విలువలు ఆ సమాజపు స్థితి, ఉత్పత్తి పద్ధతి నుండి అభివృద్ధి చెందుతాయి. వ్యక్తి నైతికత ప్రధానంగా అతను ఏ సమాజంలో ఉంటున్నాడు, ఆయనకు ఏ స్థాయి ఇవ్వబడింది మొదలయిన వాటి నుండి నిర్ణయమవుతాయి. దానికి అనుగుణంగా నైతిక విలువల వ్యవస్థ తయారవుతుంది. అందరికీ ఒకే రకమైన విలువలు వర్గ సమాజంలో ఎలా సాధ్యమవుతాయి? వర్గ సమాజంలో విలువలు

కూడ వర్గానికి అనుగుణంగానే ఉంటాయి. శత్రుపూరిత వర్గాలతో వైరుధ్యాన్ని పరిష్కరించుకొనేందుకు వర్గ ప్రయోజనం కోసం పోరాడడమే గొప్ప విలువగా ఉంటుంది. నేడు మన దేశ సామాజిక పరిస్థితిలో కార్మికవర్గం, రైతాంగం, పీడిత జాతులు, మతపర అల్పసంఖ్యాకులు, దళితులు, ఆదివాసులతో మమేకం కావడం, మహిళలకు సమానత్వాన్ని, గౌరవాన్ని ఇవ్వడమే మంచి విలువలు కలిగి ఉండడానికి సరైన గుర్తింపు. దీనిని ఆచరణలో అమలు జరపడం అంటే వర్గపోరాటంలో ఈ వర్గాల ప్రయోజనం కోసం పోరాడడమే.

మన ముందు వ్యవస్థ, ఉత్పత్తి విధానం రూపొందించిన మూడు రకాల విలువలు ఉన్నాయి. భూస్వామ్య విలువలు, పెట్టుబడిదారీ విలువలు, కార్మికవర్గ విలువలు. విలువల సిద్ధాంతాల, ఆదర్శాల నిర్ధారణ, అమలు వర్గ దృక్పథంతో ముడిపడి ఉంటుంది. స్వేచ్ఛ, ఆనందాలు వర్గ సమాజంలో వేరువేరు వర్గాలకు వేరు వేరుగానే ఉంటాయి. చారిత్రక భౌతికవాద దృష్టితో మనం మానవ సమాజ పరిణామ క్రమాన్ని చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. భారతదేశంలో వర్ణవ్యవస్థను, భూస్వామ్య సమాజాన్నీ బలోపేతం చేసేందుకు బ్రాహ్మణవాదం పునర్జన్మ, కర్మ సిద్ధాంతాలను అవసరంగా ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా శ్రామికులు శ్రమ చేయాలే కాని దోపిడీని వ్యతిరేకించకూడదని, ఇలా ఉండటమే ఉన్నతమైన విలువనీ చెప్పింది. వాస్తవ ప్రపంచంలో సుఖ సంతోషాల కోసం చేసే ప్రయత్నాన్ని పాపమని చెప్పింది. పీడక జాతులు, పీడక వర్గాలు వారి ఆనందం కోసం ఇతరలను దోపిడీ చేయడం, అణిచివేయడం న్యాయమని చెప్పింది. వారు పని చేయకుండా కూర్చుని తినవచ్చు. అంటే విలువలు అందరికీ ఒకే రకమైన కావని స్పష్టమవుతున్నది. శంకరాచార్యుడు ఈ ప్రపంచాన్ని మిధ్యని చెప్పాడు. అత్యంత శ్రమ చేయడం, అంటే వర్ణాశ్రమ ధర్మం ప్రకారం శ్రమ ద్వారా విముక్తి లభిస్తుందని, స్వర్గంలో సుఖ సంతోషాలతో గడిపే అవకాశం లభిస్తుందన్న ప్రవచనాలతో శ్రామికులను వంచించారు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులకు, శూద్రులకు సుఖ, సంతోషాలకు స్వేచ్ఛ, స్వతంత్రాలకు భూమికి, ఆకాశానికి ఉన్నంత తేడా ఉందని మనుస్మృతిని చూస్తే అర్థమవుతుంది. నేడు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు, సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడుదారుల, భూస్వామ్య శక్తుల పరిపాలనను, దోపిడీని బలోపేతం చేస్తూ అవే విలువలను అదే ఆధ్యాత్మికవాదాన్నీ నూతన రూపాలలో అమలు చేస్తున్నారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే కష్టజీవులకు ప్రాతినిధ్యం వహించిన చార్వాకులు, లోకాయుతులు బ్రాహ్మవాదానికి వ్యతిరేకంగా భౌతికవాద తత్వశాస్త్రాన్ని తెచ్చారు. "పైన స్వర్గం లేదు ఉన్నది ఒకటే లోకం. ఎవరైతే కష్టపడతారో ఆ ఉత్పత్తులను వారే అనుభవించాల"ని చెప్పారు. రాజ్యం మద్దతుతో బ్రాహ్మణులు వారిని అణచివేసారు.

1871లో ప్యారిస్ కమ్యూన్ ఏర్పడినప్పుడు ఫ్రాన్స్ మొదలుకొని ప్రపంచంలో కార్మికులు, శ్రామికులు ఎంతో ఆనందించి ఉంటారనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. ప్రపంచంలో



ప్రజాస్వామిక సంస్కృతి నిర్మాణానికి ఒక అవగాహనను ఇచ్చింది. ఆ మార్గదర్శకత్వంలోనే పార్టీ కర్యకర్తలందరూ పని చేస్తున్నారు.

"నేడు కుళ్లి కంపుకొడుతున్న, పతనమవుతున్న, ప్రజాస్వామ్య వ్యతిరేక, ప్రజావ్యతిరేక, జుగుప్సాకర, అర్థవలస, అర్థభూస్వామ్య సంస్కృతి మన జీవితంలోని అన్ని పార్శ్వాలపై పెత్తనం చెలాయిస్తోంది. శ్రమపట్ల ద్వేషం, పితృస్వామ్యం, మూఢనమ్మకాలు, నిరంకుశత్వం, సామ్రాజ్యవాద బానిసత్వం, జాతి దురహంకారం, మతోన్మాదం, కులతత్వం, గుడ్డి లోభత్వం, స్వార్థం, వినిమయ వస్తు వ్యామోహ సంస్కృతి, వెర్రితలలు వేస్తున్న శృంగారంపై, కేంద్రీకృతమైన భావజాలం, సంస్కృతులు–వీటిని సామ్రాజ్యవాదులు, వారి దళారులు తమ ప్రచార సాధనాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ప్రజల మీద రుద్దుతున్నారు. అది భూస్వామ్య సంస్కృతిని కూడా పెంచి పోషిస్తుంది. ఈ భూస్వామ్య సంస్కృతి ప్రాథమికంగా ఆధిక్యతా భావం గూడుకట్టుకొని ఉన్న బ్రాహ్మణవాద కుల పునాదిపై ఉన్న సంస్కృతే. శ్రమ పట్ల, మహిళల పట్ల, పీడిత కులాల పట్ల, ఇతర ప్రజా సముదాయాల పట్ల, పెళ్లి ప్రమాణాలు, పుట్టుక, చావు భాషల పట్ల వైఖరులతో మొదలుకుని సామాజిక పరస్పర సంబంధాల్లో ఇంచుమించుగా అన్ని అంశాలపైనా అనేకానేక కుల చిహ్నాలపైనా తన ముద్రను వేస్తుంది. మత మౌఢ్యాన్ని, విజ్ఞానశాస్త్ర వ్యతిరేక భావాల్నీ తీవ్రంగా రెచ్చగొడుతున్నారు. వీటితో పాటు రివిజనిజం, సంస్కరణవాదం, ఆర్థికవాద భావాలకు నీరాజనాలిస్తూ, విప్లవోద్యమాల్ని వ్యతిరేకించడానికి, పట్టాలు తప్పించడానికి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పార్టీ, ఈ అన్ని సామ్రాజ్యవాద, భూస్వామ్య భావజాలాల్నీ, సంస్కృతులను ఎండగట్టి వాటికి వ్యతిరేకంగా పట్టు విడవకుండా పోరాడాలి. అది వాటికి ప్రత్యామ్నాయంగా నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు సంస్కృతిని ప్రజల ముందుకు తేవాలి. నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ సామ్రాజ్యవాద, భూస్వామ్య భావజాలాన్ని, సంస్కృతిని ధ్వంసం చేస్తుంది. నూతన ప్రజాస్వామిక సంస్కృతిని స్థాపిస్తుంది. సోషలిస్టు భావజాల పతాకను సమున్నతంగా ఎత్తిపడుతుంది.

కార్మికవర్గ మహత్తర సిద్ధాంతమైన మార్క్సిజం–లెనినిజం–మావోయిజం ఈ భావజాలానికి, సంస్కృతికి మార్గదర్శకత్వం వహిస్తుంది. జాతీయ విముక్తి, ప్రజాస్వామ్యం, సోషలిజాల కోసం ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న పోరాటాలతో ప్రజల, ప్రజాస్వామిక, సోషలిస్టు సంస్కృతి కొరకు వారు జరిపే పోరాటంలో వారితో సమైక్యం అవ్వడం ద్వారా అంతర్జాతీయ సౌహార్దతను ఈ సంస్కృతిని వ్యక్తం చేస్తుంది. ఇది అన్ని రకాల రివిజనిస్టు భావాలను ఓడించి, అత్యంత శాస్త్రీయమైన అభివృద్ధి చెందిన, సిద్ధాంతమైన మార్క్సిజం–లెనినిజం–మావోయిజపు అరుణపతాకను సమున్నతంగా ఎత్తిపడుతుంది".

**స్వేచ్ఛ–కేంద్రీకృత ప్రజాస్వామ్యం**

**స్వేచ్ఛ**

మార్క్సు అవగాహనను కోబాడ్ ఈ విషయాలతో పాటు చర్చకు తెచ్చాడు... అవి 'స్వేచ్ఛ, మానవత్వం, సంతోషం'.

"అయితే ఇక్కడ నేను, తిరోగమనాలకు కారణాలనే కాకుండా, నేటి ఉనికిలో ఈ విలువలు లేకపోవడం కలిగించే ప్రభావాన్ని మరింత సరిగా అర్థం చేసుకోవడం కోసం చర్చనీయాంశాలయిన స్వేచ్ఛ, మానవత్వం, సంతోషం అన్న భావనల గురించిన మార్క్సు అవగాహనను చర్చించాలనుకుంటున్నాను".

ఒక వైపు ఇలా చెబుతూ మరో వైపు ఇలా అంటాడు. ".....మార్కెట్ ఛాందసవాదం, తీవ్ర వినిమయవాదం తాత్విక భౌతికవాదాన్ని (చైతన్యం కంటే పదార్థం ప్రాథమికమైనది) చౌకబారు భౌతికవాదంగా కుదించింది. ఇది ఆవేశాలు, భావాల వంటి మనిషి ఆధ్యాత్మిక విలువలను, అసలు మానవత్వాన్నే వినాశనం చేయడానికి ఉపయోగపడింది...(క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడం ఎండ్ పీపుల్స్ ఇమాన్సిపేషన్, పు. 16 ప్రారంభం).

"....'భౌతికవాదులు', నేటి మతవాదులూ కూడా మానవత్వాన్ని కోల్పోయారు" (క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడం ఎండ్ పీపుల్స్ ఇమాన్సిపేషన్, పు. 16 మొదటి పేరా చివరిలో).

ఏం విచిత్రమైన తెలివి? ఆధ్యాత్మికవాదాన్ని ప్రశంసిస్తాడు, మానవత్వాన్ని కోల్పోయిందని కూడా అంటాడు. భౌతికత విలువలను నశింపజేస్తుందంటాడు. ప్రపంచంలో భావజాల రంగంలో రెండే శ్రేణులున్నాయి. మరి రెండింటిలోను మానవత్వం, విలువలు, ఫీలింగ్స్, భావాలు లేనట్లయితే మరి కోబాడ్ దగ్గర ఏ మూడో ప్రవాహం వుంది? ఏదీ లేదు. మార్క్సిజం విఫలమయిందని నిరూపించడమే కోబాడ్ అసలు ఉద్దేశం.

కామ్రేడ్ మావో చెప్పినట్లు 'లక్ష్యాన్ని గురి చూసి బాణాన్ని వదలాలి'. ఆయన ఉద్దేశం లక్ష్యాన్ని గురిచూడడమంటే విప్లవం, బాణం అంటే మార్క్సిజం-లెనినిజం. కోబాడ్ లక్ష్యం ఇప్పుడు విప్లవానికి బదులు మంచి విలువల నిర్మాణం కాగా బాణం ఆధ్యాత్మికవాదం. ఆయన నిరాశలో మునిగిపోతే గుట్టుచప్పుడు కాకుండా కూర్చోవాలి. కాని ఆయన ఇప్పుడు తన నిరాశా, నిస్పృహలకు మార్క్సిజాన్ని కారణంగా చూపుతున్నాడు (ప్రత్యక్షంగా కాదు కాని సారంశం అదే). అది కేవలం వ్యక్తిగతమైన విషయంగా ఉండదు. ఒక పేరు మోసిన 'మావోయిస్టు' నాయకుడు బహిరంగంగా ప్రజల్లో తన నిరాశా నిస్పృహలను భావజాల దృక్పథంతో ముందు తెచ్చినపుడు అది వ్యక్తిగత విషయంగా వుండదు. అది కావాలని విప్లవ వ్యతిరేక భావాలను వ్యాపింపజేసే ప్రయత్నమే అవుతుంది.

జీవిత విలువల గురించి మా పార్టీ కార్యక్రమం ఏం చెప్పిందో చూద్దాం -

సీపీఐ (మావోయిస్టు) పార్టీ కార్యక్రమం 26వ పాయింట్‌లో నూతన విలువల గురించి



మొదటిసారిగా ఫ్రాన్స్‌లోని కార్మికులకు, శ్రామికులకు రాజ్యాధికారం దక్కింది. పెట్టుబడిదారీ ఫ్రాన్స్‌లో అసంభవమైన, 8 గంటల పని, 8 గంటల మానసిక ఉల్లాసం, 8 గంటల విశ్రాంతికి అవకాశం ఇచ్చే విధంగా చట్టం చేసారు. కార్మికులకు దోపిడీ అణిచివేతల నుండి స్వేచ్ఛ లభించడమే గొప్ప ఆనందం. ప్రాణాలర్పించి కమ్యూన్‌ను కాపాడుకునేందుకు ఫ్రాన్స్ కార్మికులు ప్రదర్శించిన త్యాగం అన్నింటికంటే ఉన్నతమైన విలువ. ఫ్రాన్స్ బూర్జువా విప్లవం ముందుంచిన ముఖ్య నినాదాలైన 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' అనే మానవీయ విలువలు నేటికి కూడ ప్రపంచ పీడిత ప్రజల ముందు సాధించవలసిన ఉన్నత విలువలుగా ఉన్నాయి. సోషలిస్టు విప్లవం, కమ్యూనిజంలో మాత్రమే ఈ విలువలను పూర్తిగా సాధించగలుగుతాం.

1917లో రష్యా విప్లవం జరిగి అర్థ బానిసలుగా ఉన్న రైతాంగం జీవితంలో స్వేచ్ఛ, సుఖసంతోషాలను నింపింది. స్త్రీ, పురుష సమానత్వంతో కూడిన ఉన్నత విలువలను నెలకొల్పింది. మహిళలకు అనేక రంగాల్లో ప్రవేశించడానికి స్వేచ్ఛ దొరికింది. ప్రపంచంలో వలస, అర్థవలస దేశాల ప్రజలను స్వాతంత్ర్యం కోసం పోరాడేందుకు ప్రేరేపించింది. అంతే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో సోషలిజం, కమ్యూనిజం స్థాపించే లక్ష్యంతో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టులకు వ్యతిరేకంగా సోషలిస్టు కేంద్రాన్ని రక్షించుకొనేందుకు రష్యాలో 2 కోట్ల మంది ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేసారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు, కార్మికసంఘాలు, కార్మికవర్గ అంతర్జాతీయత అనే ఉన్నత విలువలను పాటిస్తూ సోవియట్ యూనియన్‌ను రక్షించేందుకు తమ వంతు పాత్రను పోషించారు.

అదే విధంగా 1949లో చైనా విప్లవ విజయం తరువాత ప్రపంచ పీడిత ప్రజలు, కార్మికులు ఎంతో ఆనందించారు. చైనాలో ఆడపిల్లల పాదాలను బంధించే చెడు సాంప్రదాయాన్ని రద్దు చేసినందుకు, మహిళల్లోను, పిల్లల్లోను కలిగిన ఆనందం అద్వితీయమైనది. రష్యా, చైనా విప్లవాలు స్వంతాస్తి వ్యవస్థలను రద్దు చేయడానికి ప్రయత్నించాయి. కార్మికవర్గ అంతర్జాతీయత కొనసాగాలంటే, అసమానత్వం తిరిగి తలెత్తకుండా ఉండాలంటే కార్మికవర్గ నియంతృత్వం, కార్మికవర్గ సాంస్కృతిక విప్లవ ఉన్నత విలువలు, శారీరక మేధో శ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం వంటి గొప్ప విషయాలు ఆ విప్లవాలు అందించినవే. అందువలన దోపిడీ లేని, వర్గాలు లేని కమ్యూనిస్టు వ్యవస్థలోనే మానవులకు నిజమైన స్వేచ్ఛ, అసలైన ఆనందం ఉన్నత విలువలు సాధించగలుగుతారు. అందువలన ప్రపంచంలోనే విప్లవకారులందరూ దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా తీవ్ర నిర్బంధం, కఠిన పరిస్థితులు ఎదురైనప్పటికీ ఆనందంగా తమ మహోన్నత లక్ష్యం కోసం అంకితమై స్వేచ్ఛను, ఆనందాన్ని పొందుతారు, ఉన్నత విలువలను ఆచరిస్తారు. ఎవరైనా విప్లవోద్యమాన్ని విడిచిపెట్టినప్పుడు, పాత కుళ్లిపోయిన వ్యవస్థలో భాగమై ఆనందాన్ని, స్వేచ్ఛను పొందుతారు. ఇదే కుళ్లిపోయిన వ్యవస్థలోని విలువను నెత్తికెత్తుకుంటారు.

ఎందుకంటే వారి ప్రాపంచిక దృక్పథం మారింది కాబట్టి.

సూటిగా మాట్లాడే విషయానికి వస్తే శత్రువు అనేక రకాల కుట్రలతో దాడులు చేస్తున్నప్పుడు, అనేక రకాల కోవర్టులు ఉన్నప్పుడు ఈ మొత్తం దుష్ట వలయాలకు, కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిజం, కమ్యూనిజం లక్ష్యంగా ప్రజాయుద్ధాన్ని నిర్వహించేవారు నిరంతరం తమ రాజకీయ ఉద్దేశాలను, లక్ష్యాలను బహిర్గతం చేస్తారు. మిత్రులను కలుపుకొచ్చేందుకు, శత్రువు ఎత్తుగడలను అర్థం చేసుకొంటూ వారి కుట్రలను విఫలం చేసేందుకు తమ ఆచరణలో అనేక ఎత్తుగడలను అవలంబించవలసి ఉంటుంది. శత్రువు బలవంతుడు కాబట్టి రహస్యం అత్యంత ఆవసరం. లేకపోతే శత్రు కుట్రల్లో ఇరుక్కుని నష్టపోతాం. సూటిగా మాట్లాడడం సాపేక్షికమైనదే. ఏ సమయంలోనైనా ఒక విషయం గురించి సమగ్ర అధ్యయనం, జ్ఞానం ఉంటేనే దాని గురించి స్పష్టంగా చెప్పగలుగుతాం. లేకపోతే సూటిగా మాట్లాడాలనే పేరుతో ఏదైనా మాట్లాడితే అది స్వీయాత్మక ఆలోచనే అవుతుంది, దాని ఫలితం వ్యతిరేకంగా ఉంటుంది. కామ్రేడ్ అనురాధ ఇంత నిర్లక్ష్యంగా ఎప్పుడూ లేదని కచ్చితంగా చెప్పవచ్చు. పరిస్థితిని సరిగా అంచనా వేసుకునే తన అభిప్రాయాలను చెప్పే బౌద్ధిక సామర్థ్యం ఆమెలో ఉండింది. 'పంచతంత్రం' నుండి 'పతంజలి' (బాబా రాందేవ్ కంపెనీ) వరకు ఆధ్యాత్మికవాదంలో 'విలువల ఉపదేశాలు' ఎన్నో ఉన్నాయి. ఇంత 'ఉన్నత విలువలు' ఉన్నప్పటికీ సమాజంలో ఇంత వైషమ్యం ఎందుకు కొనసాగుతున్నది? వర్గ దృక్పథాన్ని వదిలి విలువల గురించి మాట్లాడడం అంటే నిజాయితీ లేకపోవడమే.

ఈ ఆదర్శవాద సిద్ధాంతాలే ఆ కాలం నాటి సామాజిక, రాజకీయ వ్యవస్థకు సేవ చేసాయనడానికి చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుంది. సామాజిక వ్యవస్థ భౌతిక రూపాన్ని మార్చకుండా సమానత్వ విలువను స్థాపించే ఆలోచన ఊహాజనితమైనది. దోపిడీ వర్గాలు ఉన్నత విలువలను పాటిస్తాయని ఆశించడం చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టే. మహోపాధ్యాయుడు ఏంగెల్స్ 'యాంటీ డ్యూరింగ్' గ్రంథంలో ఇలా చెప్పాడు. "(మంచికి చెడుకూ మధ్య వైరుధ్యం) నైతిక అంశాల రంగంలోనే వ్యక్తమవుతుంది. అంటే, మానవ చరిత్రకు సంబంధించిన ఒక రంగంలో. ఈ రంగంలోనే తుది, అంతిమ సత్యాలు అత్యంత పల్చగా నాటుకుంటాయి... ఎవరైనా అభ్యంతరం చెప్పవచ్చు...మంచిని చెడుతో గందరగోళపరిస్తే యావత్తు నైతికతా అంతమవుతుంది. ప్రతి ఒక్కరూ తాము అనుకున్న విధంగా చేయవచ్చు...అయితే విషయాన్ని అంత తేలికగా పరిష్కరించలేం. అది అంత తేలిక పనే అయితే మంచికి చెడుకూ మధ్య ఎటువంటి వివాదమూ ఉండేదే కాదు. ఏది మంచో, ఏది చెడో ప్రతి ఒక్కరికీ తెలిసేది".

"(మతపర నైతికత)తో పాటుగా ఆధునిక బూర్జువా నైతికత, దాంతో పాటుగా భవిష్యత్తు కార్మికవర్గ నైతికత కూడా కనిపిస్తుంది. అయితే ఏది నిజమైనది? పూర్తి అంతిమత్వం అర్థంలో



వీటిల్లో ఏ ఒక్కటీ కాదు. అయితే శాశ్వతత్వానికి హామీనిచ్చే గరిష్ట అంశాలను కలిగిన, వర్తమానంలో గతాన్ని కూలదోయడానికి ప్రాతినిధ్యం వహించే, భవిష్యత్తుకు ప్రాతినిధ్యం వహించే నైతికతే కార్మికవర్గ నైతికత (వర్గంపై ఆధారపడి ఉన్న నైతికత). మనం ఒక్క నిర్ధారణకు రాగలం. తెలిసో తెలియకో మనుషులు తమ నైతిక భావాలను, అంతిమంగా తమ వర్గ స్థానం ఏ వాస్తవ సంబంధాలపై ఆధారపడి ఉన్నదో, ఉత్పత్తి, మారకం ఏ ఆర్థిక సంబంధాలపై ఆధారపడి ఉన్నదో వాటి నుంచి పొందుతారు".

"అయితే పైన పేర్కొన్న మూడు నైతిక సిద్ధాంతాలలో అనేక ఉమ్మడి అంశాలు ఉన్నాయి. ఎప్పటికీ నిలిచి ఉండే నైతికతలో ఇది కనీసం ఒక భాగమన్నా కాదా? ఈ నైతిక సిద్ధాంతాలు ఒకే చారిత్రక అభివృద్ధిలో వివిధ దశలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అందువల్ల ఉమ్మడి చారిత్రక నేపథ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ కారణం వల్ల మాత్రమే వాటిలో ఈ ఉమ్మడి అంశాలు ఉన్నాయి. ఇంకా ఎక్కువగా కూడా ఉన్నాయి. ఇదే విధమైన, లేదా దాదాపు ఇదే విధమైన ఆర్థిక అభివృద్ధి దశలలో నైతిక సిద్ధాంతాలు ఎంతో కొంత అంగీకారం పొందడం అవసరం. అస్థిర ఆస్తిపై వ్యక్తిగత యాజమాన్యం అభివృద్ధి చెందిన నాటి నుంచి ఈ వ్యక్తిగత యాజమాన్యం ఉనికిలో ఉన్న యావత్తు సమాజాలలోనూ ఉమ్మడిగా ఒక నైతిక నిషేధాజ్ఞ అవసరం అయింది – దొంగతనం చేయరాదు. ఈ నియమం ఎన్నటికీ నిలిచిపోయే నైతిక నియమం అవుతుందా? ఎట్టి పరిస్థితుల్లోనూ కాదు. దొంగతనానికి ప్రేరేపించే సమస్త కారణాలూ నిర్మూలించబడిన, కేవలం మానసిక దౌర్బల్యం ఉన్న వాళ్లు మాత్రమే దొంగతనం చేసే సమాజంలో, నైతిక నియమాలను ప్రబోధించే వ్యక్తి సత్తెకాలం సత్యంలా దొంగతనం చేయరాదు అని చెప్పాలని ప్రయత్నిస్తే ఎంత నవ్వుల పాలవుతాడు!

"అందువల్ల, నైతిక ప్రపంచానికి కూడా శాశ్వతమైన సూత్రాలు ఉంటాయని, ఇవి చరిత్రకు, దేశాల మధ్య విభేదాలకూ అతీతంగా ఉంటాయని, మనపై శాశ్వతం, అంతిమం, ఎన్నటికీ మార్పు చెందని నియమం అంటూ ఏ నైతిక పిడిసూత్రాన్నైనా రుద్దే ప్రతి ప్రయత్నాన్నీ మనం నిరాకరిస్తాం. తద్విరుద్ధంగా, సమస్త నైతిక సిద్ధాంతాలూ అంతిమంగా ఆ కాలపు సమాజ ఆర్థిక పరిస్థితుల నుంచి ఉద్భవిస్తాయని మనం అంటాం. సమాజంలో వర్గ వైషమ్యాలు ప్రారంభమైన నాటి నుంచి నైతికత అంటే వర్గ నైతికతగానే ఉన్నది. ఇది పాలక వర్గ ఆధిపత్యాన్ని, ప్రయోజనాలనూ సమర్థించింది. లేదా పీడిత వర్గం తగినంత శక్తివంతం అయినప్పుడు ఈ ఆధిపత్యంపై క్రోధానికి, పీడితుల భవిష్యత్తు ప్రయోజనాలకూ ప్రాతినిధ్యం వహించింది. ఈ క్రమంలో మానవ జ్ఞాన ఇతర శాఖలలో మాదిరిగానే మొత్తంగా నైతికతలో ప్రగతి ఉన్నది. ఇందులో ఎవరికీ సందేహం లేదు. అయితే మనం ఇంకా వర్గ నైతికతను దాటి వెళ్లలేదు" – (ఫ్రెడరిక్ ఎంగెల్స్, ఏంటీ డ్యూరింగ్, 1వ భాగం).

తిరుగుబాటు తాత్కాలిక ప్రభుత్వం అరెస్టు సోవియట్ల రెండవ కాంగ్రెస్ – సోవియట్ ప్రభుత్వ స్థాపన – శాంతి, భూమి సమస్యపై సోవియట్ల రెండవ కాంగ్రెస్ అధికార డిక్రీలు సోషలిస్టు విప్లవ విజయం అందుకు కారణాలు', అన్న ఉపశీర్షిక చివరి పేరాలు, పు. 311, విరసం ప్రచురణ).

చైనా అర్ధవలస, అర్ధభూస్వామ్య దేశం. ఆ దేశంలో రష్యాలో మాదిరిగా కాకుండా దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో విప్లవం సాగుతుందని మావో సిద్ధాంతీకరించాడు. చైనాలో మొదటి నుండి విప్లవ సైన్యం ప్రతీఘాతుక సైన్యాలతో తలపడుతూ విప్లవాన్ని ముందుకు నడిపించింది. చెన్ టూ–షీ మితవాదం, లి లి–సాన్ అతివాద పంథా, పది ఆంతరంగిక పోరాటాల ద్వారా మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ చైనాలో నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం–లెనినిజం–మావోయిజం అభివృద్ధి చేసింది. జపాన్ చైనాను ఆక్రమించినప్పుడు మావో నాయకత్వంలో పార్టీ సరైన జపాన్ వ్యతిరేక ఐక్య సంఘటనను ఏర్పర్చి దేశ ద్రోహులను, మొండిఘటాలను వేరు చేసి విశాల ఐక్యసంఘటన ఎత్తుగడలను చేపట్టింది. ఈ విధంగా అశేష ప్రజలను ఐక్యం చేసింది. ఈ ఎత్తుగడల ద్వారా పార్టీ, సైన్యం, ఐక్యసంఘటనలో బలపడి, జపాన్‌ను ఓడించడమేకాక ఆ తదుపరి అమెరికా మద్దతుతో కమ్యూనిస్టు పార్టీ మీద యుద్ధం ప్రకటించిన చాంగ్‌కైషేక్ సైన్యాలను ఓడించి, మావో నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ 1949లో చైనా రిపబ్లిక్‌ను స్థాపించింది. చైనా విప్లవానికి రెండవ ప్రపంచ యుద్ధం నుంచి, రష్యా నుంచి మద్దతు లభించినప్పటికీ మావో నాయకత్వంలోని కమ్యూనిస్టు పార్టీ పనే ప్రధానంగా ఉండింది. కామ్రేడ్ లెనిన్, మావోలు విప్లవాలను విజయవంతం చేయడం కోసం, ప్రపంచ యుద్ధాల కోసం వేచి చూడలేదు. ఆయా దేశాలలోని నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజాన్ని అన్వయించి సరైన వ్యూహం–ఎత్తుగడలతో విప్లవాన్ని నడిపించి, విజయాలను సాధించారు.

రష్యా, చైనాల విప్లవ విజయాలకు ప్రధాన కారణం ఆ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల కృషి. ప్రపంచ యుద్ధాలు లేకుండా విప్లవాలు విజయవంతం కావని చెప్పడం చారిత్రకంగా ఘోరమైన తప్పు అవుతుంది. నిరాశావాదంతో కోబాడ్ ఈ నిర్ణయానికి వచ్చాడు. గతి తార్కిక భౌతికవాదం ప్రకారం పదార్థంలో గుణాత్మక మార్పు జరిగేందుకు బాహ్య కారణాల కంటే అంతర్గత వైరుధ్యాలే ప్రధానమైనవి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కూడ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో విప్లవ వెల్లువ కొనసాగడం వలన అక్కడి ప్రజలు సామ్రాజ్యవాదులను తరిమివేసారు. 1948లో ఉత్తర కొరియా, 1959లో క్యూబా విప్లవాలు జరిగాయి. 1975లో కంపూచియా, వియత్నాంలలో అమెరికా ఘోరంగా ఓడిపోయింది. అది ప్రపంచ యుద్ధాలు జరుగుతున్న సమయం కాదు. 60వ దశకంలో ఆసియా, లాటిన్ అమెరికా దేశాల్లో వలసవాదానికి వ్యతిరేకంగా చెలరేగిన పోరాటాలు ఏం సూచిస్తున్నాయి. ప్రపంచ



పార్టీ అంతర్గత పోరాటం 'ఐక్యత–పోరాటం–మరింత ఐక్యత' సూత్రంపై ఆధారపడి కొనసాగుతూ వస్తున్నది. ఆత్మవిమర్శ–విమర్శ దీని పద్ధతి. మహారాష్ట్ర ఉద్యమం ముందుకు వచ్చిన సవాళ్లపై 2009లో కోబాడ్ మహారాష్ట్రలో తలెత్తుతున్న సంస్కరణవాదానికి తన ప్రధాన బాధ్యతను స్వీకరిస్తూ చేసుకున్న ఆత్మవిమర్శ నామమత్రమైనదేనా? ఆయనను ఎవరైనా ఈ స్వయం విమర్శ చేసుకోవాలని బలవంతపెట్టారా? ఆయనకు 40 సంవత్సరాల తర్వాత, అది కూడ జైలుకు వెళ్లిన తర్వాత పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, నామమాత్రమైన స్వయం విమర్శ చేసుకుంటారని అర్థమైందంటే అశ్చర్యమేస్తుంది. 'భారతీయ కమ్యూనిస్టు' పద బంధాన్ని ఉపయోగించి ఆయన కమ్యూనిస్టులను, రకరకాల రివిజనిస్టులను ఒకే గాటన కట్టాడు. సాధారణంగా ఆర్.ఎస్.ఎస్. ఈ పదాన్ని ప్రయోగిస్తుంది. రివిజనిస్టులుగా పేర్కొన్న వారిని మేము కమ్యూనిస్టులుగా లెక్కించం, కోబాడ్ కూడ అలా చేసేవాడు కాదు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చరిత్రకు సంబంధించిన విషయానికి వస్తే అది రెండు పంథాల మధ్య పోరాటం, కేంద్రీకృత ప్రజాస్వామ్యం ఆధారంగా భారత విప్లవ శక్తులను ఏ విధంగా ఐక్యం చేసింది, అనేది సజీవ ఉదాహరణగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యమే లేకుంటే కోబాడ్ పార్టీలో ఇంత కాలం ఎలా కొనసాగేవాడు? ఆలోచనల మధ్య పోరాటమే లేకపోతే కోబాడ్ తనకు కలిగిన అభిప్రాయాలతో 1985లో అప్పటి పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీ మెజారిటీతో కలిసి వేరుపడిపోవడం తిరిగి కలిసిపోవడం అనే ప్రక్రియ ఎలా జరిగేది? మహారాష్ట్రలో కోబాడ్‌పై నిర్మాణ సూత్రాలను ఉల్లంఘించిన విషయంలో చర్య తీసుకోవడం, ఆయన పనిని సమీక్షించి సీసీ ఆయనను తిరిగి నాయకత్వంలోకి తీసుకోవడం అనే ప్రక్రియ దేని కిందకు వస్తుంది? 2004 సెప్టెంబర్ 21వ తేదీ  భాకపా (మాలె) (పీపుల్స్‌వార్), ఎమ్‌సీసీఐ పార్టీలు ఐక్యమయ్యాయి. శతృపూరిత వైరుధ్యాలను శత్రుపూరితం కానివిగా మార్చుకోవడంతో ఈ ఐక్యత జరిగింది. ఈ చారిత్రక ప్రక్రియను దేశ, ప్రపంచ విప్లవ శక్తులు స్వాగతించాయి. దీనికి స్వయంగా కోబాడ్ కూడ సాక్షియే అయినప్పటికి నేడు కోబాడ్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదంటున్నాడు. 2007లో జరిగిన సీ.పీ.ఐ.(మావోయిస్టు) ఐక్యతా కాంగ్రెస్–9వ కాంగ్రెస్‌లో జరిగిన చారిత్రాత్మక ప్రక్రియకు ఆయన ఏం పేరు పెడతాడు? ఐక్యతా క్రమంలో భిన్నాభిప్రాయాలుగా ముందుకు వచ్చిన – యుగ స్వభావం, భారత అర్ధవలస అర్ధభూస్వామ్య వ్యవస్థలో దళారీ నిరంకుశ బూర్జువా వర్గం పాత్రను నిర్ణయించడం అంటే సామ్రాజ్యవాద దోపిడీకి అది ప్రధాన వాహకం అవునా కాదా అనే విషయం, పంజాబ్‌లో వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల స్థితి, కుల సమస్య వంటి విషయాలపై రెండు సంవత్సరాల వరకు మొత్తం పార్టీలో సామాన్య సభ్యుల నుండి కేంద్ర కమిటి వరకు చివరగా కాంగ్రెసులో తీవ్రాతి తీవ్రంగా చర్చ జరిగి అమోదించబడిన డాక్యుమెంట్లు ఇచ్చిన దృక్పథంతో దేశ విప్లవోద్యమం కొనసాగుతుండగా వీటన్నింటిని నిరాకరిస్తూ అంతర్గత ప్రజాస్వామ్యం లేదని చెప్పడం పార్టీని విచ్ఛిన్నం చేసే కుటిల నీతి తప్ప మరేం

కాదు.

పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యంపై ప్రశ్న లేవనెత్తడం కోబాడ్ కావాలని అయినా చేస్తూండాలి. లేదా ఆయన తను ఆలోచిస్తున్న విషయంపై ఇతరులను ఒప్పించడానికి అవసరమైన ప్రాతిపదిక లేదా తర్కం అందించడంలో సఫలం కాలేకపోవడం తనను వేధిస్తుండాలి. ఈ లోటు జైలు నుండి బయిటికి వచ్చిన తర్వాత ఆయన వ్యక్తం చేస్తున్న 'పార్టీలో ప్రజాస్వామ్యం లేద'న్న బూటకపు ప్రకటనలో వ్యక్తమౌతున్నది. కోబాడ్ చెప్పుతున్న ఏ విషయాన్ని పార్టీ చర్చకు తీసుకోలేదు? పార్టీ జవాబు చెప్పని విషయం ఏది? వాస్తవానికి కోబాడ్ తను ఎప్పుడైన భారత విప్లవం ముందున్న సైద్ధాంతిక రాజకీయ సవాళ్లపై లోతుగా అధ్యయనం చేసి ఏవైన కొత్త, ఉన్నతమైన ఆలోచనలను, కొత్త మార్గాన్ని పార్టీ ముందుంచాడా అనేది తనను తాను ప్రశ్నించుకోవాలి. ఇన్ని సంవత్సరాలు విప్లవోద్యమంతో ఉన్నప్పటికి కోబాడ్ తన మేధో సామర్థ్యాన్ని పార్టీ ఆశించినట్టుగా మరింత ఉన్నత స్థాయికి ఎందుకు తీసుకెళ్లలేకపోయాడు? ఒక రకమైన తన మేధో సామర్థ్యాన్ని అదే స్థాయిలో కొనసాగిస్తూ వచ్చాడు. తన సామర్థ్యం ఒక గెంతు ముందుకెందుకు వెయ్యలేకపోయింది? ఎందుకంటే ఆయన ఉద్యమంతో కలిసి ఉన్నాడు, కేంద్ర కమిటీలోకి వచ్చాడు కానీ ఉద్యమాన్ని ఎప్పుడూ హృదయపూర్వకంగా స్వీకరించలేదు. ఎల్లప్పుడూ ఒక రకమైన అంతరాన్ని కొనసాగించాడు. అందువల్లనే ఆయన రాజకీయ రచనలు కూడ పార్టీ కార్యకర్తలకు శక్తిని, ఉత్సాహాన్ని అందించే నూతన దృష్టిని అందించలేదు. ఆయన అత్యధిక రచనల్లో విశ్లేషణ తక్కువగా వుండి సమాచార డాటా ఎక్కువగా ఉంటుంది. ఒక పరిశోధనా స్థాయిలో అది వుండదు. ఈ విషయాన్ని గురించి ఆయనకు ఆయా సందర్భాల్లో చెబుతూ వచ్చాం. ఫీల్డ్‌లోకి స్వయంగా దిగకపోవడంతో (10 సంవత్సరాల జైలు జీవితం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది), ఆయన బుద్ధి అధిభౌతికవాద, స్వీయాత్మకతల పరిధిలోనే ఉండిపోయింది. మొత్తంగానే మార్క్సిజాన్ని వదిలిపెట్టింది. ఇలా ఆలోచించేవాళ్లకు త్యాగాల విలువ ఎలా తెలుస్తుంది?

నాలుగు దశాబ్దాలుగా విప్లవ జీవితాన్ని కొనసాగించిన వ్యక్తి, పేద, పీడిత ప్రజల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న పార్టీ గురించి తన సౌకర్యాన్ని బట్టి 'నేను విప్లవకారుడిని కాన'ని తేలికగా చెప్పగలుగుతున్నాడు. ఇది అవకాశవాద నగ్నరూపం. కార్మికులు, రైతులు, దళితులు, మహిళలు, ఆదివాసులు, దోపిడీకి గురయ్యే ఇతర ప్రజానీకం తమ కార్యాచరణతో ముందుకు సాగడం ద్వారానే ఈ బూటకపు శ్రేష్టతను ఛేదించగలుగుతారు. భారత కమ్యూనిస్టుల ముందు భారతదేశ పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించడమే ముఖ్యమైన సవాలుగా వుంటుంది. ఈ సవాళ్లపైన అయితే కోబాడ్ తన మేధస్సును ఖర్చుపెట్టలేదు. అందుకు వ్యతిరేకంగా నిరూపించబడిన సిద్ధాంతాలను స్వీయాత్మకంగా, అశాస్త్రీయంగా విమర్శించడానికి సిగ్గులేకుండా ప్రయత్నిస్తున్నాడు. కేంద్రీకృత ప్రజాస్వామ్యం స్థానంలో సాధారణ అంగీకారం



కష్టపడే రైతు ప్రజా సామాన్యానికి సంబంధించినంత వరకు ఈ అనుభవం వృధా కాలేదు. ఈ ఎనిమిది నెలలలో రైతాంగ ప్రజలకు రష్యన్ పార్టీలన్నింటినీ ఆచరణలో పరీక్షించడానికి అవకాశం లభించింది. రాజ్యాంగబద్ధ ప్రజాతంత్రవాదులు గానీ, సోషలిస్టు – రివల్యూషనరీలు గానీ, మెన్షివిక్కులు గానీ భూస్వాములతో పట్టుదలగా పోరాడరని, రైతుల ప్రయోజనాల కోసం వారు త్యాగం గావించరని ఆచరణలో తెలుసుకున్నారు. బోల్షివిక్కు పార్టీ ఒక్కటే భూస్వాములతో ఎట్టి సంబంధాలను కలిగి ఉండలేదని, రైతుల అవసరాలను నెరవేర్చేందుకు వారిని అణచివేయటానికి సిద్ధంగా ఉన్నదనీ వారు ఆచరణలో తెలుసుకున్నారు. ఇది శ్రామికవర్గం పేద రైతాంగాల మధ్య సఖ్యతకు దృఢమైన పునాదిగా పని చేసింది. కార్మికవర్గ, బీద రైతాంగాల మధ్య మైత్రి చాలా కాలం నుంచి ఊగిసలాడుతున్న మధ్య తరగతి రైతుల ప్రవర్తనను కూడా నిర్ణయించింది. ఈ మధ్య తరగతి రైతులు అక్టోబరు తిరుగుబాటు సమీపించగానే హృదయపూర్వకంగా విప్లవం వైపుకు మొగ్గి పేద రైతాంగంతో కలిశారు.

ఈ మైత్రి లేనిదే అక్టోబరు విప్లవం విజయవంతమయ్యేది కాదని వేరే చెప్పనక్కరలేదు.

4. రాజకీయ పోరాటాలలో పరీక్షకు నిలబడి కాకలు తీరిన బోల్షివిక్కు పార్టీ వంటి పార్టీ కార్మికవర్గానికి నాయకత్వం వహించింది. ప్రజలను నిశ్చితమైన దాడిలో నడపగల ధైర్యం బోల్షివిక్కు పార్టీకే ఉన్నది. శాంతికై జరిగే సర్వసాధారణ ప్రజాతంత్ర ఉద్యమమూ, ఎస్టేట్ భూములను వశపరచుకోవడానికి రైతులు సాగించే ప్రజాతంత్ర ఉద్యమమూ, జాతుల స్వాతంత్ర్యానికి, సమానతకు పీడిత జాతులు సాగించే ఉద్యమమూ, బూర్జువా వర్గాన్ని కూలదోసి శ్రామిక వర్గ నియంతృత్వాన్ని స్థాపించడానికి శ్రామికవర్గం సాగించే సోషలిస్టు ఉద్యమమూ – ఇలాంటి విభిన్న విప్లవోద్యమాలన్నింటినీ ఒకే విప్లవ ప్రవాహంగా చాతుర్యంతో బోల్షివిక్కు పార్టీ సమన్వయపరచగలిగింది. తన ఆశయసిద్ధికై వెళ్లే ప్రవాహ మార్గంలో మునిగి ఉన్న కొండలను తాకకుండా జాగ్రత్తగా పడవను నడపగల సామర్థ్యం ఒక్క బోల్షివిక్కు పార్టీకే ఉన్నది.

నిస్సందేహంగా ఈ విభిన్న విప్లవ ఉపనదులనన్నింటినీ ఒకే శక్తివంతమైన విప్లవ మహాప్రవాహంగా మేళవించటమే రష్యాలో పెట్టుబడిదారీ విధాన గతిని నిశ్చయించింది.

5. సామ్రాజ్యవాద యుద్ధం ఇంకా ఉచ్ఛస్థాయిలో ఉన్నప్పుడే బూర్జువా ప్రభుత్వాలు రెండు శత్రు శిబిరాలుగా చీలినప్పుడే అక్టోబరు విప్లవం ప్రారంభమైంది. పరస్పర యుద్ధంలో మునిగిపోయి ఒకరి బలాన్ని ఒకరు క్షీణింపజేసుకుంటున్న సమయంలో ఆ దేశాలు 'రష్యన్ వ్యవహారం'లో తగినట్టుగా జోక్యం కలుగజేసుకోలేకపోయాయి. అక్టోబరు విప్లవాన్ని తీవ్రంగా వ్యతిరేకించలేకపోయాయి.

అక్టోబరు సోషలిస్టు విప్లవ విజయానికి ఇది నిస్సందేహంగా ఎంతో సహాయపడింది.

('బోల్షివిక్కు పార్టీ చరిత్ర, 7వ అధ్యాయంలో పాయింటు 6. పెట్రోగ్రాడ్‌లో అక్టోబరు

అది ఈ మధ్యనే జార్ ప్రభుత్వంలో ఒడంబడిక చేసుకోవాలని ప్రయత్నం చేసింది. కాని ఫిబ్రవరి విప్లవం జార్‌ను కూలదోసింది. బూర్జువా వర్గమే స్వయంగా అధికారానికి వచ్చింది. కానీ అది ప్రధాన విషయాలన్నింటిలోనూ ప్రజలచే ద్వేషించబడిన జార్ విధానాన్ని కొనసాగించటం కన్నా మించి భిన్నంగా ఆలోచించలేకపోయింది. యుద్ధ భారం దేశం తాహతుకు మించి, యుద్ధం వల్ల ప్రజలూ, సైన్యమూ పూర్తిగా డస్సిపోయారు. అయినా జార్ లాగానే బూర్జువా వర్గం కూడా 'విజయం లభించేదాకా యుద్ధం కొనసాగించవలసిందే' అని నిశ్చయించింది. భూస్వాముల దాస్యభారం వల్లా, భూమి లేకపోవడం వల్ల రైతాంగం ఒక పక్క నశించిపోతున్నది. అయినప్పటికీ జార్ ప్రభుత్వం లాగానే బూర్జువా వర్గం కూడా పెద్ద భూస్వాముల ఆస్తిని అలాగే కాపాడబూనుకొంది. ఇక కార్మికుల విషయంలో రష్యన్ బూర్జువా వర్గ విధానం జార్‌ను తలదన్నింది. కార్మిక వర్గాన్ని ద్వేషించడంలో అది జార్‌ను మించిపోయింది. ఫ్యాక్టరీ యజమానుల దోపిడీని బలపరచి కాపాడేందుకు ప్రయత్నించడమే కాక, ఒక్కుమ్మడిగా అంతటా లాకౌట్లు ప్రకటించి, కార్మికుల పరిస్థితిని దుర్భరం చేసింది.

కాబట్టి జార్ ప్రభుత్వ విధానానికి, బూర్జువా ప్రభుత్వ విధానానికి ఏమంత ప్రధానమైన భేదం ప్రజలు గుర్తించలేదంటే అందులో ఆశ్చర్యమేమీ లేదు. జార్ ప్రభుత్వం పట్ల తమకు గల ద్వేషాన్ని, బూర్జువా తాత్కాలిక ప్రభుత్వం వైపుకు ప్రజలు మరలించడంలో కూడా ఆశ్చర్యం లేదు.

రాజీ పడే సోషలిస్టు – రివల్యూషనరీ, మెన్షివిక్కు పార్టీలకు ప్రజలలో కొంత పలుకుబడి ఉన్నంత కాలం బూర్జువా వర్గం వారిని తెరగా ఉపయోగించుకుని తన అధికారాన్ని నిలుపుకోగలిగింది. కాని మెన్షివిక్కులు సోషలిస్టు – రివల్యూనరీలు, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వర్గపు ఏజెంట్లుగా బట్టబయలయ్యారు. ప్రజలలో తమ పలుకుబడిని పోగొట్టుకున్నారు. దీని వల్ల బూర్జువా వర్గానికి దాని తాత్కాలిక ప్రభుత్వానికి ప్రజలలో ఏ మాత్రం అండ లేకపోయింది.

2. రష్యన్ కార్మికవర్గం యుద్ధరంగంలో కాకలు తీరింది. కొద్ది కాలంలో రెండు విప్లవాలను చవి చూసింది. మూడో విప్లవం వచ్చేసరికి శాంతి, భూమి, స్వాతంత్ర్యం, సోషలిజాలకై జరిపే పోరాటంలో ప్రజా నాయకురాలిగా గుర్తించబడింది. అట్టి విప్లవ వర్గం అక్టోబరు విప్లవానికి నాయకత్వం వహించింది. ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న రష్యన్ కార్మికవర్గం వంటి నాయకత్వం విప్లవానికి లేకపోతే కార్మికుల రైతుల మధ్య మైత్రి సాధ్యమయ్యేది కాదు. అట్టి మైత్రి లేకుండా అక్టోబరు విప్లవ విజయం అసాధ్యం.

3. రష్యన్ కార్మికవర్గానికి రైతు జనాభాలో అత్యధిక సంఖ్యాకులయిన పేద రైతాంగం విప్లవంలో ముఖ్యమైన మిత్రులు, 'మామూలు' రోజుల్లో అనేక శతాబ్దాలుగా పొందిన అనుభవంతో విప్లవపు ఎనిమిది నెలల అనుభవాన్ని నిస్సంకోచంగా పోల్చవచ్చు.



అనే మాట ఊహాజనితమైనది. వర్గ సమాజ ప్రపంచంలో అది అమలు కాజాలదు. దాన్ని అమలు చేయ ప్రయత్నిస్తే పార్టీ మనజాలదు. విప్లవ స్వప్నాన్ని కాషాయ వస్త్రంలో మడిచిపెట్టి కాశీలో గంగానది ఒడ్డున కూర్చొని జపం చేసుకోవాల్సి వస్తుంది. కోబాడ్ దాదాపు అదే దిశగా ముందుకు సాగుతున్నాడు. పంచతంత్రం, జోరాయిజం, సూఫీవాదం లేదా మరేదైనా ఆధ్యాత్మికవాదాన్ని నిర్దిష్టంగా నిర్ణయించుకోవడమే ఇంకా మిగిలింది. పార్టీ నిర్మాణ సూత్రాలను ఉల్లంఘించిన తనకు, మార్క్సిజం ప్రామాణికతను వదిలి పెట్టినతనికి, తన బాధ్యతను త్యజించినతనికి, తన చరిత్రను తానే నిరాకరించిన వ్యక్తికి, అవకాశవాదంతో పార్టీపై బురుదజల్లే వ్యక్తికి, మాఫియాల నుండి సౌకార్యాలు పొందే వ్యక్తికి విలువల గురించి మాట్లాడే హక్కు ఎలా ఉంటుంది? అధ్యాత్మికవాదాన్ని చేపట్టి రివిజనిజం బురదలోకి వెళ్లడానికి ఉవ్విళ్లూరుతున్న వ్యక్తికి పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం గురించి ప్రశ్నించే అధికారం ఎక్కడిది? మావోయిస్టు పార్టీ గత 50 సంవత్సరాలుగా ప్రపంచ పీడిత ప్రజల విముక్తిలో భాగంగా భారత పీడిత ప్రజల విముక్తి కోసం వేలాది త్యాగాలతో ముందుకు సాగుతున్నది. అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా ఇదెలా సాధ్యం? ఇది లేకుండా ఏ వ్యక్తి అయినా నిస్వార్ధ భావంతో ఆత్మబలిదానానికి ఎలా తయారు కాగల్గుతాడు? త్యాగాల విలువకు గల ప్రాముఖ్యతను విచ్ఛిన్నకారులు అర్థం చేసుకోలేరు. త్యాగాల వెనుక ఉన్న స్వేచ్ఛను కూడా అర్థం చేసుకోలేరు. ఈ స్వేచ్ఛను వంట పట్టించుకున్న ఏ కామ్రేడ్ అయినా ప్రాణాలు అర్పించడానికి ప్రేరణ పొందుతాడు. ఆలోచన, కోరికలు పార్టీ లైన్‌తో కలిసినప్పుడే ఒక కార్యకర్త పార్టీలో ఆ స్వేచ్ఛను అనుభూతి చెందుతాడు. దానితో అతను ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పొందుతాడు. ప్రజా విముక్తి కోసం తన ప్రాణాలను అంకితం చేస్తాడు. వేలాది మంది త్యాగాలే పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం. ఇదే ఆ ఉన్నత స్థాయి ఆదర్శం, విలువ. ఈ విషయంపై కామ్రేడ్ లెనిన్ ఇలా చెప్పారు.

"ప్రజలను మోసగించేందుకు బూర్జువా ప్రజాస్వామికవాదులు సరిగ్గా రకరకాలైన 'నినాదాలు' ఇస్తూ వచ్చారు. ఈ రోజు వరకు ఇస్తున్నారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏంటంటే వారి నిజాయితీని పరిశీలించడం, వారి మాటలకు వారి పనులతో వెలకట్టడం, మనం వారి కపట ఆదర్శవాద ఉల్లేఖనలతో సంతృప్తిపడక వారి వెనుక రహస్యంగా ఉన్న వర్గ వాస్తవాన్ని పరిశోధించాలి.'

**సోషలిజం–కమ్యూనిజం మాత్రమే మానవ జాతి విముక్తికి అసలైన ముక్తి మార్గం**

"గతాన్ని లోతుగా సమీక్షించుకోవడానికి, వర్తమానాన్ని అర్థం చేసుకోవడానికి భవిష్యత్తులోకి చూడడానికీ నన్ను ప్రేరేపించినది ఏమిటంటే, మా ఉద్యమంలో చాలా తక్కువ సఫలతే వచ్చింది, 1960ల చివర్లలో నన్ను కమ్యూనిజం వైపు ఆకర్షించిన అప్పటి ప్రపంచం నేడు నా జీవితకాలంలోనే కుదించుకుపోయింది. ఎందుకు?

"నేను ముందుగానే రాసిన వ్యాసాల్లో చెప్పినట్లు ఇంత వినాశకరమైన వెనకపట్టు ఎందుకు

పట్టింది? మంచి భవిష్యత్తు గురించిన మా ఆశలు, కలలు ఏమయ్యాయి? నియంతలైన పాలకులను విడిచిపెట్టండి, మరి ప్రజలు నిజమైన స్వేచ్ఛను వదిలి, స్వేచ్ఛా మార్కెట్టును ఎందుకు ఎంచుకుంటున్నారు, కోరికలను ఎందుకు చంపుకుంటున్నారు? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేనప్పుడు, నేటి కమ్యూనిస్టులు ఉగ్ర పక్షుల్లాగ వారు రూపొందించుకున్న పరిమిత ప్రపంచంలోనే మునిగి ఉండవచ్చు. భవిష్యత్తు వాళ్లని దాటిపోతుంది. భారతదేశంలో చూస్తే 1990-2000 మధ్య ఉన్నత స్థితిలో ఉన్న పార్లమెంటరీ పార్టీలు, ఎన్నో నక్సలైట్ గ్రూపులు, నయా ఉదారవాద విధానాలు ప్రజలను మునుపెన్నడూ లేనంతగా ప్రభావితం చేస్తున్న పరిస్థితుల్లో, ప్రజలకు సోషలిస్టు విధానాలు అత్యంత అవసరం అయిన సమయంలో క్షీణించాయి. (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 205-206).

సోషలిజం వెనకపట్టు పట్టి తిరిగి ముందుకు ఎందుకు పోవడం లేదు? ప్రజలు అసలైన స్వేచ్ఛకు బదులు స్వేచ్ఛా మార్కెట్‌ను ఎందుకు కోరుకుంటున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. కమ్యూనిస్టులు ఉగ్రపక్షుల్లాగ వ్యవహరిస్తున్నారని కోబాడ్ అంటున్నాడు. ఈ మూడు విలువల ప్రాజెక్టును తన లక్ష్యంగా చెపుతున్నాడు.

మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేసిన కోబాడ్ ఆధ్యాత్మికవాదానికి సమర్ధనగా ఈ విషయాలన్నింటిపై కావాలనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాడు.

1976లో మావో మరణానంతరం ఆధునిక రివిజనిస్టు డెంగు ప్రభుత్వాధికారాన్ని చేపట్టడంతో సోషలిస్టు స్థావర ప్రాంతం చేజారిపోయింది. అంతకు ముందే స్టాలిన్ మరణానంతరం సోవియట్ యూనియన్‌లో సోషలిజం నష్టపోయింది. ఈ పరిణామాల తరువాత సోషలిజం వెనకపట్టు పట్టడాన్ని కామ్రేడ్ మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ విశ్లేషించింది. ఆ తరువాత దాని మీద అనేక మంది విశ్లేషణలతో పుస్తకాలు రాసారు. ఆ రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా దీనిపై పెద్ద డిబేట్ జరిగింది. 1967లో సోవియట్ రివిజనిజాన్ని వ్యతిరేకిస్తూ నక్సల్బరీ పోరాటం, 1976 తరువాత డెంగ్ ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా సీపీఐ (ఎంఎల్), ఎంసీసీ, భాకపా (మాలె) (పీపుల్స్‌వార్) తిరిగి 2004లో సీపీఐ (మావోయిస్టు) రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ భారతదేశంలో విప్లవోద్యమం సాహసోపేతంగా ముందుకుపోతున్నది. అటువంటి పార్టీ నాయకత్వ స్థానంలో 40 సంవత్సరాలు పని చేసి, నేడు సోషలిజం ఘోరంగా ఓడిపోవడానికి కారణం ఏమిటని అడగడం తనను తాను వంచించుకోవడం తప్ప మరొకటి కాదు. అయినప్పటికి కోబాడ్‌కి జవాబు ఇవ్వడం కోసం కాకపోయినప్పటికి అతను ప్రజలను గందరగోళపరచడానికి ప్రయత్నిస్తున్నందున ఆ ప్రయత్నాలను విఫలం చేయడం కోసం మరోసారి ఈ విషయంపై వివరమైన జవాబు ఇస్తున్నాం.

మార్క్సిజంలోని రెండు ముఖ్య విషయాలలో మొదటిది పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించి



స్వాధీనం చేసుకోవాలని ఇంకా కొన్ని ఇతర విషయాలను కూడ చెప్పాడు. ఈ విధంగా కార్మికవర్గ పార్టీలకు దిశానిర్దేశం చేశాడు. పారిస్ కమ్యూన్ అనుభవాల ద్వారా మార్క్సిస్టు అవగాహన నుండి అర్థమవుతున్నది ఏమిటంటే విప్లవాలు సఫలం కావడానికి పాలకవర్గాలు యుద్ధ సంక్షోభంలో దిగడం ఎంత అవసరమో సైద్ధాంతికంగా సాయుధమైన బలమైన పార్టీ, ఎత్తుగడలు కూడా అంతే అవసరం.

పారిస్ కమ్యూన్ అనుభవాల నుంచి మార్క్స్ అందించిన పాఠాలను రష్యా పరిస్థితులకు అన్వయిస్తూ లెనిన్ రష్యాలో మొదటి నుండి కార్మికవర్గాన్ని సంఘటిత పరుస్తూ ఉక్కు క్రమశిక్షణాయుత బోల్షివిక్ పార్టీని నిర్మాణం చేసారు. దీని కోసం మెన్షివిక్‌లతోను, ఇతర సోషల్ డెమోక్రట్లతోను సిద్ధాంత, రాజకీయ నిర్మాణ పరమైన పోరాటాన్ని చేసారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాద దశలోకి మళ్లిన పరిస్థితులను విశ్లేషించిన లెనిన్ ఏదో ఒక దేశంలో విప్లవం సంభవమని చెప్పాడు. సామ్రాజ్యవాద గొలుసులో రష్యా బలహీనమైన లింకుగా ఉన్నందువల్ల రష్యాలో విప్లవం సాధ్యమని చెప్పాడు. 1905-17లలో పాలకవర్గాల మధ్య జరిగిన యుద్ధాల వలన ఏర్పడిన అనుకూల పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నప్పటికీ కార్మికవర్గ సంసిద్ధత, కార్మిక-కర్షక మైత్రికి అత్యధికమైన ప్రాధాన్యత ఇచ్చారు. రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం, బోల్షివిక్ నిర్మాణం కోసం 25 సంవత్సరాల పాటు కృషి చేశాడు. మొదటి ప్రపంచ యుద్ధంలో బాహ్యకారణంగా యుద్ధం రష్యా విప్లవానికి తోడ్పడింది. కాని ప్రధానంగా బోల్షివిక్ పార్టీ నిర్మాణము, పరిస్థితులకు అనుగుణమైన ఎత్తుగడలు అనుసరించడం వలన రష్యా విప్లవం విజయవంతం అయింది. మనం రష్యా విప్లవం విజయానికి ప్రపంచయుద్ధమే ప్రధాన కారణం అని చెపితే అదే సమయంలో జర్మనీతో పాటు అనేక యూరప్ దేశాల్లో విప్లవాలు విజయవంతం కాలేదు. ఆ విప్లవాల మీద సామ్రాజ్యవాదులు అణిచివేతను ప్రయోగించారు. రష్యా విప్లవం సఫలం కావడానికి గల కారణాలను కామ్రేడ్ స్టాలిన్ ఈ విధంగా చెప్పాడు.

"రష్యాలో సోషలిస్టు విప్లవం ఇతర దేశాలతో పోల్చి చూస్తే చాలా సులభంగా విజయం పొందింది. ఇందుకు చాలా కారణాలున్నాయి. ఈ కింది ముఖ్య కారణాలను గుర్తుంచుకోవాలి.

1. అక్టోబర్ విప్లవానికి శత్రువైన రష్యన్ బూర్జువా వర్గం విప్లవంతో పోల్చి చూస్తే చాలా బలహీనమైనది. బలహీనంగా సంఘటితమయింది. రాజకీయంగా అనుభవ శూన్యమైనది. ఆర్థికంగా ఇంకా బలహీనంగా ఉన్న ప్రభుత్వం కాంట్రాక్టులపై పూర్తిగా ఆధారపడి ఉన్న రష్యన్ బూర్జువా వర్గానికి పరిస్థితుల నుంచి బయటపడటానికి తగినంత రాజకీయ స్వయం శక్తీ, చొరవా లేదు. ఉదాహరణకు ఫ్రెంచి బూర్జువా వర్గం మాదిరిగా రాజకీయ ముఠాలు కట్టడంలోను, పెద్ద పెట్టున రాజకీయ కుయుక్తులు పన్నటంలోను దానికి ఎక్కువ అనుభవం లేదు. లేక బ్రిటీష్ బూర్జువా వర్గం వలె బాగా ఆలోచించి వంచనతో కూడిన రాజీ చేసుకోడమూ చేతకాదు.

'కార్మికవర్గం, కమ్యూనిస్టులు' అన్న ఉప శీర్షికలో 22వ పేరా).

మానవ సమాజం ఒక దశ నుండి మరొక దశకు పరివర్తన చెందే విషయంలో వర్గ పోరాటం చోదకశక్తిగా ఉంటుంది. ప్రతి మార్పులోను అణచివేయబడిన వర్గం ఆనాటి అధికార వర్గానికి వ్యతిరేకంగా పోరాడి నూతన సమాజ నిర్మాణాన్ని గావించారు. ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకు మధ్యనున్న వైరుధ్యమే సమాజ అభివృద్ధికి చోదక శక్తి.

విలువల గురించి మాట్లాడే కోబాడ్ ప్రపంచ కార్మికవర్గం మార్క్సిస్టు సిద్ధాంతం ద్వారా సాధించిన ఎన్నో గొప్ప ప్రయోజనాలను చూడనిరాకరిస్తున్నాడు. రష్యా, చైనా కార్మికవర్గం, పీడిత ప్రజలు అనేక బలిదానాలు చేసి అనేక రంగాలలో సాధించిన మానవ విలువలను చూడలేకపోతున్నాడు. ఈ రెండు విప్లవాలూ మార్క్సిజానికి అనేక నూతన, ఉన్నతమైన విలువలను అందించాయి. మార్క్సిజం పెట్టుబడిదారీ వ్యవస్థకి ప్రత్యామ్నాయాన్ని ప్రపంచం ముందు ఉంచి, విశ్వాసాన్ని వాస్తవంగా మార్చింది. దీంతో ప్రపంచ కమ్యూనిస్టుల పెరిగిన ఆత్మవిశ్వాసం కోబాడ్‌కు కనిపించడం లేదు. ఆ ఆదర్శాలతో ఫిలిప్పైన్స్, టర్కీ, భారత్ ఇంకా ఇతర దేశాలలోని విప్లవోద్యమాలు, ప్రజా యుద్ధాలు నడుస్తున్నాయి. అధిభౌతికవాదం, ఆధ్యాత్మికవాదాలను మెదడులో నింపుకున్న కోబాడ్‌కు వీటి సెగ తగలడం లేదు.

**ప్రపంచ యుద్ధాల కాలంలోనే విప్లవాలు విజయవంతం అయ్యాయా?**

ప్రపంచ యుద్ధాల సమయంలోనే వివిధ దేశాల్లోని విప్లవాలు విజయవంతం అయ్యాయని కోబాడ్ చెపుతున్నాడు. ఫ్రాంకో-ప్రష్యా యుద్ధ సమయంలో పారిస్ కమ్యూన్, మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో రష్యా విప్లవం, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో చైనా విప్లవం విజయవంతం అయ్యాయని కోబాడ్ చెపుతున్నాడు. ప్రస్తుతం అటువంటి యుద్ధ పరిస్థితులు లేవని అందువలన ప్రపంచంలోను, భారతదేశంలోనూ విప్లవం సాధ్యంకాదని అంటున్నాడు.

కోబాడ్ చారిత్రక వాస్తవాలను మరుగున పెట్టి మాట్లాడుతున్నాడు.

ఫ్రాంకో-ప్రష్యా యుద్ధ సమయంలో పాలకవర్గాల నడుమ పోరాటం వలన వారి శక్తి తగ్గిపోయింది, కాని విప్లవ పార్టీల శక్తి సంఘటితం కాలేదనే ఉద్దేశంతో తిరుగుబాటు చేయవద్దని ఫ్రాన్స్ కార్మికులకు కార్ల్ మార్క్స్ సలహా ఇచ్చాడు. కాని బ్లాంకిస్టుల నాయకత్వంలో తిరుగుబాటుకు సిద్ధమైన ఉన్న కార్మికవర్గం అధికారం స్వాధీనం చేసుకొని 70 రోజులు నడిపింది. అధికారాన్ని స్వాధీనం చేసుకున్న కార్మికవర్గాల కోరికను పరిగణనలోకి తీసుకొని మార్క్స్ ఆ విప్లవాన్ని ఎత్తిపట్టాడు. పారిస్ కమ్యూన్ ఓటమి తరువాత, ఆ ఓటమికి కారణమయిన రాజకీయ ఎత్తుగడల్లో జరిగిన లోపాలను వివరిస్తూ కార్మికవర్గ నియంతృత్వాన్ని అమలు జరపాలని మార్క్స్ వివరించాడు. ఇదే విధంగా సైద్ధాంతికంగాను, రాజకీయంగాను సంఘటితమైన పార్టీ అవసరాన్ని కూడ చెప్పాడు. విప్లవాన్ని నిలబెట్టుకోవడానికి, శత్రువుని పూర్తిగా ఓడించేందుకు బ్యాంకులను



కార్మికవర్గాన్ని అధికారంలోకి తేవడం. రెండవది సోషలిజాన్ని నిర్మించడం. మార్క్స్, ఏంగెల్స్‌లు సహజంగానే మొదటి విషయం మీద కేంద్రీకరించారు. 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' వంటి నినాదాల చాటున తమ దోపిడీని కప్పి ఉంచేందుకు పెట్టుబడిదారులు చేస్తున్న ప్రయత్నాలను, బూర్జువా ప్రజాస్వామ్యాన్ని ప్రజల ప్రజాస్వామ్యంగా పేర్కొంటూ, పెట్టుబడిదారీ విధానాన్ని శాశ్వతమైనదిగా చెబుతూ ప్రజలను భ్రమింపజేసే ప్రయత్నాలను బట్టబయలు చేసి, పెట్టుబడుదారుల లాభాల దోపిడీని బహిర్గతపర్చి, ప్రజలను చైతన్యపరచడంపై తమ దృష్టిని కేంద్రీకరించారు. సామాజిక చలన నియమాల ద్వారా వాళ్లు సామాజిక పరిణామ క్రమంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడడం ఎంత అనివార్యమో సరిగ్గా అదే విధంగా పెట్టుబడిదారీ వ్యవస్థ రద్దయ్యి సోషలిజం నిర్మాణం అనివార్యమనే విషయాన్ని కార్మికవర్గానికి తెలియజెప్పి, వారి బాధ్యతను నెరవేర్చేలాగ మార్క్స్-ఏంగెల్స్ జీవితాంతం కృషిచేసారు. వారి జీవన కాలంలోనే కార్మికవర్గం పారిస్‌లో రాజ్యాధికారం సాధించింది. పారిస్ కమ్యూన్ అనుభవం ప్రధానంగా అధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, దానిని నిలబెట్టుకోవడానికి సంబంధించినది.

సోషలిస్టు విప్లవం తరువాత సోషలిజాన్ని నిర్మించే బాధ్యత రష్యాలో లెనిన్-స్టాలిన్‌లపై విప్లవం తరువాత చైనాలో మావోపై పడింది. అధికారం చేపట్టి లెనిన్ జీవించిన ఆ కొద్దికాలం లోపే అధికారం కోల్పోయిన దోపిడీ వర్గాలు తిరిగి అధికారం చేజిక్కించుకోవడం కోసం చేసిన అంతర్యుద్ధం, 14 సామ్రాజ్యవాద దేశాలు సోవియట్ యూనియన్ మీద చేసిన దాడి కారణంగా సోషలిస్టు నిర్మాణం కోసం వారు తగినంత ప్రయత్నం చేయలేకపోయారు. చారిత్రక అనివార్యత నేపధ్యంలో రష్యా ఒక అడుగు వెనుకకు వేసి, నూతన ఆర్థిక విధానాలను, 'యుద్ధ కమ్యూనిజా'న్ని అమలు జరిపింది. 1924లో లెనిన్ మరణం తరువాత సోషలిజం నిర్మాణం బాధ్యతను స్టాలిన్ చేపట్టి కృషి చేసాడు. అయినప్పటికీ అనుభవ రాహిత్యం, సామ్రాజ్యవాద దేశాలతో యుద్ధం, దేశంలో అంతర్యుద్ధం వంటి కారణాలతో చెప్పలేనన్ని కష్టాలు ఎదురవడం, పాత రాజ్యాంగయంత్రంలో అధికార వర్గం, పరిశ్రమల మేనేజర్లు, ఇతర ప్రతినిధుల మీద ప్రభుత్వ యంత్రాంగం ఆధారపడడం, పరిశ్రమలను నడపడంలో మేనేజర్ల మీద ఆధారపడి, ప్రభుత్వ నిర్వహణ, పరిశ్రమల మేనేజ్‌మెంట్ కోసం మొదట అనివార్యంగా ఆధారపడినప్పటికీ, ఆ తరువాత కాలంలో కూడా అధికారుల ద్వారా పరిశ్రమలను పాలనా యంత్రాంగాన్ని నడిపించడం, దేశ అభివృద్ధిని సాధించడం కోసం ఆర్థికవాదానికి (ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయడంతో సోషలిజం వైపుకి పోవచ్చనే నమ్మకం) గురికావడం, ఉత్పత్తి శక్తులలో కార్మికుల చైతన్యపూరిత పాత్ర కంటే ఉత్పత్తి సాధనాలపై ఎక్కువగా కేంద్రీకరించడం, 1936 నాటికే రష్యాలో వర్గాలు రద్దయ్యాయని, వర్గ పోరాటం అవసరం లేదనే తప్పుడు నిర్ధారణకు రావడం, అదే సమయంలో రాజ్యాంగ యంత్రాన్ని నిరంతరం బలోపేతం చేయడం, ఒక్క మాటలో చెప్పాలంటే సోషలిస్టు సమాజ నిర్మాణంలో ప్రజాపంథాను పాటించకపోవడంతో స్టాలిన్ మరణం తరువాత రివిజనిస్టు

కృశ్చేవ్ గ్రూపు అధికారాన్ని చేపట్టగలిగింది. నూతన బూర్జువావర్గం (ప్రభుత్వ బూర్జువా వర్గం) ముఖ్యమైన స్థానాలను అంత వరకు తన చేతుల్లోకి తీసుకుని ఉండడం వల్ల వారికి రాజకీయ ప్రాతినిధ్యం వహించే కృశ్చేవ్ ముఠా, స్టాలిన్ మీద, కార్మికవర్గం మీద దాడులు చేస్తూ పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించింది. ఈ విధంగా రష్యా విప్లవం తరువాత అప్పటి సమస్యలను పరిష్కరించే క్రమంలో చారిత్రక అనివార్యతకు గురై ఎన్నుకున్న పద్ధతి అత్యంత భారమై కొత్త పాలకవర్గాన్ని సృష్టించింది.

సోవియట్ యూనియన్‌లో సోషలిజం నిర్మాణంలో ఏర్పడిన సమస్యలను దృష్టిలో పెట్టుకొని చైనాలో 1960ల తరువాత (సోవియట్ నమూనా ఆర్థికాభివృద్ధి జరుగుతున్నప్పటికీ) రెండు కాళ్ల మీద నడిచే (వ్యవసాయం పునాదిగా పరిశ్రమల అభివృద్ధి) విధానం, సోషలిస్టు విద్యా విప్లవాన్ని నడిపించడం వంటి పద్ధతులను అమలు జరుపుతూ, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం ద్వారా స్వార్థాన్ని తెగనరికే, లీషావ్ చీ, డెంగు గ్రూపుల పెట్టుబడిదారీ మార్గీయులను ఓడించేందుకు ప్రజాపంథా మీద ఆధారపడి, వర్గపోరాటాన్ని కొనసాగించారు. పెట్టుబడిదారీ మార్గీయులను ఎదుర్కొనేందుకు రష్యాను చేసినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం మీద ఆధారపడకుండా ప్రజలను చైతన్య పరుస్తూ వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయడంపై కేంద్రీకరించారు. ప్రజల చైతన్యపూర్వక భాగస్వామ్యం ద్వారానే సోషలిస్టు నిర్మాణం సంభవమని, వర్గపోరాటం చివరి వరకు కొనసాగించకపోతే కార్మికవర్గ అధికారం బూర్జువా అధికారంగాను, చివరకి ఫాసిస్టు రాజ్యాధికారంగా మారిపోయే ప్రమాదం ఉందని మావో హెచ్చరించాడు. ఉత్పత్తి సాధనాల మీద వ్యక్తిగత హక్కుని, చట్టపరంగా రద్దుచేసినంత మాత్రాన సోషలిజం నిర్మాణం కాదని చైనా కమ్యూనిస్టు పార్టీ, మావో పదే పదే చెప్పారు. ప్రజల చైతన్య పూర్వక ప్రయత్నం ద్వారా అన్ని రంగాలలో వర్గ పోరాటాన్ని కొనసాగించి, పాత సమాజ సిద్ధాంతాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, పాత అలవాట్లను మార్చడం ద్వారానే, పెట్టుబడిదారీ మార్గీయులను ఓడించడం ద్వారానే సోషలిస్టు సమాజ నిర్మాణం సంభవిస్తుంది.

ఇదే విషయాన్ని కామ్రేడ్ లెనిన్ రష్యా విప్లవం తరువాత ఈ విధంగా చెప్పాడు.

"పాత సమాజం నుండి కార్మికులను విడిగా ఉంచే చైనా గోడ ఏదీలేదు. పెట్టుబడిదారీ సమాజం నుండి వారసత్వంగా వచ్చిన ఆలోచనలు వారిలో లోతుగానే ఉన్నాయి. కార్మికులలో అంటిపెట్టుకుని ఉన్న పాత సమాజపు రొచ్చును వదిలించుకోకుండా, స్వయంగా తమ్ము తాము నూతన మానవులుగా మారకుండానే నూతన సమాజం నిర్మిస్తున్నారు. వారిప్పటికి పాత సమాజపు బురదలో మోకాళ్ల లోతు దిగబడి ఉన్నారు. ఈ బురదను వదిలించుకోగలరని మనం కేవలం కల మాత్రమే కనగలం. ఇది ఒక దెబ్బతోనే ఒదిలిపోతుందని ఆలోచిస్తే అది ఊహా ప్రపంచంలో విహరించినట్టవుతుంది. 'ప్రభుత్వాధికారం చేతిలోకి వస్తుందా రాదా' అన్నది ఎంత



అంశాలన్నింటి పరస్పర చర్యలో అనంతమైన యాధృచ్చిక ఘటనల మధ్య (అంటే వస్తువులు, ఘటనల మధ్య అంతర్గత సంబంధం ఎంతగా రుజువుకు సాధ్యం కానంత సుదూరంగా ఉంటుందంటే, అది ఉనికిలో లేని దానిగా వదిలివేయవచ్చు), అంతిమంగా ఆర్థిక క్రియాకలాపాలు తప్పనిసరయినవిగా ఉంటాయి. లేకపోతే చరిత్రలో ఏ దశకైనా సిద్ధాంతాన్ని అమలు చేయడం మొదటి శ్రేణికి చెందిన సులువైన సూత్ర పరిష్కారం కంటే సులువుగా ఉంటుంది" (జోసఫ్ బ్లోహ్‌కి ఏంగెల్స్ లేఖ).

ఇంకా ఇలా అన్నాడు. "మన చరిత్రను మనమే నిర్మించుకుంటాం. అయితే చాలా కచ్చితమైన అంచనాలు పరిస్థితులను బట్టి మాత్రమే నిర్మించుకుంటాం. ఇందులో ఆర్థిక సంబంధాలు, పరిస్థితులు అంతిమంగా నిర్ణాయక అంశాలుగా ఉంటాయి. ఇందులో రాజకీయాలు, ఇతర ఆలోచనలు, పరిస్థితులు మనుషుల మెదళ్లను పట్టి లాగి ఉంచే ఆచార వ్యవహారాలు నిర్ణయాత్మకం కాకపోయినప్పటికీ కొంత పాత్రను నిర్వహిస్తాయి... అయితే అంతిమంగా చరిత్ర ఏ విధంగా రూపొందుతుందంటే, అంతిమ ఫలితం ఎల్లప్పుడూ అనేక వైయక్తిక ఇష్టాయిష్టాల మధ్య ఘర్షణల నుంచి ఉద్భవిస్తుంది. ఇందులో ప్రతి ఒక్కటీ జీవిత ప్రత్యేక పరిస్థితులుగా చెప్పుకునే దాని నుంచి తయారవుతుంది. ఈ రకంగా మధ్యలో నుంచి వచ్చే అసంఖ్యాక శక్తులు ఉంటాయి, అనిశ్చిత సమాంతర వరుసలు ఉంటాయి. ఇవన్నీ ఒకే ఒక్క ఫలితానికి దారి తీస్తాయి. అదే చారిత్రక ఘటన".

కార్మికవర్గ ప్రజాస్వామ్యం గురించి, సోషలిజం నుంచి కమ్యూనిజానికి మార్పు చెందే క్రమంలో కార్మికవర్గ నియంతృత్వం అనివార్యమన్న విషయం కోబాడ్‌కు తెలియదా? సోషలిస్టు, నూతన ప్రజాస్వామిక విప్లవాల స్వభావం సామాజికమని, మానవుల సర్వతోముఖ అభివృద్ధి దానిలో నిబిడీకృతమై ఉందని కోబాడ్‌కు తెలియదా? మార్క్సిస్టు సిద్ధాంతం, ఆర్థిక సిద్ధాంతమని, కమ్యూనిస్టులు ఆర్థిక విప్లవం చేస్తారని, సమాజంలోని ఇతర సమస్యల గురించి ఆలోచించరని ఆదిభౌతికవాదులు, అర్ధజ్ఞాన పండితులు చెపుతారు. వీటన్నిటి గురించి అధ్యయనం చేసిన కోబాడ్ కావాలనే ఈ విధంగా మాట్లాడుతున్నాడని అర్థం అవుతుంది. మానవుడు తన జీవన కార్యకలాపాలు సామాజికంగా నిర్వహిస్తాడనే విషయం కోబాడ్‌కు తెలియదా? మనిషి నుండి సమాజాన్ని వేరు చేయగలమా? స్వంత ఆస్తి, వ్యక్తి స్వతంత్రత గురించిన ప్రశ్నలకు మార్క్స్-ఏంగెల్స్‌లు కమ్యూనిస్టు ప్రణాళికలో వివరణ ఇచ్చారని కోబాడ్‌కు తెలియదా?

"అందుకనే పెట్టుబడిదారీ సమాజంలో భూతకాలం, వర్తమాన కాలం మీద పెత్తనం చేస్తుంది. కమ్యూనిస్టు సమాజంలో వర్తమాన కాలం, భూతకాలంపై ఆధిక్యతను కలిగి ఉంటుంది. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడి స్వతంత్రంగాను, వ్యక్తిత్వం కలిగిఉంటుంది. ప్రాణంతో ఉన్న మనిషి పరాధీనుడుగాను, వ్యక్తిత్వ హీనుడుగాను ఉంటాడు." (కమ్యూనిస్టు ప్రణాళికలో

నూతన సమాజ నిర్మాణం చేయగల సామర్థ్యం కలిగిన వర్గంగా తయారు కావడానికి కూడా విప్లవం అవసరం". ('జర్మన్ ఐడియాలజీ').

శాస్త్రీయ సిద్ధాంతంపై ఆధారపడి గత వంద సంవత్సరాలకు పైగా సోషలిస్టు సమాజ నిర్మాణ క్రమం జరుగుతున్నది. సోషలిజం నుంచి కమ్యూనిజం వైపు పురోగమించడానికి సుదీర్ఘ కాలం పాటు వర్గ పోరాటం, సాంస్కృతిక విప్లవాలను అత్యంత కంటకావృత మార్గంలో నడిపించవలసి ఉంటుంది. ఇందుకోసం తగినంత ధైర్యం సాహసం అవసరం కేవలం 40 సంవత్సరాలలోనే కోబాడ్ విప్లవం నుంచి వెనుదిరిగి, ఆ సిద్ధాంతంపై దాడి చేస్తూ, కార్మికవర్గాన్ని దిగజార్చడానికి విఫల ప్రయత్నం చేస్తున్నాడనే విషయం, సామాజిక మార్పు కోసం జరిగే సుదీర్ఘ పోరాటాలను, సుదీర్ఘ విప్లవ సైద్ధాంతిక పోరాటాలను అర్థం చేసుకోకుండా సులభంగా బోధపడవు.

కోబాడ్ ఇలా అంటాడు. "ఆనందం అనేది ఎజెండాలో లేనేలేనప్పుడు యావత్తు నెగెటివ్ విలువలు ముందుకు వస్తాయి. మనం యావత్తు ప్రాజెక్ట్ గురించి ఆలోచించకుండా ఆర్థిక రంగాన్నే లక్ష్యం చేసుకుంటే, ఇతర అంశాలన్నింటినీ పక్కన పెట్టి ఈ ఏకైక లక్ష్యం సాధించే ధోరణి వస్తుంది. ఆర్థిక లబ్దిని ఎవరూ కాదనకపోయినప్పటికీ, ఈ ముందు చూపు లేకపోవడం రష్యా, చైనాలలో నూతన పాలకులు నూతన యజమానులుగా మారిన వైనం లాంటిది తప్ప మరొకటి కాదు. (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 208-209).

కోబాడ్ లాగ చరిత్రలో కొంతమంది వ్యక్తులు మార్క్సిజాన్ని ఆర్థిక నిర్ణాయకవాదంగా విమర్శించినప్పుడు వారిని ఖండిస్తూ ఏంగెల్స్ ఈ కింది విధంగా అన్నాడు.

"చరిత్ర భౌతికవాద అవగాహన ప్రకారం చరిత్రలో ఉత్పత్తి, వాస్తవ జీవిత పునరుత్పాదన అంతిమంగా నిర్ణాయకమైనవి. మార్క్స్ గాని, నేను గాని ఎప్పుడూ ఇంతకు మించి ఎలాంటి ప్రకటనా చేయలేదు. అందువల్ల ఎవరైనా మేము చెప్పిన దాన్ని వక్రీకరించి, కేవలం ఆర్థిక పక్షమే ఏకైక నిర్ణాయక పక్షమని చెప్పడానికి ప్రయత్నిస్తే, అది మా ప్రతిపాదనను ఒక అర్థ రహిత, అమూర్త, నిర్జీవమైన స్టేట్‌మెంట్‌గా మారుస్తున్నారని అర్థం. పునాది ఆర్థిక పరిస్థితే. కాని ఉపరితలంలోని వివిధ భాగాలు-వర్గపోరాట రాజకీయ రూపాలు, వాటి పరిణామాలు, - వర్గ పోరాట రాజకీయ రూపాలు, వాటి పరిణామాలు, ఉదాహరణకు, యుద్ధంలో గెలిచిన వర్గాలు స్థాపించే రాజ్యాంగం తదితర న్యాయ సంబంధిత రూపాలు, వివిధ పోరాటాల్లో పాల్గొన్న ప్రజల మనసుల్లో ఆ వాస్తవ పోరాటాల ప్రతిఫలనాలకు సంబంధించిన రాజకీయ, న్యాయశాస్త్ర సంబంధిత, తాత్విక సిద్ధాంతాలు, మతపరమైన ఆలోచనలు, అవి పిడివాద వ్యవస్థలుగా మరింతగా అభివృద్ధి చెందడం - కూడా చారిత్రక పోరాటాల దిశా మార్గాలపై తమ ప్రభావాన్ని చూపుతాయి, చాలాసార్లు వాటి రూపాన్ని నిర్దిష్టంగా నిర్ణయిస్తాయి. ఈ



ఊహాజనితంగా ఉంటుందంటే, ఆచరణలో అది నిరంతరం వాయిదా పడుతూ ఉంటుంది.

"కానీ సోషలిజం స్థాపనకు సంబందించిన మన ఆలోచన ఈ రకంగా ఎంత మాత్రం ఉండరాదు. పాత సమాజం నుండి వచ్చిన ఆ వ్యాధులు, బలహీనతలు కార్మికవర్గం మీద చెడు ఫలితాన్ని కలిగించి కార్మికవర్గాన్ని దిగజార్చేందుకు ప్రయత్నిస్తాయి. వీటిపై పోరాడుతూనే పెట్టుబడిదారీ సమాజపు భూమిపై నిలబడి, సోషలిస్టు నిర్మాణం కోసం నడుము బిగిస్తున్నాం. ఈ పోరాటంలో కొద్దిగా భూములున్నవారి, కొద్దిగా సంపదలున్న వారి అలవాట్లతోను, సాంప్రదాయాలతోను ఘర్షణ పడవలసి ఉంటుంది. 'ఎవరికి వారే, వెనుకబడ్డ వాళ్లు దెయ్యం పాలు' (1919 జనవరి 10, 12 తేదీలలో 'అఖిల రష్యా ట్రేడ్ యూనియన్ రెండవ సమావేశంలో సమర్పించిన నివేదిక'లో లెనిన్).

రష్యాలో పెట్టుబడిదారీ పునరుద్దరణను అధ్యయనం చేసి దాని నుండి గుణపాఠం తీసుకొని మావో సాంస్కృతిక విప్లవాన్ని ప్రారంభించాడు. సాంస్కృతిక విప్లవం జరుగుతున్న సమయంలోనే మావో సోషలిస్టు విప్లవానికి సంబంధించి మరింత స్పష్టమైన అవగాహనకు వచ్చాడు. సోషలిస్టు నిర్మాణం కోసం, పెట్టుబడిదారీ పునరుద్ధరణను నిరోధించేందుకు ఒక సాంస్కృతిక విప్లవం చాలదని అన్నాడు. పీడిత ప్రజల కోసం అనేక సాంస్కృతిక విప్లవాల ద్వారా ఉపరితల నిర్మాణాన్ని మార్చాల్సి ఉంటుంది. 1967లో సాంస్కృతిక విప్లవం తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నప్పుడు ఆయన ఈ విధంగా అన్నాడు. నేటి కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం చరిత్రలో అభూతపూర్వకమైనదని, భవిష్యత్తులో ఇటువంటి విప్లవాల అవసరం ఎంతో ఉందనీ అన్నాడు. 1, 2, 3 లేదా 4 సాంస్కృతిక విప్లవాల ద్వారా అంతా మారిపోతుందనే తప్పుడు అభిప్రాయాలకు గురి కాకుండా పార్టీ సభ్యులు, ప్రజలు కూడ వీటికి గురికాకుండా, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉందనీ అన్నాడు.

"భావజాలం మార్పు చెందడానికి గాను బయట ఉండే కారణాలు అంతర్గత కారణాల ద్వారా పని చేయవలసిన అవసరం ఉంటుంది. అంతర్గత కారణాలే ప్రధానమైనవి అయినప్పటికీ అలా పని చేయడం అవసరం. ప్రాపంచిక దృక్పథం మారకపోయినట్టయితే, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం విజయవంతమైందని ఎలా చెప్పగలం? ప్రపంచ దృక్పథం మారకపోయినట్టయితే, ఈ మహత్తర సాంస్కృతిక విప్లవం సందర్భంగా అధికారంలో ఉంటూ పెట్టుబడిదారీ మార్గం పట్టిన వాళ్లు రెండు వేల మందే ఉంటే, వచ్చేసరికి వాళ్లు నాలుగు వేలు అవుతారు. ఈ మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవానికి చెల్లించిన మూల్యం చాలా ఎక్కువగానే ఉన్నది. రెండు వర్గాలూ రెండు మార్గాల మధ్య పోరాటం ఒకటి, రెండు, మూడు లేదా నాలుగు మహత్తర సాంస్కృతిక విప్లవాలతోనైనా పరిష్కరింపబడకపోయినప్పటికీ కూడా, ఈ మహత్తర సాంస్కృతిక విప్లవాన్ని కనీసం ఒక పదేళ్ల పాటైనా సుసంఘటితం చేసుకోవాలి. ఒక

శతాబ్ద కాలంలో, ఇటువంటి విప్లవాన్ని మహా అయితే రెండు లేదా మూడు సార్లు నిర్వహించడం సాధ్యపడుతుందేమో...

"మహత్తర సాంస్కృతిక విప్లవ లక్ష్యం ఏమిటంటారు? (ఉన్నపళంగా ఎవరో జవాబు చెప్పారు. పార్టీలో పదవిలో ఉన్నవారు పెట్టుబడిదారీ మార్గం పడితే వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే). పదవుల్లో ఉంటూ పెట్టుబడిదారీ మార్గం పట్టినవారిపై పోరాటం చేయడం ప్రధాన కర్తవ్యమే. కానీ ఏ విధంగా చూసినా అది లక్ష్యం కాదు. ప్రాపంచిక దృక్పథం సమస్యను పరిష్కరించడమే అసలు లక్ష్యం. అది రివిజనిజాన్ని కూకటివేళ్లతో తుడిచిపెట్టే సమస్య" ('ఆల్బేనియా మిలిటరీ ప్రతినిధి వర్గానికిచ్చిన ప్రసంగం', మే 18, 1967, మావో సంకలిత రచనలు, 9వ సంపుటం, పు. 323).

పై పేరాలలో మావో చెప్పిన విషయాలను మరింత స్పష్టంగా అర్థం చేసుకొనేందుకూ ఈ క్రింది విషయాలను కూడ చూడాలి. మార్క్సిజం ప్రతి దశలోనూ అభివృద్ధి చెందుతూ వచ్చింది. అది మార్క్సిజం–లెనినిజం–మావోయిజంగా అభివృద్ధి చెందింది. సోవియట్ యూనియన్ ఆర్థిక రంగంలోని సమస్యలకు తత్వశాస్త్రం రీత్యా విశ్లేషణ చేసి మావో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నూతన శిఖరాలకు చేర్చాడు. దాని మీద ఆధారపడి చైనాలో సోషలిజం నిర్మాణం కోసం అనేక ప్రయోగాలు చేసాడు. ప్రారంభ సమయంలో తమ సిద్ధాంతం మీద లేవనెత్తిన అనేక ప్రశ్నలకు మార్క్స్-ఏంగెల్స్‌లు సమాధానాలు చెప్పి, దాన్ని అభివృద్ధి చేసారు. దానిలో గ్రామాలకు, పట్టణాలకు మధ్యగల వైరుధ్యాలను శారీరక, మానసిక శ్రమల మధ్య గల వైరుధ్యాలు సోషలిస్టు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న విషయాన్ని గుర్తించి మావో వాటిని తగ్గించేందుకు కృషి చేసాడు. ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య గల వైరుధ్యాన్ని పరిష్కరించేందుకు వర్గపోరాటాన్ని కేంద్రంగా చేసి నడపాలని చెప్పాడు. అంతే కాకుండా ఉపరితలంలో కూడ విప్లవ ఆవశ్యకత ఉందని ఆ కారణంగా సాంస్కృతిక విప్లవాలు అవసరం ఉందని చెప్పాడు. సాంస్కృతిక విప్లవం ఉపరితలం నుంచి పునాదిలో కూడా మార్పు చేయడానికి ఉద్దేశించబడింది. మావో తెచ్చిన మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం (జీపీసీఆర్) అధికారంలో ఉన్న వారి పట్ల బానిస మనస్తత్వాన్ని వదిలించేలా ప్రజల మధ్య సాంస్కృతిక చైతన్యాన్ని వికసింపచేయడం, అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించడమే కాకుండా, ఆ అధికారాన్ని నాశనం చేసే విధంగా ప్రజల సంస్కృతిలో పరివర్తన తీసుకురావడం. సాంస్కృతిక విప్లవ ప్రభావం ప్రజలలో ఎంతగా నాటుకుపోయిందంటే నేటి సోషల్ సామ్రాజ్యవాదులైన షీ జిన్ పింగ్ నాయకత్వంలో పార్టీ సాంస్కృతిక విప్లవాన్ని బహిరంగంగా విమర్శించడానికి సాహసం చేయలేకపోతున్నది.

మార్క్సిస్టు మహోపాధ్యాయులు పదే పదే చెప్పినట్లుగా కార్మికవర్గ విప్లవం సఫలం కావడంతోనే సోషలిస్టు సమాజ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు వాటంతట అవే పరిష్కారం



కావని పైన చూసాం. సోషలిస్టు సంబంధాలు, పెట్టుబడిదారీ సంబంధాల మాదిరిగా అంతకు ముందు ఉన్న వ్యవస్థ నుండి ఉత్పన్నం కాలేదు. అవి మానవుల చైతన్య పూర్వక ప్రయత్నం నుండి అస్తిత్వంలోకి వచ్చాయి. దీర్ఘకాలం పాటు వర్గ పోరాటాన్ని కొనసాగించడం, ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడం, పాలకవర్గాల సిద్ధాంతాన్ని, సంస్కృతిని, ఆచారాలను, వ్యవహారాలను, అలవాట్లను సమూలంగా నిర్మూలించి, కొత్త ప్రాపంచిక అవగాహనను వికసింపచేయడం ద్వారానే సోషలిస్టు సమాజం నిర్మాణం అవుతుంది. ఇది అత్యంత కఠినమైన మార్గం. దీనికంటే సులువైన మార్గమేదీ లేదు. ఈ పరివర్తన దశలో రాజ్యం ఒక ముఖ్య పాత్రను పోషించాలి. క్రమంగా ప్రజల క్రియాశీల పాత్ర పెరుగుతూ పోతున్న క్రమంలో రాజ్యం పాత్ర తరుగుతూ వస్తుంది. ఆఖరికి వర్గ రహిత కమ్యూనిస్టు సమాజంలో దాని అవసరం తీరిపోతుంది. అప్పుడది అదృశ్యం అయిపోతుంది. కమ్యూనిస్టులు గత విప్లవాల అనంతరం ఏర్పడిన సమాజాల అనుభవాలను తీసుకుంటారు. రాజ్యాన్ని సర్వోన్నతంగా నిలబెట్టడం సరైంది కాదని గుర్తిస్తూ ప్రజాపంథా మీద ఆధారపడి వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, ప్రజలు చైతన్యవంతులై అన్ని రంగాలలో వారి పాత్ర పోషించే విధంగా కమ్యూనిస్టులు ప్రయత్నిస్తారు. నేడు వివిధ దేశాలలో విప్లవోద్యమాలకు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీలు గత అనుభవాల నుంచి నేర్చుకుంటూ ముందుకు పోతున్నాయి.

సోషలిస్టు నిర్మాణంలో కార్మికవర్గానికి ఎదురయ్యే సమస్యలను మార్క్సిస్టు మహోపాధ్యాయులు సైద్ధాంతికంగా విశ్లేషించి కమ్యూనిస్టు పార్టీలకు మార్గదర్శకత్వం అందించారు. పాత సమాజపు చెడు ప్రభావాలు ఎంత ప్రగాఢంగా ఉంటాయో మార్క్స్ వాటి గురించి ఈ విధంగా అన్నాడు. అంతర్యుద్ధాలలో, ప్రజా పోరాటాలలో రాటుదేలకపోతే సోషలిస్టు నిర్మాణం సాధ్యం కాదు.

"మనం కార్మికులకు ఏం చెపుతామంటే మీరు 15, 20, 50 సంవత్సరాల పాటు కూడా అంతర్యుద్ధాలలో, ప్రజా పోరాటాలలో పాల్గొని బలోపేతం కావల్సిన అవసరం ఉంది. అవి సంబంధాలలో మార్పు కోసం మాత్రమే కాకుండా స్వయంగా మీలో మార్పు కోసం రాజకీయ నైపుణ్యాన్ని సంపాదించడం కూడా అవసరం."

ఆయన రాసిన జర్మన్ ఐడియాలజీ పుస్తకంలో దీని గురించి మరింత వివరణ ఇచ్చాడు.

"కమ్యూనిస్టు చైతన్యం మీద ఆధారపడి ఉత్పాదన చేయాలన్నా లేక ఆ లక్ష్యాన్ని సఫలం చేయాలంటే మానవులకు విస్తృతమైన మార్పు అవసరం ఉంటుంది. ఈ మార్పు ప్రత్యక్ష పోరాటం ద్వారానే, విప్లవం ద్వారానే సంభవిస్తుంది. అందువలన పాలకవర్గాలను నిర్మూలించడం మరొక విధంగా సంభవం కాదు. అంతేకాకుండా ఆ వర్గాలను నిర్మూలించే వర్గానికి కేవలం విప్లవం ద్వారానే తరతరాల నుంచి తమలో ఏర్పడి ఉన్న మురికిని కూడ శుభ్రం చేసుకుని,

వ్యాప్తంగా బలహీనపడ్డ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పెల్లుబుకిన పోరాటాల వలన సామ్రాజ్యవాదం వలసవాదాన్ని విడిచి నయావలసవాద దోపిడీ పద్ధతులకు పాల్పడడం అవసరమయింది.

2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా పరాజయం కూడా ఇదే విషయాన్ని రుజువు చేయడం లేదా!

యుద్ధం-శాంతి కాలాలలో అనుసరించవలసిన ఎత్తుగడల గురించి మార్క్సిజం-లెనినిజం-మావోయిజం మనకు నేర్పింది. పెట్టుబడిదారీ యుగంలో ఆర్థిక సంక్షోభం ఉత్పన్నమైంది. సామ్రాజ్యవాద దశలో ఆ సంక్షోభం శాశ్వతంగా మారింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాదం తాత్కాలిక స్థిరత్వాన్ని సాధించింది. కాని 1970వ దశకంలో సామ్రాజ్యవాద సంక్షోభం మరింత తీవ్రమై విస్తరించింది. అది అనేక సంక్షోభాల గుండా పయనిస్తూ 2008కి మహా మాంద్యం వంటి ఆర్థిక ద్రవ్య సంక్షోభంలో కూరుకుపోయింది. 2008లో అమెరికాలో ప్రారంభమైన ఆర్థిక ద్రవ్య సంక్షోభం యూరప్‌ను చుట్టుముట్టి, అన్ని సామ్రాజ్యవాద దేశాల్లోకి విస్తరించింది. అది ఇప్పటికీ సామ్రాజ్యవాదాన్ని గొంతు లోతు ఊబిలో ఉంచి ఊపిరి సలపనివ్వడం లేదు. 2007 జనవరిలో జరిగిన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెసులో ఈ విషయాలు చర్చకు వచ్చాయి. ఆ తరువాత కూడ కోబాడ్ ఈ విషయాలన్నింటినీ అంగీకరించాడు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ధనికులు మరింత ధనికులవుతున్నారు. పేదలు మరింత పేదలవుతున్నారు. దీని వలన పేదరికం మరింత లోతుగాను విస్తృతంగాను పెరుగుతున్నది. ఈ విషయాలను ఆయన వ్యతిరేకించలేకపోతున్నాడు. అందువలన కోబాడ్‌కు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను, దాని సంస్థలను వ్యతిరేకించక తప్పడం లేదు. మార్క్సిస్టు ఆర్థిక సిద్ధాంతాలనే ప్రజలకు ప్రత్యామ్నాయాలుగా ఒప్పుకుంటున్నాడు. పెట్టుబడిదారీ విధానం శాశ్వతమైనది, సోషలిజం చరిత్ర అంతం అయిపోయింది అని నిన్నమొన్నటి వరకు పెట్టుబడిదారీ వ్యవస్థకు మద్దతుగా ఉండి వంత పాడిన అనేకమంది మేధావులు సామ్రాజ్యవాద ప్రపంచీకరణ కారణంగా పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో కూరుకుపోయిన పరిస్థితులలో తమ పాత వాదనను సమర్థించుకోలేకపోతున్నారు. ప్రపంచంలో చాలా మంది సోషలిస్టు ఆర్థిక విధానాలే ప్రత్యామ్నాయమని ఒప్పుకోవలసి వస్తున్నది. యూరప్, లాటిన్ అమెరికా దేశాల్లో సోషలిస్టు ఆర్థిక పాలసీని సమర్థించే వారి సంఖ్య పెరుగుతున్నది. అమెరికా, బ్రిటన్ దేశాల్లో కొంతమంది బూర్జువా ఆర్థిక వేత్తలు, రాజకీయ నాయకులు సామ్రాజ్యవాద ఆర్థిక పాలసీలను వ్యతిరేకిస్తూ సంక్షేమ రాజ్య పథకాలను కోరుకుంటున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న విప్లవ అవకాశాలు, ప్రపంచీకరణను వ్యతిరేకిస్తూ ప్రజల్లో బలోపేతం అవుతున్న విప్లవ ఆకాంక్షల కారణంగా కోబాడ్‌కు తన పాత అవగాహనను మొత్తంగా

మార్చుకునే అవకాశం దొరకడం లేదు. మార్క్సిస్టు ఆర్థిక సిద్ధాంతమే ప్రత్యామ్నాయమని చెప్పక తప్పదం లేదు. దేశంలో సంఘటిత కార్మికవర్గం లేదని మొత్తం అసంఘటిత రంగంలోనే ఉన్నదని, ఈ కారణంగా కార్మికవర్గ పోరాటాలకు అవకాశాలు తగ్గిపోయాయని, వర్గ ఆధారంగా పోరాటాలు సాగించడం సాధ్యం కాదనీ అంటున్నాడు. 1980 దశకం తరువాత ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదంలో వచ్చిన మార్పుల మాదిరిగానే ఆయన పుట్టి పెరిగిన ముంబాయిలో ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో పునర్వ్యవస్థీకరణ జరిగింది. దాంతో బట్టల పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన ముంబాయి నగర రూపురేఖలు మారిపోయాయి. ఆర్థిక ద్రవ్య పాలసీలకు ప్రధాన కేంద్రంగా ముంబాయి అభివృద్ధి చెందింది. కార్మికవర్గ పొందికలో మార్పులు వచ్చాయి. పారిశ్రామిక రంగంలో జరగవలసిన అభివృద్ధి సేవా రంగంలో జరుగుతున్నది. ఈ రంగాలలో కార్మికవర్గ పోరాటాల్లో మార్పు వచ్చింది. శివసేన వంటి ఫాసిస్టు పార్టీలు పుట్టి కార్మికవర్గం మీద ఉక్కుపాదం మోపాయి. అప్పటి వరకు ముంబాయి నగరంలో పెద్ద ఎత్తున జరిగిన పోరాటాలు వెనకపట్టు పట్టాయి. ఆనాటి ముంబయ్ ఆర్థిక పరిస్థితులలో మార్పులను, కార్మికవర్గ స్థితిగతులనూ అధ్యయనం చేసి అందుకు అనుగుణమైన ఎత్తుగడలను చేపట్టలేదు. ఇదే సమయంలో చంద్రపూర్, నాగపూర్ వంటి చోట్ల కార్మికవర్గ పోరాటాలు నడుస్తున్నాయి. అక్కడ కూడ పెట్టుబడిదారీ విధానాలలో ఇటువంటి మార్పులే ఆ తరువాత కాలంలో జరిగాయి. ఈ నూతన పరిస్థితులను మహారాష్ట్ర పార్టీ అధ్యయనం చేయకుండా ఎప్పటికప్పుడే పోరాట నిర్మాణాలను చేపట్టింది. అందువలన ఉద్యమంలో ఏ రకమైన అభివృద్ధి జరగలేదు.

మరొక వైపున 80వ దశకంలో మార్క్సిజం పట్ల ఆకర్షితులైన ఉద్యమంలోకి వచ్చిన విద్యార్థులు, కార్మికులలో ఒక సెక్షన్ పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అవుతున్నదని విప్లవాలకు అవకాశం లేదని భావించి, విప్లవోద్యమం నుంచి దిగజారిపోయి మంచి ఉద్యోగాలలో చేరి స్థిరపడ్డారు. వీరందరూ దేశంలో విప్లవం జరగదని, గత పరిస్థితులు లేవని అందువలన విప్లవం రాదని భావించారు. వీరి ప్రభావం కూడా పార్టీ మీద ఉండింది. ఆ ప్రభావం నుండి సరైన దారిలోకి తెచ్చేందుకు అంతర్గత పోరాటం జరపకుండా పార్టీ నాయకత్వం కొన్ని సార్లు అదే ధోరణిలో కొట్టుకుపోయింది. కార్మికవర్గాన్ని రాడికలైజ్ చేసేందుకు తగిన స్థాయిలో సైద్ధాంతిక, రాజకీయ కృషిని నిర్వహించలేదు. మహారాష్ట్ర కమిటీ అసంఘటిత రంగంలో కొన్ని ఎత్తుగడలను రూపొందించి అమలు జరిపిన కారణంగా కొన్ని ఫలితాలు వస్తున్నప్పుడు కూడా కోబాడ్ వాటి నుంచి నేర్చుకోలేదు. మొత్తం మీద కార్మికవర్గ పోరాటాలు, మహారాష్ట్ర ఉద్యమంలో తలెత్తిన సైద్ధాంతిక, రాజకీయ సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన ఎత్తుగడలను రూపొందించడంలో కోబాడ్ విఫలమయ్యాడు. మరొక వైపున గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగ పోరాటాలకు మహారాష్ట్ర కమిటీ నాయకత్వాన్ని అందించలేకపోయింది. 2007లో దక్షిణ-పశ్చిమ బ్యూరో నిర్వహించిన ఎల్‌టీపీ కార్యక్రమంలో కోబాడ్ మహారాష్ట్ర పార్టీ నాయకత్వం



విప్లవాన్ని, సోషలిజాన్ని ప్రపంచ ఎజెండా మీదకు బలంగా తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ దాడికి వ్యతిరేకంగా, అమెరికా, ఈయూ (నాటో), రష్యా, చైనా లాంటి సామ్రాజ్యవాద దేశాల యుద్ధ విపానలకు, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద దేశాలలో సహా ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజలలో, కార్మికవర్గంలో చైతన్యం పెంపొందడం దీన్ని నిరూపిస్తుంది. ఈ పరిస్థితులలో కోబాడ్ విప్లవ ప్రతీఘాతుక శిబిరంలోకి వెళ్లిపోయాడు. కాని ప్రపంచం కొత్త పద్ధతిలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నది. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అజేయమైనది. ఇది కార్మికవర్గానికి శ్రామిక ప్రజలకు ఏకైక సైద్ధాంతిక ఆయుధం. ఈ విషయం ప్రజలకు బాగా తెలుసు. కార్మికవర్గం, శ్రామిక ప్రజలు, వేలాది మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను లెక్క చేయకుండా మార్క్సిజం-లెనినిజం-మావోయిజం శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఎత్తిపడుతున్నారు. ఈ సైద్ధాంతిక విషయాలతో చైతన్యవంతం అవుతూ, త్యాగపూరిత ఆలోచనలతో ప్రేరితులై, దృఢ సంకల్పంతో అచంచల విశ్వాసంతో పురోగమిస్తున్నారు. కోబాడ్ రాసిన ఈ పుస్తకం ఒక విద్రోహపూరిత దస్తావేజు. ఇది ఆధ్యాత్మికవాదం, మితవాద, అవకాశవాదంతో కూడి రివిజనిజపు ఒక రూపం. దీనిని కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, యువత, మహిళలు మొదలయిన యావత్తు పీడిత ప్రజలు, ప్రజాపక్ష మేధావులు, న్యాయవాదులు, విప్లవ కార్యకర్తలు, విప్లవ సానుభూతిపరులు ఈ కుళ్లు వ్యవస్థను మార్చాలని కోరుకునే ప్రతి ఒక్కరూ దీన్ని తీవ్రంగా ఖండించాలి. అతని ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను బలంగా వ్యతిరేకించాలి. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం జెండాను ఎత్తిపట్టి సాహసంగా పోరాడుతూ భారతదేశ నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సఫలం చేద్దాం. ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం-కమ్యూనిజం స్థాపన లక్ష్యంతో భుజం భుజం కలిపి ముందుకు సాగుదాం.

**మే 2022**

**కేంద్ర కమిటీ**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

ప్రతీఘాతుక పాలక వర్గాలు ఫాసిస్టు పద్ధతిలో క్రూర నిర్బంధాన్ని అమలు చేస్తున్న క్రమంలో ఉద్యమాన్ని విడిచిపెట్టిన వారిలో కోబాడ్ మొదటి వాడు కాదు. ఇటువంటి వ్యక్తులను చరిత్ర పెంటకుప్పలో విసిరివేసి ఉద్యమం ముందుకు సాగింది.

మొత్తంగా చూస్తే, కోబాడ్ మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని వదిలి ఆధ్యాత్మికవాద, భావవాద ఊబిలో తెలిసి తెలిసి కూరుకుపోయాడు. ఫ్రాక్చర్డ్ ఫ్రీడం పుస్తకంతో కోబాడ్ మహారాష్ట్రలో మరొక డాంగే అవతారం ఎత్తాడు. ఫ్రాక్చర్డ్ ఫ్రీడంలో ఆయన చేసిన భావజాలపరమైన చర్చ రివిజనిజపు ఒక రూపం తప్ప మరొకటి కాదు. ఇది మార్క్సిజాన్ని గతితార్కిక భౌతికవాదాన్ని, చారిత్రక భౌతికవాదాన్ని తిరస్కరిస్తున్నది, విప్లవ పార్టీని తిరస్కరిస్తున్నది, పోరాడే ప్రజలను తిరస్కరిసున్నది, అమరవీరుల త్యాగాలను అవమానపరుస్తున్నది. వర్గ పోరాట భౌతిక వాస్తవికతను తిరస్కరిస్తూ వర్గ సంకర భావాలను ముందుకు తెస్తున్నది. ఈ భావాలు పాలక వర్గాలకు సేవ చేసేవే. కోబాడ్ పార్టీకి, ఉద్యమానికి, ప్రజలకు మాత్రమే కాకుండా తనకు తాను కూడ ద్రోహం చేసుకుంటున్నాడు. 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం ఏ ప్రిజన్ మోమాయిర్' పుస్తకం ఆధ్యాత్మికవాదం ముసుగు కప్పుకున్న రివిజనిస్టు విద్రోహపూరిత దస్తావేజని స్పష్టమవుతున్నది. దీనిని చదివి బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు మహదానందం చెంది ఉంటారు. ఆర్ఎస్ఎస్ భుజాలు ఎగరేసుకుని ఉంటుంది. పోలీసు ఆఫీసర్లు ఆయన గౌరవర్థం చీర్స్ చెప్పుకుని ఉంటారు.

కాని ఈ ఆనందం చరిత్ర కాలక్రమంలో క్షణభంగురమైనది. మావో ఏమన్నాడో చూద్దాం. "అంతిమంగా పెట్టుబడిదారీ విధానం స్థానంలో సోషలిస్టు వ్యవస్థ వస్తుంది. మనిషి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేని వస్తుగత నియమం ఇది. చరిత్ర పురోగమనాన్ని అడ్డుకోవాలని ప్రతీఘాతుకులు ఎంత గట్టిగా ప్రయత్నం చేసినప్పటికీ విప్లవం ఇవాళో రేపో జరిగి తీరుతుంది, కచ్చితంగా విజయవంతం అవుతుంది..." (మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం 40వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ యూనియన్‌లో ఇచ్చిన ఉపన్యాసం, నవంబర్ 6, 1957, 6వ సంపుటం).

భారత దేశ పీడిత ప్రజలు గత 50 సంవత్సరాల నుండి పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా సోషలిజాన్ని ఎలుగెత్తి చాటారు. దానిలో భాగంగా దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం దేశవ్యాప్తంగా ప్రజాయుద్ధాన్ని విస్తరించడమే కాక, దాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. సంఖ్య రీత్యా పెరగడం, తరగడం దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో స్వాభావికమైనది. మన ఆచరణ నుండి కూడ ఇది అర్థమవుతున్నది. పెట్టుబడిదారీ విధానంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం యుద్ధానికి, ఫాసిజానికి, కరోనా వంటి మహమ్మారులకూ దారి తీసి, విప్లవోద్యమాన్ని వేగవంతం చేసింది, నూతన ప్రజాస్వామిక



సంస్కరణవాదానికి గురయ్యిందని నాయకత్వంలో ఉన్న తనలో కూడా సంస్కరణవాదం తలెత్తిందని ఆత్మవిమర్శ చేసుకున్నాడు. ఈ మొత్తం క్రమంలో మహారాష్ట్ర విప్లవోద్యమానికి, అక్కడి కమిటీకి గైడెన్స్ ఇచ్చే విషయంలో కేంద్ర కమిటీ కూడా విఫలం అయింది.

రోజురోజుకి పెరుగుతున్న ప్రజల ఆందోళనకు సంబంధించి కోబాడ్ ఏమీ మాట్లాడడం లేదు. నేడు ప్రపంచంలో వ్యాపించిన లోతైన మాంద్యం కారణంగా సూపర్ లాభాల కోసం సామ్రాజ్యవాద దేశాల మధ్య గొంతులు కోసుకునే పోటీ తీవ్రతరమవుతున్నది. 1970ల దశకం నుండి సోవియట్ యూనియన్ ధ్వంసం అయ్యేవరకు సామ్రాజ్యవాదుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నడిచింది.

ప్రస్తుతం వివిధ సామ్రాజ్యవాద దేశాల మధ్య వారి ఆధీన ప్రాంతాలలో కోసం వ్యాపార, ఆర్థిక, సైనిక టెక్నాలజీ రంగాలలో పోటీ తీవ్రతరం అవుతున్నది. ప్రపంచీకరణ విధానాన్ని విడిచి అమెరికా రక్షణవాద విధానాల వైపు పోతున్నది. గత 50 సంవత్సరాలుగా అమెరికా నాయకత్వంలో సామ్రాజ్యవాదం 50కి పైగా దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకొని, అంతర్యుద్ధాలను, దురాక్రమణ యుద్ధాలను చేసింది. ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్, లిబియా, సిరియా వంటి దేశాల్లో సైనిక జోక్యం చేసుకున్నది. అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాలూ చేసిన దురాక్రమణ యుద్ధాలతో నేడు ప్రపంచంలో యుద్ధం సాధారణ విషయమైపోయింది. రెండు ప్రపంచ యుద్ధాల్లో మాదిరిగానే వీటి కారణంగా కూడా విధ్వంసం, మానవ వనరుల వినాశనం కొనసాగుతూనే ఉన్నాయి. ఫాసిజం, విప్లవం ప్రపంచంలో ఒక ధోరణిగా పెరుగుతున్నాయి. దీని వలన మన దేశంలో విప్లవ పరిస్థితి పెరుగుతున్నది. 2008లో వచ్చిన ఆర్థిక ద్రవ్య సంక్షోభం వలన యూరప్, అమెరికా, నాటో దేశాల్లో హక్కుల కోసం కార్మికవర్గ, మధ్యతరగతి ప్రజల పోరాటాలు తీవ్రతరమవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లోని ప్రజలు పోరాడుతున్నారు. అమెరికా-చైనాల మధ్య ఆర్థిక పోటీ తీవ్రతరమై, సైనిక రంగంలో పోటీగా మారి ఫసిఫిక్, హిందూ మహాసముద్రం ప్రాంతాలలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఫిబ్రవరి 24వ తేదీన ఉక్రెయిన్‌పై రష్యా చేసిన దురాక్రమణ యుద్ధంతో అమెరికా-నాటో, ఐరోపాకు, రష్యా-చైనాకూ మధ్య ఉన్న అంతర్-సామ్రాజ్యవాద పోటీ సైనిక రంగంలో ప్రతిబింబిస్తున్నది. మన దేశంలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, బ్యాంకు ఉద్యోగులు, గని కార్మికులు, ఆదివాసులు నిరంతరం ఉద్యమాలలోకి వస్తున్నారు. మోడీ తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పొడవునా పోరాడి వెనక్కు తీసుకునేలా చేసారు. వీటన్నిటి ద్వారా రుజువవుతున్నది ఏమిటంటే అన్ని పీడిత వర్గాలు ఏకమై పోరాడితే ప్రభుత్వం మెడలు వంచవచ్చని అర్థమవుతున్నది. అయితే ఈ పోరాటాలకు నాయకత్వాన్ని అందించే శక్తి పార్టీకి లేదు. ఈ పోరాటాలకు నాయకత్వం వహించే విధంగా పార్టీని బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ వాస్తవాలను మరిచి విప్లవోద్యమానికి భవిష్యత్తు లేదంటూ

కోబాడ్ మడమ తిప్పాడు.

రోజురోజుకూ పోరాటంలోకి దిగుతున్న విభిన్న వర్గాల, సెక్షన్‌ల ప్రజలను విస్తృతంగా మరిన్ని సమరశీల పోరాటాల్లోకి దించి, వారిని రాడికలైజ్ చేయడం ద్వారా ఈ పోరాటాలు మరింత ఉన్నత స్థితికి చేరుకుని ప్రభుత్వం మెడలు వంచగలుగుతాయి. దాన్ని సాధించడం కోసం ప్రజల మీద నకారాత్మక ప్రభావాన్ని వేసే గాంధీవాదం, రివిజనిజం, పార్లమెంటరీ రాజకీయాలు, అస్తిత్వవాద సిద్ధాంతాలు, ఆధునికానంతరవాద సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను విప్లవ ప్రజాసంఘాల్లోకి సమీకరించాలి. అప్పుడు మాత్రమే ఈ పోరాటాలు నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగమవుతాయి. కోబాడ్ ప్రస్తుతం దేశంలోని ఆర్థిక దోపిడీ, దానికి మూలమైన పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద విధానం గురించి మాత్రం మాట్లాడుతున్నాడు. కాని దేశంలో రోజురోజుకూ పెంపొందుతున్న ప్రజా పోరాటాలను గురించి మాట్లాడుతూ, వాటిని విశ్లేషిస్తూ, ప్రజలను విప్లవానికి సంసిద్ధం చేసే కృషిలో నిమగ్నం కావడానికి బదులు, దేశ ప్రజలు సాయుధ పోరాటానికి సిద్ధంగా లేరని, అందువల్ల విప్లవం విఫలం అయిందని అంటున్నాడు. మరొక వైపున ప్రభుత్వ తీవ్ర నిర్బంధం మధ్యనే అనేక త్యాగాలతో మావోయిస్టు పార్టీ, ప్రజలు కలిసి సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తూ ఉండగా కోబాడ్ మాత్రం పార్టీ మీద బురద జల్లుతున్నాడు.

దేశ ప్రజలు పోరాటాల్లోకి వస్తూనే ఉన్నారు, విప్లవ పార్టీ బలోపేతమయ్యి పోరాడే ప్రజలకు దేశవ్యాప్తంగా నాయకత్వాన్ని అందించి సాయుధ పోరాటం సాగించి, పాలకవర్గాలను నిర్మూలిస్తుందనే అంచనాతో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తరువాత వచ్చిన మోడీ ప్రభుత్వం పార్టీ మీద, ప్రజల మీద ఫాసిస్టు నిర్బంధాన్ని కొనసాగిస్తున్నాయి. మోడీ ప్రభుత్వం సమాధాన్ పథకం ద్వారా విప్లవోద్యమాన్ని పూర్తిగా నిర్మూలించాలని చూస్తున్నది. ఈ పథకంలో భాగంగా నేడు ప్రహార్ అభియాన్‌లు కొనసాగుతున్నాయి. నేడు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం పోరాడుతున్న ప్రజలందరిని అణిచివేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. గడచిన 15 సంవత్సరాలలో తీవ్ర అణిచివేత, ఎత్తుగడలలో కొన్ని లోపాల వలన దేశంలో విప్లవోద్యమం తాత్కాలిక వెనుకంజకు గురైంది. అయితే ఇది ఒక పార్శ్వం మాత్రమే. కాగా దేశంలో విభిన్న వర్గాల ప్రజలు మోడీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా రోజు రోజుకూ సమరశీలంగా పోరాడుతున్నారు. 2004లో విభిన్న విప్లవ పార్టీలు కలిసి ఐక్య పార్టీ సీపీఐ (మావోయిస్టు) ఏర్పర్చడం, దాని నాయకత్వంలో పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలు అభివృద్ధి చెందడం, దోపిడీ రాజ్యాధికారానికి ప్రత్యామ్నాయంగా ప్రజల రాజ్యాధికారం ముందుకు రావడంతో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను, బీజేపీ ప్రభుత్వ 'సమాధాన్' దాడి పథకాలకు గట్టిగా జవాబు ఇవ్వడం, దేశంలో తలెత్తిన కొత్త పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలను రూపొందిస్తూ అన్ని రంగాలలో కొత్త అనుభవాలను



అవకాశవాదంతో జోడించి సానుభూతిని పొందడానికి చేస్తున్న అపరిపక్వ, కుటిల ప్రయత్నం.

పార్టీ నిర్వహణకు సంబంధించి ప్రజాస్వామ్యం, ఆత్మ విమర్శ, క్యాడర్, లీడర్ సంబంధాల గురించి ఆయన వ్యక్తపరిచిన అభిప్రాయాలు, పార్టీ శ్రేణుల గురించి కల్పిత వర్గ విభజన (క్వశ్చన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ పీపుల్స్ ఎమాన్సిపేషన్) ఇవన్నీ పార్టీపై బురదజల్లడం తప్ప మరేమి కాదు. ఇది ప్రజలను పార్టీ నుండి దూరం చేసే శత్రు ప్రయత్నాలలో భాగమే. అపరిమిత త్యాగాలు, అసామాన్య బలిదానాలు, వర్గపోరాట అత్యున్నత రూపమైన భీకర సాయుధ పోరాటంలో రాటుదేలిన, పీడిత ప్రజల ఆశాకిరణంగా మారిన భాకపా (మావోయిస్టు) పార్టీపై తలా, తోక లేని ఆరోపణలు చేయడమంటే, ఆ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, విశ్వాసాలపై నీళ్లు చల్లే ప్రయత్నం తప్ప మరేమి కాదు.

విప్లవ పోరాటంలో పార్టీ ప్రజలకు నాయకిగా వుంటుంది. పార్టీ ప్రతిష్టనే దిగజార్చితే ప్రజల్లో నిరాశా నిస్పృహలు వ్యాపిస్తాయని శత్రువు ఆలోచిస్తాడు. ఈ దృష్టితోనే శత్రువు విప్లవ ప్రతీఘాతుక మంద్రస్థాయి (ఎల్ఐసీ) యుద్ధ సిద్ధాంతంలో విప్లవ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేసే విధానం గురించి రాసుకున్నాడు. పార్టీ సభ్యుడై వుండి కూడ కోబాడ్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నం చేసాడు. ఇది ఈ కోవకు చెందినదే. ఇది మొత్తంగా శత్రు వర్గాలను బలోపేతం చేసే ప్రయత్నమే. తను ముందుకు తెచ్చిన అంచనాను నేటి పాలకవర్గాల విప్లవ ప్రతీఘాతుక అణచివేత విధానం 'సమాధాన్-ప్రహార్' వెలుగులో చూస్తే ఇది కార్మికవర్గం, రైతాంగం, దళితులు, ఆదివాసులు, దోపిడీకి గురయ్యేవారు, మహిళలు, సమరశీల ప్రజానీకంపై, ప్రాణాలొడ్డి ప్రజాయుద్ధంలో తమ పాత్ర నిర్వహిస్తున్న ప్రజాయోధులపై దాడిగా కనపడుతున్నది. ఇది ఉద్యమానికీ, ప్రజలకూ, పార్టీకీ, విముక్తి లక్ష్యానికి ద్రోహం చేయడమే.

మార్క్సిజానికి ఆధ్యాత్మిక భావాలను పోల్చుతూ ఆధ్యాత్మిక భావాలను గొప్పవిగా చూపడం అంటే మార్క్సిజంతో సంబంధాన్ని తిరోగామ పద్ధతిలో తెంచుకోవడమే. వర్గపోరాటానికి బదులు ఆధ్యాత్మిక విలువల మార్గాన్ని చూపడమంటే వర్గ సంకరవాదాన్ని నెత్తికెత్తుకోవడం, ప్రజాయుద్ధాన్ని తిరస్కరించడం, ప్రజలను అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడడానికి బదులు దోపిడీదారుల ఇష్టానుసారం జీవించే మనస్తత్వాన్ని తయారు చేయడమే.

భావవాద ఊబిలో కూరుకుపోయి, మితవాద, అవకాశవాద పంథా చేపట్టి, ప్రజలలో, కార్యకర్తలలో భ్రమలను, నిరాశా నిస్పృహలను నిర్వీర్యతనూ వ్యాపింపచేయాలని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని నీరుగార్చాలని, శత్రు వర్గం, దోపిడీ, అమానవీయ, నిరంకుశ వ్యవస్థను కాపాడే రాజ్య యంత్రం, వీటన్నింటికీ ముసుగు కప్పే ప్రయత్నాలు చేస్తున్న, అన్నింటి కంటే ముఖ్యంగా వర్గ పోరాటాన్నే తిరస్కరిస్తూ కోబాడ్ ముందుకు తీసుకువచ్చిన ఈ ద్రోహపూరితమైన, ప్రమాదకరమైన భావజాలాన్ని తీవ్రంగా ఖండించాలి. విప్లవోద్యమ నిర్మూలనకు విప్లవ

కార్పొరేట్ మిత్రులతో కలిసిపోయిన కోబాడ్‌కి తెలుసో లేదో కానీ కార్మిక వర్గానికి, పీడిత ప్రజలకు బాగా తెలుసు.

అంతిమ విశ్లేషణలో, మానవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సార్వజనీన సంతోషం లక్ష్యంగా వ్యక్తిలో ఆధ్యాత్మిక విలువలు ఉండడం ప్రధానమని చెపుతున్నాడు. ఈ అపరిపక్వ అవగాహన అధిభౌతికవాద, స్వీయాత్మక అవగాహన నుండి పుట్టినది. ఇది ఆధ్యాత్మికవాదంగా విరాజిల్లుతుంది. ఇది ఊహాలోకంలో విహరించే అవగాహన. ఇది మొత్తంగా ప్రజలను పోరాట మార్గం నుండి పక్కదారి పట్టించి దోపిడీ సమాజపు యధాస్థితిని నిలిపి ఉంచే ప్రయత్నం.

## ద్రోహం

కోబాడ్ ఘాండీ భాకపా (మావోయిస్టు) కేంద్ర కమిటీ నాయకుడైనప్పటికీ దాన్ని నిరాకరించాడు. ఉద్యమ బాధ్యతను తిరస్కరించాడు. ఇది పారుబోతుతనం. తన వీలును బట్టి ఉద్యమ చరిత్ర నుండి కొన్ని భాగాలను ఏరుకొని వాటిని కేవలం సామాజిక సంస్కరణ రూపంలో చేసిన పనిగా చెప్పడమంటే, తమ ప్రాణాలను అర్పించిన వేలాది అమరులు, రేయింబవళ్లు శ్రమించి విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకొనిపోవడం కోసం శత్రు వర్గాలను ఢీకొంటున్న కార్యకర్తలు, లక్షల కోట్ల పీడిత ప్రజానీకాన్ని అవమానించడమే. ఒకవైపు తన వర్గ, కుల నేపథ్యాన్ని ఎత్తిపడుతూ, తన పార్శీ, కార్పొరేట్ స్నేహితులను ఎత్తిపడుతూ, జైళ్లో కలిసిన పాలకవర్గాల పెద్ద మనుషులను, మాఫియాలను ఎత్తిపడుతూ మరో వైపు విప్లవ కమ్యూనిస్టులను, విప్లవ పోరాట ప్రజలను, వారి ఉద్యమాలను తప్పుబట్టడం, ఆయన తన పార్శీయతను, ఉన్నత వర్గానికి సంబంధించిన వాడినని చెప్పుకునే కోరిక, ఆ వర్గం పట్ల ఆయనకు ఉన్న ప్రేమను, గర్వాన్ని ప్రదర్శిస్తున్నది. ఇవి ఆయనలో ఉన్న, పెరుగుతూ ఉన్న అన్యవర్గ ధోరణులకు, దిగజారిన విలువలకు సంకేతం.

దళితవాడల అపరిశుభ్రతను ఆయన జబ్బుకు కారణంగా చెప్పడం ఖండించదగిన కులవాద మనస్తత్వం. జైలులో మాఫియాల నుండి సౌకర్యాలు పొందడం, వారికి యోగా నేర్పించి వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం, మరో వైపు సాధారణ ఖైదీల సమస్యల పట్ల మౌనం వహించడమనేది స్వార్థపూరితమైన తన చర్మాన్ని కాపాడుకొనే అవకాశవాద దృక్పథం. ఇది మానవత్వం నుండి కూడ ఆయనను వేరుపరచి ఒక అవకాశవాద వ్యక్తిగా నిలబెడుతున్నది. భావజాలపరమైన, నైతిక విలువల గీటురాయితో చూస్తే ఇది మారకపు విలువ. ఇతర పేద ఖైదీల అసౌకర్యాన్ని తన సౌకర్యం కోసం మారకంగా వాడుకుంటున్నాడు.

తను చెబుతున్న విలువల నమూనాగా అమరురాలు కామ్రేడ్ అనురాధను ప్రదర్శించడం వాస్తవంగా ఆమె విలువను తగ్గించడమే. తన అపరిపక్వ ఆలోచనలకు భావనాత్మక సంబంధాన్ని



పొందుతూ ముందుకు పోవడానికి సన్నద్ధం కావడం వంటి సకారాత్మక విషయాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు, నేటి ఉద్యమపు స్థితి తాత్కాలికమే. ఈ వెనుకంజ స్థితి నుంచి పార్టీ గుణపాఠాలు తీసుకున్నది. 'సమాధాన్' దాడులను ఎదుర్కొంటూ సంఘటితపడుతూ దేశ ప్రజలకు కొత్త కొత్త పద్ధతుల్లో నాయకత్వం అందిస్తూ విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నది. భారతదేశ విప్లవోద్యమంలో అనేక సార్లు ముందంజలు, వెనకంజలు ఏర్పడినాయి. అనేక కఠిన పరిస్థితులను అధిగమించి, పార్టీ ఉద్యమాన్ని ముందుకు నడిపించింది. దేశ విప్లవోద్యమ స్థితిలో ఇది అసామాన్యమైనది. విప్లవంలో వచ్చే ఎగుడు–దిగుడులను అర్థం చేసుకోకుండా ప్రస్తుతం ఏర్పడిన తాత్కాలిక వెనుకంజను శాశ్వతమైనదిగా భావించి, నిరాశతో, మావోయిస్టులు నిర్ణాయకవాదంలో భాగంగా విప్లవం తప్పక గెలుస్తుందని అంటారంటూ పార్టీ మీద, సిద్ధాంతం మీద దాడి చేస్తున్నాడు. విప్లవంలో ఏర్పడే ఆటుపోట్లు, సెట్‌బ్యాక్‌లు, పురోగమనాల వంటి విషయాలలో గతితార్కిక పద్ధతిలో వాటిని అర్థం చేసుకునే శక్తిని కోల్పోయాడు. అందువలన పార్టీ మీద నిందలు వేస్తున్నాడు. చరిత్రలో కీలకమైన సమయాలలో విప్లవోద్యమాలకు ద్రోహం చేసి పాలకవర్గాల సేవలో నిమగ్నమైన ద్రోహులను చెత్తకుండీలో విసిరివేసినట్లుగా విప్లవోద్యమ చరిత్రపుటల నుండి కోబాడ్‌ను విసిరివేసి విప్లవోద్యమం ఉన్నత శిఖరాలకు ఎదుగుతుంది.

## ఇంటి దారి పట్టిన కోబాడ్

ఫ్రాక్చర్డ్ ఫ్రీడం పుస్తకంలో 'గెటింగ్ బ్యాక్ టూ సొసైటీ' అనే అధ్యాయంలో తను వామపక్ష బృందాన్ని విడిచి ఎక్కడ నుంచి వచ్చాడో అక్కడికే పోతున్నానని రాసుకున్నాడు. ఆ పుస్తకంలో అనేక సార్లు తాను పార్శీనని అందరి దృష్టికి వచ్చేలా మళ్లీ మళ్లీ చెప్పుకున్నాడు. వామపక్షాన్ని విడిచిపెట్టడం అంటే పీడితులు, దళితులు, ఆదివాసులు, కార్మికులు, రైతు వర్గాల ప్రజల విముక్తి ఏ సమాజంలో సాధ్యమో ఆ సమాజ నిర్మాణం కోసం జరిగే పోరాటాన్ని విడిచిపెట్టడం అన్నమాట. అంతే కాకుండా వామపక్షాన్ని విడిచిపెట్టి మితవాద పక్షపు సేవలో నిమగ్నమయ్యాడు. పార్శీ, అధికార, సంపన్న వర్గాలతో కలిసి బతకడం గురించి మాత్రమే చెప్పడం లేదు. ఏ మార్గంలోనయితే 40 సంవత్సరాల పాటు పయనించాడో, ఏ ఉద్యమమయితే అతనికి ఉద్యమ పోస్టర్ బాయ్‌గా గుర్తింపునిచ్చిందో, ఆ వామపక్ష బృందం ఇప్పుడు ఆయనకు నిస్తేజమైనదిగా, సృజనాత్మకత లేనిదిగా, సంకుచితమైనదిగా తయారయిందని, కార్పొరేట్ సంపన్న మిత్రుల గుంపు మధ్య ఆయనిప్పుడు అధిక స్వేచ్ఛను, నూతనత్వాన్ని మానవీయ వాతావరణాన్ని చూస్తున్నానని, అందువల్లనే ఆయన అక్కడ ఉండాలని కోరుకుంటున్నాననీ అంటున్నాడు. ఆధ్యాత్మికవాద బురదగుంటలో మునిగిన అపరిపక్వ ఆలోచనలను సరైనవని చెప్పడానికి అతను చేస్తున్న వాదనలు ఆధార రహితమైనది, హాస్యాస్పదమైనవి, ఖండించదగినవి. అభిజాత్య వర్గాల స్వేచ్ఛ, విశాలత్వం, మానవీయ స్పందనలు ఆ సమూహం పట్లనే ఉంటాయి. అది కూడా

ఎప్పటివరకంటే వారి ఆర్థిక విషయాలలో పోటీ రానంత వరకు. ఇక్కడ ప్రశ్న ఒక్క కోబాడ్ గురించి కాదు. మొత్తం పీడిత ప్రజల గురించి. దళితుల, ఆదివాసుల, పీడితుల, కార్మికుల, రైతుల, మహిళల, జాతుల, మతమైనారిటీల పట్ల అభిజాత్య వర్గాలకు మానవీయత ఉండదు. భావజాలపరంగా మార్క్సిజంతో తెగతెంపులు చేసుకున్నందున కోబాడ్‌కు వామపక్ష మంతా నకారాత్మకంగాను మితవాదమంతా సకారాత్మకంగా కనబడడం స్వాభావికమే.

కోబాడ్ ఇలా అంటున్నాడు – "ఈ చర్చలన్నింటి నుంచి నాకు అర్థమయినది ఏమంటే, నూతన, విభిన్న ఆలోచనలతో నాకు సంబంధం తెగిపోయింది. కేవలం పరిమిత, స్తబ్ధ, వామపక్ష పరిధిలో ఉండడం వల్ల, ఆలోచనలు, సంబంధాలు చెడిపోయేవి. అవి తరచుగా వైషమ్యానికి, సంకుచితత్వానికి, సృజనాత్మకతను కోల్పోవడానికి దారి తీసేది. ప్రాముఖ్యత లేని విషయాలలో అనవసరంగా శక్తి ఖర్చయ్యేది. ఉద్రిక్తతలు ఏర్పడేవి. దీంతో సృజనాత్మక సామర్థ్యాలు మరింత క్షీణించేవి. ఇప్పుడు ఆలోచనలను రేకెత్తించే, నూతన భావాలను ప్రేరేపించే, నూతన, భిన్న అభిప్రాయాలు కలిగి ఉండే స్వేచ్ఛ ఉన్నది". (ఫ్రాక్చర్డ్ ఫ్రీడం, పు. 193).

ఈ పుస్తకంలో పైన చెప్పిన పేరా నగ్నమైన అవకాశవాదాన్ని ప్రదర్శిస్తున్నది. ఉద్యమం ఊపులో ఉన్నప్పుడు గొప్పలు చెప్పుకోవడానికి ముందుకు రావడం, ఉద్యమం దెబ్బ తిన్నప్పుడు పారిపోవడం. కోబాడ్ లాంటి వ్యక్తులకు ఎప్పుడు కావాలంటే అప్పుడు విప్లవంలోకి వచ్చే, ఎప్పుడు పోవాలంటే అప్పుడు పోయే ప్రత్యేక అవకాశం ఉంటుంది. వారికి విప్లవం అవసరమైనది కాదు. ఒక వర్గం లేదా సమూహానికి చెందిన వ్యక్తి వ్యక్తిగతంగా మంచివాడై ఉండవచ్చు. మానవత్వం కలిగి ఉండవచ్చు. కాని వ్యక్తిగత మిత్రత్వాన్ని ఒక వర్గానికి, ఆ సమూహానికి నమూనాగా చూడడం విప్లవ పార్టీ పని విధానంతో, యుద్ధంలో పోరాడుతున్న కామ్రేడ్స్‌తో పోల్చడం, లెఫ్ట్ సర్కిల్స్, అంటే, పార్టీ మీద ఒక అభాండాన్ని వేయడం, కోబాడ్ చేస్తున్న ప్రభుత్వ ప్రాయోజిత సైద్ధాంతిక, రాజకీయ దాడి తప్ప మరేమీ కాదు.

పార్టీ గురించి కోబాడ్ మాట్లాడిన ఏ విషయాన్నీ కూడా ఆయన పార్టీలో చురుకుగా పని చేసినప్పుడు చర్చించలేదు. లెఫ్ట్ సర్కిల్ వైపు వెళితే ఒత్తిడి పెరుగుతుందని సృజనాత్మకత ఆగిపోతుందని స్వార్థంతో రాయడం, నిజాయితీ లేకపోవడం, పార్టీని, పీడిత ప్రజలను మోసగించడమే అవుతుంది.

ఈ పుస్తకంలో పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం గురించి నిర్దిష్ట విషయాలు తీసుకుని చర్చించాం. ఇవి కోబాడ్ బూటకపు అంతరంగాన్ని బట్టబయలు చేస్తాయి. కోబాడ్ ఫాల్స్ ప్రిస్టేజ్‌తో జీవిస్తున్నాడు. ఆయన మార్క్సిజానికి దూరమవ్వడమేకాక గతితార్కిక భౌతికవాద అవగాహనకు దూరమై మతి చెడిపోయింది. సృజనాత్మకతను ముందే కోల్పోయాడు. అసలు ఆయన ఆలోచనలు కుళ్లిపోయాయి. నాయకత్వంలో ఉంటూ ఉద్యమానికి మార్గదర్శకత్వాన్ని



కాపాడుకోవాలనీ అంటున్నాడు. అది ఏ విధంగానంటే 'పూలు వాడిపోకూడదు, పండ్లు పులుపెక్కకూడదు'. కోబాడ్ గారు, పూలు పూయడం, వాడిపోవడం ప్రకృతి సహజం. తోటమాలి కష్టపడితే కొత్త పూలు పూస్తాయి. కానీ డ్రాయింగ్ రూంలో కూర్చొని కలలు కంటే ఆ పూలవాసన లభించదు. తోటమాలి శ్రమ వర్గ పోరాటానికి సంకేతం. కమ్యూనిజం దాచి పెట్టుకునే విత్తనం కాదు. అది భావజాలపరమైన, పదార్థ భౌతిక వాస్తవికత. అది స్వతహాగా మార్పు చెందేది, చలనశీలమైనది. దానికి ఏ భగవంతుడు, లేదా ఏ బాహ్య శక్తీ అవసరం లేదు. ఇది ప్రకృతి–సమాజపు చలనంతో పాటే పెంపొందుతుంది, పుష్పిస్తుంది, ఫలిస్తుంది, వికసిస్తుంది, సువాసనలు వెదజల్లుతుంది. వర్గ పోరాట చలనంతో పాటుగానే ఉన్నతమవుతుంది. దీన్నెవరూ తుడిచిపెట్టలేరు. ఫాసిస్టులైన జార్, హిట్లర్, ముస్సోలినీలే దీనిని నిర్మూలించలేక పోయినప్పుడు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తి ఎంత? మితవాద అవకాశవాదులతోను, అతివాద దుస్సాహసికవాదులతోను ఘర్షణ పడుతూ మార్క్సిజం అభివృద్ధి అవుతూ వస్తున్నది. బెర్న్‌స్టీన్, కౌట్స్కీ, కృశ్చేవ్, డెంగ్, భారత్‌లో డాంగే, రణదివే మొదలయిన రకరకాల రివిజనిస్టుల ముసుగులు తొలగిస్తూ నేటికీ కార్మికులకు, పీడిత వర్గాలకు ఏకైక విముక్తి సిద్ధాంతంగా వర్గ పోరాట మైదానంలో కొనసాగుతున్నది. నయా ఉదారవాద ఊతం పటాపంచలయింది, పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభానికి పరిష్కారం కనిపించడం లేదు. పెట్టుబడిదారీ విధానం కరోనా మహమ్మారిని వ్యాపింపజేసి, ప్రజల శవాలపై వ్యాపారం చేస్తూ, ఉత్పత్తిని కనీస స్థాయికి కుదించి, బతికి బట్టకట్టాలనే ప్రయత్నాలు చేస్తున్నది. ఈ స్థితి పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాన్ని, కమ్యూనిజం ప్రాసంగికతనూ సూచిస్తున్నది. శాస్త్రవేత్తలు, నిజమైన మార్క్సిస్టులు ఈ పరిస్థితికి నిరాశకు గురికాకుండా ఉత్సాహవంతులు కావాలి. పార్టీ చిన్నదా పెద్దదా, సంఖ్య ప్రశ్న కాదు. రాజకీయ పంథా సరైనదా కాదా, ఎత్తుగడలు సరైనవా కావా, నిర్మాణ సూత్రాలు సరైనవా కావా, పని పద్ధతి, పని శైలి సరైనవా కావా అనేదే ప్రశ్న. కాని కోబాడ్‌గారూ, మీరు వీటన్నిటితో సంబంధాలు తెంచుకున్నారు కదా. ఆధ్యాత్మిక ఆలోచనతో మార్క్సిస్టు సిద్ధాంత విత్తనాలను నూతన పద్ధతిలో జోడించాలనే ఒక ఊహాజనిత ప్రాజెక్టును నిర్మించే పనిలో ఉన్నారు. భారత విప్లవ ప్రజాయుద్ధ తోటలో పూసిన పువ్వు వంటి మహోన్నతమైన విప్లవోద్యమ చరిత్ర మీద, పార్టీ మీద మీరు విషపూరిత ఆసిడ్‌ను చల్లి దాన్ని మాడ్చి మసి చేసే విఫల ప్రయత్నం చేస్తూ మరొక వైపున పూలు వాడిపోకూడదని అంటున్నారు. ఇక పులుపు, తీపి పండ్ల విషయానికి వస్తే, పులుపు పండ్లు ఉండడం తియ్యటి పండ్ల అస్తిత్వానికి హామీనిస్తుంది. పుల్లని పండ్ల రుచి చూడనిదే, తియ్యని పండ్ల తీపి రుచి ఎలా తెలుస్తుంది? వర్గ సమాజం ఉన్నంత వరకు పుల్లని, తియ్యని సామాజిక ఫలాలు ఉండడం సహజమే. ఎవరైనా వర్గ పోరాటంలో ఎంత శక్తివంతంగా పాల్గొంటారో అంతగా తియ్యని సామాజిక ఫలాలకు గ్యారంటీ ఉంటుంది. వర్గ పోరాటాన్ని విడిచిపెడితే పుల్లని పండ్లు దొరకవు సరికదా చేదు పండ్లను తినవలసి వస్తుంది. ఈ విషయం

రాంబాణంగా ముందుకు తెస్తున్నాడు. ఇది 40 సంవత్సరాల విప్లవ ఆచరణ సారాంశంగా వచ్చినది ఎంత మాత్రం కాజాలదు. అమరురాలు కామ్రేడ్ అనురాధ అవగాహనకు ఇది విరుద్ధమైనది. ఆమెతో కలిసి కొనసాగించిన ఆచరణ సారాంశం కూడా కాజాలదు. ఆమె జీవించి ఉంటే దీనిని పూర్తిగా వ్యతిరేకించేది. ఇది విప్లవం నుండి పారిపోయే, మిగిలిన జీవితాన్ని భౌతిక సుఖాలతో గడపడం కోసం అల్పమైన ఆలోచనలతో కార్పొరేట్ మిత్రుల ఒడిలో కూర్చుని, వారి దృక్పథంతో రాసిన అవకాశవాద సిద్ధాంతమే దీని సారాంశం.

తత్వశాస్త్ర అవగాహనకు సంబంధించి వ్యక్తిలో మార్పుకు సంబంధించిన ప్రక్రియ స్వయం జాగరూకత నుండే జరుగుతుందని, మొదట వ్యక్తిలో విలువలు పరివర్తన జరగాలని, సోషలిజం వైఫల్యానికి అన్వేషణ వ్యక్తి కేంద్రంగా జరగాలనీ ఆయన వ్యక్తపరచిన తాత్విక భావజాలాన్ని శోధించి పరిష్కారంగా వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఆధ్యాత్మిక విలువలనూ ముందుకు తెస్తున్నాడు. ప్రజాస్వామ్యానికి ప్రారంభ బిందువు నిర్మాణం కాదని (సమాజం, రాజ్యం లేదా సంస్థ), వ్యక్తే ప్రధానమనీ అంటున్నాడు. మార్క్సిజం సామాజిక విజ్ఞానం, గతితార్కిక భౌతికవాదం ప్రాతిపదికన మానవ సమాజమే మూల తత్వమని మనిషిని సమాజం నుంచి విడదీసి చూడలేమని నిరూపించింది.

'మార్పు కోసం అంతర్గత, బాహ్య కారకాలు రెండూ ఉండడం అవసరం. అంతర్గతంగా సకారాత్మక చైతన్యం, ఆ దిశలో పని చేసేందుకు ఇచ్ఛ అవసరం. బాహిర్గతంగా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అత్యంత అనుకూలమైన వాతావరణం నిర్మాణం కావడం అవసరం". (క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడం ఎండ్ పీపుల్స్ ఇమాన్సిపేషన్).

కోబాడ్ తెలిసి తెలిసి గతితార్కిక భౌతిక వాద తాత్వికతలో మార్పుకు సంబంధించిన మౌలిక నియమానికి వ్యతిరేకంగా ఆర్థిక పరిస్థితినే బాహిర్గత కారణంగా చూపిస్తున్నాడు. ఆర్థిక పరిస్థితే సామాజిక స్వరూపానికి పునాదిగా ఉంటుంది, దీని ఆధారంగా వ్యక్తి చైతన్యం నిర్ణయం అవుతుంది. సమాజంలో విభిన్న వర్గాల మధ్య, అంటే అధికార వర్గానికి వ్యతిరేకంగా, అంటే విప్లవం లేకుండా కోబాడ్ చెబుతున్న ఇటువంటి వాతావరణం ఏర్పడదు. ఇటువంటి భౌతిక వాతావరణం లేకుండా మంచి విలువలు పాటించేందుకు ప్రేరణనిచ్చే వ్యక్తి చైతన్యం రూపొందడం సాధ్యం కాదు. దీనిని బట్టి, కోబాడ్ ప్రతి విషయాన్నీ ఆధ్యాత్మిక దృష్టికోణం నుంచి వ్యాఖ్యానిస్తున్నాడని, సారాంశంలో వర్గ పోరాట, ప్రజాయుద్ధ ప్రాసంగికతను నిరాకరిస్తున్నాడనీ స్పష్టమవుతుంది.

ఆయన ఎన్ని సిద్ధాంత, రాద్ధాంతాలు చేసినా సోషలిజం, కమ్యూనిజమే అసలైన ప్రత్యామ్నాయమన్న విషయాన్ని ఆయన కాదనలేకపోయాడు. అందుకనే కోబాడ్ చాలా టక్కరితనంతో, అపహాస్యం చేసే పద్ధతిలో కమ్యూనిస్టు విత్తనాలను రక్షించుకోవాలని,



అందించే సామర్థ్యాన్ని కోల్పోయాడు. భావజాలపరమైన చర్చలో తన ఆలోచనలను ప్రామాణికంగా భౌతిక ఆధారాలతో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కూడా కోల్పోయాడు. ఈ పతనాన్ని ఒప్పుకోకుండా 40 సంవత్సరాలుగా దాచి పెట్టుకున్న పెత్తందారీతనం, సెక్టేరియనిజం ఏకపక్ష ఆలోచనలు, కటువుగా ఉండే స్వభావం, బూర్జువా ఉదారవాదం మొదలయిన అవలక్షణాలన్నింటినీ పార్టీకి అంటగడుతున్నాడు. ఇవన్నీ ఆయన స్వయంగా అల్లుకున్న విలువల దండలో ముత్యాలే. (ఆయన వర్గీకరించినట్లుగా రెండవ, మూడవ కేటగిరి అనగా చాణక్య సింద్రోం, అంటే ఒక మూలకు కొట్టుకుపోవడం). మార్క్సిజం నుండి ఆధ్యాత్మికవాదానికి, అంటే ఒక మూల నుండి మరొక మూలకు చేరుకునే వ్యక్తి, వర్గ పోరాట అత్యున్నత రూపమైన భీషణ సాయుధ పోరాటంతో రూపొందిన మేధస్సు సరసన ఎలా నిలబడగలుగుతాడు? ఇది సైద్ధాంతిక, రాజకీయ పలాయనం.

మావో ఈ సందర్భంలో ఏం చెప్పాడో చూద్దాం. "కొందరు కొన్ని మార్క్సిస్టు పుస్తకాలను చదివి, తాము పండితులమని అనుకుంటారు. కానీ, వారు చదివినదేదీ వారికి ఒంటబట్టలేదు, వారి మనస్సుల్లో పాదుకునిపోలేదు. అంచేత దాన్ని ఎలా వినియోగించుకోవాలో వారికి తెలీదు. వారి వర్గ అనుభూతులు యధాతథంగా ఉండిపోయాయి. ఇతరులు దురహంకారులు, కొన్ని చిలక పలుకుల్ని నోట పట్టించుకుని, వారు తమల్ని తాము ప్రచండులుగా భావిస్తారు, మిడిసిపడతారు. కానీ, ఒక తుఫాను వీచినప్పుడల్లా వారు కార్మికుల వైఖరికి, పని చేస్తున్న రైతులలో అత్యధిక సంఖ్యాకుల వైఖరికి భిన్నమైన వైఖరిని తీసుకుంటారు. కార్మికులు రైతులు దృఢంగా నిలబడగా వీరు ఊగిసలాడేవారు. వీరు అసందిగ్ధంగా మాట్లాడతారు. కాగా రైతులు కార్మికులు ముక్కు సూటిగా మాట్లాడతారు (మావో సంకలిత రచనలు, 5వ సంపుటం, 'చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రచార కార్యక్రమంకు సంబంధించి జాతీయ మహాసభల ఉపన్యాసం', 1957 మార్చి 12, పు. 549, తెలుగు).

మోడీ ఫాసిస్టు ప్రభుత్వంలో 90 శాతం వికలాంగ పరిస్థితిలో ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాకు జీవిత ఖైదు శిక్షపడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బు ఉన్న కార్యకర్త కంచన్ ననావరేకు బెయిల్ కూడా దొరకదు, కనీసం వైద్య సదుపాయం కూడ దొరకని స్థితిలో మరణిస్తుంది. మరొక మత గురువు ఫాదర్ స్టాన్ స్వామికి కనీసం నీళ్లు తాగడానికి ఒక స్ట్రా కూడ ఇవ్వరు. కోర్టు కస్టడీలోనే అతను మరణించాడు. కానీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పొలిట్ బ్యూరో సభ్యునికి జైలులో మంచి సౌకర్యాలు ఇస్తారు. బెయిల్ కూడా దొరుకుతుంది. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్యానికి కోబాడ్ మీద ఇంత ప్రేమ ఎందుకు? ఇది కూడా తన పుస్తకంలో రాయాల్సింది.

పతనమై శత్రువు ముందు లొంగిపోయిన వ్యక్తి పార్టీకి వ్యతిరేకంగా ఏదో ఒకటి చేసినప్పుడే శత్రువు ఆయన సరెండరును మంజూరు చేస్తాడు. రహస్య సమాచారం శత్రువుకి చెప్పడం,

పార్టీ కార్యకర్తల విషయాలను శత్రువుకి చెప్పి హత్యలు చేయించడం, పార్టీకి వ్యతిరేకంగా ప్రకటన చేయడం, కొన్ని ప్రాంతాలను చూపించి దాడులు చేయించడం మొదలయిన రూపాలలో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే కోబాడ్ రాసిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపరమైన, పార్టీ ఆచరణకు సంబంధించిన విషయాలను చూడాలి. స్వార్థంతో శత్రువు ముందు మోకరిల్లే అత్యంత నీచమైన పద్ధతి. చరిత్రలో ఇది శిష్టజనుల సరెండర్‌గా నమోదవుతుంది. ఆధ్యాత్మిక దుప్పటి కప్పుకున్న కోబాడ్ యోగీ ఆదిత్యానాథ్ ఘర్‌వాపసీ పాలసీకి ప్రేరణ పొందినా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. దీన్ని 'లోన్ వరాటు' (ఇంటికి రండి)లో లెక్కించి బస్తర్ డివిజన్ పోలీసు అధికారులు డబ్బులు దండుకోవచ్చు. ఇటువంటి ద్రోహానికి వ్యతిరేకంగా పోరాడుతూనే భారత విప్లవోద్యమం ముందుకు సాగుతున్నది. ప్రపంచంలో మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ఈ విధమైన పోరాటాల నుండే సమృద్ధం అయింది, నిరంతరం అవుతున్నది. కోబాడ్ తనలో ఉన్నత వర్గ మానసికతను ఎన్నడూ తొలగించుకోలేదని మరొక సారి స్పష్టమవుతుంది. ఇప్పుడు తను స్వార్థం కోసం తన నేపథ్యాన్ని ఉపయోగించుకుంటున్నాడు. తనకు మద్దతు ఇస్తున్న ప్రత్యేక వ్యక్తి గురించి మేమేమీ మాట్లాడదలచుకోలేదు. కోబాడ్ ప్రశంసలు కురిపిస్తున్న ఆ వర్గానికి సంబంధించినంత వరకు దాని స్వభావాన్ని ముందుకు తీసుకురావడం అవసరంగా భావిస్తున్నాం.

ఈ ఉన్నత వర్గాల నుండి వచ్చిన వ్యక్తి వ్యక్తిగతంగా ఎంత జెంటిల్‌మెన్ అయినా నేడు ఈ వర్గ ధోరణి దళారీ నిరంకుశ బూర్జువా వర్గంతో కుమ్మక్కయ్యేదే. దీనికి మినహాయింపులు ఉండవచ్చు. అయితే విస్కీ, రమ్ము, స్కాచ్‌లలో మునిగి తేలితే సమాజాన్ని మార్చే నూతన ఆలోచనలు రావు. కొత్త ఆలోచనలు ఢిల్లీలోని వసంత విహార్ నుండి కానీ, ముంబాయిలోని నారీమన్ పాయింట్ నుండి కానీ పుట్టవు. నూతన ఆలోచనలు కేవలం ఉత్పత్తి ప్రక్రియ నుండి వర్గ పోరాట ప్రక్రియ నుండే పుడతాయి. ఇందుకోసం ఉపయోగపడే విజ్ఞాన శాస్త్రం అదే ప్రక్రియ నుండి పుడుతుంది. కోబాడ్‌గారూ, మీరు ఉత్పత్తి ప్రక్రియలో ఎప్పుడూ లేనే లేరు. వర్గ పోరాటంతో కూడా సంబంధాన్ని తెంచుకున్నారు. ఇక నూతన ఆలోచనలు వచ్చే భౌతిక ఆధారం ఏం మిగిలింది? సైద్ధాంతికంగా, రాజకీయంగా కోబాడ్ పని ముగిసిపోయింది.

**'బడాయి పండితుని' స్వీయాత్మక అపరిపక్వ అవగాహన**

పరోక్ష జ్ఞాన సహాయంతో బతికే మేధావికి జైలులో ఆధ్యాత్మికత ద్వారా పరోక్ష జ్ఞాన భాండాగారం దొరికింది. జైలులో సుదీర్ఘంగా ఆధ్యాత్మిక అధ్యయనం చేసాడు. ఆ పరోక్ష జ్ఞాన సంపదపై ఆధారపడి వైఖరిని ఏర్పరచుకునే స్వభావం ఆయన కళ్లకు ఆధ్యాత్మిక కళ్ళజోడు ప్రసాదించింది. దాంతో ఆయనకు వర్గం, వర్గ పోరాటం, రాజ్యాధికారం కనిపించడం లేదు. సమాజాన్ని విడిచి వ్యక్తి స్వేచ్ఛ గురించి మాట్లాడడమనేది సామ్రాజ్యవాద మార్కెట్‌కు అవసరమైన



నయా ఉదారవాద భోగలాలస అరాచకత్వం. ఈ విధమైన ఆలోచన సార్వజనీనత, ప్రత్యేకతల గతితార్కిక భౌతికవాద తాత్విక అవగాహనకు విరుద్ధమైనది. డబ్బు కల్పించే అధికారం ప్రాధాన్యతకు, స్వేచ్ఛకు ఇది ఏ రకంగా ఆటంకం కలిగిస్తుందనేది మాట్లాడుతున్నాడు. ఈ డబ్బు అధికారం, శక్తి ఏ వర్గాల చేతుల్లో ఉన్నది, ఆ వర్గాల నుండి దానిని విముక్తి చేయడానికి ఏం చేయాలనే విషయాన్ని చర్చించకుండా దానిని మరుగుపరుస్తున్నాడు. డబ్బు అదనపు విలువ వ్యక్తీకరణే. అసలు సంగతి పెట్టుబడేననే విషయాన్ని కోబాడ్ పొరపాటున ఒక్కసారి కూడ చెప్పడం లేదు. పరస్పర వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు. ఒక వైపు, మార్క్సిస్టులు ఆర్థిక ఊబిలో చిక్కుకు పోయారని చెబుతున్నాడు. మరొక వైపు తన మొత్తం పరిశోధనకు ఎలాంటి ఆధారాలూ చూపించలేదు. తద్భిన్నంగా ఆర్థిక చర్చ విడిగా చేయవచ్చని అంటున్నాడు. దాని అర్థం, కోబాడ్ స్వయంగానే ఆర్థిక విషయాలు, ఇతర సామాజిక నిర్మాణాలు, ఆలోచనలనూ విడివిడిగా చూస్తున్నాడు. వాటి మధ్య గతితార్కిక సంబంధాన్ని అంగీకరించడం లేదు. ఇది తన అవకాశవాద ఆలోచనను స్పష్టం చేస్తుంది. కేవలం డబ్బు దుష్పరిణామాలను చెపుతున్నాడు. వాటిని నిర్మూలించే మార్గాన్ని చెప్పడం లేదు. (కమ్యూనిజం అనగా రాజ్యాంగ యంత్ర నిర్మూలన) అందువలన ఆయన ఆలోచన పెట్టుబడిదారీ విధానంలోనే సంస్కరణలు చేసే శ్రేణికి చెందినది. ఇది కార్యకారణ సంబంధానికి సంబంధించిన గతితార్కిక భౌతికవాద తాత్విక అవగాహనను వ్యతిరేకిస్తుంది.

కుల నిర్మూలన, నిజమైన లౌకికత్వం గురించి మాట్లాడకుండా మత సంస్కరణ గురించి ఆయన వకాల్తా పుచ్చుకున్నాడు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలలో ఉన్న అసంతృప్తిని చల్లబరిచేందుకు మత ఉపదేశాలను, ఆధ్యాత్మిక విలువలను ప్రబోధించే యోగి-బాబాల అవతారమెత్తి సమాజం ముందు నిలుచున్న ప్రభుత్వ పోషక ఆలోచనాపరుల గుంపు పంథాలోనే కోబాడ్ నడుస్తున్నాడు. ప్రభుత్వాల సేవకు కట్టుబడి ఉండే దీనిని కొనసాగించాలని కోబాడ్ మాట్లాడుతున్నాడు.

కోబాడ్ విశ్లేషణా పద్ధతి అధిభౌతికవాదంతో కూడినది. 'ఆయన చెట్లను చూసి ఆడవిని చూడకపోవడం, కొన్నిసార్లు అడవినే చూపి చెట్టును వదిలి వేయడం చేస్తాడు'. వ్యక్తి, సమాజం ఈ రెండింటిలో వ్యక్తికి ప్రాధాన్యత ఇచ్చి సమాజాన్ని మరిచిపోతాడు. వ్యక్తి, సమాజం మధ్య ఉండే గతితార్కికతను, జీవన కార్యకలాపాల ద్వారా, వ్యక్తి సమాజంలో అంతర్భాగమని, వ్యక్తుల ద్వారా ఏర్పడే సమాజం పునాది అనే విషయాన్ని అంగీకరించడం లేదు. ఆయన ఏకపక్ష ఆలోచన, పరిశోధనా ముందే నిరూపితమైన, ప్రమాణీకరించబడిన, అందరికీ ఆమోదయోగ్యమైన, భౌతికవాద సూత్రాలను వ్యతిరేకిస్తాయి. ఆయన 40 సంవత్సరాల విప్లవ జీవిత సారాంశంగా మూటగట్టిన ఆధ్యాత్మికత (స్వేచ్ఛ, విలువలు, ఆనందం)ను యావత్తు సమస్యల పరిష్కారానికీ